వీక్షణం

రాజకీయార్థిక, సామాజిక మాసపత్రిక

సంపుటి : 12 సంచిక : 6 హైదరాబాద్ 155 జూన్ 2014 పేజీలు : 68 రు. 20

- ఎన్నికల ఫలితాలపై నాలుగు వ్యాసాలు
- మోడీ - సంఘ్ పరివార్ విజయంపై మూడు వ్యాసాలు
- సాయిబాబా నిర్బంధం సూచిస్తున్నదేమిటి?
- ఉన్నత విద్యాసంస్థలలో నిరంకుశత్వం
- మైనింగ్ మాఫియాపై దళితుల పోరాటం
- కార్పొరేట్ల మేలుకే రుణమాఫీ
- సెల్‌ఫోన్‌లపై కాంగో ప్రజల నెత్తురు

ఆరు దశాబ్దాల ప్రజా ఆకాంక్షల సాఫల్యం
తెలంగాణ రాష్ట్రం
ఆవిర్భావ సందర్భంగా శుభాకాంక్షలు

తెలంగాణ ప్రజా ఆకాంక్షలు
ఒక రాష్ట్ర ప్రభుత్వం కొరకు మాత్రమే కాదు
తెలంగాణ ప్రజల
ఆత్మగౌరవం కొరకు
స్వాభిమానం కొరకు
స్వావలంబన కొరకు
సుఖశాంతుల తెలంగాణ కొరకు
సుభిక్షమైన తెలంగాణ కొరకు

ఆ ఆకాంక్షలు ఇంకా నెరవేర్చవలసే ఉంది
ఈ శుభవేళ ఆ శపథం పూనుదాం

TAV

తెలంగాణ ఆత్మగౌరవ వేదిక

155

ISSN 2231-6892

వీక్షణం

రాజకీయార్థిక, సామాజిక మాసపత్రిక

జూన్ 2014
సంపుటి : 12
సంచిక : 6

అసహజ మరణాల సూచి జిల్లాల కరస్పాండెంట్లు

ఆదిలాబాద్ – సి.ఎచ్. శ్రీమన్నారాయణ మూర్తి; హైదరాబాద్ – డి. విజయభాస్కర్; కరీంనగర్ – ద్యామర రేణుక; ఖమ్మం – సి.ఎచ్. గిరిజ; మెదక్ – ఎం. రాజేందర్‌రెడ్డి; మహబూబ్‌నగర్ – మహమ్మద్ ఇక్బాల్; నిజామాబాద్ – ఎం. నర్సయ్య; రంగారెడ్డి – వి. శంకరయ్య; వరంగల్ – ఎ.కుమార్; అనంతపూర్ – కె. నాగేశ్వరాచారి; చిత్తూరు – పలమనేరు బాలాజి; కర్నూలు – జి.వి. సుధాకర్ రెడ్డి; నెల్లూరు – బాలగురువయ్య; విశాఖపట్నం – పి.వి. రమణ; శ్రీకాకుళం – ఆర్. శ్రీలత

ప్రింటర్స్
డక్కన్ ప్రెస్ /
చరితా ఇంప్రెషన్స్
ఆజామాబాద్, హైదరాబాద్
ఫోన్ : 040 - 27678411

డిస్ట్రిబ్యూటర్స్
ఆనంద్ ఏజన్సీస్
హైదరాబాద్
ఫోన్ : 98484 28516
92468 26191

'వీక్షణం' పేరిట ఎం.ఓ.లు, చెక్కులు, డి.డి లు పంపాల్సిన చిరునామా

వీక్షణం
మైత్రీ రెసిడెన్సీ, 3-6-394,
స్ట్రీట్ నెం. 3, హిమాయత్‌నగర్,
హైదరాబాద్ - 500 029.
ఫాక్స్, ఫోన్ : 040-66843495

Email : veekshanam2003@gmail.com
www.veekshanam.wordpress.com

వీక్షణం చందా వివరాలు

	సంస్థలకు / లైబ్రరీలకు	వ్యక్తులకు
విడి ప్రతి	రు. 20	రు. 20
సంవత్సరం	రు. 240	రు. 200
మూడు సంవత్సరాలు	రు. 600	రు. 540
ఐదు సంవత్సరాలు	రు. 1000	రు. 900
పది సంవత్సరాలు	రు. 2000	రు. 1700

వీక్షణం అకౌంట్ నెంబర్ – **013911011002175**
ఆంధ్రాబ్యాంక్, గగన్‌మహల్ బ్రాంచ్, హైదరాబాద్
ఇతర బ్యాంకులలో వేసేవారు **ANDB 000/0139** నెంబర్ రాసి వేయవచ్చు.

- **వీక్షణం చేస్తున్న కృషి పదికాలాల పాటు కొనసాగాలనే ఆకాంక్షతో సంతోష్ వేముల (అమెరికా) రు. 10,000 విరాళం పంపిస్తూ, 'ప్రశ్నించే వాడు లేకపోతే ప్రజాస్వామ్యానికి అర్థం లేదు. వీక్షణంకు ఏ సహాయం కావాలసినా అడగండి' అని రాశారు.**
- **వి. హనుమంతరావు (హైదరాబాద్) మూల నిధి ఏర్పాటుకై రు. 1000 ఇచ్చారు.**
- **లింగన్న (నల్లగొండ), గడీల సుధాకర్ రెడ్డి (సిద్ధిపేట), శాఖమూరి రవి (వరంగల్)లు విరివిగా చందాలు చేర్పించారు. అందరికీ కృతజ్ఞతలు. - సం.**

వీక్షణం రచయితల సమావేశంలో ఒక మూలనిధి ఏర్పాటు చేయాలని ఏకగ్రీవంగా రచయితలందరూ కోరగా సంపాదకులు తన ఉపన్యాసంలో వెంటనే స్పందించకపోయినా అటువంటి నిధి అవసరాన్ని గ్రహించి ఒక మూలనిధిని ఏర్పాటు చేయాలని నిర్ణయించడం ముదావహం. వాస్తవానికి ఇదివరకే జరిగిన రచయితల సమావేశంలో వకుళాభరణం రామకృష్ణ ఇలాంటి సూచన చేసి, తాను ఒక వెయ్యి రూపాయలు ఇచ్చారు. నేను కూడా అదే మొత్తాన్ని ప్రకటించిన గుర్తు. ఆలస్యంగానైనా అటువంటి నిధి ఏర్పాటును సంపాదకులు ప్రకటించారు. దీనికి వెంటనే స్పందించాల్సింది పాఠకులే. కొంత మంది రచయితలు చొరవ తీసుకొని పదుల సంఖ్యలో వీక్షణం పత్రిక చందాలు ఎలా కట్టిస్తూ వచ్చారో, అదే ఒరవడిలో వారికి పరిచయం ఉన్న వ్యక్తుల నుంచి ఈ మూలనిధికి విరాళాలు సేకరించాలి. వీక్షణం పత్రిక ఎటువంటి ఆర్థిక దుస్థితిలో ఉందో సంపాదకులు పత్రికలో ప్రకటిస్తూ వచ్చిన నేపథ్యంలో ఈ నిధి ఎంత అవసరమో వేరే చెప్పాల్సిన పనిలేదు. ఈ నిధికి వచ్చే విరాళాలను ఒక ప్రత్యేక బ్యాంక్ అకౌంట్‌లో జమచేసి, దాని నిర్వహణకు అజమాయిషీకి కొంతమంది రెగ్యులర్ రచయితలు, పాఠకులు, శ్రేయోభిలాషులతో ఇండిపెండెంట్‌గా వ్యవహరించే ఒక కమిటీ ఏర్పాటు చేయాలి.

– వి. హనుమంతరావు
హైదరాబాద్

వీక్షణం ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో మాత్రమే పరిమితమై ఉందా? మీరు తెలుగు భాషలో అచ్చువేస్తున్నారు. కాబట్టి అంతవరకే పరిమితమై ఉందనుకుంటాం. వీక్షణంలో అచ్చువేసే విషయాలు భారతదేశానికి, విదేశాలకు సంబంధించినవి కూడా ఉంటున్నాయి. కాబట్టి ముఖ్యంగా మీకు తెలియజేసే విషయం ఏమంటే ఈ పత్రిక హిందీ, ఇంగ్లిష్‌లో అచ్చువేయబడుతుందా? హిందీ, ఇంగ్లిష్‌లో అచ్చువేసినట్లయితే ఒక ఆంధ్రప్రదేశ్, తెలంగాణకే పరిమితం కాకుండా ఇతర రాష్ట్రాలలో ఉన్న ప్రజలు, మేధావులు అందరు చదువుతారు. అప్పుడు ఈ పత్రిక ఇంకా ముందుకు వెళ్లి చాలా పేరు ప్రఖ్యాతులు పొందగల పత్రిక అవుతుందని మా ఉద్దేశం.

– ముత్తయ్య, మల్లయ్య, మణికంఠరావు
నాగ్‌పూర్ సెంట్రల్ జైల్

వీక్షణం మే సంచిక చదివాను. వరవరరావు రాసిన క్రాంతికారి జనతన సర్కార్ వ్యాసం బాగుంది. ప్రస్తుత వ్యవస్థలోని విద్యా, వైద్య రంగాల్లోని పనితీరు, అవినీతి, అసమర్థతల గురించి చాలా వివరంగా రాశారు. కాని ప్రత్యామ్నాయంగా చెప్పిన జనతన సర్కార్‌లలో పైరంగాల్లో జరుగుతున్న కృషికి సంబంధించిన వివరాలు చాలా తక్కువగా ఉన్నాయి. వ్యాసం నిడివి పెరిగినా వాటి గురించి మరికొన్ని వివరాలు రాస్తే మరింత బాగుండేది. ఇక గ్యాస్ బందిపోటు వ్యాసం ద్వారా చాలా వివరాలు అందించినందుకు ధన్యవాదాలు.

– నటాషా
(వీక్షణం బ్లాగ్‌పై)

వీక్షణం మే 2014 సంచికలోని 'కుల సమస్య, మార్క్సిస్టు అవగాహన' గురించి రెండు మాటలు:

కుల సమస్య ఉపరితల అంశమా కాదా అనే ప్రశ్న వేసుకునే ముందు సూపర్‌స్ట్రక్చర్‌ను 'ఉపరితలం' అని అనువదించడం తగునా అన్నది తేల్చుకోవాలి. బేస్ (ఆధారం) ను రచయిత 'పునాది' అని తీసుకున్నప్పుడు పునాది మీద నిలిచే కట్టడాన్ని కట్టడమనకుండా ఉపరితలమని ఎందుకంటున్నట్టు? ఉపరితలం అంటే సర్ఫేస్ అని అర్థం కదా? అయితే కట్టడం బేస్‌కు పైభాగం మాత్రమేనా? ఉత్పత్తి సంబంధాలను తీసేస్తే మిగతా సమాజం అంత కేవలమైనదా? అసలు ఇట్లని మార్క్స్ ఎక్కడైనా చెప్పాడా? హిందూ దార్శనికుల మాయావాదానికి, దీనికీ అంత తేడా ఉన్నట్లు అనిపించదు, వాళ్ల వైకుంఠం బదులు ఇక్కడ పునాదిని కూకోబెట్టినట్లుంది.

బేస్ సూపర్‌స్ట్రక్చర్ : ఈ ప్రత్యయాలు వాస్తవాన్ని గ్రహించే ప్రయత్నంలో సహాయపడే రూపకాలు మాత్రమే. వాటిని వాస్తవ నిరూపణలని అనుకుంటే పొరపాటే. గమనించదగ్గ విషయం: మార్క్సిస్టు సిద్ధాంతం 'ఉపరితలం'లో భాగమే! పునాది గురించిన అవగాహన 'ఉపరితల' అంశమైన భావజాలంలోనే సాధ్యం. ఇది మార్క్స్ నేర్పిన పాఠం. క్యాపిటలిస్ట్ ఉత్పత్తి సంబంధాలు 'ఉపరితల' అంశాలైన కానూన్, భావజాలం లాంటి సపోర్టు లేక చాలాకాలం కొనసాగలేవు. అలా చూడబోతే ఉపరితల అంశాలే ఈ 'పునాది'కి రక్ష, వారంటీ పత్రాలు.

రెండో పాయింట్: ఏ ఒక్క అంశమైనా (ఒకే సమాజంలో) కొందరికి (ఉదా: దళితులకు) పునాది అంశం, ఇతరులకు 'ఉపరితల' అంశం ఎలా అవుతుంది? ఇది అర్థరహితం. ఇప్పుడెలాగూ క్యాపిటలిస్ట్ విప్లవం జోరుగా వీస్తోంది. నరేంద్ర మోడీ గెలుపు అందులో భాగమే. కొద్దికాలంలోనే మన సమాజం సంపూర్ణ క్యాపిటలిస్ట్ సమాజంగా మారే సూచనలు కనిపిస్తున్నాయి. ఇది మంచి అవకాశం, 20వ శతాబ్ది పార్టీ కమ్యూనిజం మధ్యవర్తిత్వం లేకుండా మళ్లీ మార్క్స్‌ను చదువుకోవడానికి.

– మాధవ
(వీక్షణం ఈమెయిల్‌కు వచ్చినది)

వీక్షణం ఆగిపోతుందంటే విచారం కలుగుతుంది. హైదరాబాద్‌లో తెలిసిన వారికి పత్రికకు సహాయం చేయమని అడిగితే, చాలామంది, మావోయిస్ట్ పార్టీ పత్రిక గురించి నువ్వెందుకు బాధపడతావు అని వ్యాఖ్యానించారు. వామపక్ష, అభ్యుదయవాదులు కూడ ఉమ్మడి సంస్థలలో తమ గత అనుభవాల ఆధారంగా పత్రికను చూస్తున్నట్లు కనబడుతుంది. కొంత ప్రయత్నం చేస్తే వీరి సహకారం పొందవచ్చు. సజయ చేసిన సూచన గురించి ఆలోచించాలి. రచనల విషయానికి వస్తే రచన వేసుకుంటామనో, వేసుకోమనో నిర్ణయం వీలైనంత త్వరగా తెలియజేస్తే మంచిది. ప్రస్తుతం ఆరు, ఏడు నెలలు గడిచినా పత్రికా నిర్వాహకుల నిర్ణయం తెలియడం లేదు.

– నరేంద్రమోహన్
ఆస్ట్రేలియా

వీక్షణం ఏప్రిల్ 2014 సంపాదకీయంలో ఈ దేశ పార్లమెంటరీ రాజకీయాల కపటత్వాన్ని, బూటకత్వాన్ని ఆరు దశాబ్దాలకు పైగా జరుగుతున్న ప్రజాప్రాతినిధ్య తంతును ఎన్నికల సందర్భోచితంగా చక్కగా వివరించి రాశారు. అసలు ఈ ఎన్నికల వ్యవస్థ తయారైన పద్ధతే ప్రజా పార్టీకి అవకాశం లేనిదనే నగ్నసత్యాన్ని తెలియజేశారు. ఒక నిజమైన ప్రజా ప్రత్యామ్నాయాన్ని అన్వేషించాల్సిన తక్షణావసరం ఈ దేశానిదని తెలియజేశారు. ఈ దేశంలోని సకల దుర్మార్గాలకు కన్నతల్లిగా పేరు తెచ్చుకున్న కాంగ్రెస్ పార్టీ గురించి, మత విద్వేషాలు రెచ్చగొట్టి పబ్బం గడుపుకున్న భారతీయ జనతాపార్టీ నాయకత్వంలోని ఎన్‌డిఏ కూటమి, ఇతర పార్టీల డొల్లతనాన్ని, కపటత్వాన్ని సంపాదకీయంలో చక్కగా వివరించినందుకు, ప్రత్యామ్నాయం వైపుకు ఆలోచింపజేసేలా సంపాదకీయం రాసినందుకు ధన్యవాదాలు. వీక్షణం ఒక అత్యద్భుతమైన రాజకీయార్థిక, సామాజిక మాసపత్రిక అని చదివిన ప్రతివారికి అర్థమైతది. ప్రతి గ్రంథాలయంలోనే కాక, పాఠశాలల, కళాశాలల విద్యార్థులకు అందుబాటులోకి పత్రికను తేవాలి.

– గడీల సుధాకర్ రెడ్డి
సిద్ధిపేట, మెదక్

(మిగతా 28వ పేజీలో...)

దేశానికి ఏం కానుంది?

ఎవరు అంగీకరించినా, అంగీకరించకపోయినా 2014 సార్వత్రిక ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ నాయకత్వంలోని నేషనల్ డెమొక్రటిక్ అలయన్స్ కూటమి ఘన విజయం సాధించి కేంద్ర ప్రభుత్వ అధికారాన్ని చేపట్టింది. మొత్తం పోలయిన వోట్లలో ఎన్‌డిఎ కూటమికి వచ్చిన వోట్లు మూడో వంతుకన్న తక్కువ అనీ, అందువల్ల ఇది అత్యధిక సంఖ్యాక ప్రజల ప్రాతినిధ్య ప్రభుత్వం కాదనీ కూడ వాదనలు వినిపిస్తున్నాయి. కాని ఈ ఎన్నికల నేపథ్యంలో చర్చించవలసిన విషయాలు ఈ అంకెల కన్న లోతయినవి.

పార్లమెంటరీ రాజకీయ పక్షాలలో అన్నిటికన్నీ ప్రజావ్యతిరేక పాలకవర్గ ముఠాల ప్రతినిధులేననీ, ఏ ఒక్కటైనా ప్రజానుకూల పార్టీ కాదనీ స్పష్టమైన అవగాహన ఉన్నవారు కూడ ఈ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం రాగూడదని కోరుకున్నారు. భాజపాను, ఎన్‌డిఎను వ్యతిరేకించినవారందరూ కాంగ్రెస్, యుపిఎలను సమర్థించే వారు కూడ కాదు. దేశంలోని సకల దుర్మార్గాలకూ కన్నతల్లి కాంగ్రెస్ అని, యుపిఎ పాలనలో దేశం బహుళజాతి సంస్థల ఇష్టారాజ్యంగా మారిపోయిందని భావించిన వారు కూడ భాజపా అధికారంలోకి రాగూడదనుకున్నారు. ఎన్నికల రాజకీయాలలో మరొక ప్రత్యామ్నాయం లేని దుస్థితిని, ఎన్నికల రాజకీయాలకు బైటి ప్రత్యామ్నాయం సుదూరంగా ఉండడాన్ని ఒక అనివార్య నిస్సహాయ స్థితిగా చూశారు. పది సంవత్సరాలుగా కాంగ్రెస్ – యుపిఎ పాలనలోని అవినీతి, అక్రమాలు, ప్రజావ్యతిరేక విధానాలు దేశవ్యాప్తంగా బలమైన అధికార వ్యతిరేక పవనాలను సృష్టించాయి. భాజపా – ఎన్‌డిఎ ఆ విధానాలకు వ్యతిరేకం కాదని ఇప్పటికే రుజువైనప్పటికీ, ఆ అధికార వ్యతిరేక పవనాలను వాడుకోవడంలో అవి విజయం సాధించాయి. దాదాపు పది సంవత్సరాలు సంఘపరివారం చేసిన ప్రచారాలు, నిర్మాణాలు, పద్ధతి ప్రకారం నరేంద్ర మోడీ ప్రతిష్టను పెంచడానికి జరిగిన ప్రయత్నాలు, కుల, మత సమీకరణలు, విద్వేషాలను రెచ్చగొట్టడం ద్వారా జరిగిన సమీకరణలు, విపరీతమైన ప్రచారసాధనాల మద్దతు అన్నీ కలిసి మోడీ – భాజపా – ఎన్‌డిఎ విజయానికి దారితీశాయి.

నిజానికి భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఇది మొదటిసారి కాదు. అటల్ బిహారీ వాజ్ పాయి ప్రధాన మంత్రిగా మూడుసార్లు (మొదటిసారి 13 రోజులు, రెండోసారి 13 నెలలు, మూడోసారి ఐదు సంవత్సరాలు) భాజపా కూటమి అధికారం చేపట్టింది. కాని ఈసారి ప్రత్యేకత ఈ భాజపా ప్రభుత్వానికి గుజరాత్ మారణకాండలో నరహంతకుడుగా పేరు తెచ్చుకున్న నరేంద్ర దామోదర్ దాస్ మోడీ ప్రధానమంత్రి అభ్యర్థిగా ముందు నుంచే ప్రచారమై, అందువల్లనే గెలిచామని అనుకుంటూ ఉండడం. ఇవాళ భారత ప్రధాన మంత్రిగా ఉన్న వ్యక్తికి భారత రాజ్యాంగ ప్రవేశిక లోని ప్రజాస్వామ్యం, లౌకికవాదం అనే మాటల మీద ఎటువంటి గౌరవం లేకపోవడం. గుజరాత్ మారణకాండ సమయంలో ప్రభుత్వాధికారంలో ఉండి ఆ మారణకాండను ఆపడానికి ఏ చర్యలూ తీసుకోకపోవడం, 'రాగద్వేషాలకు అతీతంగా ప్రజలందరినీ సమానంగా చూస్తాన'ని చేసిన ప్రమాణాన్ని పాటించకపోవడం చూసి స్వయంగా అప్పటి ప్రధానమంత్రి వాజ్‌పాయి కూడ మోడీ రాజధర్మాన్ని పాటించలేదని వ్యాఖ్యానించాడు. ఇవాళ అధికారంలో ఉన్న ప్రధానమంత్రి రాజ్యాంగ ఆదర్శాలకు, సహజ న్యాయ సూత్రాలకు వ్యతిరేకం కావడం మాత్రమే కాదు, ఆయన రెండు కీలక భూమికల మీద అధికారాన్ని కొనసాగించనున్నారు. అవి ఒకటి ఆయన నాలుగు దశాబ్దాలుగా శిక్షణ పొందిన మతోన్మాద సంఘ పరివార రాజకీయాలు, రెండు కార్పొరేట్ శక్తుల విచ్చలవిడి దోపిడీని అభివృద్ధిగా నమ్మజూపడం. ఈ రెండూ కూడ సమాజ విచ్ఛిన్నానికి, విద్వేషాలకు, హింసకు, నిర్వాసితత్వానికి, నిరుద్యోగానికీ, ఆకలికీ దుఃఖానికీ దారితీసేవే. ఘన విజయం సాధించి అధికారానికి వచ్చామని సంఘపరివారం సంబరపడుతుండవచ్చు గాని దాని విధానాల వల్ల అగ్నిపర్వతంగా మారనున్న, పేలనున్న అగ్నిపర్వత అధికారాన్ని చేపట్టారు.

సంఘపరివార విచ్ఛిన్నకర, హింసాత్మక విధానాలు భవిష్యత్తులో అమలవుతాయి అని జోస్యం చెప్పి వేచిచూడడం కూడ కాదు, ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేయకముందే ఎన్నికల ఫలితాలు వచ్చిన నాటినుంచే ఆ సూచనలు మొదలయ్యాయి. ఇది రాస్తున్న సమయానికి మొట్టమొదటి మంత్రివర్గ సమావేశం జరిగి, మంత్రివర్గ ఏర్పాటులోనూ, మంత్రుల ప్రకటనలలోను ఆ విధానాల సూచనలు కనబడుతున్నాయి.

సోషల్ మీడియాలో నరేంద్ర మోడీకి వ్యతిరేక వ్యాఖ్యలు చేశారనే పేరుతో లక్నోలో జరిగిన అరెస్టు, గోవాలో అరెస్టు ప్రయత్నం, కేసు, రానున్న రోజులలో భావప్రకటనా స్వేచ్ఛ మీద ఎటువంటి దాడులు జరగనున్నాయో చూపుతున్నాయి. ఇక అతితక్కువ మందికి అందుబాటులో ఉండే సోషల్ మీడియాలో భిన్నాభిప్రాయాన్నే సహించలేని సంఘ పరివారం వీథుల్లో బహిరంగ భిన్నాభిప్రాయ ప్రకటనను సహిస్తారని అనుకోలేం. అందుకు ఉదాహరణగా, మంత్రివర్గ ప్రమాణ స్వీకారానికి రెండు రోజుల ముందు పట్నాలో డా. జి.ఎన్. సాయిబాబా అరెస్టును నిరసిస్తూ ఏర్పాటయిన సభ మీద అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కార్యకర్తలు దాడి చేసి సభ జరగకుండా చేశారు. ఒకవైపు ఢిల్లీలో మంత్రివర్గ ప్రమాణ స్వీకారం జరుగుతుండగా అహ్మదాబాద్‌లో సంఘ పరివార్ శక్తులు దహనకాండకు పాల్పడ్డారు. మంగళూరులో హిందూ జనజాగృతి సమితి కార్యకర్తలు ఇకనుంచి మసీదుల్లో ఫజర్ అదాన్‌ను నిషేధించాలని కోరుతూ ఊరేగింపు జరిపారు. మోడీకి వీడ్కోలు సభలో గుజరాత్ శాసనసభలో రామమందిర నిర్మాణ ప్రస్తావనలు రావడం మాత్రమే కాదు, లౌకిక ప్రభుత్వ ప్రమాణ స్వీకార ఉత్సవంలో జై శ్రీరాం నినాదాలు చెలరేగాయి. అధికరణం 370 తొలగిస్తామని అధికారం చేపట్టిన వెంటనే ఒక మంత్రి ప్రకటించాడు. ఇవన్నీ ఒకదానికొకటి సంబంధం లేని విడివిడి ఘటనలు కావు. భవిష్యత్తు సూచనలు, హెచ్చరికలు. ఈ దేశంలో నిజమైన ప్రజాస్వామ్యాన్నీ, లౌకికతత్వాన్నీ, స్వావలంబననూ కోరుకునే ప్రగతిశీల శక్తులన్నీ తమ విభేదాలను పక్కనపెట్టి, మతోన్మాదానికీ, కార్పొరేట్ ప్రపంచీకరణకూ వ్యతిరేకంగా స్థూలమైన ఐక్యతను సాధించాలనీ, ప్రజా సమస్యలపై ఐక్య పోరాటాలకు ముందుకు సాగాలనీ చరిత్ర నిర్దేశిస్తున్నది. వీ


సంపాదకీయ వ్యాఖ్యలు

రెండు తెలుగు రాష్ట్రాల ప్రజా సమస్యలు

పాఠకులు ఇది చదివే సమయానికి తెలుగు ప్రజలకు రెండు రాష్ట్రాలు ఏర్పడి ఉంటాయి. గత ఎన్నికల ఫలితాల తర్వాత రెండు వారాలకు పైగా నిరీక్షణ ముగిసి, రెండు రాష్ట్రాలలోను ప్రభుత్వాలు ఏర్పడి ఉంటాయి. తెలంగాణలో కె. చంద్రశేఖర రావు ముఖ్యమంత్రిగా తెలంగాణ రాష్ట్ర సమితి ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్‌లో ఎన్. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా తెలుగు దేశం పార్టీ విభజనానంతర సమస్యల నుంచి రాష్ట్రాలను గట్టెక్కించడానికి ప్రయత్నిస్తారో, కొత్త సమస్యలు తెచ్చిపెడతారో భవిష్యత్తు చూపుతుంది. తెలంగాణ ఉద్యమ క్రమంలో వ్యక్తమైన ప్రజా ఆకాంక్షలను ఉద్యమాన్ని నిర్వహించిన రాజకీయ పక్షమైతేనే సవ్యంగా నెరవేర్చగలదని ప్రజలు భావించడంలో ఆశ్చర్యం లేదు. అయితే విపరీతంగా పెరిగిన ప్రజా ఆకాంక్షలను ఈ వ్యవస్థ పరిమితులలో పనిచేసే పాలకవర్గ ప్రభుత్వం నెరవేర్చగలదా అనుమానమే. అది కేవలం ఎన్నికల ప్రణాళికను అమలు చేయడమా, చేయకపోవడమా అనే సమస్య కాదు. ఎన్నికల ప్రణాళికలోకి అసలు ఎక్కని ప్రజాసమస్యలున్నాయి. ఎక్కినా ఈ పాలకవర్గాల కింద ఆచరణ సాధ్యంకాని సమస్యలున్నాయి. ఆచరణ సాధ్యమైనా ఈ పాలకులకు ఇష్టం లేని పరిష్కారాలున్నాయి. 'అభివృద్ధి' మాయాజాలానికి భ్రమసిపోయి ప్రపంచబ్యాంకుకూ, బహుళజాతి సంస్థలకూ ఊడిగం చేసి ప్రజావ్యతిరేక విధానాలు ప్రవేశపెట్టే ప్రమాదం ఉంది. వీటికి తోడు ఆరు దశాబ్దాల ఉమ్మడి రాష్ట్రంలో పేరుకుపోయిన సమస్యలు, నిశితమైన పునస్సమీక్ష ద్వారా తప్ప పరిష్కారం కాని సమస్యలు ఉన్నాయి. ఒక్కమాటలో చెప్పాలంటే తెలంగాణ భవిష్యత్తు సమస్యల మయంగా, ఒక్కొక్క పరిష్కారాన్ని అన్వేషిస్తూ, ఆచరణలోకి తెస్తూ సాగవలసిన కష్టభరిత ప్రయాణంగా ఉంటుంది. అటు ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు కూడ అంతే కష్టభరితంగా ఉండబోతుందనడంలో సందేహం లేదు. కొత్త రాజధాని నిర్మాణం దగ్గరినుంచి పరిష్కరించవలసిన ప్రజాసమస్యలెన్నో ఉన్నాయి. కాని అక్కడ అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం ప్రభుత్వం, దానికి సహకరించనున్న భాజపా ప్రధానమంత్రి ఇద్దరూ కూడ కార్పొరేట్ అనుకూల ప్రజావ్యతిరేక అభివృద్ధి నమూనాకు మొనగాళ్లుగా పేరుపడిన వారే. ఇద్దరూ ముఖ్యమంత్రులుగా ఆ విధానాలను అమలు చేసినవారే. అందువల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఇకముందు కూడ ప్రపంచబ్యాంకు విధానాలకు ప్రయోగశాలగా మారే అవకాశం ఉంది. రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టమే విశాఖపట్నం – చెన్నై పారిశ్రామిక పెట్టుబడుల కారిడార్ ప్రస్తావన చేసింది గనుక కొత్త ప్రభుత్వం వెయ్యి కి.మీ. సముద్ర తీరాన్నీ బహుళ జాతి సంస్థలకు కైంకర్యం చేసి లక్షలాది రైతులను, మత్స్యకారులను నిర్వాసితులను చేసే ప్రమాదం ఉంది. ఇప్పటికే థర్మల్, అణు విద్యుత్ ప్రాజెక్టులు, 1/70 చట్టాన్ని ఉల్లంఘిస్తూ సాగుతున్న బాక్సైట్ తవ్వకాలు, వాన్‌పిక్ వంటి ప్రజావ్యతిరేక పథకాలను, విధానాలను నిరసిస్తూ పోరాడుతున్న ప్రజలకు మరిన్ని సమస్యలు రానున్నాయి. మరిన్ని పోరాటాలకు సిద్ధపడవలసి ఉంది. పోరాట స్ఫూర్తి పెంచుకోవడమే రెండు తెలుగు రాష్ట్రాల ప్రజల కర్తవ్యం. వీ

మార్క్స్, ఎంగెల్స్‌ల రచనలు ఎవరి ఆస్తి?


ఇంటర్నెట్ మీద మార్క్సిస్ట్ ఇంటర్నెట్ ఆర్కైవ్‌గా *http://www.marxists.org* అనే సమగ్రమైన వెబ్‌సైట్ ఒకటుంది. దానిలో దాదాపు అరవై భాషలలో మార్క్స్ ఎంగెల్స్ ల రచనలతో పాటు వందలాది మంది మార్క్సిస్టు రచయితల పుస్తకాలు, వ్యాసాలు లక్షలాది పేజీల సమాచారం, విశ్లేషణలు ఉన్నాయి. అందరూ స్వచ్ఛందంగా పనిచేసే ముప్పైకి పైగా దేశాల కార్యకర్తలతో 2000లో ప్రారంభమైన ఈ వెబ్ సైట్ ప్రతి రోజూ ఏదో ఒక కొత్త రచనను (పాత రచనల ప్రతులను) కలుపుకుంటూ నెలకు కనీసం ఇరవై లక్షల మంది చూస్తున్న బహిరంగ, ఉచిత సైట్ గా ఉంది. ఈ సైట్ మీద ఉన్న మార్క్స్ ఎంగెల్స్ సమగ్ర రచనల మీద కాపీరైట్ తమకే ఉందని, అందువల్ల వాటిని ఈ బహిరంగ, ఉచిత సైట్ మీది నుంచి ఏప్రిల్ 30 లోపుగా తొలగించాలని బ్రిటిష్ ప్రచురణ సంస్థ లారెన్స్ అండ్ విషార్ట్ సైట్ నిర్వాహకులకు నోటీసు ఇచ్చింది. పాశ్చాత్య దేశాలలో ఉన్న కఠినతరమైన కాపీరైట్ చట్టాల ప్రకారం ఆ నోటీసు ప్రకారం సైట్ నిర్వాహకులు లారెన్స్ అండ్ విషార్ట్ కు హక్కు లేని ఇతర రచనలను మాత్రమే ఎవరైనా చూడవచ్చునని, ఆ హక్కు ఉన్న సంపుటాలను ప్రచురణకర్తల నుంచి కొనుక్కోవలసిందేనని ఒక వివరణ రాసిపెట్టారు. ఆ విధంగా మార్క్స్ ఎంగెల్స్ సమగ్ర రచనలు 50 సంపుటాలు ఉచితంగా, బహిరంగంగా ఎవరైనా చూసి, చదివి, డౌన్ లోడ్ చేసుకోగల స్థితి నుంచి లారెన్స్ అండ్ విషార్ట్ అనే సంస్థ వ్యక్తిగత ఆస్తి అయిపోయాయి. సొంత ఆస్తి కి వ్యతిరేకంగా జీవితాంతం పోరాడిన, సొంత ఆస్తి లేని సమాజాన్ని కలగన్న మార్క్స్ రచనలు ఇప్పుడు ఒక ప్రచురణకర్త సొంత ఆస్తి అయిపోయాయి. ఆ ప్రచురణ సంస్థ కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ గ్రేట్ బ్రిటన్ సహకారంతో ఏర్పడి, కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ సోవియట్ యూనియన్, ప్రోగ్రెస్ పబ్లిషర్స్ సహకారంతోనే ఈ మార్క్స్ ఎంగెల్స్ సమగ్ర రచనల రూపకల్పనలో పాలు పంచుకుంది. కనుక ఆ రచనల మీద తమకు హక్కు ఉన్నదని, అనువాదకులకు తాము పారితోషికం చెల్లించవలసి ఉందని, ప్రజాధనంతో నడిచే విశ్వవిద్యాలయాలకు అమ్మడం ద్వారా ఈ గ్రంథాలను బహిరంగంగానే ఉంచబోతున్నామని, ఇటువంటి మేధోహక్కులను గుర్తించకపోతే తమవంటి 'విప్లవ' ప్రచురణకర్తలు మనగలిగేది ఎట్లా అని లారెన్స్ అండ్ విషార్ట్ చాల వాదనలు చేస్తున్నది. అసలు మేధోహక్కును ఒక వ్యక్తికి చెందినదిగా గుర్తించవచ్చునా లేదా అని ఒకవైపు చర్చ జరుగుతుంటే దాన్ని ప్రచురణకర్తలకు ఇవ్వవచ్చునా అనేది ప్రశ్న. తెలుగు మేధో ప్రపంచంలో కాపీరైట్ల గురించి తెలిసిందీ, పాటిస్తున్నదీ తక్కువ గాని అంతర్జాతీయంగా, ముఖ్యంగా ఇంగ్లిష్ రచనా ప్రపంచంలో కాపీరైట్ల వివాదాలు చాల పెద్దవి. ఒక రచన ఒక వ్యక్తి సొంతమనీ, ఆ రచన చేసినందుకు ఆ వ్యక్తికి ప్రతిఫలం దక్కాలనీ, అంటే ఆ రచనను చదివేవారందరూ రచయితకు మేధోహక్కును గౌరవించి, ప్రతిఫలం ఇవ్వాలనీ వాదిస్తూ పెట్టుబడిదారీ వ్యక్తిఆస్తి భావధార ప్రారంభించిన చర్చ ఇది. దానికి అనుగుణంగానే కాపీరైట్, పేటెంట్ చట్టాలు రూపొంది, కఠినతరం కూడ అయ్యాయి. కాని ఇంటర్నెట్ వచ్చిన తర్వాత ఏ మేధో ఉత్పత్తిని అయినా సులభంగా కాపీ చేసి, ప్రచారం చేయడానికి అవకాశం వచ్చింది. ఇప్పుడు కాపీరైట్ కాదు, కాపీలెఫ్ట్ అనీ, క్రియేటివ్ కామన్స్ అనీ కొత్త ఆలోచనలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో మార్క్స్ రచనల మీద ఈ వివాదం చెలరేగడం హాస్యాస్పదం, పెట్టుబడిదారీ దుర్మార్గానికి మరొక నిదర్శనం. వీ




❖ **కులం క్యాన్సర్** – శేఖర్ కార్టూన్లు – మలుపు ప్రచురణ 62 పేజీలు, 1/4 క్రౌన్, రు. 175, ప్రతులకు: 2-1-1/5, నల్లకుంట, హైదరాబాద్ – 500 044




❖ **మహాకవి దాశరథి** – సాహిత్య సమాలోచన – సంపాదకులు: డా. గంటా జలంధర్ రెడ్డి – తెలుగు భాషా సాంస్కృతిక మండలి – 753 పేజీలు, 1/8 డెమీ, విడి ప్రతి రు. 500, ప్రతులకు: డా. గంటా జలంధర్ రెడ్డి, ఇ.నెం. 12-13-336, ఫ్లాట్ నెం. 465, స్ట్రీట్ నెం. 2, తార్నాక, సికిందరాబాద్ – 500 017; సెల్: 98482 92715; email: jalanderreddy@gmail.com అన్ని ప్రముఖ పుస్తకాల దుకాణాల్లో




❖ **ఏక్ కహానీ కె తీన్ రంగ్** – ఒక కథ మూడు రంగులు (సెల్‌ఫోన్ కథలు) – స్కైబాబ – 'నసల్' కితాబ్ ఘర్ – 40 పేజీలు, 1/8 డెమీ, రు. 30, ప్రతులకు: హాజీ బేగం, ఎం/ఒ. స్కైబాబ, కేశరాజపల్లి గ్రా. నల్లగొండ – 508202; అన్ని ప్రముఖ పుస్తకాల దుకాణాల్లో; eBook:www.kinige.com



❖ **అక్షర సమరం** – కవితల సంపుటి – తుంపాల శ్రీరామమూర్తి – సమతా ప్రచురణలు – 68 పేజీలు, 1/8 డెమీ, రు. 60, ప్రతులకు: తుంపాల శ్రీరామమూర్తి, 9-9-57/2, సమతా నిలయం, జోగవాని పాలెం, కొత్త గాజువాక, విశాఖపట్టణం – 530 026; ఫోన్: 0891 – 2516192, సెల్: 9440260280




❖ **నాటకం** – నాటిక – ప్రజా కళామండలి ప్రచురణలు – 67 పేజీలు, 1/8 డెమీ, రు. 20, ప్రతులకు: ఉన్నం నాగేశ్వరరావు, వడ్డపల్లి (పోస్ట్), సత్తెనపల్లి (మం), గుంటూరు; దిశ పుస్తక కేంద్రం; సహచర బుక్ మార్క్




❖ **నారాజ్యం** – పచ్చ చొక్కాల భోజ్యం – వాసిరెడ్డి వేణుగోపాల్ – ప్రకృతి పబ్లికేషన్స్ – 164 పేజీలు, 1/8 డెమీ, రు. 50, ప్రతులకు: వాసిరెడ్డి వేణుగోపాల్, బి-2, టెలికాం క్వార్టర్స్, కొత్తపేట్, హైదరాబాద్ – 500 060; సెల్: 90005 28717 email: vasireddy.venugopal@gmail.com



❖ **స్ఫూర్తి** – పాటలు – ప్రజా నాట్యమండలి – 367 పేజీలు, 1/8 డెమీ, రు. 200, ప్రతులకు: ప్రజాశక్తి బుక్‌హౌస్ అన్ని బ్రాంచీలు



❖ **తెలంగాణ జైత్రయాత్ర** (ఘంటాపథం) – ఘంటా చక్రపాణి – మలుపు ప్రచురణ – 314 పేజీలు, 1/8 డెమీ, రు. 200, ప్రతులకు: 2-1-1/5, నల్లకుంట, హైదరాబాద్ – 500 044




❖ **శివారెడ్డి పీఠికలు** – సంపాదకులు: పెన్నా శివరామకృష్ణ, గుడిపాటి – పాలపిట్ట బుక్స్ – 500 పేజీలు, 1/8 డెమీ, రు. 400, ప్రతులకు: పాలపిట్ట బుక్స్, 403, విజయసాయి రెసిడెన్సీ, 16-11-20/7/1/1, సలీంనగర్ కాలనీ, మలక్‌పేట్, హైదరాబాద్ – 500036; ఫోన్ 040-27678430; email: palapittabooks@gmail.com



❖ **ముజఫర్‌నగర్ మారణకాండ** – నిషిద్ధ మేఘాల్లోకి మా యాత్ర – అనిశెట్టి రజిత, భండారు విజయ – ప్రజాస్వామిక రచయిత్రుల వేదిక – 64 పేజీలు, 1/8 డెమీ, రు. 50, ప్రతులకు: అనిశెట్టి రజిత, 3-12-60, కుమార్‌పల్లి, హనుమకొండ – 506 001; సెల్: 98494 82462; భండారు విజయ, ఎచ్.ఐ.జి. బ్లాక్-1, ఫ్లాట్ -10, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ – 44; సెల్: 88019 10908



❖ **అగ్నిశిఖ** – ప్రరవే స్పందన – సంపాదకవర్గం: కె. సుభాషిణి, డా. నళిని, కొండేపూడి నిర్మల, అనిశెట్టి రజిత, శివలక్ష్మి – ప్రజాస్వామిక రచయిత్రుల వేదిక – 132 పేజీలు, 1/8 డెమీ, రు. 80, ప్రతులకు: అన్ని పుస్తక కేంద్రాలు / కె. సుభాషిణి, subhashini.gprec@gmail.com; 9440254730



❖ **నీలాగే ఒకడుండేవాడు!** – నందకిషోర్ కవిత్వం – 178 పేజీలు, 1/8 డెమీ, రు. 80, ప్రతులకు: విశాలాంధ్ర; ప్రజాశక్తి; నవోదయ; పాలపిట్ట; అన్ని ప్రముఖ పుస్తక కేంద్రాలు




❖ **శబ్దం** – ప్రజా సాంస్కృతికోద్యమ ప్రతిధ్వని – త్రైమాసిక పత్రిక – 52 పేజీలు, ఎ4 డెమీ, విడి ప్రతి రు. 15, వార్షిక చందా రు. 60, ప్రతులకు: జాన్, ఇ.నెం. 6-30, సర్వే నెం. 5/347, మోహన్‌రావు కాలనీ, బాలాజీనగర్, రంగారెడ్డి – 57; ఫోన్: 83414 72895; email: shabdampkm@gmail.com



❖ **కథ 2013** – సంపాదకులు: వాసిరెడ్డి నవీన్, పాపినేని శివశంకర్ – కథాసాహితి ప్రచురణ – 197 పేజీలు, 1/8 డెమీ, రు. 60, ప్రతులకు: విశాలాంధ్ర బుక్‌హౌస్; నవోదయ బుక్‌హౌస్; తెలుగు బుక్ షాప్; ప్రభవ; eBook:www.kinige.com



❖ **జగన్నాథ రథచక్రాలు** – శ్రీశ్రీ గురించి విమర్శావ్యాసాలు (1950-1986) – కె.వి.ఆర్. ప్రరవే స్పందన – కూర్పు: సింగంపల్లి అశోక్‌కుమార్ – శ్రీశ్రీ సాహిత్య నిధి – 100 పేజీలు, 1/8 డెమీ, రు. 50



❖ **శ్రీశ్రీకి జయహో** – అద్దేపల్లి రామమోహనరావు – కూర్పు: సింగంపల్లి అశోక్‌కుమార్ – శ్రీశ్రీ సాహిత్య నిధి – 64 పేజీలు, 1/8 డెమీ, రు. 30

పై రెండు ప్రతులకు: శ్రీశ్రీ సాహిత్య నిధి, 305, ప్రగతి టవర్స్, వీరయ్య వీధి, మారుతినగర్, విజయవాడ – 520 004; ఫోన్: 0866-6617375; సెల్: 98485 04649, 92462 77375; email : srisri_sahityanidhi@yahoo.com

రాష్ట్రపతి పాలన పొడిగింపు

రాష్ట్ర అసెంబ్లీని రద్దుచేసి, రాష్ట్రపతి పాలన కొనసాగించాలన్న కేంద్ర మంత్రివర్గ నిర్ణయానికి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ ఆమోద ముద్ర వేశారు. ఈ మేరకు రాష్ట్రపతి కార్యాలయం ఏప్రిల్ 28న ఉత్తర్వులు జారీచేసింది. రాష్ట్ర విభజన నేపథ్యంలో ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డి రాజీనామా చేయడంతో మార్చ్ ఒకటి నుంచి అసెంబ్లీని సుప్తచేతనావస్థలో ఉంచి, రాష్ట్రపతి పాలన విధించారు. ఆ గడువు ఏప్రిల్ 30తో ముగియనుంది. దాన్ని ఆరు నెలల పాటు కొనసాగించేందుకు అవకాశం ఉన్నప్పటికీ, ఎన్నికల కారణంగా సమావేశాలను నిర్వహించే అవకాశం లేదు. అందుకు గాను కేంద్ర ప్రభుత్వం ఏప్రిల్ 25న సమావేశమై అసెంబ్లీని రద్దు చేస్తూ, రాష్ట్రపతి పాలన కొనసాగించాలని కొత్తగా నిర్ణయం తీసుకుంది.

మాజీ ముఖ్యమంత్రి మృతి

మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి(80) గత కొంతకాలం నుంచి కాలేయ వ్యాధితో బాధపడుతూ మే 9న హైదరాబాద్‌లోని నిమ్స్ హాస్పిటల్‌లో చనిపోయారు. ఆయన 1935 ఫిబ్రవరి 20న నెల్లూరు జిల్లా వాకాడు గ్రామంలో జన్మించారు. 1990 నుంచి 1992 వరకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. 1998లో ఎంపిగా కూడా గెలిచారు.

మల్లాది సుబ్బమ్మ మృతి

ప్రముఖ స్త్రీవాద రచయిత్రి మల్లాది సుబ్బమ్మ (90) మే 15 హైదారాబాద్‌లోని ఒక ప్రైవేట్ హాస్పిటల్‌లో చనిపోయింది. ఆమె గుంటూరు జిల్లా, రేపల్లె మండలం, సోతార్లంక గ్రామంలో 1924 ఆగస్టు 2న జన్మించారు. రాష్ట్రంలో జరిగిన సారా వ్యతిరేక ఉద్యమానికి ఆమె నాయకత్వం వహించారు. స్త్రీ స్వేచ్ఛా, వికాసం వంటి పత్రికలకు సంపాదకత్వం వహించారు. చీకటి వెలుగులు, ఈ దేశం నాదేనా, క్రాంతి కిరణాలులతో పాటు అనేక రచనలు చేశారు.

కార్టూనిస్టు శేఖర్ మృతి

ఆంధ్రజ్యోతి కార్టూనిస్టు శేఖర్ (కంభాలపల్లి చంద్రశేఖర్) (49) గత కొంతకాలం నుంచి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ మే 19న హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ హాస్పిటల్‌లో చనిపోయారు. ఆయన నల్గొండ జిల్లా సూర్యపేటలో 1965 జూలై 16న జన్మించారు. ఆయన కార్టూన్ బొమ్మలు హిందీ, ఇంగ్లిష్, గుజరాత్, పంజాబీ మొదలైన పత్రికల్లో ప్రచురణ అయ్యాయి. ఆయన క్యాస్ట్ క్యాన్సర్, గిదీ తెలంగాణ, బ్యాంక్ బాబు, శేఖర్ ట్యూన్స్, పారా హూషార్ మొదలైన రచనలు రచించారు.

మున్సిపల్ ఎన్నికల ఫలితాలు

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో ఏప్రిల్ 6న మున్సిపల్ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల ఫలితాలు మే 12న వెలువడ్డాయి. తెలంగాణలో మొత్తం మున్సిపాల్టీలు 53, కార్పొరేషన్లు 3 ఉన్నాయి. అందులో కాంగ్రెస్ – 20 మున్సిపాల్టీలు, కార్పొరేషన్ –1, టిఆర్ఎస్ – 10 మున్సిపాల్టీలు, కార్పొరేషన్ – 1, టిడిపి – 7 మునిపాల్టీలు, బిజెపి – 2 మున్సిపాల్టీలు , ఇతరులు – 14 మున్సిపాల్టీలు, కార్పొరేషన్ – 1 గెలిచారు. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 92 మున్సిపాల్టీలు, 7 కార్పొరేషన్లు ఉన్నాయి, అందులో టిడిపి – 65 మున్సిపాల్టీలు, కార్పొరేషన్లు – 5, వైఎస్ఆర్‌సిపి – 17 మున్సిపాల్టీలు, కార్పొరేషన్లు –2 , ఇతరులు 10 మున్సిపాల్టీలు గెలిచారు.

మండల, జిల్లా పరిషత్ ఫలితాలు

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో ఏప్రిల్ 6న స్థానిక ఎన్నికలు జరిగాయి. తెలంగాణలో మొత్తం 444 జెడ్‌పిటిసి స్థానాలు ఉన్నాయి. ఈ ఫలితాలు మే 13న వెలువడ్డాయి. ఇందులో 441 స్థానాలకు ఎన్నికలు జరుగగా, టిఆర్ఎస్ –183, కాంగ్రెస్ – 161, టిడిపి – 50, వైఎస్ఆర్‌సిపి – 5, బిజెపి – 4, వామపక్షాలు – 7, ఇతరులు – 3 గెలిచారు. రెండు స్థానాలకు నామినేషన్లు దాఖలు కాలేదు. ఒక స్థానం హైకోర్టు ఆదేశాలతో పెండింగ్‌లో ఉన్నది. తెలంగాణలో 6480 ఎంపిటిసి స్థానాలకుగాను ఇందులో 6392 స్థానాలకు ఎన్నికలు జరిగాయి. టిఆర్ఎస్ –1828, కాంగ్రెస్ – 2233, టిడిపి – 996, బిజెపి – 269, వైఎస్ఆర్‌సిపి – 106, ఎంఐఎం – 18, వామపక్షాలు – 203, ఇతరులు – 555 స్థానాలు గెలిచారు. 69 స్థానాలు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డాయి. 19 స్థానాలకు నామినేషన్లు దాఖలుకాలేదు.

అలాగే ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 652 జెడ్‌పిటిసి స్థానాలు ఉన్నాయి. ఇందులో 651 స్థానాలకు ఎన్నికలు ఏప్రిల్ 6నే జరిగాయి. ఇందులో టిడిపి – 302, వైఎస్ఆర్‌సిపి – 210, కాంగ్రెస్ –1, ఇతరులు – 3 గెలిచారు. ఒక స్థానం ఏకగ్రీవంగా ఎన్నుకోబడింది. అలాగే 10109 ఎంపిటిసి స్థానాలు ఉన్నాయి. ఇందులో 9822 స్థానాలకు ఎన్నికలు జరిగాయి. టిడిపి – 5017, వైఎస్ఆర్‌సిపి – 3977, కాంగ్రెస్ – 139, ఇతరులు – 421 స్థానాలు గెలిచారు. 287 స్థానాలు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డాయి.

టిఆర్ఎస్ హత్య

టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ నక్సలైట్ కొనపురి రాములును మే 11న నల్గొండ జిల్లా, భువనగిరిలో గుర్తు తెలియని వ్యక్తులు చంపివేశారు. భువనగిరిలోని ఒక వివాహనికి వెళ్లగా ఈ సంఘటన జరిగింది. గతంలో తన అన్న అయిన మాజీ నక్సలైట్ సాంబశివుడిని 2011 మార్చ్ 26న వలిగొండ మండలం, సంగెం ధూంధాం కార్యక్రమంలో పాల్గొని వస్తుండగా గుర్తుతెలియని వ్యక్తులు చంపివేశారు. వీరిది నల్గొండ జిల్లా, వలిగొండ మండలం. దాసిరెడ్డిగూడెం గ్రామం.

అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ఏప్రిల్ 30, మే 7 తేదీల్లో శాసనసభల ఎన్నికలు జరిగాయి. ఫతితాలు మే 16న వెలువడ్డాయి. తెలంగాణలో మొత్తం శాసనసభ స్థానాలు 119 ఉన్నాయి. ఇందులో టిఆర్ఎస్ – 63, కాంగ్రెస్ – 21, టిడిపి – 15, బిజెపి – 5, ఎంఐఎం – 7, వైఎస్ఆర్‌సిపి – 3, సిపిఎం – 1, సిపిఐ – 1 బిఎస్‌పి – 2, ఇతరులు – 1 గెలిచారు. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం శాసనసభ స్థానాలు 175 ఉన్నాయి. ఇందులో టిడిపి – 102, వైఎస్ఆర్‌సిపి – 67, బిజెపి – 4, ఇతరులు –2 గెలిచారు. ఈ ఎన్నికలలో కాంగ్రెస్ ఒక్క స్థానం కూడా గెలువలేదు. వీ

ఎన్నికలు ముగిసాయి - హామీలు మిగిలాయి

ఈ ఎన్నికలలో మీడియా, కార్పొరేట్ శక్తులు, ధనం, మద్యం ప్రధాన పాత్ర పోషించాయనీ, ఇక మిగిలింది అధికారం కోసం రాజకీయ పార్టీలు ఇచ్చిన హామీలేననీ అంటున్నారు ఎ. నర్సింహారెడ్డి

జూన్ 2న ఏర్పడబోయే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల శాసనసభలకు జరిగిన ఎన్నికల్లో తెలంగాణలో 119 స్థానాల్లో 63 స్థానాలు టిఆర్ఎస్‌కు, ఆంధ్రప్రదేశ్‌లో 175 స్థానాల్లో 102 స్థానాలు టిడిపికి దక్కాయి. సంయుక్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రెండు రాష్ట్రాల శాసనసభలకు జరిగిన ఎన్నికలను పరిశీలించినట్లయితే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజలు సుస్థిర ప్రభుత్వాలనే కోరుకున్నారని స్పష్టమైంది. ఈ ఎన్నికలను స్థూలంగా విశ్లేషిస్తే సోషల్ మీడియా, సామాజిక మేధావులు ప్రజాభిప్రాయాన్ని మలిచేందుకు చేసిన ప్రచారం, కార్పొరేటు రంగం ప్రత్యక్షపాత్ర, ధన ప్రవాహం కొట్టొచ్చినట్లు కనిపిస్తాయి. దేశం మొత్తం మీద రు.300 కోట్లు పట్టుబడితే మన రాష్ట్రంలోనే రు.153 కోట్లు పట్టుబడినట్లు ఎన్నికల కమిషన్ తెలిపింది. ఈ ఎన్నికల్లో ధన ప్రవాహాన్ని గమనిస్తే భవిష్యత్‌లో కార్పొరేట్లు, కాంట్రాక్టర్లు, విద్య - వైద్య వ్యాపారులు, రియల్టర్స్ తదితర మహా కోటీశ్వరుల చేతిలో ప్రజాస్వామ్యం బందీ అవుతుందనే ఆందోళన కలగకమానదు. ఇటువంటి పరిస్థితుల్లో, నిత్యం సామాన్య ప్రజల పక్షాన పోరాటాలు చేసే ప్రజా సేవకులెవరూ పోటీ చేసి ఎన్నికల్లో గట్టెక్కలేరు.

ఈ ఎన్నికల ముందు ఆశ్చర్యకరమైన పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఈసారి ఎన్నికలలో ప్రజాసేవలతో ఏ మాత్రం సంబంధం లేని వ్యక్తులు నేర చరితగల వ్యక్తులు చాలా చోట్ల అభ్యర్థులుగా వచ్చారు. కొత్తవాళ్లు రావడం మంచిదే, కానీ వచ్చిన కొత్తవాళ్లు ఆయా సంబంధిత పార్టీల కార్యకర్తలు కాదు. బాగా డబ్బులున్నవారు, కార్పొరేట్ రంగానికి చెందిన వారు కొత్త ముఖాలుగా పలు పార్టీలలోకి వచ్చారు. అలాగే నామినేషన్లకు ముందు రోజున పార్టీలు ఫిరాయించారు. అప్పటి వరకు ఎడమొఖం పెడమొఖంగా ఉన్నవారు కలిసిపోయారు. టిడిపికి, కాంగ్రెస్ పార్టీకి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేది. కాని సీమాంధ్రలో చాలా మంది సీనియర్ కాంగ్రెస్ నేతలు టిడిపిలోకి వచ్చారు. మరికొందరు నామినేషన్లు వేయడానికి ముందు రోజు వరకు కేంద్ర మంత్రులుగా ఉన్నవారు, తెల్లారే సరికల్లా మోడీ మార్క్ బిజెపి కాషాయ జండాలు కప్పుకున్నారు. ఇక తెలంగాణలో టిడిపిలో ఎంఎల్ఎలుగా ఉండి, చివరి నిమిషంలో టిఆర్ఎస్‌లోకి చేరారు. తెలంగాణ ఉద్యమం ఉరవళ్లు పరవళ్లు తొక్కుతున్న సందర్భంలో ఉద్యమ వ్యతిరేకులుగా ఉన్నవారు టిఆర్ఎస్‌లో దూకారు. అప్పటి వరకు సమైక్యవాదులుగా ఉన్నవారు నిస్సిగ్గుగా టిఆర్ఎస్ అభ్యర్థులైనారు. వామపక్షాలని చెప్పుకునే సిపిఐ కాంగ్రెస్‌తో, సిపిఎం వైఎస్ఆర్‌సిపితో అవగాహనకు రావడం జరిగింది.

భారత ప్రజాస్వామ్యాన్ని చూసి ప్రపంచ దేశాలు నివ్వెరపోతున్నాయి. భారత్‌లో ప్రజాస్వామ్య విలువల్ని నోట్ల కట్టలతో హత్య చేశాయని పలు దేశాలు వాపోయాయి. ఈసారి జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో అభ్యర్థులు, పార్టీలు విలువలకు తిలోదకాలిచ్చాయి. చివరికీ పోస్టల్ బ్యాలెటుకు కూడ డబ్బులు ఇచ్చారంటే మన ప్రజాస్వామ్యం ఎంత జుగుప్సాకరంగా మారిందో అర్థమవుతుంది. ఓటుకు బహిరంగంగా వెలకట్టి కొనుగోలు చేశాయి. ఒక్కో ఓటుకు 500 నుంచి 1000 రూపాయల వరకు ఇచ్చారు. ఇక మద్యం ఏరులైపారింది. కోట్లాది రూపాయల నల్లధనం తెల్లధనంగా మారింది. గెలుపుకోసం ఎంతకైనా తెగించారు. గెలిస్తే చాలు దోచుకో వచ్చన్న ఆకాంక్షతో ఓటర్లను ప్రలోభ పెట్టడంలో పోటీ పడ్డారు. ఓటర్లు మాత్రం ఒక్కోరీతిలో ఓటు వేశారు. మున్సిపల్, జిల్లా, మండల పరిషత్ ఎన్నికలకు అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలకు ఓటింగ్‌లో తేడా చూపారు.

కాంగ్రెస్‌లో టిఆర్ఎస్ విలీనం కాబోతున్నదని చాలా కాలం నుండి వదంతులు వచ్చాయి. చివరికి విలీనం కాలేదు కదా, ఎన్నికల పొత్తు కూడ కుదుర్చుకోలేదు. కారణాలేమైనా టిఆర్ఎస్ కాంగ్రెస్‌లో విలీనం కాకపోవడం, ఎన్నికల పొత్తు కుదుర్చుకోకపోవడం శుభ పరిణామం. దీంతో తెలంగాణలోనైనా ఊపిరి నిలుపుకోవాలని ప్రయత్నించిన కాంగ్రెస్‌కు తీవ్రమైన దెబ్బ తగిలింది. తెలంగాణ ఇచ్చింది మేమేనని కాంగ్రెస్ చెప్పుకున్నా ప్రజలు ఆదరించలేదు. ఉద్యమ కాలంలో కాంగ్రెస్ మంత్రులు, ఎంఎల్ఎలు వ్యవహరించిన సరళి, కేంద్రంలో అధిష్ఠానం అనుసరించిన సాచివేత వైఖరి తెలంగాణ ప్రజల్ని బాధించింది. 1200 మంది ఆత్మబలిదానాలు చేసుకోవల్సి వచ్చింది. ఆత్మహత్యలు జరుగుతున్నా చలించకపోవడం, రాజశేఖరరెడ్డి, కిరణ్‌కుమార్‌ల ప్రభావంలో ఉండడం వంటివన్నీ ప్రజలు మరవలేదు. ప్రజలు ఉద్యమాలు చేస్తుంటే కాంగ్రెస్ మంత్రులు పదవులు అనుభవిస్తూ, ఉద్యమకారులపై కేసులు పెట్టించడం, పోలీసులతో కొట్టించడం తెలంగాణ ప్రజలు మరచిపోలేదు. మరోవైపు తెలంగాణలో కాంగ్రెస్‌కు స్టార్ క్యాంపేయినర్ కొరత, ఎన్నికలు జరుగకముందే నలుగురు మంత్రులు ముఖ్యమంత్రి పదవి ఆశించడం కూడా ప్రజలకు నచ్చలేదు. పైగా కాంగ్రెస్ పార్టీలోనే ఒకరిని ఓడించడానికి మరొకరు కుట్రలు చేయడం సాధారణమైన విషయంగా మారింది. మొత్తంగా చూస్తే తెలంగాణలో కాంగ్రెస్ ఓటమి స్వయంకృతం.

కాంగ్రెస్, టిఆర్ఎస్‌ల స్నేహం భగ్నం కావడం మంచి రాజకీయ పరిణామం అయితే, టిడిపి – బిజెపి కూటమి ఏర్పడడం ప్రమాదకర రాజకీయ పరిణామం. టిడిపి అధినేత చంద్రబాబునాయుడు టిడిపి-బిజెపి స్నేహాన్ని చారిత్రక అవసరంగా ప్రచారం చేశాడు. అది చారిత్రక అవసరం కాదు. రెండు రాష్ట్రాలకు తెలుగుదేశం పార్టీ చేస్తున్న తీవ్ర అపచారం. తెలుగుదేశం పార్టీకి ఆత్మహత్య సదృశ్యం. రాష్ట్రంలో

బలపడాలని దశాబ్దాల నుంచి బిజెపి, సంఘ్‌పరివార్ శక్తులు చేస్తున్న ప్రయత్నాలు ఇప్పటి వరకు జయప్రదం కాలేదు. వాటికి మిత్రులు కూడా దొరకలేదు. తెలుగుదేశం ప్రజా పునాదిని, నిర్మాణ శక్తిని కబళించి బిజెపి స్థిరపడే పరిస్థితి వచ్చింది. పొంచి ఉన్న ఈ ప్రమాదాన్ని లౌకిక శక్తులు గమనించకపోతే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో లౌకిక భవిష్యత్తే ప్రమాదంలో పడుతుంది. తెలంగాణలో మోడీ ప్రభావం చూపలేదు. అందుకు కారణం తెలంగాణ ప్రజల చైతన్యమే.

తెలంగాణ కొత్త రాష్ట్రంగా ఏర్పడుతున్న తరుణంలో రాష్ట్ర సాధనా గౌరవాన్ని ఎవరు దక్కించుకోవాలన్నదే ప్రధాన ప్రచార అంశంగా మారింది. తెలంగాణ ఇచ్చింది మేము కాబట్టి మమ్మల్ని గెలిపించండి అని కాంగ్రెస్, మేం ఒప్పుకోకపోతే కాంగ్రెస్ ఎలా ఇచ్చేది? కాబట్టి తెలంగాణ రాష్ట్ర సాధనలో మేమే కీలకమని బిజెపి, మా పోరాటమే లేకపోతే తెలంగాణ రాష్ట్రం వచ్చేదే కాదని, అందుకే తెలంగాణ సాధనలో అగ్రస్థానం మాదేనని టిఆర్ఎస్, ఇక ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు సానుకూలంగా ఉత్తరం ఇచ్చిన మమ్మల్ని విస్మరించడం కుదరదని తెలంగాణ టిడిపి మాట్లాడింది. ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమం జరిగినంత కాలం ముఖ్యపాత్ర నిర్వహించిన సంఘాలు, సంస్థలు, కమిటీలు, ప్రముఖుల పాత్ర దాదాపు కనుమరుగై పోయింది. అంతిమంగా తీవ్రంగా ఉద్యమించిన ప్రజలను, ప్రజా సంఘాలను ఈ ఎన్నికల నుంచి అన్ని పార్టీలు తెలివిగా దూరం పెట్టాయి.

తెలంగాణ కొరకు ఉద్యమించిన టిఆర్ఎస్, ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్ మధ్య గట్టి పోటీగా ప్రారంభమైన ఎన్నికల వాతావరణం చివరకు టిఆర్ఎస్‌కు అనుకూలంగా మారింది. చాపకింద నీరులా అనుకూల ఓటు పడింది. టిఆర్ఎస్‌పై, దాని నాయకుడు కె.చంద్రశేఖర్‌రావుపై ఎవరు ఏ విధమైన వ్యాఖ్యలు, విమర్శలు చేసినా తెలంగాణ ఉద్యమ నాయకునిగా ప్రజలు ఆయన్ను గుర్తించారు. హైదరాబాదు బహిరంగ సభలో మోడీ, పవన్ కల్యాణ్, చంద్రబాబు చేసిన వెకిలి వ్యాఖ్యలు తెలంగాణ వాదానికి బలం చేకూర్చాయి. 'మన రాష్ట్రం, మన ప్రభుత్వం' అని కెసిఆర్ ఇచ్చిన నినాదం, ఎన్నికల మ్యానిఫెస్టో టిఆర్ఎస్‌కు లాభించింది. కొత్త రాష్ట్రంలో అభివృద్ధి వేగవంతం కావాలంటే టిఆర్ఎస్ పార్టీ అధికారానికి రావాలని ప్రజాభిప్రాయాన్ని టిఆర్ఎస్ కూడగట్టడంలో సఫలీకృతమైంది. అయితే సీమాంధ్ర పార్టీలను చిత్తుగా ఓడించాలని ఆయన ఓటర్లకు విజ్ఞప్తులు చేసినప్పటికీ, ముఖ్యంగా టిడిపికీ తెలంగాణలో గట్టి పునాదులున్న పార్టీగా ఎన్నికల ఫలితాలు నిరూపించాయి. వైఎస్ఆర్ పార్టీకి ఒక ఎంపి, మూడు ఎంఎల్ఎ స్థానాలు దక్కాయి. టిడిపి, బిజెపి కూటమికి కాంగ్రెస్‌తో సమానంగా 20 స్థానాలు దక్కాయి. సిపిఐ, సిపిఎంలకు ఒక్కో స్థానం దక్కింది. ఎంఐఎంకు 6 స్థానాలు దక్కాయి.

తెలంగాణ ఇచ్చిన వారికా, తెచ్చినవారికా, మద్దతిచ్చిన వారికా – ఇదమిత్థంగా ఎవరికి ఓటేస్తారో పసిగట్టలేని విశ్లేషకులు హంగ్ ఏర్పడుతుందన్న అంచనాలను తోసిపుచ్చుతూ తెలంగాణ ప్రజలిచ్చిన తీర్పు – కెసిఆర్ నేతృత్వంలోని తెరాసను విస్పష్ట విజేతగా నిలబెట్టింది. అదే సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రముఖ నాయకులు సైతం ఓటమి చవిచూశారు.

టిఆర్ఎస్ పార్టీ అధికారానికి వస్తే తెలంగాణలో దొరల పాలన వస్తుందని మిగిలిన పార్టీలు దుమ్మెత్తి పోసాయి. కానీ వాస్తవం ఏమిటంటే దొరల పెత్తనాన్ని రక్షించడంలో ఏ పార్టీ తీసిపోలేదు. తెలంగాణలో దొరల పెత్తనం అంతం కాకుండా మొదటి నుండి అడ్డుకున్నది కాంగ్రెస్ పార్టీ. నైజాం నవాబుకు వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో దొరలందరూ గడీలను వదిలి పారిపోతే, మిలటరీని దించి, ఆపరేషన్ పోలో పేరుతో తెలంగాణ ప్రజలపై హింసాకాండ సాగించి, పారిపోయిన దొరలను మళ్లీ గ్రామాలకు తీసుకొచ్చింది కాంగ్రెసే. ఆ తర్వాత రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ కమిటీ సిఫార్సులకు భిన్నంగా, తెలంగాణ ప్రజాభిప్రాయానికి భిన్నంగా తెలంగాణ జిల్లాలను ఆంధ్రలో విలీనం చేసింది కాంగ్రెస్. ఆ తరువాత రాష్ట్రాన్ని పరిపాలించిన కాంగ్రెస్ కానీ, తెలుగుదేశం పార్టీ కానీ తెలంగాణ గ్రామసీమల్లో భూస్వామ్య వ్యవస్థ అవశేషాలను, దొరల పెత్తనాన్ని కాపాడుతూనే వచ్చాయి. ఫ్యూడల్ దౌర్జన్యాలకు వ్యతిరేకంగా అనేక ప్రాంతాల్లో దొరల పెత్తనాన్ని ప్రజలే ఎదిరించినపుడు సంఘ వ్యతిరేక శక్తులను రక్షించి, నక్సలైట్ల పేరుతో బూటకపు ఎన్‌కౌంటర్లు చేసి దొరలకు రక్షణగా నిలిచింది ఈ రెండు పార్టీలే. ఆ పార్టీల నుంచే ఉద్భవించిన టిఆర్ఎస్ కూడా దొరలకు అతీతంగా ఉంటుందను కోవాల్సిన అవసరంలేదు. దొరల పెత్తనాన్ని బలహీనం చేసి గ్రామసీమల్లో ప్రజాస్వామిక వాతావరణాన్ని నెలకొల్పడానికి అవసరమైన భూ సంస్కరణల గురించి ఈ ఎన్నికల సందర్భంలో ఏ పార్టీ మాట్లాడలేదు.

సామాజిక తెలంగాణ కావాలని అనేక మంది మేధావులు, సంస్థలు కోరుతున్నాయి. సామాజిక తెలంగాణ అంటే ఏమిటో, దాని రూపురేఖలు ఎలా ఉంటాయో ఎవరూ స్పష్టంగా చెప్పడం లేదు. కానీ పాలక పార్టీలు బలహీనవర్గాలను ఆకర్షించడానికి సామాజిక న్యాయాన్ని పదవుల పంపిణీ అంశానికి కుదిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రానికి బిసిని ముఖ్యమంత్రి చేస్తానని చంద్రబాబు ప్రకటించారు. తనది కాకపోతే ఎవరికైనా దానం చెయ్యొచ్చు అన్నట్టు చంద్రబాబు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బిసిని ముఖ్యమంత్రి చేస్తాననకుండా తెలంగాణలో చేస్తామని ప్రకటించడంలోనే కపటత్వం కనబడుతుంది. దళితుణ్ణి ముఖ్యమంత్రిని చేస్తామని ప్రకటించిన టిఆర్ఎస్ దాని గురించి పెద్దగా మాట్లాడలేదు. ఈ పార్టీలన్ని ఓట్ల కోసం బలహీన వర్గం గురించి కొంగజపం చేయడం తప్ప వాటి నినాదాల్లో నిజాయితీ లేదు. బిసిల నుంచి గాని, ఎస్‌సిల నుంచి గాని, మహిళల నుంచి గాని, మైనారిటీల నుంచి గాని ముఖ్యమంత్రులైతే ఆహ్వానించాల్సిందే. అయితే ఆ తరగతుల నుంచి వ్యక్తులు ముఖ్యమంత్రులైనంత మాత్రాన ప్రజలకేదో ఒరిగిపోతుంది అనుకోవడం వట్టి భ్రమ. ఇప్పటికే దేశంలో, అనేక రాష్ట్రాల్లో పాలక పార్టీల నుంచి బలహీనవర్గాల, మహిళ ముఖ్యమంత్రులు అనేక మంది పరిపాలించారు. ఇప్పుడూ అధికారంలో ఉన్నారు. అయినా వారు పాలకవర్గాల ప్రయోజనాలను కాపాడారు, పాలక పార్టీల విధానాలను అమలు జరిపారు తప్ప బలహీనవర్గాలకు చేసింది ఏమీలేదు. బలహీనవర్గాల ఓట్ల కోసం ఇటువంటి చౌకబారు ప్రచారాలను మాత్రం చేయడం ఎన్నికలప్పుడు పాలక పార్టీలకు ఆనవాయితీ అయిపోయింది. ఇప్పుడూ అదే జరిగింది.

నవ తెలంగాణ నిర్మాణం కావాలంటే ఇప్పుడు కావాల్సింది

సరళీకరణ విధానాలు కాదు. ప్రపంచీకరణ అభివృద్ధి నమూనాకు ప్రత్యామ్నాయ విధానాలు కావాలి. గ్రామీణ ప్రజల జీవన పరిస్థితి మెరుగుదలకు భూమి సమస్య కీలకంగా ఉంది. పేదలకు భూమి పంచకుండా పేదరికం నిర్మూలించలేం. సమగ్రాభివృద్ధి, సామాజిక న్యాయం, సామరస్యం, వికేంద్రీకరణ, ప్రజా సంక్షేమం, కొత్త రాష్ట్ర భవిష్యత్తుకు కావల్సిన కీలకాంశాలని అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ పార్టీ గుర్తించాలి. ఎన్నికల ప్రచారం సందర్భంగా కెసిఆర్ ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమైతే ప్రజల ముందు దోషిగా నిలబడవలసి వస్తుంది. ఇప్పటి వరకు అభివృద్ధి అంతా హైదరాబాదు కేంద్రంగానే సాగింది. తెలంగాణ సమగ్రంగా అభివృద్ధి చెందాలంటే హైదరాబాదుకు దూరంగా ఉన్న ప్రాంతాల్లో కొన్ని భారీ పారిశ్రామిక కేంద్రాలను అభివృద్ధి చేయాలి. మౌలిక సదుపాయాల ఏర్పాటు కూడా వికేంద్రీకరణ జరగాలి. ముఖ్యంగా నీటి వనరుల వినియోగంపై శాస్త్రీయ ప్రణాళిక కావాలి. చెరువులు, బోర్లు, ప్రాజెక్టులు ఈ మూడింటినీ సమన్వయంతో నిర్మించి నిర్వహించినప్పుడే తెలంగాణ గ్రామీణ ప్రాంతాలకు, కరువు ప్రాంతాలకు నీటిని అందించగలం. తెలంగాణలో దళితులు, గిరిజనులు, మైనారిటీలు, వృత్తిదారులను కలుపుకుంటే జనాభాలో సగానికి పైగా ఉంటారు. అన్ని రంగాల్లోనూ ఈ తరగతుల వెనుకబాటు తెలంగాణ రాష్ట్ర వెనుకబాటుకు ఒక ముఖ్యకారణం. విద్య, ఉపాధి, వైద్యంలకు బడ్జెట్ వనరుల కేటాయింపు జనాభా నిష్పత్తికి అనుగుణంగా జరిపి ఈ తరగతులపై తక్షణం శ్రద్ధ పెట్టినప్పుడే సామాజిక న్యాయం సాధ్యమవుతుంది.

తెరాస నిన్నటివరకు ఉద్యమ పార్టీ. ప్రభుత్వాలను, పార్టీలను వివిధ అంశాలపై నిలదీసేది. తెలంగాణకు అన్యాయం జరుగుతుందంటూ ఆ పార్టీ అధినేత కెసిఆర్ అటు ప్రభుత్వాన్ని, ఇటు రాజకీయ పార్టీలను నిగ్గదీసి అడిగిన సందర్భాలు ఎన్నో. అయితే ఇప్పుడు పరిస్థితి మారింది. ఉద్యమ నేతగా వివిధ సమస్యల పరిష్కారానికి చేసిన డిమాండ్లు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చే బాధ్యత ఆయన నేతృత్వంలోని ప్రభుత్వానిదే. అదే సమయంలో అభివృద్ధి పైనా దృష్టి పెట్టాలి. ఇవన్నీ కెసిఆర్‌కు సవాలుగా నిలవనున్నాయి. ఎందుకంటే టిఆర్ఎస్ పార్టీలో గెలిచిన వారిలో అనేకమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు, కార్పోరేట్ కళాశాలలు, హాస్పిటల్స్ నడిపేవారు, ధనవంతులు, సంప్రదాయ భావాలు కలిగినవారు ఉన్నారు. ప్రజలను, ప్రజావసరాలను విస్మరించి మాట తప్పితే కాంగ్రెస్‌కు పట్టిన గతే పట్టక తప్పదు. తెలంగాణ నవనిర్మాణానికి తక్షణం చేయవల్సిన పనులు, నిర్ణీత కాలవ్యవధిలో చేయగలిగే పనులు, దీర్ఘకాలంలో ప్రణాళిక బద్ధంగా చేయవలసిన పనులున్నాయి. అందువలన అభివృద్ధి వ్యూహాన్ని సైతం ఉద్యమస్ఫూర్తితో అమలు పరచాల్సి వుంది. రైతులకు రు. ఒక లక్ష లోపు రుణాలు మాఫీ, పేదలకు రు. 3 లక్షలతో రెండు పడక గదుల ఇల్లు, భూమిలేని ఎస్‌సి, ఎస్‌టి కుటుంబాలకు 3 ఎకరాల సాగు భూమి, అమరవీరుల కుటుంబాలకు రు. 10 లక్షల చొప్పున ఆర్థిక సాయం, కుటుంబానికో ఉద్యోగం, నియోజకవర్గానికి లక్ష ఎకరాలకు సాగునీరు, వృద్ధులు, వితంతువులకు రు. వెయ్యి, వికలాంగులకు రు. 1500 చొప్పున పించను. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు తెలంగాణ స్పెషల్ ఇంక్రిమెంటు, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలు, దళితుల అభివృద్ధికి ఐదేళ్లలో రు. 50వేల కోట్ల ఖర్చు ఇలాంటి అనేక హామీలు అమలు చేయాల్సి ఉంటుంది.

పార్టీలన్నీ ప్రణాళికలు విడుదల చేశాయి. అలవిగాని హామీలు, చిత్తశుద్ధి లేని వాగ్దానాలతో ఇవి నిండి ఉన్నాయి. వ్యవస్థలో తేవల్సిన మౌలిక మార్పుల నుంచి ప్రజల దృష్టిని పక్కకు మళ్లించేందుకు ఆచరణ సాధ్యం కాని హామీలు, అవసరం లేని హామీలు, అసాధ్యమైన హామీలు, బడ్జెట్‌కు మించిన హామీలతో ప్రత్యర్థులకన్నా తామే గొప్పని, తామే తెలంగాణను ముందుకు తీసుకెళ్తామని వాగ్దానాలు పుంఖాను పుంఖాలుగా చేశాయి.

మరోవైపు చంద్రబాబు సీమాంధ్రను సింగాపూర్‌గా రూపొందిస్తానని, ఆంధ్రప్రదేశ్‌ను భూతల స్వర్గంగా మారుస్తానన్నాడు. హైద్రాబాద్ అభివృద్ధి నేనే చేశానని, అంతకంటె ఉన్నతమైన అభివృద్ధి సీమాంధ్రలో సాధిస్తానని టిడిపి నేత చంద్రబాబు ఊదరగొట్టాడు. నిజానికి హైద్రాబాద్ అభివృద్ధి విధ్వంసకరమైనది, కార్పొరేట్ అనుకూలమైనది. పర్యావరణానికి విఘాతం కలిగించేది. అలాంటి అభివృద్ధికి నరేంద్రమోడీ ప్రధాని అయితే మనకు కావల్సిన నిధులు వస్తాయని, ఫలితంగా పరిశ్రమలు పెరిగి యువతకు ఉపాధి దొరుకుతుందని ప్రచారం చేశారు. ఉమ్మడి రాష్ట్రానికి తొమ్మిది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు ప్రపంచీకరణ సంస్కరణలు అమలు జరిపి ప్రపంచబ్యాంకు ప్రసంశలు పొందిన వ్యక్తి. భూస్వామ్య వర్గానుకూలత కలిగివుండి రైతాంగ మౌలిక సమస్యల పరిష్కారం వైపు ఏనాడు ప్రయత్నించలేదు. పైగా వ్యవసాయం దండుగ అని మాట్లాడాడు. సామ్రాజ్యవాదులతో, పెట్టుబడిదారులతో మిలాఖతయిన పార్టీ టిడిపి. కాంగ్రెస్‌కు భిన్నమైన విధానాలు ఏమి బాబు వద్దలేవు. 2002లో మోడీ ఆంధ్రప్రదేశ్‌కు వస్తే అరెస్టు చేస్తానన్న వ్యక్తి ఎలాగన్న అధికారంలోకి రావాలన్న తపనతో తిరిగి మోడీతోనే జతకట్టాడు.

ఆంధ్రప్రదేశ్ ప్రజలు చంద్రబాబు నాయకత్వాన్ని ఆహ్వానించారు. కొత్త రాష్ట్రాన్ని అభివృద్ధి చేయగల దక్షత, పరిపాలనా అనుభవం ఆయనకే ఉందని భావించారు. నరేంద్రమోడీ, పవన్‌కల్యాణ్ జత కలవడం టిడిపికి కలిసి వచ్చింది. జగన్ వైఎస్ఆర్‌సిపి 67 సీట్లతో సరిపెట్టుకోవల్సి వచ్చింది. వామపక్షాలకు ఒక్క సీటు దక్కలేదు. బిజెపి 4 సీట్లు సాధించింది. అందువల్ల పొత్తులు, వాగ్దానాలు ఎలా ఉన్నప్పటికీ ప్రజలు సానుకూల ఓటుతో టిడిపికి ఏకపక్ష మెజారిటీ ఇచ్చారు. దేశమంతా ప్రజలు అవినీతిని వ్యతిరేకిస్తున్న వాతావరణం, పది సంవత్సరాల యుపిఎ ప్రజా వ్యతిరేక పాలన, అనేక అభియోగాలు ఎదుర్కొంటున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ అధినేత జగన్‌మోహన్‌రెడ్డికి ప్రతికూలమైంది. బలమైన ప్రతిపక్షపాత్ర ఆయనకు దక్కింది. సీమాంధ్రలో కాంగ్రెస్ ఖాతా తెరవలేదు. రాష్ట్రాన్ని మళ్లీ ఐక్యం చేస్తానని జై సమైక్యాంధ్ర పార్టీ నెలకొల్పిన మాజీ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి జీరో అయినారు. ఆయనను ప్రోత్సహించిన లగడపాటి రాజగోపాల్, సబ్బంహరి, ఉండవల్లి అరుణ్‌కుమార్‌లు మధ్యలోనే తప్పుకున్నారు. తమ్ముణ్ణి పోటీ చేయించిన సొంత నియోజకవర్గం పీలేరు కూడా కిరణ్‌కు దక్కలేదు. మొత్తం మీద రాష్ట్ర విభజన ప్రభావం ఈ ఎన్నికలపై ఏ మాత్రం చూపలేదు.

తెలంగాణలో టిఆర్ఎస్, ఆంధ్రప్రదేశ్‌లో టిడిపి అధికారానికి వచ్చినా ప్రపంచీకరణ విధానాలకు భిన్నంగా పరిపాలిస్తారని అనుకోలేం. సరళీకరణ విధానాలను కాంగ్రెస్ ప్రారంభించింది. బిజెపి

సీమాంధ్ర ధనికులకు బలైన కాంగ్రెస్

సీమాంధ్రలోనూ, తెలంగాణలోనూ కాంగ్రెస్ ఘోర పరాజయానికి ఆ పార్టీ నాయకుల స్వార్థపర ప్రయోజనాలే కారణమనీ, ముఖ్యంగా సీమాంధ్ర పెట్టుబడిదారీ నాయకుల లాభాల కోసమే కాంగ్రెస్ పార్టీని బలిచేశారనీ అంటున్నారు టంకశాల అశోక్

ఈ శీర్షికకు అర్థం ఇతరాత్రా కాంగ్రెస్ గొప్పదని కాదు. సీమాంధ్ర ధనికులు అనే వర్గంలేనట్లయితే గొప్పగా పరిపాలించేదని, ఈసారి ఎన్నికలలో గెలిచి ఉండేదని కాదు. ప్రస్తుత చర్చ కేవలం ఆంధ్రప్రదేశ్ విభజన, కాంగ్రెస్ ఓటమి అనే సందర్భానికి పరిమితమైనది.

చర్చ సారాంశాన్ని ముందుగా కొద్ది మాటల్లో చూద్దాం. 1956లో తెలంగాణ, సీమాంధ్రుల విలీనం జరిగింది సీమాంధ్ర ధనికుల ప్రయోజనాల కోసం, వారి ప్రయత్నాల వల్ల. అప్పటి నుంచి మొదలుకొని వివిధ ఉల్లంఘనలన్నీ జరిగింది వారి ప్రయోజనాల కోసం. ఉల్లంఘనలపై తెలంగాణలో తలెత్తిన నిరసనలను ఉపేక్షించడం, అణచి వేయడం, మభ్యపెట్టడం జరిగింది వారి ప్రయోజనాల కోసం. చివరకు ఆంధ్రప్రదేశ్‌ను విభజించక తప్పని పరిస్థితులు ఏర్పడింది వారి ప్రయోజనాల వల్ల. ఇంతా జరిగిన తర్వాత, ఇవే వర్గాలు, విభజనానంతర తమ ప్రయోజనాలు సురక్షితంగా కొనసాగేందుకు టిడిపి, బిజెపి పార్టీల వెంట చేరాయి. లేదా వైఎస్ఆర్‌సిపి వెంట. వాటిలో ఏది గెలిచినా తమ ప్రయోజనాలకు ప్రమాదం లేదు. ఈ క్రమంలో ఇప్పుడు ప్రవాహంలో వారు మాత్రం తేలి ఉన్నారు. కాంగ్రెస్ మునిగిపోయింది.

ఇందులో మరొక విశేషం ఉంది. కాంగ్రెస్‌కు ఈ 'మునుగుడు' ప్రమాదం సీమాంధ్రలోనేగాక తెలంగాణలోనూ ఎదురైంది. అక్కడి ప్రాబల్య వర్గాలు తమ ప్రాబల్య వ్యవహరణ కారణంగా రాష్ట్రం చీలే స్థితిని సృష్టించి కాంగ్రెస్‌ను ముంచాయి. తెలంగాణలోని ప్రాబల్య వర్గాలు తమ ప్రయోజనాల కోసం సీమాంధ్ర ధనికులకు 'ఊడిగపు వర్గాలు'గా వారితో కొల్యాబరేటర్స్ వ్యవహరించి, ప్రజల ఉద్యమ ధాటి కారణంగా విభజనకు పరోక్ష కారకులయ్యారు. అయితే, సీమాంధ్రులకు ఎక్కేందుకు వేరే పడవలు దారి దొరికాయి. కాంగ్రెస్ మునిగినా వారు తేలి ఉన్నారు. అందుకు భిన్నంగా తెలంగాణలోని ఈ ఊడిగపు వర్గాలకు వేరే పడవేదీ లేదు. అందువల్ల తాము జలసమాధి పొందడం సరేసరి కాగా, కాంగ్రెస్ పడవను ఇక్కడా మునక వేయించారు.

అంతిమ దృశ్యం ఎట్లా ఉంది? కాంగ్రెస్ రెండు చోట్లకూడా ధనిక – ప్రాబల్య వర్గాలకు బలైంది. సీమాంధ్ర ప్రాబల్యవర్గం 1956 నుంచి 2014 వరకు తన ప్రయోజనాలను నెరవేర్చుకుంది. అవే ప్రయోజనాల కారణంగా ఆంధ్రప్రదేశ్ చీలినప్పటికీ, 2014 జూన్ నుంచి తన ప్రయోజనాలు సురక్షితమయ్యే ఏర్పాట్లు చేసుకుంది. తెలంగాణ ప్రాబల్యవర్గం మొదట సీమాంధ్ర ధనికులకు ఊడిగపు తరగతిగా, తర్వాత కుమ్మక్కు తరగతిగా మారి ఇక ఇప్పుడేమి మిగలని తరగతిగా మిగిలింది. రాజకీయాధికారం లేదు. కొత్త పడవలేవీ తయారు చేసుకోలేదు. చెదురు మదురుగా తప్ప ఒక తరగతిగా టిఆర్ఎస్ లేదా బిజెపి పడవలనెక్క

కొనసాగించింది. గత 10 ఏళ్లలో సంస్కరణలు వేగవంతం చేయడంలో, విస్తృతం చేయడంలో కాంగ్రెస్ విఫలమైందని, తాను వస్తే సంస్కరణలు ఇంకా జోరుగా, సమర్థవంతంగా అమలు చేస్తానని బిజెపి చెప్తున్నది. తెలుగుదేశం పార్టీ ఈ రాష్ట్రంలో సంస్కరణలను ప్రారంభించిన పార్టీ. టిఆర్ఎస్ కాంగ్రెస్‌తో కలిసి ప్రభుత్వంలో ఉండి సంస్కరణల అమలులో భాగస్వామి అయ్యింది. ఇప్పుడు కూడా ఆ పార్టీలు భిన్నమైన, ప్రజానుకూలమైన ప్రత్యామ్నాయ విధానాలను అనుసరిస్తామని చెప్పలేదు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి చంద్రబాబు తోడ్పడుతాడని ప్రజలు ఎన్నో భ్రమలు పెట్టుకున్నారు. చంద్రబాబు పాత పద్ధతులు తిరిగి కొనసాగిస్తే ప్రజల తిరస్కారాన్ని చవి చూడవలసి వస్తుంది. కాబట్టి విధానాలు మార్చుకొని వనరులు సమకూర్చుకొని పారదర్శకంగా పాలన సాగించవలసి ఉంటుంది.

కొత్తగా ఏర్పడబోతున్న ఈ రెండు రాష్ట్రాలలోనూ గెలుపొందిన పార్టీలు ప్రజల ఆశలూ, ఆవేదనలను గమనంలో పెట్టుకుని అర్థవంతమైన అభివృద్ధి కోసం, సమగ్ర దృక్పథంతో సుహృద్భావ పూర్వకంగా వ్యవహరిస్తాయని ఆశిద్దాం. తెలంగాణ పునర్నిర్మాణానికి నాయకత్వం వహించిన టిఆర్ఎస్, స్వర్ణాంధ్ర నిర్మాణం తమ వల్లనే సాధ్యమంటున్న చంద్రబాబు నాయుడులపై ప్రజలు ఉంచిన విశ్వాసానికి అనుగుణంగా పరిపాలన సాగించడం అవసరం. బిజెపితో చెలిమి రీత్యా లౌకికతత్వ పరిరక్షణ కూడా ఒక కీలక కర్తవ్యమవుతుంది. భూ పంపిణీ, కనీస వేతనాల అమలు, చిన్న సన్నకారు రైతులకు రుణాలు, మహిళలకు, మైనారిటీలకు రక్షణ కల్పించడం ద్వారా ప్రజా సంక్షేమానికి న్యాయం చేయవచ్చు. ప్రజల మధ్య సామరస్యాన్ని విచ్ఛిన్నం చేసే అసాంఘిక శక్తుల పట్ల, విద్వేషాలను రెచ్చగొట్టే మతతత్వశక్తుల పట్ల కఠినంగా వ్యవహరించి సామరస్యాన్ని కాపాడినప్పుడు కొత్త రాష్ట్రాభివృద్ధికి అనువైన వాతావరణం ఏర్పడుతుంది. ప్రజల తీర్పు అందరికీ శిరోధార్యమైనప్పటికీ శ్రమజీవుల, పేదల, అలక్షిత వర్గాల శ్రేయస్సు కోసం, హక్కుల కోసం ఉద్యమాలు చేయక తప్పదు. ఇప్పటి వరకు జరిగిన ఎన్నికల్లో చేసిన హామీలల్లో సగం అమలు చేసిన ప్రజలకు ఇప్పుడున్న కష్టాలు ఉండేవి కావు. అందువలన ప్రజాస్వామికవాదులు ప్రజలను జాగృతపరుస్తూ అప్రమత్తంగా ఉండడం అవసరం.

(రచయిత ఉపాధ్యాయ ఉద్యమనాయకులు, రాజనీతిశాస్త్ర విద్యార్థి) వీ

లేదు. ఆ పరిస్థితిలో మిగిలింది కొత్త అధికార పార్టీ వద్ద లాబీయింగ్‌లు చేసుకోవడం.

ఇదిగాక మరొక పద్ధతి కూడా ఉంది. లేదా రెండున్నాయి. అవి కొంతలో కొంత ఆసరగా ఉంటాయి. అవేమిటో వారికి తెలియనివి కాదుగాని, అయినా మనం ప్రస్తావించుకోవచ్చు. వాటిలో మొదటిది, సీమాంధ్ర కాంట్రక్టర్లకు, ఇతర పెట్టుబడిదారులకు తెలంగాణలో బినామీ కాంట్రాక్టుదారులుగా మారడం, పరస్పర వివాహ సంబంధాల వంటివన్నమాట. ఈ రెండు ఇప్పటికే ఉన్నాయి గదా, కొత్తగా చేసేదేమిటి అని ఎవరైనా అనవచ్చు. నిజమే, ఇవి ఇప్పటికే ఉన్నాయి. కాని వాటిని ఇంకా పెంచుకోవలసిన అగత్యం ఇప్పుడు ఏర్పడుతున్నది గనుక, ఆ పని చేయవచ్చునని చెప్పడమన్నమాట.

ఇక రెండవది 'దేశానికి కొత్త ఆశ'గా మారిన బిజెపిలో చేరడం. ప్రజలకు చూపేందుకు అదొక మంచి 'పాజిటివ్' ప్రాతిపదిక అవుతుంది. ఇక్కడ బిజెపికి బలం తక్కువై ఖాళీలు చాలా ఉండడం అనువుగా ఉంటుంది. కేంద్రంలో బిజెపి అధికారం కారణంగా తమ పనులు జరుగుతాయి. జాతీయ స్థాయిలో కాంగ్రెస్ దెబ్బతిన్న తీరును, 2019 నాటికి సోనియా ఆరోగ్యం – క్రియాశీలత ఏవిధంగా ఉండేదీ రాహుల్‌గాంధీ ఎదుగుదల ఏవిధంగా ఉండగలదో తెలియని పరిస్థితిని చూడగా భవిష్యత్తుకు సంబంధించి ఇది 'మంచి తెలివైన ఎంపిక' అవుతుంది.

సమస్య ఏమంటే, తెలంగాణలోని ధనిక వర్గాలు 1948 వరకు నిజాంపై డిపెండెంట్ క్లాస్‌గా బతికి, 1956 తర్వాత నుంచి సీమాంధ్ర ధనిక వర్గాలపై రాజకీయ – ఆర్థిక డిపెండెంట్ క్లాస్‌గా బతికాయి తప్ప, స్వతంత్రమైన పునాదులతో ఇండిపెండెంట్ క్లాస్‌గా ఈ ఐదు దశాబ్దాలలోనూ ఎదగలేదు. కనుక, సీమాంధ్ర ప్రాబల్య వర్గాన్ని తమ ప్రాంత ప్రయోజనాల కోసం ఎదిరించి నిలవలేదు. జాతీయ ప్రభుత్వాన్ని, అధికార పక్షాన్ని సీమాంధ్ర ధనికులు నిలదీయగలిగినట్లు తాము కూడా నిలదీయలేక మోకాళ్లపై వంగి'బతిమిలాటల ఉద్యమం' మాత్రమే సాగించారు.

చివరకు వారు మునిగారు, వారి పార్టీ మునిగింది. ప్రజల విశ్వాసాన్ని కోల్పోయినప్పుడు జరిగేది అదే కదా.

దీనంతటి నేరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రాబల్య వర్గాలది మాత్రమేనని, జాతీయ స్థాయిలోని కాంగ్రెస్ నాయకత్వానిది ఏమీ లేదని అనడం లేదు. దేశంలో ఎక్కడ ఏమి జరగుతున్నదో గమనించి దిద్దుబాటు చర్యలు తీసుకోవలసిన బాధ్యత జాతీయ కాంగ్రెస్ నాయకత్వంపైన, జాతీయ ప్రభుత్వంపైన ఉంటాయి. అది వారి బాధ్యత మాత్రమే కాదు. స్వయంగా వారికి అవసరం కూడా. ఆ పని చేస్తేనే, దేశాభివృద్ధి సవ్యంగా సాగడం మాట అట్లుంచి తమ అధికారం కొనసాగుదలకు ఒక హామీ ఏర్పడుతుంది.

కాని కాంగ్రెస్ పార్టీగాని, ప్రభుత్వంగాని ఆ పని మొదటి నుంచే చేయలేదు. 1956ను తెలంగాణ ప్రజలపై రుద్దిన నెహ్రూ, వివిధ రాజీ సూత్రాలను రుద్దిన ఇందిరాగాంధీ, తర్వాత రాజీవ్‌గాంధీయేగాక స్వయంగా తెలంగాణకు చెందిన పివి నరసింహారావు సహా ఏ ఒక్కరు కూడా వివిధ ఒప్పందాలు, చట్టాల ఉల్లంఘనపై తెలంగాణ ప్రజల నిరసనను లెక్క చేయలేదు. అందరిపైనా సీమాంధ్ర ధనిక వర్గాల సంపదల బలం, పార్లమెంట్‌లో సంఖ్యాధిక్యతా బలాలే ప్రభావం చూపాయి. ఇందుకు చివరి దశ వరకు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మన్మోహన్‌సింగ్‌లు సైతం మినహాయింపుకాదు.

వారికి ఫెడరలిస్టు రాజ్యాంగ సూత్రాలు (ఆర్టికల్ 3 సహా) పట్టలేదు. ఒక పీడిత ప్రాంత ప్రజల ఆవేదనలు లెక్కలోకి రాలేదు. ఢిల్లీ స్థాయిలో తమ ప్రయోజనాల కోసం. ఆంధ్రప్రదేశ్‌లో ధనికులెవరు. మెజారిటీ ఎంపిలు ఎక్కడివారన్నవే సర్వస్వం అయ్యాయి. ఆర్థికవేత్త, సంస్కరణల కర్త, అభివృద్ధి వాది అయిన మన్మోహన్‌సింగ్‌కు మాత్రం ఇందుకు అదనంగా, 'విడిపోతే అయ్యో అభివృద్ధి ఏమవుతుంది? హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ ఏమవుతుంది'? అనే జంకు కలిగింది.

మొత్తానికి కాంగ్రెస్ నాయకత్వం, తన పడవను ముంచిన సీమాంధ్ర ధనిక వర్గాలకు తోడుగా తాను కూడా ఒక చేయి వేసి ముంచుకున్నది. కనుక ఢిల్లీ పెద్దలపై సానుభూతి ఏమీ అక్కరలేదు.

చివరగా, సీమాంధ్ర ధనికవర్గపు గడుసుతనాన్ని కాస్త చూడాలి. కాంగ్రెస్ విషాదానికి 1956 నుంచి 2014 వరకు అసలు కారకులు వారు. కాని ఈ విధమైన తమ పాత్రనంతా దాచిపెట్టి, అందుకు ఫలితాన్ని మాత్రం కేంద్ర నాయకత్వంపై తోసివేస్తున్నారు. విభజన 'అశాస్త్రీయం'గా జరిగిందట. అనగా ఇంతకాలం ఒప్పందాల ఉల్లంఘనలు, ఇతర రకరకాల దోపిడీలు తాము 'ఎంతో శాస్త్రీయం'గా సాగించామని, విభజనకు 2009లో కేంద్రం నిర్ణయంచినప్పటి నుంచి ఆ నిర్ణయాన్ని 'ఎంతో శాస్త్రీయం'గా అడ్డుకున్నామని, చివరకు పార్లమెంట్‌లో బిల్లు చర్చకు వచ్చినపుడు 'ఎంతో శాస్త్రీయం'గా ప్రవర్తించామని, అయినా చివరకు విభజన ప్రక్రియ మాత్రం అశాస్త్రీయంగా జరిగిపోయిందని వారి వాదన. తమ శాస్త్రీయ దోపిడిని కొనసాగనివ్వనందుకు తమ నాయకత్వంతో పాటు తెలంగాణ ప్రజలు, అక్కడి పార్టీలు, ప్రజాసంస్థలు వారికి దుర్మార్గులుగా కనిపించడం సహజమే మరి.

పెట్టుబడిదారులు, వారు సృష్టించిన ఆర్థిక వ్యవస్థలు, మార్కెట్లు చరిత్రలో కొన్ని మంచి పనులు కూడా చేశాయి. ఆధునిక జాతులు, జాతీయవాదాలు రూపుదిద్దుకోవడం వాటిలో ఒకటి అంటారు.

కాని సీమాంధ్ర పెట్టుబడిదారులు ఆంధ్ర, తెలంగాణల మధ్య విభాజితమై ఉండిన తెలుగుజాతిని ఒకటిగా మార్చే పాజిటివ్ పాత్రకు బదులు, వారు చీలక తప్పని నెగెటివ్ పాత్రను వికృతమైన రీతిలో పోషించారు. జాతి నిర్మాణాలు తెలంగాణ వంటి ప్రాంతాలను అంతర్గత వలసలుగా మార్చుకొన జూసినపుడు జరుగుతాయా? సీమాంధ్ర ధనిక వర్గాలకు స్వప్రయోజనాలు మినహా, జాతి నిర్మాణాల గురించి అటువంటి శాస్త్రీయ దృక్పథం గాని, లక్ష్యాలు గాని అసలెప్పుడైనా ఉంటే కదా ఆ ప్రయత్నం చేసేది? చివరకు అక్కడి సోకాల్డ్ మేధావి వర్గాలు, సిపిఎం వంటి కమ్యూనిస్టు పార్టీ కూడా ఆ వర్గాల దోపిడీకి, కాలం చెల్లిన వాదనలతో మంత్రసాని తనం చేశాయి. అది ఉద్దేశపూర్వకం కాదనుకోవడం కష్టం.

రెండు ప్రాంతాలలోని ప్రాబల్య వర్గాలను ధిక్కరించి, కేంద్ర అధికారాన్ని లొంగదీసి, తెలంగాణ ప్రజలు భౌగోళికంగానే అయినా స్వరాష్ట్రం సాధించుకోవడమన్నది చాలా వివరంగా, లోతుగా అధ్యయనం చేయవలసిన విషయం.

(రచయిత సీనియర్ జర్నలిస్టు) వీ

ఎన్నికలు ఏం చెబుతున్నాయి?

***ఎన్నికలు ప్రజల మౌలిక సమస్యల పరిష్కారం కోసం కాకుండా సంపాదనకు సాధికారత చేకూర్చడానికే జరుగుతున్నాయనడానికి ఆయా పార్టీలు ఎన్నికల్లో పెట్టిన వేల కోట్ల ఖర్చును బట్టి అర్థం చేసుకోవచ్చని అంటున్నారు* బి.రామకృష్ణ**

దేశవ్యాప్తంగా 16వ లోక్‌సభ ఎన్నికలు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రాంతాల్లో అదనంగా అసెంబ్లీ ఎన్నికలు జమిలిగా జరిగాయి. ఫలితాలు వచ్చాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు ముఖ్యమంత్రులు, దేశ ప్రధాని ఎవరో తేలిపోయింది. అధికారాన్ని అనుభవించబోయే పార్టీలు, వ్యక్తులు సంతోషాలలో మునిగి తేలుతున్నారు. ఎన్నడూ లేనంతగా లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల్లో పోలింగ్ నమోదు అయినట్లుగా ఎన్నికల కమిషన్ చెప్పింది. గతంలో అధికంగా 1984లో 63.56 శాతం పోలయితే నేటి ఎన్నికలలో 66.38 శాతం లోక్‌సభ ఎన్నికల్లో పోలయిందని పేర్కొన్నది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2009 ఎన్నికలతో చూసినప్పుడు నేడు 2.74 శాతం మాత్రమే పోలింగ్ పెరిగిందని గణాంకాలు తెలుపుతున్నాయి.

ఈసారి ఎన్నికల్లో ఓటింగ్‌ను పెంచడానికి ప్రభుత్వ యంత్రాంగం తీవ్రంగానే కృషి చేసింది. స్వీప్ (ఎస్‌విఇఇపి) అనే పేరుతో 2011 నుండి దీనిపై దృష్టిపెట్టి గట్టి ప్రయత్నాలే చేశారు. ఓటరు నమోదు కార్యక్రమాన్ని పలు దఫాలుగా విస్తృత ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని సరళతరం చేశారు. గతంలో ఓటరు నమోదు దరఖాస్తులను పెట్రోలు బంకుల్లో, ఇతర చోట్ల డ్రాప్ బాక్సులు పెట్టి వాటిలో వేయించడం చేశారు. ఇంటింటికి వచ్చి ఫోటోలు తీసి ఓటర్ కార్డులను ఇచ్చారు. ఇటీవలి కాలంలో ఇంటర్నెట్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే వీలు కల్పించారు. ఎప్పటికప్పుడు ఎస్‌ఎంఎస్‌ల ద్వారా వీటిపై సమాచారం అందించడం చేశారు. తమ పేర్ల నమోదును ఓటర్ లిస్టులో చూసుకునేందుకు వీలుగా అందులో తప్పొప్పులను సవరించుకునేందుకు వీలుగా ఇంటర్నెట్ సౌకర్యం కల్పించారు.

ప్రతి వాడకు సంబంధించి దానికి దగ్గర్లోని ప్రభుత్వ పాఠశాలల్లో, కమ్యూనిటీ హాల్‌ల్లో, తదితర చోట్ల ఓటరు నమోదు ధరఖాస్తులను సమర్పించి అలాగే ఓటరు గుర్తింపు కార్డులను పొందే అవకాశాలను కల్పించారు. దగ్గర్లోని మీసేవలో కూడా వివరాలిచ్చి ఓటరు గుర్తింపు కార్డును పొందే సౌకర్యం కల్పించారు. ఎన్నికలు జరుగుతున్న తేదీలకు 10, 15 రోజుల ముందు వరకు కూడా ఓటరుగా నమోదు చేసుకునే అవకాశాన్ని ఇచ్చారు.

అలా ఎన్నికల యంత్రాంగం ఓటర్ల నమోదును పెంచే కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టింది. రాజకీయ వర్గాలు తమకనుకూలమని భావించిన వారి ఓటరు నమోదును చేయించాయి. అడ్రస్ లేదా గుర్తింపు సాక్ష్యం కొరకు ఓటర్ గుర్తింపు కార్డు అవసరమవుతున్నది. అందువల్ల కూడా ఓటరుగా నమోదు చేసుకోవడం అవసరంగా మారింది.

ఓటు శక్తివంతమైనదని, పవిత్రమైనదని, జీవితాలనే మార్చి వేస్తుందని, రాబోయే ఐదేళ్ల భవిష్యత్తును నిర్ణయిస్తుందని, తప్పని సరిగా వోటు హక్కును వినియోగించుకోవాలని పెద్ద ఎత్తున్నే ప్రచారం సాగించారు. టెలివిజన్, సినిమా థియేటర్లు, వార్తా పత్రికలు, పోస్టర్లు, ఎస్‌ఎంఎస్‌లు మొదలగు వాటి ద్వారా ప్రచారం కొనసాగించారు. ఈసారి కొత్తగా ఫోటో ఓటర్ స్లిప్‌లను బూత్ లెవల్ అధికారుల (బిఎల్‌ఒ) ద్వారా ఇంటింటికీ పంచే ఏర్పాటు చేశారు. ఈ స్లిప్‌లు అనేవి ఓటరును గుర్తించే అధికారిక సాక్ష్యం. ఇది ఉంటే మరే ఇతర గుర్తింపు పత్రాలు అవసరం లేదు. బిఎల్‌ఒల ఫోన్ నంబర్లు ఎస్‌ఎంఎస్‌ల ద్వారా, పేపర్ల ద్వారా ప్రచారం చేశారు. ఎన్నికల రోజు బిఎల్‌ఒలను పోలింగ్ స్టేషన్‌కు దగ్గర అందుబాటులో ఉండే ఏర్పాటు చేశారు. కొన్ని ప్రాంతాల్లోనైతే ఓటు వేస్తే బంపర్ బహుమానాలు ఇస్తామని కలెక్టర్లు ప్రకటించారు. ఓటేసినట్లుగా వేలుపై ఇంక్ గుర్తును చూపిస్తే ఆరోజు పెట్రోలు తక్కువ ధరకు పోయిస్తామని చెప్పారు. మెదక్ జిల్లా కలెక్టరు ఎన్నికలయ్యాక డ్రా తీసి ఓటేసిన వారికి కారును బహుమతిగా ఇచ్చారు.

ఎన్నికల బహిష్కరణకు పిలుపునిచ్చే విప్లవ పార్టీల నిర్ణయాన్ని ప్రభుత్వ యంత్రాంగం వ్యతిరేకిస్తుంది. అయితే ఎన్నికల నియమావళిలోనే వోటును తిరస్కరించే హక్కు కల్పించబడిందనే విషయాన్ని కావాలనే దాచిపెడుతుంటారు. అంతే కాకుండా వోటు వేసి తీరవలిసిందేనని ప్రచారం చేస్తుంటారు. ఇటీవలి సుప్రీం కోర్టు తీర్పు ఫలితంగా ఓటెవరికి వేయొద్దనుకుంటే నోటాకు వేయమనంటు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ (ఇవిఎం)లో నోటా బటన్‌ను ప్రవేశపెట్టారు. నోటాపై కూడా వద్దనుకుంటే వోటు వేయకుండా తిరస్కరించి వెళ్లవచ్చు.

ఎంతగా వోటు గురించి ప్రచారం చేసినప్పటికీ రాష్ట్రంలో గత ఎన్నికల కంటే 2.74 శాతం మాత్రమే పెరిగింది. లోక్‌సభ ఎన్నికలలో 66.38 శాతం ఓటింగ్ జరిగింది. ఈసారి సిపిఐకి వచ్చిన ఓట్లకంటే నోటాకు అధికంగా వచ్చాయి. మొత్తంగా ఓటింగ్‌లో చెప్పుకోదగ్గ పెరుగుదల కనిపించలేదు. ఈ మాత్రం పెరుగుదల కూడా ప్రజలు ఆసక్తితో, చిత్తశుద్ధితో, వారికి నచ్చినవారికి వేయాలనే వేశారా అని ఆలోచించాలి.

ఈసారి ఎన్నికల్లో ఎన్నడూ లేనంతగా డబ్బు, మద్యం, మత్తు మందులు వినియోగించబడ్డాయి. పార్లమెంటుకు పోటీ చేసేందుకు 70 లక్షల వరకు ఖర్చు చేయొచ్చని ఎన్నికల కమిషన్ చెప్పింది. ఈ పరిమితిని దాటి దానికి ఎన్నోరెట్లు అధికంగా ప్రధాన అభ్యర్థులనబడే వారు కోట్లాది రూపాయలను ఖర్చుపెడుతున్నారు.

అధికారికంగానే ఎన్నికల కమిషన్ దేశ వ్యాప్తంగా 313 కోట్లకు పైచిలుకు ధనాన్ని స్వాధీనం చేసుకున్నది. క్షేత్రస్థాయిలో వేల కోట్ల రూపాయలు ఓటర్లను ప్రలోభపెట్టడానికి పంచబడ్డాయి. ప్రత్యక్షంగా పంచడం ఒక ఎత్తయితే, ప్రచారానికీ, మీటింగ్‌లకు, వాహనాలకు పెద్ద

ఎత్తున ఖర్చు చేయబడ్డాయి. మరోవైపు మద్యం ప్రవహించింది. 2.25 కోట్ల లీటర్ల మద్యాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఇంతకు ఎన్నో రెట్లు అనధికారికంగా క్షేత్ర స్థాయిలో ప్రజలను ప్రలోభపెట్టడానికి విచ్చలవిడిగా మద్యం సీసాలు అందించబడ్డాయనేది గ్రామాల్లో, బస్తీల్లో ఏ కొంచెం విచారించినా తెలిసే విషయమే.

దాదాపుగా ప్రతి ఇంటికి డబ్బు, మద్యంను ప్రధాన అభ్యర్థులన బడేవారు అటు ఇటుగా అందరూ సరఫరా చేశారనేది వాస్తవం. 1.85 లక్షల కిలోల మత్తు మందును సహితం పట్టుకున్నట్లుగా ఎన్నికల అధికారులు చెబుతున్నారు. 543 లోక్‌సభ స్థానాలలో 75,306 ఎన్నికల కేసులు నమోదయ్యాయి.

ఎన్నికల సందర్భంగా ఓటర్లను ప్రలోభ పెట్టడానికి విచ్చలవిడిగా డబ్బు, మద్యం, మత్తు మందులు పంచబడడం దేనికి సూచిక? ఇవే కాకుండా విపరీతమైన ప్రచార ఖర్చులు, అధిక సంఖ్యలో ఎన్నికల కేసులు దేన్ని సూచిస్తున్నాయి? ఈ పార్టీ, ఆ పార్టీ అని కాకుండా అన్ని ప్రధాన అభ్యర్థులు, పార్టీలు ఈ దిక్కుమాలిన పనులు చేసినవే. ఎలాగూ ఎన్నికల తర్వాత వీరెవరూ తమకు ఒరగబెట్టేది ఏమీ లేదని కనీసం ఎన్నికల సమయంలోనైనా వారిచ్చే వాటిని వద్దనుకోవడం దేనికి అని అనుకోవడం జరుగుతున్నది. ఇవి అందని కొన్నిచోట్ల వాటికోసం ఎదురు చూడడం, వీలైతే అడగడం జరుగుతున్నదంటే ఆశ్చర్య పోవాల్సిందేమి లేదు.

ప్రపంచ వ్యాప్తంగా ఎన్నికల్లో ఎక్కువ ఖర్చు చేసిన దేశాలను పరిశీలిస్తే 2012లో అమెరికా అధ్యక్ష ఎన్నికలకోసం పెట్టిన ఖర్చు మొదటి స్థానంలో ఉంటే, భారతదేశం రెండవ స్థానాన్ని దక్కించుకుంది. ఇంతగా విపరీతమైన డబ్బు, మద్యం, మత్తు మందులు పంచడానికి డబ్బెక్కడిదంటే అదంతా అక్రమమైనదేనని తెలుసుకోవడం సులభమే.

ఇంతగా డబ్బు ఎందుకు ఖర్చు పెడుతున్నట్లు, ఎందుకింతగా గెలవడానికి తాపత్రయ పడుతున్నట్లు? అర్థం చేసుకోవడం కష్టమేమి కాదు. అధికార దండం మాయాజాలం అది. అధికారపీఠమెక్కి రానున్న కాలంలో తాము ప్రస్తుతం పెట్టిన ఖర్చుకు (పెట్టుబడి) చెప్పలేనన్ని రెట్లు అధికంగా రాబట్టుకోవడం కొరకే. లేదా తాము చేసిన, చేస్తున్న, చేయబోయే అక్రమ కార్యకలాపాలకు, సంపాదనలకు అధికారమనే రక్షణ కోసమేనని తెలుసుకోవచ్చు. ఓ అంచనా ప్రకారం పార్టీలు, అభ్యర్థులు 30వేల కోట్లకు పైగా ఎన్నికల్లో మొత్తం 543 స్థానాలలో ఖర్చు చేశారు. దాదాపుగా ఒక్కో లోక్‌సభ స్థానంలో 55 కోట్లకు పైగా ఖర్చు చేశారు. ప్రజాస్వామ్యంలో భాగమని చెప్పుకోబడుతున్న ఎన్నికలు వ్యాపారమయ్యాయి.

ప్రజాస్వామ్య ముసుగులో ధనస్వామ్యం రాజ్యమేలడానికి సాధికారతను సాధించడానికి ఈ ఎన్నికలు మెట్లుగా మారాయి. వీటన్నింటితో పాటుగా వాగ్దానాల ప్రలోభాలు, మాటల గారడీలు, చిత్ర విచిత్ర ఎన్నికల ప్రచారాలు, చివరకు సెలబ్రిటీలు, సినీనటులపై ఉండే చౌకబారు వ్యామోహాలను సొమ్ము చేసుకునే ప్రయత్నాలు జరిగాయి. దీన్నిబట్టి చెప్పొచ్చు ఎన్నికల డొల్లతనమేమిటో, దాని మాయా ప్రపంచం ఏమిటో, మోసకారి తనమేమిటో, ప్రలోభాల భాగోతమేమిటో.

ఇంత చేసినా హైదరాబాద్‌లో 53.02 శాతం, రంగారెడ్డిలో 59.85 శాతం మాత్రమే పోలింగ్ అయింది. కశ్మీర్‌లో పావువంతు మాత్రమే వోట్లు నమోదయ్యాయి. చత్తీస్‌గడ్‌లో కొన్ని ప్రాంతాలలో పోలింగ్ బూత్‌లోకి ఏ ఒక్క ఓటరు రాకపోయేసరికి, పోలింగ్ సిబ్బంది ఆరుబయట తమ ఓటింగ్ మిషన్‌లు పెట్టుకుని ఓటర్ల కోసం ఎదురు చూడడాన్ని హిందూ పత్రిక వంటివి రిపోర్ట్ చేశాయి.

ఎన్నికల పట్ల ప్రజల్లో నిరాసక్తత, నిర్లిప్తత, దీనివల్ల ఒరిగేదేమి లేదనే భావనైతే వచ్చింది. ఎన్నికలను అంత సీరియస్‌గా ప్రజలు చూడడం లేదు. ఏదో ఓ తప్పనిసరి తంతుగానే చూస్తున్నారు. వీటివల్ల ఏదో ఊరట లభిస్తుందనుకున్న వారికి నిరాశలే మిగులుతున్నాయి. మౌలిక సమస్యల పరిష్కారానికి మార్గంగా ఎన్నికలను చూడడం లేదు. ఓట్లప్పుడు మాత్రమే కనిపిస్తారు. మరెప్పుడు కన్పించరనే అసహనం, ఆగ్రహం, అసహాయత్వం ప్రజల్లో సర్వ సాధారణంగా కన్పిస్తుంది.

ఎన్నికల పట్ల రాజకీయ పార్టీల్లోనే ఆసక్తి కనిపిస్తుంది. వీరికి ఎన్నికలపై అసహనం, అసంతృప్తులు లేక కాదు. ఎంతో డబ్బు ఖర్చుపెట్టి ఓడిపోతే వారి అసహనం ప్రజలపై అంతా ఇంతకాదు. ఓడిపోయిన వారు అధికారంలోకి వచ్చిన వారితో ఎంతో సులభంగా కలిసిపోగలరు, కలిసిపోతారు కూడా. ఎందుకంటే వీరి లావాదేవీలు నిరాటంకంగా జరగాలంటే ఇది తప్పనిసరి అవుతుంది కూడా.

ఈసారి ఎన్నికల్లో మీడియా పాత్ర అధికంగా కనిపించింది. ఒక రాజకీయ పక్షం వైపుగా విపరీతంగా మొగ్గు చూపడమే కాకుండా దాని గెలుపుకోసం ప్రజల్లో అభిప్రాయాన్ని మళ్లించే, క్రోడీకరించే (ఒపినియన్ బిల్డింగ్) ప్రయత్నం సీరియస్‌గా జరిగింది. మోడీ సభలకు, సమావేశాలకు, మాటలకు ప్రత్యేక విలువనిచ్చి, ప్రత్యేక కథనాలు ప్రసారం చేశాయి. దాని వెనుక వ్యాపార వర్గాల, బడా పెట్టుబడిదారుల ప్రయోజనాలు స్పష్టంగా ఉన్నాయి. మంచితరుణం మించిన దొరకదు అన్నట్లుగా పెయిడ్ వార్తలు, కథనాలు, వ్యాసాలు ప్రచురించారు. ఎలాక్ట్రానిక్ మీడియాలో కూడా ఎవరెక్కువ డబ్బులిస్తే వారి ప్రచారాలు, సభలు, సమావేశాలు, ఇంటర్వ్యూల కవరేజి ఎక్కువగా ఆకర్షణీయంగా ఇచ్చాయి.

సామాన్య పాఠకులకు, వీక్షకులకు ఇలాంటి (పేయిడ్ ఐటెమ్స్) కిరాయి వార్తలను మీడియా తటస్థ పరిశీలనలుగా అనుకునే విధంగా ఉంటాయి. కాని వాటి వెనుక ఉన్న మీడియా వ్యాపారం తెలుసుకుంటే ఆశ్చర్యం కలుగుతుంది. లేదా ఇదంతా మామూలే అనే ఓ మొద్దుబారిన స్థితికి చేరుకుంటారు. ఈ పరిస్థితుల్లో ఎన్నికలు ప్రజల కోసం కాకుండా బడా పెట్టుబడిదారుల, ఆధిపత్య వర్గాల ప్రయోజనాల కోసం జరిగినట్లుగా తోచక మానదు. వీటికి అనుకూలమైన పార్టీలు, వ్యక్తులు లేదా స్వయంగా వీరే అధికారంలోకొస్తే చట్టాలు, పాలన యావత్తూ వారి ప్రయోజనాలకు అనుగుణంగా రూపుదిద్దుకుంటాయి. అలాగే అధికారంలో లేనివారిని తమకు అనుకూలంగా ఉంచుకోవడానికి, ఆయా పార్టీలకు, వ్యక్తులకు ఫండ్ రూపంలో విపరీతంగా డబ్బులు అందజేస్తుంటాయి.

మొత్తంగా ఎవరు గెలిచినా మౌలికంగా వచ్చే మార్పులేమి లేవు. ఎన్‌డిఎ, యుపిఎలలోని ఏ రాజకీయ పార్టీల మూలాలైనా ఒక్కటే. అవి అనుసరించే ఆర్థిక విధానాలు ఒక్కటే. ఏవో కొన్ని తేడాలు తప్పిస్తే వాటి మధ్య సఖ్యత, సయోధ్యలు ఉండనే ఉంటాయి. ప్రశ్నించే గొంతుకలపై, మౌలిక మార్పుకోసం, ప్రత్యామ్నాయ అభివృద్ధి పంథాను ముందుకు తెచ్చే రాజకీయ శక్తులపై అన్నీ కలగలసి అణచివేతలను ప్రయోగించేవే. అధికారం పొందడం కోసం ఒకరిపై ఒకరు దూషణలు, విమర్శలు చేసుకుంటాయి తప్పిస్తే ప్రజల నిజమైన అభివృద్ధి సంక్షేమం కోసం మాత్రం కాదనేది గత, నేటి ఎన్నికలు అన్నీ రుజువు చేస్తున్నాయి.

(రచయిత ఉపాధ్యాయులు, డిటిఎఫ్ సభ్యులు) వీ

ఎన్నికల ఫలితాలు - విశ్లేషణ

2014 సార్వత్రిక ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీనీ, నరేంద్రమోడీనీ గెలిపించే ఏకైక లక్ష్యంతో పెట్టుబడిదారీ వర్గాలు, కార్పొరేట్ మీడియా పనిచేశాయనీ, ఈ ఫలితాలు దేశానికి నష్టదాయకమనీ అంటున్నారు బి.ఎస్. రాజు

అవతార పురుషుల దేశం మన భారత దేశం. ఇక్కడి ప్రజలు అవతారాలను గట్టిగా, బలంగా నమ్ముతారు. సమాజాన్ని మార్చడానికి, పాప పరిహారానికి సదా అవతార పురుషులు ఉద్భవించి దిగజారిన సామాజిక పరిస్థితులను చక్కదిద్దుతారనీ, తమను ఉద్ధరిస్తారనీ వారి ప్రగాఢ నమ్మిక. ఈ నమ్మిక చాలా ధృడమైనది, అచంచలమైనది. మోడీ ప్రభంజనానికి మూలం అటువంటి నమ్మికే.

ఈ నమ్మిక లోతు, విస్తృతి పాలకవర్గాలకు తెలిసినంతగా పాలితులకు తెలియదు. తమ నమ్మిక తమకు చేస్తున్న చెడును, హానిని పాలితులు అంచనా కట్టే స్థితికి ఇంకా చేరుకోలేదనుకుంటా! పాలిత వర్గాలు పట్టుకు వేళ్లాడుతున్న ఈ నమ్మికను సొమ్ము చేసుకోవడంలో భారత పాలకవర్గాలు ఆరితేరిపోయినాయి. దర్జాగా, దిగ్విజయంగా ఈ పొదుగు నుండి పాలు పిండుకునే కార్యక్రమం నిరాఘాటంగా కొనసాగించుకోవడానికి పాలకులకు అంది వచ్చిన అద్భుత ఆయుధాలు – ఎన్నికలు.

2014 లోక్‌సభకు జరిగిన ఎన్నికల్లో మోడీ ప్రభంజనం గురించో, బిజెపి–ఎన్‌డిఎ, టిఆర్‌ఎస్, టిడిపి లేక జయ – మమతల ఘన విజయం గురించో యుపిఎ– కాంగ్రెస్ ఘోరపరాజయం గురించో లేక పార్లమెంటరీ కమ్యూనిస్టుల, సెక్యులర్ పార్టీలమని చెప్పుకునే ఎస్‌పి, బిఎస్‌పి, వివిధ జనతాదళ్ వగైరాలు మట్టి కరవడం గురించో, వాటి సీట్ల, ఓట్ల వాటాల గురించో ఏకరువు పెట్టడం ఈ వ్యాసపు లక్ష్యం కాదు. ఆ పనిని అన్ని దినపత్రికలూ, టివి ఛానళ్లు నిత్యం చేస్తూనే ఉన్నాయి. ఊదరగొడుతూనే ఉన్నాయి.

భారత సమాజంపై అచ్చుగుద్దిన దేశీయ దళారీ కార్పొరేట్ పెట్టుబడి ఆబోతులు, అంతర్జాతీయ సామ్రాజ్యవాద పీడక పరాన్న భుక్కులు, హిందూత్వ రాజకీయ కుంభమేళా సంస్కృతి కలగలిసి ముప్పేటగా జరుపుతున్న, జరపబోయే దాడి, ప్రజా వనరుల దురాక్రమణ, అది సృష్టించబోయే బూటకపు అభివృద్ధి విష పరిణామాల గురించి దానిని ఎదురొడ్డి, నిలవరించి, పోరాడి ఓడించే ఓ ప్రత్యామ్నాయ సమీకృత శ్రామికశక్తి రూపు దిద్దుకోవాల్సిన అత్యంత ఆవశ్యకత గురించి, అటువంటి శక్తిని కూడగట్టడంలో పూర్తిగ విఫలమైన వామపక్ష శక్తుల బలహీన రాజకీయాల గురించి విశ్లేషించడమే ఈ వ్యాసపు లక్ష్యం.

2014 ఎన్నికల ఆట

పార్లమెంట్ బొమ్మలాట మొదలవ్వడానికి ఎగరేసే నాణెం నేలబడి బొమ్మనో, బొరుసునో ప్రదర్శిస్తుంది. ఈ దేశ పార్లమెంటరీ నాణెపు అసలు రూపం కేంద్రీకృత పెట్టుబడి. పెట్టుబడి నాణేనికి బొమ్మా బొరుసూ ఒకటే. బొమ్మ పడ్డా, బొరుసు పడ్డా, ఆడే ఎన్నికల ఆట 'ఓట్ల– సీట్ల' మాయా జూదమె. ఈ పార్లమెంటరీ 'ఓట్ల–సీట్ల' రాజకీయ వ్యాపార జూదాన్ని ఎవరు తెలివిగా, ఎత్తులతో, జిత్తులతో, ధన, ప్రచార బలంతో నిర్వహిస్తారో వారే విజయం సాధిస్తారు. బొమ్మ కిందైె, బొరుసు పైనైనా బొరుసు కిందైె, బొమ్మ పైనైనా ఈ కుహనా పార్లమెంటరీ ప్రజాస్వామ్య ఎన్నికల్లో విజయం ఎప్పుడూ పెట్టుబడిదే. కేంద్రీకృత పెట్టుబడి ప్రజలను మభ్యపెడుతూ, జోకొడుతూ అభివృద్ధి తెరపై ప్రదర్శించే పార్లమెంటరీ వినోద క్రీడ, ఓ ఆల్ ఇండియా జనతా సర్కస్.

ఈ డిజిటల్ 'వైర్లెస్–వైరస్' యుగంలో 'ఓటు' కార్పొరేట్ ఎంగిలి మెతుకులు గతుకుతూ పెట్టుబడి సౌధానికి కావలి కుక్కగా, పార్లమెంట్ బందెల దొడ్డిలో గుదిబండ తగిలించబడ్డ పశువుగా, షేర్లసంతలో అమ్మకపు సరుకుగా ఎప్పుడో మారిపోయింది. అందుచేత ఇప్పుడు జరిగే, ఇక ముందు జరగబోయే సరికొత్త పార్లమెంటరీ విన్యాసాలన్నీ అభివృద్ధి పేర ప్రజావంచనకై పెట్టుబడి ప్రదర్శించే సరికొత్త జిలుగు–వెలుగుల గ్రాఫిక్ చిత్రాలు మాత్రమే.

2014 ఎన్నికలు – ప్రత్యేకతలు

2014 సాధారణ ఎన్నికలు, ప్రతి అయిదేళ్లకూ జరిగే ఓట్ల జాతరకు భిన్నమైనవేమీ కాకపోయినా, పెట్టుబడి సృష్టించిన సరికొత్త ప్రచార సరళి, మోడీ ప్రభంజన ఘోష ఈ ఎన్నికలకున్న ప్రత్యేకత. ఈ దేశంలో, ఈ ఎన్నికల్లో మొట్టమొదటిగా ప్రవేశ పెట్టబడ్డ కొత్త పోకడ. ఆంధ్రప్రదేశ్‌ను రెండు రాష్ట్రాలుగా విడగొట్టిన సందర్భంలో ఈ ఎన్నికలు జరగడమన్నది ఇంకొక ప్రత్యేకత.

నరహంతకులకు కార్పొరేట్ తొడుగులు తొడగడం, హంతక చర్యలపై అభివృద్ధి సెంటు పులిమి ఇదిగో మీకోసం ఓ మహోన్నత శక్తి అవతరించిందని ప్రచారం చేయడం, మాటలకు నగిషీలు చెక్కి నిన్నటి రక్తశిక్త హస్తాలను గంగా జలంతో, పసుపు నీళ్లతో, పాలు, గులాబీ పన్నీరుతో కడిగి చూడండి ఈ చేతులు ఎంతగా గుబాళిస్తున్నా యోనని ప్రజలకు వాసన చూపించడం ప్రచార మాయాజాలంతో హంతకులకు సరికొత్త రంగులద్ది, మేకప్పులు చేసి కార్పొరేట్ మీడియా, కార్పొరేట్ ధనమదం పెట్టుబడి దళారీ దున్నపోతులను జాతి విముక్తి సూర్యులుగా, అభివృద్ధి ఆంజనేయులుగా, తిరుగులేని విక్రమార్కులుగా చిత్రించడం ఈ 2014 ఎన్నికల మరో ప్రత్యేకత.

కేంద్రంలో సోనియా – మన్మోహన్ నాయకత్వంలో యుపిఎ–1, యుపిఎ–2 ప్రభుత్వాలు ఓ దశాబ్ద కాలంగా దేశ పరిపాలనను

నిర్వహిస్తూ అంతులేని అవినీతితో గుత్త పెట్టుబడి సంస్థలకు, దళారులకు, కాంట్రాక్టర్లకు దేశ ప్రజల సమస్త వనరులను పాదాక్రాంతం చేశాయి. ఇంతచేసినా ఈ అప్పనపు అప్పగింత చాలదనీ, సరళీకరణ వేగం చాలా మందకొడిగా ఉందనీ, ఈ వేగాన్ని సుడిగాలిలా, ఉప్పెనలా మార్చి పెట్టుబడి జెట్‌స్పీడ్ చొరబాటుకు ఆటంకాలుగా ఉంటున్న దేశ ప్రజల ప్రతిఘటనలను, ఉద్యమాలనూ సమూలంగా తుడిచిపెట్టి వేయాలని సామ్రాజ్యవాద అమెరికా కూటమి, దాని భారత దళారీ గుత్త కార్పొరేట్ సంస్థలు గగ్గోలు పెడుతున్న సందర్భం ఒక పక్క, ఈ బీభత్సపు నయా ఉదారవాద అభివృద్ధి వాతబడి విలవిలలాడుతున్న వివిధ శ్రామిక ప్రజా సమూహాలు మరొక పక్క. ఈ రెండు విభిన్న ధోరణులకు మధ్యగా పెట్టుబడి పాదదాసీ మనస్తత్వాన్ని ఒంట బట్టించుకున్న చదువరుల, దళారీ మేనేజర్ల, ఎన్‌జిఒ గుంపుల తెట్టు సమూహం భారతదేశ సమాజ చలనాన్ని ప్రభావితం చేయడం గమనించాల్సిన అంశం. వీటి మధ్య కచ్చితమైన వైరుధ్యాలున్నప్పటికి ఒక దశాబ్దకాలంగా కాంగ్రెస్ నాయకత్వంలోని యుపిఎ దోపిడీ దున్నపోతుల అవినీతిమయ పాలన ఈ మూడు సమూహాలలో ఏ ఒక్క సమూహాన్ని కూడా సంతృప్తి పర్చలేక పోయింది.

ప్రధాన ప్రతిపక్ష హోదాలో ఉన్న బిజెపి పెట్టుబడికి ఎక్కడా నొప్పి తగలకుండా ఎప్పటికప్పుడు యుపిఎ ప్రభుత్వానికి అండగా నిలుస్తూనే, గుజరాత్‌లో పెట్టుబడి చొరబాటుకు గేట్లు బార్ల తెరిచింది. ఇలా పెట్టుబడికి గేట్లు బార్లా తెరవడమే అవినీతి రహిత సమర్థ పాలనగా, గుజరాత్ అభివృద్ధి నమూనాగా ముందుకు నెట్టింది. పెట్టుబడికి అసలు సిసలు బంటుగా పేరు సంపాయించుకుంది. హిందూత్వ రాజకీయ కుంభమేళా సంస్కృతిని ప్రేరేపించి, కార్పొరేట్ సంస్థల సహకారంతో, మోడీ మార్క్ అభివృద్ధి నమూనాను సరికొత్త పద్ధతుల్లో కార్పొరేట్ మీడియాను గుప్పిట బట్టి ప్రణాళిదిలిబద్ధంగా ప్రచారం నిర్వహించింది. మోడీ, ఆర్‌ఎస్‌ఎస్ అచ్చు నుండి వచ్చిన సైనికుడు కాబట్టి క్రమశిక్షణతో, కార్యదీక్షతో పనిచేసి తన మాతృ సంస్థ తనకు అప్పచెప్పిన కార్యక్రమాన్ని, లక్ష్యాలను నెరవేరుస్తూ వచ్చాడు. అలా గుర్తింపును సంపాదించాడు.

అంతేగాక 2002లో, గుజరాత్‌లో మోడీ దర్శకత్వంలో, ముస్లిం మైనారిటీ ప్రజలపై జరిపించిన ఊచకోతల వెనుక ఒక దీర్ఘకాలిక వ్యూహం ఉంది. సమాజంలో ఉన్న పేద ధనిక వ్యత్యాసాలను, వైరుధ్యాలను హిందూత్వ రాజకీయ ఎజెండాతో కప్పిపుచ్చే ఓ పటిష్టమైన ప్రణాళిక ఉంది. ఈ చర్య గుజరాత్ సమాజంలోనూ, దేశంలోని ఇతర ప్రాంతాల్లోనూ నివసించే హిందూ సమూహాల్లో మోడీని ఒక హీరోగా నిలబెట్టింది. ఈ హీరో ప్రతిష్టకు అభివృద్ధి నామజపం జోడించి, డొల్లపడి బుగిలిపోతున్న కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయంగా, కార్పొరేట్ రంగం మోడీని చంకనెత్తుకుని వ్యూహాత్మకంగా హైటెక్ ప్రచారానికి దారులు వేసింది. గోపథంగా పిలవబడే ఉత్తర మధ్య భారతావనిలో, శివసేన బలంగా ఉన్న మహారాష్ట్రలోనూ, కాంగ్రెస్ దుర్గాలుగా ఉంటూ వచ్చిన అస్సాం, ఇతర ఈశాన్య రాష్ట్రాలలోనూ బాజాపా విజయ దుందుభి మోగించింది.

ఈ ప్రాంతంలో మినహాయింపు లిల్లీపుట్ త్రిపుర మాత్రమే. ఇక గుజరాత్ గురించి చెప్పేదేముంది, అది మోజజీ ఉక్కు కోటే కదా!

అమ్మకపు సరుకుగా మారిపోయిన ఓటు కేవలం డబ్బుకు మాత్రమే మారకం అవుతోంది అని అనుకోవడం సరికాదు. మతానికి, కులానికి, తిట్ల పురాణ చాతుర్యానికి, ఓటర్లను ఊహల పల్లకిలో ఎక్కించి ఊరేగించ గలిగే వాగ్దానాల జడివానకు కూడా ఓటు మారకమవుతున్నది. గోపథంలో భాగంకాని ద్రవిడ సీమలో జయ లలిత, బంగ్లాలో మమత, ఒడిశాలో నవీన్ పట్నాయక్‌లు ప్రజల ఓట్లు సంపాయించడంలో తమతమ సొంత చాతుర్యం ప్రదర్శించి ఆయా ప్రాంతాల అవతార మూర్తులుగా తమ ఓటు బ్యాంకులను నిలబెట్టుకున్నారు. అక్కడ మోడీ మార్క్ ప్రభంజనం పని చేయలేదు.

రెండుగా చీల్చబడి, విడివిడి రాష్ట్రాలుగా ఏర్పడుతున్న తెలంగాణ, సీమాంధ్రల్లో తెలుగు ప్రజలు టిఆర్ఎస్, టిడిపిలకు పట్టం గట్టారు. కాంగ్రెస్ వంచనా శిల్పానికి, దివాలాకోరు రాజకీయాలకు ఎంతగానో కాంగ్రెస్ నష్టపోయింది. ఇక్కడ మోడీ జోరు పనిచేయలేదు. పవన్‌కళ్యాణ్, చంద్రబాబులు మోడీతో చేతులు కలపడం వల్ల కోస్తాలో కాషాయం ఖాతా తెరువగలిగింది.

రాజశేఖరరెడ్డి అవినీతి మురికి సముద్రానికి వారసుడైన జగన్‌రెడ్డి తన వికృత అక్రమ సంపాదనతో పోగేసుకున్న నల్లడబ్బు మేటల నుపయోగించుకుని ఆంధ్ర రాష్ట్రాన్ని పరిపాలించాలనే దురాశతో కూడుకున్న మంకుపట్టువల్ల సోనియాకు అతన్ని జైల్లో కుక్కడం తప్ప వేరే మార్గం లేకపోయింది. ఇక్కడ మొదలైన సోనియా కాలుజారుడు కాంగ్రెస్‌ను అధః పాతాళంలోనికి జార్చేసింది. ఓట్ల సీట్ల పార్లమెంటరీ రాజకీయ జూదమ్ వాళ్ల చేజారిపోయి సమస్యల వలయాలలోనికి కాంగ్రెస్-యుపిఎ కూటమిని నెట్టివేసింది. ఇక వారు తేరుకోలేని దుస్థితి చుట్టుముట్టి వారి పూర్తి పతనానికి దారి తీసింది.

రెండు కళ్ల కొబ్బరిపుచ్చు వంచనా సిద్ధాంతం చంద్రబాబు గాలి తీసేసింది. అలా మూలనబడ్డ బాబుకు సోనియానే ప్రాణం పోసింది. అతను ఏకకాలంలో ఇటు తెలుగు ప్రజలకు రాజకీయ హీరోగాను జగన్, కాంగ్రెస్‌ల అవినీతిని దునుమాడి సింగపూర్లను నిర్మించే సామంత అవతార పురుషునిగా పోజు పెట్టాడు. ఆంధ్రాలో చంద్రుని ఆట రక్తిగట్టినా, తెలంగాణలో బిసి ముఖ్యమంత్రి తురుపుముక్క తుస్సు మని ఫలితం దక్కలేదు. ఎందుకంటే అప్పటికే 'కెసిఆర్' తెలంగాణ అవతార పురుషునిగా స్థిరపడి పోయాడు.

కెసిఆర్ తెలంగాణ సాధనే ఏకైక సూత్రంగా చేసుకుని, తనదైన రాజకీయ చాతుర్యాన్ని, విజ్ఞతను ప్రదర్శించి, కోస్తా ఆంధ్రులను తిట్టే విద్యను కవి చౌడప్పను మరిపించే విధంగా రక్తికట్టించి తెలంగాణ ఓటరులను మెప్పించగలిగాడు. అలా తెలంగాణ ప్రజల మనసుల్లో సుస్థిర స్థానం సంపాయించుకున్నాడు. కావాలనుకున్న ప్రత్యేక తెలంగాణను సాధించి, గుప్పెట పట్టి సోనియాకు, కాంగ్రెస్‌కు దిమ్మతిరిగే లాత్ కొట్టాడు. ఎలాగైతేనేమి, తెలంగాణలో ఎదురులేని హీరోగా స్థాపితుడయ్యాడు.

బిజెపికి కంచుకోటగా ఉండి, అగ్రవర్ణాల చెప్పుచేతల్లో ఉంటూ వచ్చిన ఉత్తరప్రదేశ్‌లో దళిత, బిసి సమూహాలు తమ అస్తిత్వాన్ని నిలబెట్టుకుని కొత్త కుల సమీకరణలతోనూ, బిజెపిని వ్యతిరేకించే సాంప్రదాయక ముస్లిం ఓటు బ్యాంకును తమవైపు రాబట్టుకుని, అధికారంలోకి రాగల్గిన ఎస్‌పి, బిఎస్‌పిలు అతి తక్కువ కాలంలోనే

మోడీజీ, గ్రామాల నుంచి పాలించండి!

అంకెల గారడీతో అధికారంలోకి వచ్చిన పాలకులు అమలు చేస్తున్న విధానాలు ప్రజల మౌలిక సమస్యలను పరిష్కరించకుండా, వివిధ రంగాలు ప్రజలకు అందుబాటులోకి రాకుండా ఎలా కునారిల్లుతున్నాయో వివరిస్తున్నారు **వి. హనుమంతరావు**

ప్రధాని పదవి పూలపాన్పు కాదు. ముళ్ల కిరీటం. ఇంత వరకు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ సమస్యల హారాన్ని మోడీ మెడలో వేసిపోయింది. పడిన ప్రతి నూరు వోట్లలో 31 శాతం వోట్లు మాత్రమే మోడీకి పడినా ఆయనే అఖండమైన, తిరుగులేని మెజారిటీతో గెలిచినట్లు, సుమారుగా పత్రికలన్నీ, వార్తా ఛానళ్లన్నీ మోడీని ఆకాశానికెత్తేస్తున్నాయి. (ఈ రాష్ట్రంలో చంద్రబాబు పల్లకి మోస్తున్నట్లు) పడిన వోట్లు ముఖ్యమా, గెలిచిన వోట్లు ముఖ్యమా ఈ రెండింటికీ మధ్యనున్న అగాధాన్ని గణనలోకి తీసుకోవడం లేదు. వోటు పునాది, సీటు దాని మీద నిర్మించిన భవనం, విత్తులేనిదే మొక్క మొలుస్తుందా? అయినా చాలా మంది సంపాదకులు మోడీ గెలిచేడోచ్ అని కల్లుతాగిన కోతిలా గెంతు లేస్తున్నారు. ఈ అసంబద్ధ పరిస్థితికి మన వోటింగ్ విధాన లోపానిదే కారణం అని ఒక పత్రిక అయినా సంపాదకీయంగా వ్యాఖ్యానించిన పాపానలేదు. అవునుమరి, కార్పొరేట్ సంస్థలు, పెయిడ్ న్యూస్ ప్రచురించి సొమ్ము చేసుకునే బాపతు యాజమాన్యాలు పత్రికలు ఇలా ప్రజలను తప్పుదారి పట్టించే యజ్ఞం కొనసాగుతూనే ఉంటుంది. దామాషా పద్ధతిన ఎన్నికలు జరిగిన నాడే ఈ పద్ధతి అంతరించి ప్రతి ఒక్క వోటరుకు చట్టసభల్లో ప్రాతినిధ్యం లభిస్తుంది.

మోడీ గెలిచిన నాటి నుంచి (గెలిచింది భాజపా కాదు) ఆయనకు సలహాలు కుప్పలు తెప్పలుగా వచ్చిపడుతున్నాయి. ఈ సలహాలిచ్చిన వారిలో కార్పొరేట్లు, వారి తాబేదారులైన ఆర్థిక శాస్త్రజ్ఞులు వగైరా సలహాల వర్షం కురిపిస్తున్నారు. వీరి సలహాలు, ఇది వరకు కాంగ్రెస్ పార్టీ హయాంలో ఇచ్చిన సలహాలే, బ్యాంకులు వడ్డీరేటు తగ్గించాలి. పెట్టుబడులు పెంచాలి. కార్మిక చట్టాలను సడలించాలి. విదేశీ పెట్టుబడులను ఆహ్వానించాలి. బ్యాంకులను ప్రైవేటీకరించాలి లేదా ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో ప్రభుత్వ వాటాను 49 శాతానికి తగ్గించాలి. ఇవన్నీ కాంగ్రెస్ పాలనలో ఉంటూ వచ్చినవే. కాని ఆమ్ ఆద్మీ గురించి, సామాన్యుణ్ణి పేదరికం నుంచి బయటకు పడేయాలని సూచించిన పత్రికలు నూటికో, కోటికో ఒకటి మాత్రమే. వాళ్లంతా వోట్లు వేసి గెలిపించారు కదా, ఇక వాళ్లతో పనేముంది?

వ్యవసాయం గురించి (రైతుల గురించి కాదు) ఎవరైనా ప్రస్తావిస్తే వ్యవసాయోత్పత్తుల ఆధారంగా పరిశ్రమలను ఏర్పాటు చేయడం ద్వారా, ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే దృక్కోణం నుంచే గాని రైతును, అతను ఎదుర్కొంటున్న సమస్యల నుంచి రక్షించాలనే కోణం నుంచి కాదు. అంటే వ్యవసాయాన్ని పారిశ్రామికీకరణ చేయాలనే దృక్పథమే గోచరిస్తుంది. రైతును రుణ విముక్తుణ్ణి చేయాలనిగాని (విముక్తి చేస్తానన్న చంద్రబాబు చిక్కుల్లో పడ్డాడు) పంటకు అవసరమైన ఉత్పత్తుల సరఫరా గురించి సలహాలు ఎవరి వ్యాసాల్లోనూ కానరాలేదు.

కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యంగా ఆర్థికశాఖ మాత్యుడు చిదంబరం

యుపి ప్రజలకు చుక్కలు చూపించారు. అగ్రకులాల పార్టీలైన కాంగ్రెస్, బిజెపిలను పక్కకు పెట్టి ఈ కొత్త పార్టీలను నెత్తికెత్తుకున్న యుపి ప్రజలు ఎస్‌పి, బిఎస్‌పి అవినీతితోనూ, రౌడీమార్క్ రాజకీయంతోనూ విసిగి వేసారి తిరిగి కొత్తదిక్కుకు చూస్తున్న సందర్భంలో 2014 ఎన్నికలు వచ్చాయ్. ఈ పరిస్థితిలో ఆర్ఎస్ఎస్ నిర్దేశకత్వంలో మోడీ-అమిత్ షాల గుజరాత్ జంట పన్నిన వ్యూహం ఫలించింది.

గుజరాత్ రాష్ట్ర వాసులైన వీరిరువురు ఎటువంటి వ్యూహంతో ఈ మార్పును ఉత్తరప్రదేశ్‌లో తీసుకురాగలిగారు అన్నది అధ్యయనం చెయ్యాల్సిన అంశమే. ముజఫర్‌నగర్‌ను గుజరాత్ తరహాలోనే ఒక ప్రయోగశాలగా మార్చుకుని ముస్లిం ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి, బెదిరించి వారిని ఎస్‌పి, బిఎస్‌పిలకు దూరంచేయడం, హిందూ ఓట్లను సమీకృతం చేసి బిజెపి ఓటు బ్యాంకుగా మార్చుకోవడం అనే ద్విముఖ వ్యూహం పనిచేసింది. ఇదిగాక ఇతరత్రా కారణాలున్నాయా అనే సమాచారం సేకరించవలసి ఉంది.

ఈ మొత్తం ఎన్నికల రాజకీయ చిత్రంలో చిత్తైపోయిన దయనీయ స్థితి వామపక్షాలది. పెట్టుబడి దోపిడీపై సమర శంఖమూది, దేశ స్వాతంత్ర పోరాట కాలంలోనే ప్రజల తరఫున రాజకీయ పోరాటంలోకి దిగి పలు దశాబ్దాలు గడచినప్పటికీ, వారు దుష్ట దోపిడీ పెట్టుబడిని ఇసుమంతైనా నిలువరించలేకపోయారు సరికద- ఈ రోజు అదే పెట్టుబడి విశ్వరూపం దాల్చి తొడలు చరుస్తూ, మీసం మెలేస్తూ ఉంటే, నిచ్చేష్టులై చతికిలబడిన 'చచ్చు- పుచ్చు' చరిత్రను మిగుల్చుకున్నారు. ఒకప్పుడు వామపక్షాల వెంట నడచిన ద్విగుణీకృత ప్రజాసమూహాలన్నీ మితవాద శిబిరానికి చేరిపోయాయ్. పెట్టుబడి పల్లకీని మోయడానికి దాసోహమై పోయాయ్. బూర్జువాలతో కాళ్ల బేరానికి దిగజారిన, వారిముందు చేతులు చాచే ఈ దివాళాకోరు శ్రామిక ప్రజావ్యతిరేక పద్ధతుల పర్యవసానమే ఇప్పటి మోడీ కాషాయ సునామీ. వామపక్షాలు కేవలం పొడి పొడి మాటలతో చెంపలేసుకోవడం వల్ల ఒరిగేదేమీ లేదు. ఇప్పటికైనా మొత్తం వామపక్ష శిబిరం లోతైన, సమూలమైన, సమగ్రమైన ఆత్మ విమర్శ చేసుకుని పటిష్ట మైన ఉద్యమ ప్రణాళికలతో ప్రజల వైపు నిలబడాలి. లేనట్లైతే వామపక్షం కనుమరుగై శ్రామిక ప్రజలకు ఆసరా ఆలంబనా ఆవిరైపోతుంది.

(రచయిత శ్రామిక నేస్తం పత్రిక సంపాదకులు) వీ

సవాలక్ష సమస్యలను మోడీ ప్రభుత్వానికి అంటగట్టి వెళ్లిపోయాడు. అప్పులు కుప్పలుగా పెరిగిపోయాయి. బ్యాంకుల్లో మొండిబకాయిలు కూడా పేరుకుపోయాయి. పొదుపు చేయడం తగ్గిపోయింది. ప్రాథమిక మౌలిక సౌకర్యాలు కల్పించడం ప్రారంభమైనా నిధుల కొరత మూలంగా కునికిపాట్లు తీస్తున్నాయి. విద్యార్థులు ఉత్తీర్ణులవుతున్నా నైపుణ్యత కానరావడం లేదు. ప్రభుత్వ యంత్రాంగం ఎన్ని పరిపాలనా సంస్కరణల సంఘాలు నియమించినా, వాటి సిఫార్సులు దుమ్ముకొట్టుకుంటున్నాయి. బ్యూరోక్రసీ మంత్రులతో పాటు అవినీతిలో మునిగిపోయింది. ధరలు తగ్గడం లేదు. ద్రవ్యలోటు, రెవెన్యూ లోటు, కరెంట్ అకౌంట్ లోటు లాంటివి వెంటాడుతూనే ఉన్నాయి. ఆర్థిక వ్యవస్థకు, సామాజిక సంస్కరణలకు అవినాభావ సంబంధాన్ని మరచి కేవలం మొదటి విషయానికే ప్రాధాన్యతనీయడంతో, సామాజిక సంక్షోభానికి దారి తీస్తోంది. మోడీ తన కార్పొరేట్ అనుబంధాన్ని అభివృద్ధి జపం చాటున కప్పిపుచ్చుకోవడానికి ప్రయత్నిస్తున్నాడు. ఈ పాట పాడే కాంగ్రెస్ బోల్తాపడింది. అభివృద్ధి అంటే రోడ్లు వేయడం, పాఠశాల, ఆస్పత్రి భవనాలు నిర్మించడం, బుల్లెట్ ట్రెయిన్లు నడపాలనుకోవడం కాదు. చంద్రబాబు కూడా రేపు ఈ పాటే ఎత్తుకొంటాడు. అంతటితో ఆగకుండా 'అప్పు చేయనిదే అభివృద్ధి సాధ్యం కాదు' అని ఆయన పాలించిన కాలంలోని పాట ఎత్తుకొని, మళ్లీ ప్రపంచ బ్యాంక్‌కు పరుగెత్తినా ఆశ్చర్యం లేదు. అసలు అభివృద్ధి అంటే ఏమిటో, ఆయన అప్పు తెచ్చుకొన్న ప్రపంచ బ్యాంకే 'అభివృద్ధి నివేదిక 2000' సంవత్సరంలో ఏలా నిర్వచించిందో చూడండి:

'పెరుగుదల అంటే బొట్లుబొట్లుగా అభివృద్ధి ఫలితాలు ప్రజలకు చేరడం కాదు. ప్రజల అవసరాలను నేరుగా సాధించాలి. ఏ ఒక్క విధానం తనంతటతానే సాధించజాలదు. సమగ్ర వైఖరిని అవలంబించాలి. ఆహార భద్రత, నీటి కొరత తీర్చడం, వయస్సు మళ్లిన వారి భద్రత, సాంస్కృతిక రక్షణ, పర్యావరణ దిగజారుడును నిరోధించడం, వీటిని సాధించాలి. ఈ సమస్యలన్నింటికీ పరిష్కారమే అభివృద్ధికి, మానవ సంక్షేమానికి దోహదం చేస్తుంది. ఉదాహరణకు పాఠశాల భవన నిర్మాణమే తీసుకోండి. అలాంటి నిర్మాణం ప్రారంభం మాత్రమే. విద్యాస్థాయి అనేక విషయాల మీద ఆధారపడి ఉంటుంది. ఉపాధ్యాయులకు శిక్షణ, వారి ఎంపిక, వారి జీతభత్యాలు పుస్తకాల సరఫరా, ఇతర అవసరాలను చేకూర్చడం కూడా భవన నిర్మాణం అంత అవసరం.

మోడీ, మీరు మాట్లాడే అభివృద్ధి అంటే ఇదేనా? ప్రజలేమీ మదులు, మాన్యాలు అడగడం లేదు. ఖానా, పీనా, మకాన్ మాత్రమే అడుగుతున్నారు. 'ఇండియా గెలిచింది' అంటున్నారు. పైవన్ని లభించే ఇండియా ఆవిష్కరణ జరిగినపప్పుడే ఇండియా గెలిచినట్లు భావించాలి.

మీరు పెద్దపెద్ద ప్రాజెక్టులు వందల, వేల కోట్లు ఖర్చుపెట్టే ప్రణాళికలు రచించనక్కర్లేదు. మనదేశంలో గ్రామాల్లో లక్షలాది చెరువులున్నాయి. మిగతా రాష్ట్రాల్లో సంగతేమో గాని, ఆంధ్రప్రదేశ్‌లో, తెలంగాణలో వేలాది చెరువులు భూ అక్రమణకు గురయ్యాయి. చెరువులు మాయమై భవనాలు లేచాయి. రైతులకు నీటి ఆధారమే అడుగంటింది. ఒక డ్రైవ్ పెట్టి గ్రామీణ ప్రజలకు భారోసా ఇచ్చి, ఆ చెరువుల ఆక్రమణలు తొలగించండి. గ్రామాల్లో భూములకు నీరు లభిస్తుంది. రైతులు పంటలు పండిస్తారు. వారి ఆర్థిక స్థితి మెరుగవుతుంది. మొత్తం ఆర్థిక వ్యవస్థే మెరుగవుతుంది. గ్రామాలను బాగుచేయండి, దేశం సుభిక్షమవుతుంది.'

(రచయిత వ్యవస్థాపక సంపాదకులు) వీ

విఎచ్ కాలమ్

తెలుసుకోదగిన విషయాలు

భారత ప్రభుత్వ లెక్కల ప్రకారం 2010-2011 మధ్య మన ఆర్థిక వ్యవస్థలోని సంఘటిత రంగంలో నికరంగా పెరిగిన అదనపు ఉద్యోగాలు 11 లక్షలు మాత్రమే. ఇదే కాలంలో తొమ్మిది కోట్ల మంది కొత్తగా ఉద్యోగ విపణిలో ప్రవేశించారు. దేశంలో అత్యధికులు పరిశ్రమల్లో పనిచేస్తున్నవారు కాంట్రాక్టు కార్మికులు, గృహనిర్మాణం రిక్షావాలాలు, గృహసేవకులు.

ఆర్థిక విషయాలు, గణాంకాలు పత్రికల్లోవస్తాయి. అవి మనకు అర్థంకావులే అని వదిలేస్తాం. ద్రవ్యోల్బణం పెరుగుదల గురించిన వార్తలు పత్రికల్లో వస్తుంటాయి. ఆ అని వదిలేస్తాం. కాని ఆ ద్రవ్యోల్బణమే. అంటే ధరల పెరుగుదలే కాంగ్రెస్ కొంపముంచింది.

'నోటా'కు పడిన ఓట్లు 59 లక్షలు

మహాత్మాగాంధీని కాల్చి చంపింది ఆర్ఎస్ఎస్ కార్యకర్త. బిజెపిలో మోడీ పేరుకు వ్యతిరేకత ఎదురవుతుంటే, లేదు అని మోడీని నిలబెట్టాలని ఆదేశించింది ఆర్ఎస్ఎస్.

ప్రతి నూరు మంది ఓటువేసిన వారిలో 69 మంది మోడీకి ఓటు వేయలేదు. మొత్తం ఓటర్లలో సగటున 70 శాతం మందే ఓటు హక్కు వినియోగించుకున్నారంటే, మిగతా 30 శాతం మంది ఏ కారణాలవల్లనో గాని ఓటు హక్కు వినియోగించుకోవడానికే రాలేదు. ఇప్పుడు మొత్తం ఓటర్లలో మోడీకి ఎంత మంది అనుకూలురో, వ్యతిరేకులో లెక్క వేసుకోండి.

మోడీలా చంద్రబాబు కూడా వన్ మ్యాన్ షో

స్టాక్ హోమ్ ఇంటర్నేషనల్ పీస్ రిసెర్చ్ సంస్థ పరిశోధన ప్రకారం మనదేశం విదేశాల నుంచి మిలిటరీ హార్డ్‌వేర్ కొనుగోళ్ల విలువ 12.7 బిలియన్ డాలర్లు (50 సంవత్సరాల్లో)

మనదేశ బాంకుల్లో గృహస్తులు దాచుకున్న డబ్బువిలువ మార్చ్ 2013 నాటికి రు. 71,46,000 కోట్లు. మొత్తం డిపాజిట్లలో ఇది 60వ వంతు మరి నాన్-ఫైనాన్షియల్ కార్పొరేట్ సంస్థల డిపాజిట్ల శాతం 12.4 శాతం మాత్రమే.

పరిశ్రమల్లో కార్మికుల జీతాలు 90వ దశకంలో 25 శాతం ఉండగా, ఆ శాతం 2011-12 నాటికి 11.3 శాతానికి తగ్గింది.

రాష్ట్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సంఖ్య 2000 సంవత్సరంలో 1389. ఆ సంవత్సరంలో 188 కొత్త కేంద్రాల మంజూరు కాగా ప్రారంభించినవి 86 మాత్రమే. రాష్ట్ర వ్యాప్తంగా ఉండాల్సిన కేంద్రాలకన్నా 26 శాతం తక్కువని కాగ్ తేల్చిచెప్పింది.

ఐక్యరాజ్య సమితి 2015 నాటికి మనదేశానికి నిర్ణయించిన లక్ష్యాలు 1) దారిద్ర్యాన్ని, ఆకలిని నిర్మూలించడం, 2) సార్వత్రిక విద్యావిధానం, 3) లైంగిక సమానత్వాన్ని సాధించడం, 4) స్త్రీల సాధికారతను సాధించడం, 5) శిశు మరణాల తగ్గింపు, 6) తల్లుల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, 7) ఎయిడ్స్, మలేరియా లాంటి వ్యాధుల నిర్మూలన, 8) పర్యావరణ పరిరక్షణకు హామీ, 9) అభివృద్ధి రంగంలో ప్రపంచ భాగస్వామ్యాన్ని పెంచడం. ఇవన్నీ వచ్చే సంవత్సరానికే సాధించాలి.

దేశం మొత్తం మీద సగటున 48.6 శాతం రైతులు రుణగ్రస్తులై ఉండగా మన రాష్ట్రంలో 82 మంది అని 2003లో జాతీయ సాంపుల్ సర్వే ప్రకటించింది. ఇప్పటికి ఎంత మంది రుణగ్రస్తులయ్యారో? వీ

మోడీ విజయం అభివృద్ధిదా, విద్వేషానిదా?

2014 సార్వత్రిక ఎన్నికలలో నరేంద్ర మోడీ ప్రధాని అభ్యర్థిగా భారతీయ జనతా పార్టీ విజయ కారణాలను, భవిష్యత్తు సూచికలను విశ్లేషిస్తున్నారు రామ్ పునియానీ

పార్లమెంటరీ ఎన్నికల ఫలితాలు ఆసక్తికరంగా ఉన్నాయి. మొత్తం వోట్లలో కేవలం 31 శాతం సంపాదించి భారతీయ జనతా పార్టీ – మోడీ 282 పార్లమెంటు సీట్లు గెలుచుకున్నారు. కాంగ్రెస్ 19 శాతం వోట్లతో 44 సీట్లు గెలుచుకోగా, బహుజన సమాజ్ పార్టీకి 4.1 శాతం వోట్లు వచ్చినా ఒక్క సీటు కూడ రాలేదు. తృణమూల్ కాంగ్రెస్ 3.8 శాతం వోట్లతో 34 సీట్లు, సమాజ్ వాది పార్టీ 3.4 శాతం వోట్ల తో ఐదుగురు ఎంపీలను, ఎఐఎడిఎంకె 3.3 శాతం వోట్లతో 37 సీట్లను, సిపిఐ (ఎం) 3.3 శాతం వోట్లతో తొమ్మిది సీట్లను గెలుచుకున్నాయి. ఈ సారి కాంగ్రెస్ 19.3 శాతం వోట్లతో 44 సీట్లను గెలుచుకోగా, 2009 ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ 18.5 శాతం వోట్లతోనే 116 సీట్లను గెలుచుకున్నదని గమనించాలి. అదంతా ఒక ప్రత్యేకమైన కథ. ఇటువంటి దారుణమైన వాస్తవాలు బయటపడుతూ మన పార్లమెంటు ప్రాతినిధ్య స్వభావాన్ని వేళాకోళం చేస్తుండగా దశాబ్దాలుగా నానుతున్న ఎన్నికల సంస్కరణల అవసరపు కథ. ఎంతో మంది సామాజిక కార్యకర్తలు ఎన్నికల సంస్కరణలు జరపాలని అడుగుతున్నప్పటికీ ఏ కదలికా లేదు.

ఇది మోడీ కాలంలా కనబడుతున్నది. ఆయన 'అభివృద్ధి' నినాదం కుల, మత విభేదాలను దాటి వోటర్లను ఆకర్షించిందని అంటున్నారు. అది ఎంతవరకు నిజం? మోడీని కార్పొరేట్ శక్తులు తలమునకలుగా సమర్థించాయనే వాస్తవాన్ని పక్కనపెట్టినా, ఈ ఎన్నికలలో డబ్బు వరదలా ప్రవహించింది. దానికి అదనంగా లక్షలాది ఆర్ఎస్ఎస్ స్వయం సేవకుల ఉక్కు చట్రం భారతీయ జనతా పార్టీకి క్షేత్ర స్థాయిలో ఎన్నికల ప్రచారం చేసిపెట్టింది. అంటే మోడీ రెండు బలమైన స్తంభాల మీద నిలబడ్డాడు. ఒకటి కార్పొరేట్ స్తంభం మరొకటి ఆర్ఎస్ఎస్ స్తంభం.

తాను స్వాతంత్ర్యం కోసం చనిపోలేక పోయినా, స్వతంత్ర భారతం కోసం బతికి ఉంటానని మోడీ చెప్తున్నాడు. ప్రజల దృష్టిలో తన ప్రతిష్టను పెంచుకునే పథకంలో ఆయన చెపుతున్న అనేక అబద్ధాలలో ఇది ఒకటి. ఆయన ఆర్ఎస్ఎస్ – హిందుత్వ రాజకీయ భావజాలానికీ, రాజకీయ ప్రవంతికీ చెందినవాడని అందరికీ తెలుసు. ఆ రాజకీయ భావజాలమూ, రాజకీయ ప్రవంతీ ఎన్నడూ స్వాతంత్ర్యోద్యమంలో భాగం కాలేదు. ఆర్ఎస్ఎస్ – భారతీయ జనతాపార్టీ – హిందుత్వ చెప్పే జాతీయవాదం స్వాతంత్ర్యోద్యమపు జాతీయవాదానికి భిన్నమైనది. గాంధీ గాని, స్వాతంత్ర్యోద్యమం గాని చెప్పే జాతీయవాదం భారత జాతీయవాదం కాగా, మోడీ పరివార్ చెప్పే జాతీయవాదం హిందూ జాతీయవాదం. అది ఒక మత జాతీయవాదం. అది జిన్నా, ముస్లింలీగ్‌లు చెప్పిన ముస్లిం జాతీయవాదం వంటిది, దానిని సమాంతరమైనది. ఆర్ఎస్ఎస్, దాని తోబుట్టువులు పక్కన నిలబడి స్వాతంత్ర్యోద్యమాన్ని విమర్శించారు. అది అందరినీ కలుపుకున్న భారత జాతీయవాదమని, మోడీ భావజాల పాఠశాల అయిన ఆర్ఎస్ఎస్ ది హిందూ జాతీయవాదమని ప్రకటించారు. అందువల్ల దేశ స్వాతంత్ర్యం కోసం ఆయనగాని, ఆయన పూర్వీకులు గాని ప్రాణాలు బలిపెట్టే ప్రశ్నే తలెత్తదు.

ప్రత్యర్థి కన్న ఒక్క వోటు ఎక్కువ వచ్చినా గెలిచే పద్ధతిలో ఆయనను ఆ స్థానంలో పెట్టడానికి ఉపయోగపడిన కారణాలు ఎన్నో ఉన్నాయి. ఆయన దౌర్జన్యపూరిత శైలి, కాంగ్రెస్ బలహీనతలను సొమ్ము చేసుకోవడంలో విజయం, ప్రజానీకంతో సంభాషించగల సామర్థ్యం వంటి కారణాలకు నిస్సారమైన కాంగ్రెస్ ప్రచారం, అమెరికా అధ్యక్ష తరహా ఎన్నికల ప్రచారం తోడయి మోడీ విజయానికి దారితీశాయి. అవినీతి, బలహీనమైన ప్రభుత్వం అనే తప్పులను కాంగ్రెస్ మూట గట్టుకోవడం సరేసరి. నిజానికి కాంగ్రెస్ కు అవసరమైనదానికన్న ఎక్కువగా అపఖ్యాతి కలిగించడం ఆర్ఎస్ఎస్ మద్దతుతో నడిచిన అన్నా హజారే ఉద్యమంతో మొదలైంది. తర్వాత ఆ ఉద్యమాన్ని ముందుకు తీసుకువెళ్లిన అరవింద్ కేజ్రీవాల్ కాంగ్రెస్ విజయం గురించి ఆలోచించలేనంతగా దెబ్బకొట్టడంలో చాల దోహదం చేశాడు. భారతీయ జనతా పార్టీ అవినీతి గురించి కేజ్రీవాల్ ఆలస్యంగా మేలుకొన్నాడు. అప్పటికీ ఎంతో సంకోచిస్తూనే ఆ విషయం ఎత్తాడనేది అర్థం చేసుకోలేని విషయం.

'రెండో గాంధీ'గా పేరు తెచ్చుకున్న అన్నా హజారే కొద్దికాలం పాటు కీలకపాత్ర వహించి ఆ తర్వాత కనబడకుండా పోయాడు. అవినీతికి వ్యతిరేకంగా కేజ్రీవాల్ ప్రారంభించిన కార్యక్రమం ప్రశంసనీయంగానే ఉండినప్పటికీ, తన సామాజిక ఉద్యమాన్ని ఒక రాజకీయ పార్టీగా మార్చే క్రమంలో అసలు సామాజిక ఉద్యమాల స్వభావం మీద శక్తిసామర్థ్యాల మీద ఎన్నో ప్రశ్నలు రేకెత్తేలా చేశాడు. కేజ్రీవాల్ స్థాపించిన ఆమ్ ఆద్మీ పార్టీ తప్పనిసరిగా మోడీ వ్యతిరేక వోట్లను చీల్చడంలో ఘన 'విజయం' సాధించింది. ఆమ్ ఆద్మీ పార్టీ 400 మంది అభ్యర్థులను నిలబెట్టగా వారిలో చాల మంది తమ డిపాజిట్లు కోల్పోయారు. వారిలో చాలమంది సామాజిక సమస్యల కోసం పనిచేయడంలో మంచి పేరున్నవారు, ఎంతో కృషి చేసినవారు. సామాజిక పరివర్తనకు సంబంధించిన సమస్యలను చేపట్టినవారు. ఎన్నికల రణరంగంలో ఈ ఓటమి అనుభవం తర్వాత వారు మళ్లీ వెనక్కి వెళ్లి ఉద్యమాల ద్వారా, ప్రచారాల ద్వారా సామాజిక మార్పు – పరివర్తన అనే కార్యక్రమాన్ని కొనసాగించగలరో చూడవలసే ఉంది.

ఎంతో మంది వ్యాఖ్యాతలు, నాయకులు అన్నా హజారే ను రెండో గాంధీగా అభివర్ణించడం అయిపోయాక, ఇప్పుడు రామ్ దేవ్, మోడీ వంటి వారిని మహాత్మా గాంధీతో పోలుస్తూ గాంధీ పేరును దుర్వినియోగపరుస్తున్నారు. ఒక మోడీ భజనపరుడైతే గాంధీకన్న మోడీ మెరుగైనవాడని కూడ అన్నాడు! జాతిని ఏకం చేసిన ఒక మహాత్ముడి

పేరును సంకుచిత జాతీయవాదపు విచ్ఛిన్నకర భావజాలపు పునాదుల మీద నిలిచిన వ్యక్తితో పోల్చడం ఎంత సిగ్గుచేటు!

ఇక 'అభివృద్ధి' కార్యక్రమం దగ్గరికి వస్తే, గుజరాత్ మారణకాండలో తన పాత్ర నిర్వహించిన తర్వాత మోడీ వెంటనే గుజరాత్ లో 'అభివృద్ధి' సాధించే కర్తవ్యాన్ని ఎంచుకున్నమాట నిజమే. కాని గుజరాత్ అభివృద్ధి గురించి నమ్మబలికే ఈ మిథ్యాప్రచారం వాస్తవానికి కార్పొరేట్ శక్తుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అనుసరించిన ఔదార్యపూర్వకమైన ధోరణి తప్ప మరేమీ కాదు. అందుకు ప్రతిఫలంగా ఆ కార్పొరేట్ శక్తులు 2007 నుంచే మోడీ ప్రధాని కావాలనే ప్రచారానికి లంకించుకున్నాయి. ఒకపక్క గుజరాత్‌లో మతమైనారిటీలను రెండో తరగతి పౌరసత్వానికి తోసి వేస్తుండగా, మరొకపక్క గుజరాత్ అభివృద్ధి మాయాజాలం కట్టుకథగా మారడం మొదలయింది. ఈ కట్టుకథను ఇతర రాజకీయ పక్షాలు గానీ, అభివృద్ధి మీద అధ్యయనం చేసే పరిశోధకులు గానీ సవాలు చేయకుండా చాల కాలం గడిచిపోయింది. గుజరాత్ నుంచి వెలువడుతున్న సమాచారాన్ని విమర్శనాత్మకంగా విశ్లేషించినకొద్దీ ఈ అభివృద్ధి మిథ్య నగ్నంగా బయటపడడం మొదలయింది. కాని ఈ అభివృద్ధి అబద్ధం గురించి సత్యాన్ని దూరతీరాల ప్రజలకు వివరించడానికి అప్పటికే చాల ఆలస్యమైపోయింది. అయితే, ఈ ఒక్క అభివృద్ధి కార్యక్రమం మీదనే మోడీ ప్రచారం సాగినట్టు పైకి చూడడానికి కనబడుతుంది గాని అది ఎంతమాత్రమూ నిజం కాదు.

మోడీ పదే పదే మత భావనలను, కులభావనలను వాడుకున్నాడు. ఆ పని ఆయన చాల సులభంగా, తెలివిగా చేశాడు. గోమాంసం ఎగుమతిని గులాబీ విప్లవం అని విమర్శిస్తూ ఆయన చాల నర్మగర్భంగా గోమాంసానికీ ముస్లిం మైనారిటీలకూ సంబంధాన్ని సూచించాడు. అంటే ఒక ఆర్థిక సమస్యను మతతత్వ సమస్యగా మార్చగలిగాడు. అస్సాం ప్రభుత్వం బంగ్లాదేశ్ చొరబాటుదార్లకు స్థలం కల్పించడానికి ఖడ్గమృగాలను సంహరిస్తున్నదని అంటూ బెంగాలీ మాట్లాడే ముస్లింలకు వ్యతిరేకంగా ఎన్నోసార్లు మాట్లాడాడు. మే 16న తాను భారత ప్రధాని కాగానే వెనక్కి వెళ్లిపోవడానికి వారు తట్టాబుట్టా సర్దుకుని సిద్ధంగా ఉండాలని కూడ అన్నాడు. ఈ మాటల్లోని మతతత్వ సందేశం స్పష్టంగానే, బిగ్గరగానే ఉంది. వారిలో బెంగాలీ మాట్లాడే హిందువులు శరణార్థులనీ, బెంగాలీ మాట్లాడే ముస్లింలు చొరబాటుదార్లనీ భారతీయ జనతా పార్టీ అధికార ప్రతినిధి స్పష్టంగానే ప్రకటించారు.

భారతీయ జనతా పార్టీ గెలుచుకున్న స్థానాలనూ, ప్రాంతాలనూ జాగ్రత్తగా పరిశీలిస్తే చాల ప్రమాదకరమైన సన్నివేశం మనసుకు తడుతుంది. పైపైన అభివృద్ధి నినాదానిదే పైచేయి అయినట్టు కనిపిస్తున్నప్పటికీ, మతతత్వ విభజన దాని కీలక పాత్రను తప్పనిసరిగా పోషించింది. మతతత్వ హింస ద్వారా గాని, ఉగ్రవాద హింస ద్వారా గాని ఇప్పటికే మతతత్వ విభజన జరిగిన ప్రాంతాలలో భారతీయ జనతా పార్టీ ఎక్కువగా విజయం సాధించింది. మహారాష్ట్ర, గుజరాత్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, బీహార్, అస్సాం రాష్ట్రాలన్నీ గతంలో పెద్ద ఎత్తున మతతత్వ హింసను చవిచూశాయి. భారతీయ జనతా పార్టీ – మోడీ గాలికి గురి కాని రాష్ట్రాలన్నీ సాపేక్షికంగా మతతత్వ హింస అంతగా లేనివి. ప్రత్యేకించి తమిళనాడు, బెంగాల్, కేరళ. వీటికి ఒరిస్సా ఒక్కటే మినహాయింపు. అక్కడ కంధమాల్ మతహింస జరిగినప్పటికీ నవీన్ పట్నాయక్ పార్టీ అధికారంలో ఉంది. హింసాత్మక చర్యలకూ ఆర్ఎస్ఎస్ – భాజపా – మోడీ విజయానికీ మధ్య లోతైన సంబంధాలున్నాయనే సామాజిక రాజకీయ వివరణను సమగ్రంగా అర్థం చేసుకోవాలి. మతతత్వ – ఉగ్రవాద హింసకు సమాజాన్ని విభజించే పాత్ర ఉన్నదనే అంశాన్ని లోతుగా పరిశీలించాలి. పైకి చూడడానికి అభివృద్ధి మాయాజాలమే వోటర్లలో ఎక్కువమందిని ఆకర్షించినప్పటికీ, గతంలో హింస చెలరేగిన ప్రాంతాలలోనే అది పనిచేసింది. హింసాకాండల కుతంత్రాలను నడిపినది మతతత్వ సంస్థేనని ఎన్నో విచారణ కమిషన్ నివేదికలు చెపుతున్నాయి.

పైకికనబడేటట్టుగా కులాన్ని వాడనప్పటికీ ప్రియాంక గాంధీ ఉపయోగించిన నీచమైన రాజనీతి అనే మాటను మోడీ నీచమైన కులం అని తప్పుగా ఉటంకించి, తన కుల ప్రస్తావన తెచ్చాడు. ఇతర సందర్భాలలో కూడ ఆయన తన ఘాంచీ కుల ప్రస్తావన తెచ్చి, కుల ప్రాతిపదికన విభజనకు ప్రయత్నించాడు.

మోడీ విజయం ఏ సంకేతాన్ని ఇస్తున్నది? ముంబాయి, గుజరాత్, ముజఫర్ నగర్, అటువంటి లెక్కలేనన్ని హింసాచర్యలు మన సమాజంలో కొన్ని వర్గాలలో లోతైన అభద్రతా భావాన్ని కల్పించే సంకేతం ఇచ్చాయి. మోడీ గట్టిగా కొట్టివేస్తున్నప్పటికీ, సామాజిక కార్యకర్తలు ఎంతగా పోరాడుతున్నప్పటికీ, బాధితులకు న్యాయం దక్కలేదు, దక్కినా చాల ఆలస్యంగా దక్కుతోంది. నేరస్తులు తాము అమాయకులమనీ, తమకు 'క్లీన్ చిట్' దొరికిందనీ అంటున్నారు. మోడీ అధికారంలోకి రావడం ఎన్నో రకాలుగా మొట్టమొదటి సారి కావచ్చుగాని, అటువంటి ఘనతలలో ఒకదాని గురించి ఎవరూ మాట్లాడడం లేదు. ఒక దారుణమారణ కాండకు బాధ్యులలో ఒకరుగా నేరారోపణ ఉన్న వ్యక్తికి సమస్త అధికార పగ్గాలు చేజిక్కడం ఇదే మొదటిసారి. మరి గాంధీ నెహ్రూల భారతదేశపు భవిష్యత్తు ఎలా ఉండబోతోంది? భారత రాజ్యాంగ విలువల భవిష్యత్తు ఎలా ఉండబోతోంది? మోడీ తన మౌలిక కార్యక్రమమూ, తన రాజకీయాల పునాది భావజాలమూ అయిన హిందూ జాతీయవాదాన్ని వదులుకుంటాడా? లేక హిందూ దేశాన్ని తయారుచేసి తన పోషకుల చేతిలో పెడతాడా? ఊహించవలసిన అవసరమే లేదు.

రచయిత బొంబాయిలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో బయోమెడికల్ ఇంజనీరింగ్‌లో ప్రొఫెసర్ గా పనిచేస్తూ 2004లో స్వచ్ఛంద పదవీ విరమణ చేసి, మతసామరస్యం కోసం పూర్తికాలం పనిచేసే కార్యకర్తగా మారారు. మతత్వం మీద దజనుకు పైగా పుస్తకాలు, వందలాది వ్యాసాలు రాశారు.

ఈ వ్యాసం ఎన్నికల ఫలితాల తర్వాత మూడో రోజు (http://www.countercurrents.org/puniyani210514.htm) మీద వెలువడింది. వీ

వీక్షణంకు వచ్చే రచనలలో కొన్ని జిరాక్స్ కాపీలు వస్తున్నాయి. జిరాక్స్ నాణ్యత సరిగా ఉండడంలేదు. కొన్నిటిలో చేతి రాతలు కూడా కష్టంగా ఉంటున్నాయి. అందువల్ల అర్థం చేసుకొని టైప్ చేయడంలో చాలా ఇబ్బందులు, సమస్యలు ఎదురవుతున్నాయి. అక్షరాలు అర్థమయ్యేలా రాయండి. జిరాక్స్ మీరు ఉంచుకుని ఒరిజినల్స్ మాకు పంపి సహకరించండి. – సం.

కుహనా ప్రజాస్వామ్యానికి స్వాగతం

***నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ విజయపు గుట్టు విప్పి చూస్తే అది సంఘ పరివార విద్వేష రాజకీయాలకూ, కుహనా ప్రజాస్వామ్యానికీ విజయమని తేలిపోతుందని అంటున్నారు* ఇర్ఫాన్ అహ్మద్**

మే 16న భారతీయ జనతా పార్టీ ఘన విజయం సందర్భంగా మోడీ పరిణామాన్ని ప్రాథమికంగా విశ్లేషిస్తే నాలుగు ప్రతిపాదనలు చేయాలనిపిస్తుంది.

మొదటిది, ఈ పరిణామాన్ని అటు సమర్థకులూ, ఇటు కొందరు విమర్శకులూ కూడ మోడీ అనే వ్యక్తి మీద కేంద్రీకరించి వ్యక్తిగత పరిణామంగా చూస్తున్నారు గాని అలా చూడడం మానేయాలి.

రెండవది, మోడీ పరిణామం అనేది ఒక విశాలమైన భావజాల ఉద్యమ విజయం. ఆ ఉద్యమానికి కేంద్ర స్థానంలో ఉన్నది రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ – ఆర్ఎస్ఎస్. భారతీయ జనతా పార్టీకీ ఆర్ఎస్ఎస్ కూ మధ్య ఏదో స్వల్పమైన తేడా ఉన్నదని భావించడం అమాయకత్వం. ఆర్ఎస్ఎస్ ప్రభావంలో ఉన్న ఎంతో మంది రాజకీయ నాయకులు ఆర్ఎస్ఎస్ కు సంబంధంలేని పార్టీలలో ఉండడం, అలాగే ఆర్ఎస్ఎస్ తో సంబంధంలేని పార్టీల రాజకీయ నాయకులు ఆర్ఎస్ఎస్ – భాజపాలలో చేరడాన్ని బట్టి ఆర్ఎస్ఎస్ ప్రభావం ఎంతగా విస్తరించిందో అర్థమవుతుంది.

మూడవది, భాజపా విజయం అభివృద్ధి నినాదం వల్లనో, అవినీతి వ్యతిరేకత వల్లనో కాదు. అది కేవలం హిందూత్వకు అభివృద్ధి ముసుగు వేసి, రెంటినీ పర్యాయపదాలుగా చూపించిన ఫలితం. భారతీయ జనతా పార్టీ విజయం 'ఇతరుల'కు, అంటే ముస్లింలకు వ్యతిరేకంగా జరిపిన హింసాత్మక సమీకరణ ఫలితమేనని నేను వాదించదలచాను.

నాలుగవది, భాజపా విజయం ప్రజాస్వామ్య విజయం కాదు, అది ప్రజాస్వామ్య అపజయం. గ్రీకు భాషలో ఆ పదం ఎలా పుట్టిపెరిగిందో చూపుతూ, భాజపా విజయం ఎలా కుహనా ప్రజాస్వామ్యమో వాదించదలచాను.

తయారు చేసి, దట్టించి, టెలివిజన్ తెరకెక్కించిన సమ్మోహక శక్తి

ఎన్నికల చివరిరోజున ఒక సింగపూర్ టెలివిజన్ చానల్ చేసిన ఇంటర్వ్యూలో 'చాల సమ్మోహక శక్తిగల వ్యక్తి'గా, ఆర్థిక వృద్ధినీ, పంపిణీనీ సాధించిన వ్యక్తిగా మోడీ మీద నా అభిప్రాయమేమిటని అడిగారు. మోడీ సమ్మోహక శక్తి జాతీయ పరిధులు దాటి పోయిందనేది స్పష్టమే. ఒక బ్రాండ్ గా మెక్ డొనాల్డ్ లాగ అది కూడ అంతర్జాతీయ బ్రాండ్ గా తయారయింది. మోడీ గాలి లేదా సమ్మోహక శక్తి ఇంత విస్తృతంగా ఉన్నదంటే అసలు సమ్మోహక శక్తి అంటే ఏమిటో మళ్లీ అర్థం చేసుకోవలసి ఉంది. ఒక నాయకుడికి భగవంతుని దయవల్ల అసాధారణ లక్షణాలు ఉన్నాయని అనుచరులు నమ్మడమే సమ్మోహకశక్తి అని సమాజశాస్త్రవేత్త మాక్స్ వెబర్ అన్నాడు. అయితే అసలు మొట్టమొదట ఒక మనిషిని అనుచరులు నాయకుడిగా ఎలా గుర్తిస్తారు? ఆ తర్వాత ఆ నాయకుడికి సమ్మోహక శక్తి ఉన్నదని ఎలా నమ్ముతారు?

ఎవరిలోనూ అంతర్గతంగా సమ్మోహక శక్తి ఉండదు. కచ్చితంగా 2014 ఎన్నికలలో అది లేదు. ఆ సమ్మోహక శక్తిని ఇటుక ఇటుకా పేర్చినట్టు పేర్చారు. కార్పొరేట్ల బందిపోటు దొంగతనాన్ని, పర్యావరణ విధ్వంసాన్ని, రాజ్య కనుసన్నలలో జరిగిన మారణకాండను అభివృద్ధి అని పిలిచారు. అసమ్మతిని అణచివేసి సమ్మతి ఉత్సవాలు జరిపారు. భారీ నేరాల మీద మరింత భారీ గౌరవయాత్రలు జరిపారు. సమ్మోహక నాయకుడు తన ప్రత్యర్థి రాజకీయ పక్షాలలో మాత్రమే అవినీతిని చూశాడు, ప్రజలకు చూపించాడు. తన పార్టీ లోపలే ఉన్న బంగారు లక్ష్మణ గురించీ, బిఎస్ యడ్యూరప్ప గురించీ, అటువంటి మరెందరో గురించీ బైటికి రాలేదు. తన పార్టీలోపలి అవినీతి బహిరంగ చర్చా విషయమే కాలేదు. అంటే ఈ సమ్మోహక శక్తి బైటి అవినీతిని చూపడం వల్ల, లోపలి అవినీతిని దాచడం వల్ల రూపొందినది. అవును, 2002లో జరిగిన రాజ్యహింసకు వ్యతిరేకంగా మాట్లాడినవాళ్లను విచ్ఛిన్నకారులుగా, అభివృద్ధి వ్యతిరేకులుగా చూపడానికి సమ్మోహకశక్తి అవసరమే మరి. సమ్మోహక నాయకుడేమో తాను అప్పటికే విడుదల చేసిన భవిష్యత్తు 'అభివృద్ధి' రాజమార్గం మీద 'పురోగమించాలని' కోరుకుంటుంటే, ఆ 'అభివృద్ధి నిరోధకులు' మాత్రం గతానికి వేళ్లాడాలని ప్రయత్నిస్తుంటారు.

ఒక్కమాటలో చెప్పాలంటే, సమ్మోహక మోడీ నాయకత్వంలో రాజకీయ వికృతత్వాన్ని మహా అభివృద్ధి అమ్మకంగా మార్చడానికి చాల శ్రమ, సృజనాత్మకత, సమన్వయం, మానవశక్తి, అంతర్జాతీయ శిక్షణ పొందిన నిపుణుల భాగస్వామ్యం, మోడీ వ్యక్తిగత జీవిత కథతో చిన్నపిల్లలను మైమరపించగల బొమ్మల కథల పుస్తకాల ఉత్పత్తి, భారీ మొత్తంలో డబ్బు అవసరమవుతాయి. ఒక అంచనా ప్రకారం కేవలం వ్యాపారప్రకటనల మీద మాత్రమే రు. 5000 కోట్లు ఖర్చు పెట్టారు. అయితే ఇవన్నీ ఉన్నప్పటికీ ప్రచారసాధనాలు వీటిని విధేయంగా ప్రచారం చేయకపోతే ఫలితం పెద్దగా ఉండేది కాదు. అంటే, మోడీ సమ్మోహకశక్తి అనేది టెలివిజన్, గూగుల్, సోషల్ మీడియా, యూట్యూబ్ అనే రాక్షసశక్తి దయ అని చెప్పడం అతిశయోక్తి కాదు.

వ్యక్తి వెనుక సర్వవ్యాపిత సమూహం

స్వతంత్ర భారత చరిత్రలో అత్యంత సమ్మోహక శక్తి అయిన వినోబా భావేకు ఆ సమ్మోహక శక్తిని సంతరించినది ఒకానొక ఆర్థిక చట్రంలోపల, జవహర్‌లాల్ నెహ్రూతో సహా విస్తృత రాజకీయ యంత్రాంగం అని టి కె ఊమెన్ విశ్లేషించారు. మరి సమ్మోహక శక్తి అనేది మనిషిలోపలి అంతర్గత లక్షణం కానట్టయితే మోడీ సమ్మోహకశక్తిని వివరించే రాజకీయ సమూహం ఏమిటి? దానికి జవాబు చాల చిన్నది. ఆ పని చేసినది ఆర్ఎస్ఎస్ భారతదేశాన్ని హిందూరాష్ట్రంగా, ముస్లింలు దాని

ప్రధానశత్రువులుగా చూపడమే ఆర్ఎస్ఎస్ బహిరంగ లక్ష్యం. 2014 ఎన్నికలఓ కొట్టవచ్చినట్టు కనబడిన అంశమేమంటే ఆర్ఎస్ఎస్ కు చెందిన లెక్కలేనన్ని సంస్థలు, అన్ని వయసులవారిలోనూ, స్త్రీలలోనూ పురుషులలోనూ, ప్రతి జీవనరంగంలోనూ, భారతదేశపు ప్రతి మూలలోనూ రంగంలోకి దిగాయి. బహిరంగంగా కెమెరాల ముందే ఈ పని జరిగింది. గతంలోలాగ కాకుండా ఈ సారి ఆర్ఎస్ఎస్ భారతీయ జనతా పార్టీ రెండూ బహిరంగంగా, గర్వంగా తమ పరస్పర సంబంధాలను చెప్పుకున్నాయి. ఆర్ఎస్ఎస్ రాజకీయ సంస్థ కాదనీ, కేవలం ఒక సాంస్కృతిక సంస్థేననీ కప్పుకున్న ముసుగు తొలగి పోయింది. కనుక భాజపా ప్రభుత్వాన్ని నాగపూర్ కేంద్ర కార్యాలయం నుంచి ఆర్ఎస్ఎస్ రిమోట్ కంట్రోల్‌తో నడుపుతుందా అనేది ప్రశ్నే కాదు. విజయం సాధించిన మరునాడు భాజపా సీనియర్ నాయకురాలు ఉమాభారతి ఎన్‌డిటివి తో ఇలా అన్నారు:

'ఆర్ఎస్ఎస్ మా నీతి నిర్దేశకురాలు అని చెప్పుకోవడంలో ఎటువంటి సంకోచం అవసరం లేదు. వారు మాకు నేర్పినది మా రక్తంలో కలిసి పోయింది. అందువల్ల మాకు వారేమీ గుర్తు చేయవలసిన అవసరం కూడ లేదు. రిమోట్ కంట్రోల్ అవసరమే లేదు. వారి ద్వారా మేం స్వయంశిక్షణ పొందాం. వారు ఆలోచించినట్టుగానే ఆలోచించడం నేర్చుకున్నాం. అందువల్ల రిమోట్ కంట్రోల్ అవసరం లేదు. ఇప్పుడు దేశప్రజలే వారి మీద ఆమోదముద్ర వేశారు. ఆర్ఎస్ఎస్ స్వయం సేవకుడు, దాని ప్రచారకుడూ ఇవాళ దేశానికి ప్రధానమంత్రి కానున్నాడు... మా భావజాలాన్ని ప్రజలే అంగీకరించారు.


ఈ విషయాన్ని ఇంకా వివరించవలసిన అవసరం లేదు. ఇక్కడ నొక్కి చెప్పవలసిన విషయమేమంటే హిందుత్వ ప్రభావం ఆర్ఎస్ఎస్ పరివారానికి మాత్రమే పరిమితమైనది కాదు, అది ఇంకా విస్తృతంగానూ లోతుగానూ ఉంది. హిందుత్వకూ హిందూమతానికీ తేడా ఉంది. హిందూ మతం అంటే పందొమ్మిదో శతాబ్దానికి ముందు ఉండిన మత సంప్రదాయాలు. హిందుత్వ భావజాలం వేరు. ఆ భావజాలాన్ని నమ్మేవారు స్పష్టంగా హిందుత్వయేతర పార్టీలలో, సంస్థలలో కూడ ఉండడమనేది సుదీర్ఘ చరిత్ర. కె ఎం మున్షీ (1887–1971) 1929లో భారత జాతీయ కాంగ్రెస్‌లో చేరాడు. తనను తాను గాంధేయవాదిగా పిలుచుకున్నాడు. కాంగ్రెస్‌లో ఉంటూనే ఆయన హిందూ మహాసభతో ఎంత సన్నిహిత సంబంధాలు నెరపాడంటే, హిందూ మహాసభ మాజీ అధ్యక్షుడు భాయి ప్రేంచంద్‌తో సహా ఎంతో మంది మున్షీ భావాలు 'సరిగ్గా హిందూ మహాసభ భావాల వంటివే' అని ప్రకటించారు. 'మన (హిందూ) జాతికి స్వీయరక్షణ కళలో శిక్షణ ఇచ్చేందుకు' ఏర్పాటు చేసిన వ్యాయామశాలలలో కూడ ఆయన చేరాడు. ఆయన దౌర్జన్యవైఖరిని చూసి కాంగ్రెస్ వదిలిపొమ్మని ఆయనకు సలహా ఇచ్చారు. అప్పుడిక ఆయనే అఖండ హిందుస్తాన్ కాన్ఫరెన్స్ అనే సంస్థ స్థాపించి అధ్యక్షుడయ్యాడు.

హిందూ వైభవాన్ని పునఃస్థాపించదలచిన హిందూ జాతీయవాదిగా మున్షీ తన రచనలలో ముస్లింలను 'గూండాలు'గా, విదేశీయులుగా, దురాక్రమణదారులుగా, భారత చరిత్రలో ఇస్లాంది చీకటి అధ్యాయంగా రాశాడు. హిందుత్వ సిద్ధాంతకర్తలైన విడి సావర్కర్ బి ఎస్ మూంజె, శ్యామప్రసాద్ ముఖర్జీ లతో మున్షీ స్నేహం లోకానికంతా తెలిసినదే. అయినా మున్షీని తిరిగి కాంగ్రెస్ లో చేరమని 1946లో స్వయంగా ఎం కె గాంధీ ఆహ్వానించాడు.

వలసానంతర కాలానికి రాబోయే ముందు మరొక మూడు ఉదాహరణలు ఇవ్వనివ్వండి. లాలా లజపతి రాయ్ (1865–1928) 1925లో కాంగ్రెస్ నుంచి రాజీనామా చేసి హిందూ మహాసభ అధ్యక్షుడయ్యారు. హిందూ మహాసభ మాజీ అధ్యక్షుడు, భారతీయ జనతా పార్టీకి పూర్వరూపమైన జనసంఘ్ స్థాపకుడు శ్యామ ప్రసాద్ ముఖర్జీ (1901–53) స్వయంగా జవహర్ లాల్ నెహ్రూ ఆహ్వానం మేరకు విభజనానంతరం నెహ్రూ రూపొందించిన మంత్రివర్గంలో చేరాడు. కాంగ్రెస్ కు 1909లోనూ, 1918లోనూ రెండు సార్లు అధ్యక్షుడైన పండిత మదనమోహన మాలవీయ (1861–1946) 1923లో హిందూ మహాసభ అధ్యక్షుడయ్యాడు. మాలవీయ సహాయం తోనే బనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో ఆర్ఎస్ఎస్ తన శాఖలు ప్రారంభించింది.

ఆర్ఎస్ఎస్ భావజాలానికీ/పరివారానికీ ఆర్ఎస్ఎస్ తో సంబంధం లేని రాజకీయ పక్షాలకూ పరస్పర ఆదానప్రదానాలు 1947 తర్వాత కూడ ఎలా కొనసాగాయో పట్టిక చూపుతుంది. నిజానికి ఈ పట్టిక సమగ్రమైనదీ కాదు, కేవలం సమీపగతంలోని వ్యక్తుల మీద ఆధార పడినది మాత్రమే.

ఆర్ఎస్ఎస్ భావజాల శిబిరానికీ, ఆర్ఎస్ఎస్ కాని పార్టీలకూ మధ్య అటూ ఇటూ చలనాలు ఎప్పుడో ఒకసారి జరిగినవి కావు, ఎప్పుడూ జరుగుతున్నవి. యాదృచ్ఛిక సంఘటనలు కావు, నిరంతర క్రమాలు. రాజకీయ ప్రతిపత్తి సంపాదించడానికి క్రమబద్ధంగా సాగించిన భావజాల క్షేత్రకృషి వల్ల ఇది జరుగుతున్నది.



పట్టికలో చూపిన విధంగా అజయ్ రాయ్ భాజపా నుంచి సమాజ్ వాది పార్టీకీ అక్కడి నుంచి కాంగ్రెస్ కూ మారి, చివరికి వారణాసిలో కాంగ్రెస్ అభ్యర్థిగా మోడీ మీద పోటీ చేశారు. రాయ్ భాజపానో, మోడీనో విమర్శించిన సందర్భాలు చాల అరుదు. మోడీ మీద, అరవింద్ కేజ్రీవాల్ మీద ఆయన ఏకైక నినాదం వారిద్దరూ వారణాసికి బైటినుంచి వచ్చి పోటీ చేస్తున్నరని, తాను స్థానికుడినని మాత్రమే. మోడీకి వీడ్కోలు చెప్పడానికి మే 21న ఏర్పాటయిన గుజరాత్ శాసనసభ ప్రత్యేక సమావేశంలో ప్రతిపక్ష కాంగ్రెస్ నాయకుడు శంకర్ సింగ్ వాఘేలా

మోడీని పొగడడం మాత్రమే కాదు, అయోధ్యలో రామమందిరం నిర్మించమని కూడ అడిగాడు (బాబ్రీ మసీదు అనేది అసలు చర్చనీయాంశమే కాదు). ఆయన మరెన్నో వివాదాస్పద అంశాలలో మోడీనీ, భాజపాను సమర్థించాడు. 'రాజకీయ పార్టీల పేర్లు ఎప్పుడూ సరిగా ఉండవు' అని ఫ్రెడరిక్ ఎంగెల్స్ అన్నమాట నిజం.

రాజకీయ ప్రతిపత్తి గురించి నా వాదన కేవలం ఆర్ఎస్ఎస్‌కు బైటి నుంచి ఆపాదిస్తున్నది మాత్రమే కాదు, స్వయంగా ఆర్ఎస్ఎస్ కూడ దాన్ని అంగీకరిస్తున్నది. రాజకీయ పార్టీలలో ఆర్ఎస్ఎస్ కు ఉన్న ఆదరణ గురించి అడిగినప్పుడు ఆర్ఎస్ఎస్ అధికార ప్రతినిధి రాంమాధవ్ 2009లో ఇలా అన్నారు:

'కాంగ్రెస్‌తో సహా ఎన్నో రాజకీయ పార్టీలలో మా సభ్యులున్నారు. మేం వారితో నిరంతరం సంబంధంలో ఉంటాం... భావజాలంలో... భారతీయ జనతా పార్టీ మాకు అత్యంత సన్నిహితమైనది. కొందరు మాకు పది అడుగుల దూరంలో ఉండవచ్చు. మరికొందరు ఒక కిలోమీటర్ దూరంలో ఉండవచ్చు. తేడా అదే.

అటువంటి ప్రశ్నకే జవాబు చెపుతూ ఆర్ఎస్ఎస్ కొత్త సర్ సంఘచాలక్ మోహన్ భగవత్ మరిన్ని వివరాలిచ్చారు:

'భారతీయ జనతా పార్టీలో కాకుండా ఇతర పార్టీలలో చేరడం స్వయంసేవకుడి వ్యక్తిగత ఆలోచనను బట్టి ఉంటుంది. స్వయం సేవకులు ఎన్నో పార్టీలలో ఉన్నారు. నేను అంతవరకే చెప్పగలను. మీరు ఆంధ్ర (ప్రదేశ్) లో టైగర్ నరేంద్ర గురించి విన్నారా?... మొదట ఆయన భాజపాలో ఉండేవారు. ఇప్పుడు లేరు (తర్వాత 1999లో ఆయన కాంగ్రెస్ నుంచి ఎంపి అయ్యారు. 2004లో తెలంగాణ రాష్ట్ర సమితి నుంచి ఎంపి అయ్యారు)... నేను వారణాసి వెళ్లాను అక్కడ నగర వ్యాపార సంఘం అధ్యక్షుడు సమాజ్ వాది పార్టీలో ఉన్నారు. కాని అక్కడ మా శాఖకు ఘటనాయకుడు ఆయనే. ఆగ్రా మహాశిబిరంలో బహుజన సమాజ్ పార్టీ జిల్లా స్థాయి కార్యకర్తలెందరో పాల్గొన్నారు...ఎవరు ఏ పార్టీ, లేదా ఏ కులం అనేది మాకు అక్కరలేదు... మేం వారందరినీ హిందువులుగానే భావిస్తాం.

అభివృద్ధికి హిందూత్వ రూపం

అభివృద్ధి నినాదం మీదనే ఈ విజయం సాధ్యమయిందని భారతీయ జనతా పార్టీ, ప్రచార సాధనాలు చేస్తున్న ప్రచారపు గుట్టును ఈ సంస్థాగత యంత్రాంగం, భావజాల సాధనసామగ్రి అనే విశాల పూర్వరంగంలోనే విప్పి చూడవలసి ఉంది. మొట్టమొదట, ఇవాళ ఈ అభివృద్ధిని వ్యతిరేకిస్తున్న పార్టీ ఒక్కటి కూడ లేదు. ప్రతి పార్టీ కూడ తాము అభివృద్ధి కోసమే ఉన్నామంటున్నది. మరి అటువంటప్పుడు అభివృద్ధి, భాజపా పర్యాయపదాలుగా ఎలా మారాయి? ఇక భాజపాతో కలిసి బీహార్ లో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన నితీష్ కుమార్ సంగతి చూడండి. వాళ్ల కలయిక ఉన్నంతకాలం గుజరాత్ తర్వాత అభివృద్ధి నమూనాగా బీహార్ ను చూపిస్తూ ఉండేవారు. కాని జూన్ 2103లో వాళ్ల కలయిక బెడిసికొట్టినతర్వాత బీహార్ లో అభివృద్ధి ఆగిపోయిందని మాత్రమే కాదు, కిందికి జారుతున్నదని చెపుతున్నారు. మార్చ్ 2014లో టైమ్స్ ఆఫ్ ఇండియా లో వచ్చిన ఒక వార్త ప్రకారం బీహార్ లో 2012-13లో 15.05 శాతంగా ఉన్న స్థూల రాష్ట్ర ఉత్పత్తి 2013-14లో 8.82 శాతానికి పడిపోయిందట. నాకైతే అర్థశాస్త్రం తెలియదు గాని, ఆ సంవత్సరమే ప్రభుత్వ విధానాలలో ఏదో పెద్ద మార్పు వచ్చిందని చూపితేనే ఇటువంటి పతనాన్ని అర్థం చేసుకోగలుగుతాం. ఇక్కడ టైమ్స్ ఆఫ్ ఇండియా ఇవ్వదలచిన సందేశం స్పష్టమే. భాజపా మాత్రమే అభివృద్ధికి హామీ ఇవ్వగలదని, భాజపాతో పొత్తు భగ్నం కాగానే బీహార్ అభివృద్ధి పెద్దఎత్తున పడిపోయిందని అది చెప్పదలచింది. ఆ వార్త రాజకీయార్థిక శాస్త్రం కాదు. అది ఆర్థిక వ్యవస్థ కన్న ఎక్కువగా రాజకీయాల గురించి చెప్పినది.

నితీష్ కుమార్‌కూ భాజపాకూ పొత్తు సక్రమంగా ఉన్నప్పుడు, బీహార్‌లో శాంతి భద్రతల విషయంలో సరైన పాలన సాగిందనీ, అది సుపరిపాలన అనీ, అది గుజరాత్ అడుగుజాడల్లో నడుస్తున్నదనీ కూడ చెప్పారు. ఆ కలయిక అంతరించగానే బీహార్ ఆటవికరాజ్యంగా మారిపోయిందట. బీహార్ భాజపా కీలక నాయకుడు గిరిరాజ్ సింగ్ మాటల్లో '(నితీష్ కుమార్‌కూ భాజపాకూ మధ్య) సంకీర్ణ ప్రభుత్వం రద్దయిపోగానే, ప్రభుత్వం అనబడేదే లేదు... శాంతి భద్రతలనేవే లేవు.'

అలాగే అభివృద్ధి నినాదమే విజయ హేతువనే తర్కానికి కూడ అర్థం లేదు. ఎందుకంటే భాజపా 100 కన్న ఎక్కువ స్థానాలు గెలుచుకున్న బీహార్, ఉత్తర ప్రదేశ్ లలో ఆర్ఎస్ఎస్ - భాజపా పథకం ప్రకారం ముస్లిం వ్యతిరేక విభజనను తయారుచేసి 'హిందూ వోటు'ను సంఘటితం చేశాయి. ఉత్తర ప్రదేశ్‌లో అది ముజఫర్‌నగర్ కల్లోలాలతో మొదలయింది. ఆగస్ట్ 2013లో కావల్ అనే గ్రామంలో జరిగిన ఒక సంఘటనతో ప్రారంభించిన ఆ కల్లోలాలు 50,000 మంది ముస్లింలను విభిన్న శిబిరాలలో శరణార్థులుగా మార్చాయి. జనవరి 2014 తొలిరోజుల్లో, కొద్దిమంది జర్నలిస్టులతో, విద్యావేత్తలతో కలిసి నేను ఆ శిబిరాలను సందర్శించాను. కాక్రా అనే గ్రామాన్ని, అక్కడ పోలీసు స్టేషన్ పక్కనే ఉన్న శిబిరాన్ని కూడ మేం చూశాం. అక్కడ గ్రామస్తులు, పోలీసు అధికారులు, కాక్రా గ్రామ ప్రధాన్ అందరూ చెప్పిన కథనాలు ఒక్కలాగనే ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం నుంచి నష్టపరిహారం సంపాదించేందుకు ముస్లింలు తమ ఇళ్లు తామే తగులబెట్టుకున్నారనీ, గ్రామం నుంచి తమ ఇష్టపూర్వకంగానే పారిపోయి శిబిరాల్లో తలదాచుకుంటున్నారనీ వాళ్లు చెప్పారు. ముస్లింలు 'అత్యాశ'తో ఈ పని చేస్తున్నారని వాళ్లన్నారు. ఈ ప్రచారం ఎంత పెద్ద ఎత్తున సాగుతున్నదంటే, ప్రభుత్వం ఇవ్వజూపిన నష్టపరిహారం ముస్లింలు పోగొట్టుకున్న భూమి, ఆస్తుల విలువ కన్న చాల తక్కువ అనే మామూలు వాస్తవం కూడ అక్కడ ఎవరికీ పట్టలేదు. లూటీకీ, దాడికీ, విధ్వంసానికీ కారకులైన నేరస్తులను పట్టుకోవడానికి తాము ఎన్ని ప్రయత్నాలు చేసినా వారు దొరకలేదని పోలీసులు మాకు చెప్పారు. కాని ఆ నేరస్తులు నిర్భయంగా గ్రామంలో తిరుగుతుండగా మేం చూశాం. తమను ముట్టుకోవడానికి పోలీసులకు దమ్ము లేదని ఆ నేరస్తులలో ఒకరు అన్నారు. భాజపా గెలుపొందిన 2014 ఎన్నికలకు ముందుమాట ముజఫర్‌నగర్ మారణకాండ.

రెండు నెలల తర్వాత, మోడీ ప్రసంగించవలసి ఉండిన పట్నా సభలో బాంబు పేలుళ్లతో 2013 అక్టోబర్ లో బీహార్ లో కూడ ముస్లిం వ్యతిరేక ప్రచారం ప్రారంభమయింది. ఆ పేలుళ్లు జరిగిన వెంటనే న్యూస్ 24 వంటి టెలివిజన్ చానళ్లు ఆ పేలుళ్లకు బాధ్యుడు పంకజ్ అనే వ్యక్తి అనీ, పోలీసులు అతణ్ని అరెస్టు చేశారనీ చెప్పాయి. రామనారాయణ సింగ, వికాస్ సింగ, మున్నాసింగ్ అనే అనుమానితుల గురించి ఫస్ట్ పోస్ట్ వార్త ఇచ్చింది. కాని కొన్ని గంటల్లోనే ఈ కథనం మారిపోయిందనీ, అనుమానితుల పేర్లు కూడ మారిపోయాయనీ బియాండ్ హెడ్‌లైన్స్ నమోదు చేసింది. ఇప్పుడిన అనుమానితుల

జాబితాలోకి ముస్లింలు వచ్చారు. వారి పేర్లు టెలివిజన్ తెరల మీద ప్రచారం కావడం మొదలయింది. నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ ముజఫర్ పూర్ నుంచి అఫ్తాబ్ ఆలం అనే వ్యక్తిని అరెస్టు చేసింది. నా తల్లిదండ్రులు ఆ పట్టణంలోనే ఉంటారు. అఫ్తాబ్ ఆలంను కొద్ది రోజుల తర్వాత వదిలేసినప్పటికీ ప్రచార సాధనాలన్నిటిలోను ఇస్లాంకు, ఉగ్రవాదానికి మధ్య సంబంధం గురించీ, ఆ రెండూ భారతదేశానికి వ్యతిరేకంగా ఉండడం గురించీ వార్తలు నిండిపోయాయి. ఆలం నివసించే కాలనీకి స్థానిక హిందీ ప్రచార సాధనాలు, 'పౌర సమాజం' లోని చాల మంది కూడ 'మినీ పాకిస్తాన' అని పేరు పెట్టారు. ముజఫర్‌పూర్‌లోని ముస్లింలు ఎంత భయోత్పాతంలో మునిగిపోయారంటే విడుదల తర్వాత ఆలం ఎదురుపడితే పలకరించకుండా తప్పుకుపోవడం మొదలయింది. నేను ఆలంను కలుద్దామనుకున్నప్పుడు నా బంధువులెందరూ ఆ పని చేయవద్దని సలహా ఇచ్చారు. నేను అతణ్ని కలిశాననుకోండి.

పట్నా పేలుళ్ల తర్వాత నుంచీ రాజకీయరంగం పథకం ప్రకారం మత ప్రాతిపదిక మీద విభజనకు గురైంది. దాని ఫలితంగా భాజపాకు, ముజఫర్ నగర్ వల్ల ఉత్తరప్రదేశ్ లో ఎంత లాభం కలిగిందో, బీహార్ లో కూడ ఎన్నికల పరంగా అంతే లాభం కలిగింది. సరిగ్గా ఎన్నికల ముందు ప్రత్యేకంగా ఎన్నికల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఇటువంటి రాజకీయ శత్రుత్వ విభజన రేఖ గీసినందువల్లనే మోడీ, 'ప్రజాస్వామ్యంలో శత్రుత్వం ఏమీ లేదు. పోటీ మాత్రమే ఉంది' అన్నాడు. ఈ మాటే తాము చేసిన పని ఏమిటో చెప్పడం లేదా?

అభివృద్ధి గురించి ఉమాభారతి ప్రకటన ఒకదాన్ని కూడ చూడండి. మోడీ హిందుత్వకు ప్రాధాన్యత ఇస్తారా, అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తారా అనే ప్రశ్నకు జవాబిస్తూ ఆమె, 'హిందుత్వ భారతదేశానికి ప్రాణం... ఏది ఏమైనా ప్రాణం దాని స్థానంలో అది ఉంటుంది.... ప్రాణాన్ని నిర్వహించడం కోసం చేతులూ కాళ్లూ కళ్లూ, మరో మాటల్లో చెప్పాలంటే అభివృద్ధి కావాలి.

కుహనా ప్రజాస్వామ్యపు ముఖాలు: దయ ద్వారా భయోత్పాతం

ఎన్నికలకు ఒక్కరోజు ముందు టైమ్స్ ఆఫ్ ఇండియాలో చేతన్ భగత్ తన బ్లాగ్ లో ఒక వ్యాసం రాశాడు. 'ముస్లిం సమాజం దాదాపు బహిష్కరించినప్పటికీ 'ఎప్పటికంటే ఎక్కువగా హిందూ అధికారం'తో భారతీయ జనతా పార్టీ విజయం సాధిస్తుందని జోస్యం చెపుతూ, ఆయన కొన్ని ప్రశ్నలు వేసి, వాటికి ఇలా జవాబు చెప్పాడు:

'ఈ కొత్త హిందూ అధికారంతో భాజపా గాని, భారత దేశపు అత్యధిక సంఖ్యాకులు గాని ఏం చేస్తారు? ముస్లింలతో లెక్కలు తేల్చుకోవడానికి ఈ అధికారాన్ని వాడుకుంటామా? మైనారిటీలను 'అణచి ఉంచే' అత్యధిక సంఖ్యాక, అసహన రాజ్యాన్ని స్థాపిస్తామా? ఇతరుల మీద పెత్తనం చేసి, 'భారత దేశం హిందువులదే' లాంటి మాటలు అంటామా? హిందూ మతానికి అనుకూలమైన చట్టాలు చేస్తామా? నిజం చెప్పాలంటే, వీటిలో కొన్ని పనులు చేసేందుకు మనకిప్పుడు అధికారం వచ్చి ఉండవచ్చు. ఆ పనులు చేయడం మన జనాభాలో కొందరికి రుచించవచ్చు కూడ. కాని ఒక హెచ్చరిక చేయాలి. ఈ అధికారాన్ని ఇలా వాడడం దారుణమైన, ఘోరమైన పని అవుతుంది. సుదీర్ఘకాలంలో అటువంటి ఆలోచనా ధోరణి మనను సంకుచిత, తిరోగమనవాద, రక్షణలేని, పేద దేశంగా మారుస్తుంది. అలా జరిగితే మనదగ్గర వ్యాపారం చేయాలని ఏ ఒక్కరూ కోరుకోరు.

భగత్ వేసిన ప్రశ్నలు స్పష్టమైనవే గాని ఆయన జవాబులు అంత స్పష్టమైనవి కావు. ప్రశ్నలలో ఆయన ఒక జాబితా ఇచ్చి, జవాబులలో మాత్రం 'వీటిలో కొన్ని' అన్నాడు. 'ఏ కొన్ని' అనేది పాఠకులకే వదిలేశాడు. అయితే స్పష్టంగా ఉన్నదేమంటే అధికారాన్ని ఎంత దారుణంగా ఉపయోగించవచ్చుననేదే. ఆ దారుణాలు వద్దని అనడంలో ఆయన మానవుల సహజాతమైన విలువలను, గౌరవాన్ని చూపడం కాక, ఆ పని చేస్తే వ్యాపారానికి ఎవరూ రారు అనే హెచ్చరిక చేస్తున్నాడు. ముస్లింలు అనే మానవులతో ఎలా వ్యవహరించాలనేది లాభం, పెట్టుబడి లెక్కలతో కొలిచే ఇటువంటి పాశవికమైన కాంక్ష – బహుశా పశువులకు కూడ అది ఉండదేమో – హిందూ మతంతో సహా ఏ మతాన్ని పాటించేవాళ్లకైనా గౌరవప్రదం కాదు. భగత్ హిందువుల తరఫున మాట్లాడుతున్నాననుకుంటున్నాడు. భగత్ పదజాలానికి మూలాలు మతంలో తక్కువ గానూ, ఆధిపత్య జాతీయవాదం లోనూ, అత్యధిక సంఖ్యాక ప్రజాస్వామ్యం లోనూ ఉన్నాయి. అవి వేద కాలంలోని మన పూర్వీకులకు కూడ అంగీకారం కాని అంశాలు. 'భారతీయ అత్యధిక సంఖ్యాకులు' అనే మాటను ఆయన హిందువులకు సమానంగా వాడుతున్నాడు, అది తప్పే అయినా చాలమంది ప్రజాస్వామ్యమంటే అదే అనుకుంటున్నారు. భగత్ ఆలోచనా ధోరణిని తప్పుపట్టేవాళ్లు కూడ హిందూ అత్యధిక సంఖ్యాకులు అనే భావనను అంగీకరిస్తారు. అందుకే తాము అత్యధిక సంఖ్యాక హిందువులకు ప్రాతినిధ్యం వహిస్తున్నామని భాజపా అన్నప్పుడు ఈ విమర్శకులు మూడింట రెండు వంతుల మంది వారికి వోటు వేయలేదని ఎత్తి చూపుతున్నారు. సంఖ్యాత్మకంగా అది సరైనదే కావచ్చు. కాని తాత్వికంగా చూసినప్పుడు అది సరైనది కాదు. ఎందుకంటే అది అత్యధిక సంఖ్యాక స్వభావమే ప్రజాస్వామ్యానికి కేంద్రమని అంగీకరించినట్టే.

ఇప్పటిదాకా అందరూ అంగీకరించిన వివేకానికి భిన్నంగా రాజనీతి శాస్త్రవేత్త జోసయ్యా ఒబెర్ ఇటీవలనే గ్రీకు భాషలో డెమొక్రటియా అనే పదానికి మౌలిక అర్థమేమిటని చర్చ చేశారు. దాని అర్థం 'వ్యవహారాలు నిర్వహించగల సమర్థత, అత్యధిక సంఖ్యాకుల పాలన అని కాదు' అని ఆయన అంటున్నారు. మోనార్కియా (మోనస: ఒకరు), ఆలిగార్కియా (హొయి ఆలిగొయి: కొద్దిమంది) అనే మాటల్లో సంఖ్య ప్రస్తావన ఉన్నట్టుగా డెమొక్రటియా లో సంఖ్య ప్రస్తావన లేదని ఆయన అంటున్నారు. అది ఒక ప్రజాసమూహాన్ని ఉద్దేశించిన మాట. ఎక్కడైనా ప్రజాసమూహం ఏకశిలాసదృశంగా ఉండదు గనుక, పనిచేసే సామర్థ్యం వైవిధ్యభరితంగా, బహుళంగా ఉండక తప్పదు. సాంస్కృతిక లక్ష్యాలు, రాజకీయ నినాదాలు కూడ అలాగే భిన్నంగా ఉండకతప్పదు. ప్రజాస్వామ్యం అనే మాటకూ అత్యధిక సంఖ్యాక పాలన అనే మాటకూ మధ్య సంబంధాన్ని గ్రీకు ప్రజాస్వామ్య విమర్శకులు నిందార్థంలో వాడారు. భగత్ వంటి అత్యధిక సంఖ్యాక పాలనకు సమకాలీన సమర్థకులు, ప్రాచీన ప్రజాస్వామ్య వ్యతిరేకులు ఒకే వాదన చేస్తూ ఉండడం ఆశ్చర్యకరం కాదూ? సరిగ్గా ఇలా ప్రజాస్వామ్యాన్నీ, అత్యధిక సంఖ్యాకుల పాలననూ సమానం చేయడం వల్లనే, అత్యధిక సంఖ్యాకులు ఒక ప్రత్యేక బృందానికి చెందినవారని భావించడం వల్లనే భూగోళమంతా భయంకరమైన హింస జరిగింది. 'ఆదివాసుల నిర్మూలన అంతిమంగా ఎంత అనివార్యమో అంత లాభసాటిగా తేలింది' అని థియోడర్ రూజ్ వెల్ట్ చేసిన వ్యాఖ్య ప్రజాస్వామ్యం గురించిన ఈ రక్తసిక్త అవగాహనకు ఒక చిహ్నం.

సెల్‌ఫోన్‌లపై కాంగో ప్రజల నెత్తురు

ప్రతి వస్తువు తయారీకి ఖనిజాలు కావాలని, ఆ ఖనిజ తవ్వకాల వలన పర్యావరణం, ప్రకృతి విధ్వంసం, గ్రామీణుల, ఆదివాసుల నిర్వాసితత్వం, ఊచకోత జరుగుతున్నాయని కాంగో దేశ ఉదాహరణతో వివరిస్తున్నారు **నర్సింహ**

నాకు తెలిసిన ఒక ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఎన్నికల శిక్షణలో ఉన్నప్పుడు ఆ జిల్లా కలెక్టర్ శిక్షణకు వచ్చిన వారిని ఉద్దేశించి మాట్లాడుతూ, 'ప్రతి ఒక్కరూ స్మార్ట్‌ఫోన్ కొనుక్కోవాలి. అంతే కాదు, దాన్ని ప్రతి రెండు సంవత్సరాల కొకసారి మార్చుతూ మరింత లేటెస్ట్ మోడల్ కొనాలి' అని అన్నాడట. ఇంతలో ఒక ఉపాధ్యాయుడు, 'స్మార్ట్‌ఫోన్‌లు ఖరీదైనవి కదా సార్' అని అంటే 'మీకు వచ్చే వేతనాలకు స్మార్ట్‌ఫోన్ కొనుక్కోవడం సమస్య కాదు' అని అంటూ ప్రభుత్వ ఉద్యోగులు తమ వేతనాలను దేని గురించి (వినియోగ వస్తువులపై) ఖర్చు చేయాలని ప్రభుత్వం కోరుకుంటున్నదో చెప్పకనే చెప్పాడు.

ఐఎఎస్ అయిన వారు చాలా తెలివైన వ్యక్తులని ఒక (తప్పుడు) అభిప్రాయం చాలా మందిలో ఉంది. కనీసం కలెక్టర్ స్థాయి అనుభవం కల వ్యక్తయినా ప్రతి అంశాన్ని సంపూర్ణ (360 డిగ్రీల) కోణంలో చూడలేక పోతున్నారంటే అది ఈ వ్యవస్థలో ఉన్న సంస్థాగత లోపమే.

ఇండియాలో అమ్ముడవుతున్న సెల్‌ఫోన్‌లలో 90 శాతం వరకు విదేశాల నుండి దిగుమతి చేస్తున్నారు. మిగితా 10 శాతం సెల్‌ఫోన్ల విడిభాగాలు విదేశాల నుండి దిగుమతి చేసి కేవలం వాటిని అసెంబ్లింగ్ చేస్తున్నారు. వస్తువులను తరుచుగా మార్చాలనే సంస్కృతి అంటకట్టడం వలన కాని (ఈ సంస్కృతిని పర్‌సీవ్డ్ ఒబ్‌సోలెసెన్స్ అంటారు) లేదా వాటిలో పార్ట్‌లు తొందరగా చెడిపోయేట్టు చేయడం వలన కాని (దీన్ని ప్లాన్డ్ ఒబ్‌సోలెసెన్స్ అంటారు) ప్రతి ఏటా భారతదేశంలో అధికారికంగా లేదా స్మగుల్డ్ అయిన సెల్‌ఫోన్లు దాదాపు రెండు కోట్ల పైనే అమ్ముడవుతున్నాయి. ఒక్క భారతదేశంలోనే ఈ స్థాయిలో అమ్ముడవుతే ప్రపంచంలోని అన్ని దేశాల్లో పరిస్థితి ఊహించండి.

ఈ స్థాయిలో సెల్‌ఫోన్లను దిగుమతి చేసుకోవడానికి కంపెనీలకు ప్రతి ఏటా కోట్లాది డాలర్లు అవసరం. భారతదేశం ఎగుమతుల ద్వారా సంపాదిస్తున్న డాలర్లు చాలా తక్కువగా ఉన్నందున, దిగుమతికి సరిపడా డాలర్లు లేనందున, ప్రైవేట్ కంపెనీల వ్యాపార ప్రయోజనాల కొరకు ప్రభుత్వం డాలర్లను అప్పుగా తెచ్చి రిజర్వ్ బ్యాంకు వద్ద దిగుమతి చేసుకుంటున్న కంపెనీల కొరకు ఉంచుతున్నది. డాలర్లు అప్పులిచ్చే సంస్థలు (ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంక్ తదితరాలు) విధించే అత్యంత ప్రజా వ్యతిరేక షరతులను (ఉదాహరణకు సబ్సిడీలు ఎత్తివేయడం, సంక్షేమ పథకాలను ఆపివేయడం, ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరణ చేయడం లాంటి వందలాది రకాలు) బేషరతుగా భారత ప్రభుత్వం ఒప్పుకుంటూ, దిగుమతి చేసుకునే ప్రైవేట్ కంపెనీల కొరకు డాలర్లను సమకూరుస్తున్నది. అంతిమంగా దిగుమతుల ప్రతికూల ఫలితం పేద, మధ్య తరగతి ప్రజలపైనే ఉంటుంది. ఒక కలెక్టర్ స్థాయి అధికారికి కూడా ఈ పరిజ్ఞానం లేదు.

రెండవది, ప్రతి ఏటా భారతదేశంలో కోట్లలోనే సెల్‌ఫోన్లు చెడిపోవడం వలన అవి ఎలక్ట్రానిక్ – వ్యర్థాలుగా మారి వాటి నుండి అత్యంత ప్రమాదకర, క్యాన్సర్ కారక భార లోహాలు విడుదలై భూమిలో

2014 ఎన్నికలకు కొద్దిరోజుల ముందు ఆజ్ తక్ తో మాట్లాడుతూ ఉమాభారతి, 'హిందూత్వ నాయకులు మాత్రమే ముస్లింల రక్షకులుగానూ, వారి భద్రతకు హామీ గానూ ఉండగలరు. మేం మాత్రమే ముస్లిం మనస్తత్వంలో విశ్వాసం నింపగలం, భయాన్ని పారదోలగలం' అన్నారు. జాగ్రత్తగా పరిశీలిస్తే ఈ భారీ వాగ్దానం వెనుక భారీ ప్రమాదం, హెచ్చరిక దాగి ఉన్నాయని గుర్తించడం కష్టం కాదు. భయోత్పాతమూ దయా కలిసి ఉన్నట్టుగానే భద్రతా, ఆ భద్రతకు ప్రమాదమూ కలిసి ఉంటాయి. అవి ఒకే పుస్తకానికి ముఖచిత్రం, వెనుక అట్ట లాంటివి. 'దేన్నయినా, ఎవరినైనా ధ్వంసం చేయగలనని తన పూర్తి దౌర్జన్యవాద సామర్థ్యాన్ని ప్రకటించే శక్తే' ముస్లింల భద్రతకు హామీ ఇవ్వగలననే 'అపారమైన దయ' గురించి మాట్లాడగలదని స్లావొజ్ జిజెక్ అన్నమాటలను గుర్తు తెచ్చుకోవచ్చు. ఊదరగొట్టే ప్రజాస్వామ్యం ప్రజల స్వీయ శక్తులను కొల్లగొట్టి వారిని రక్షణ కల్పించవలసిన మౌన వస్తువుల కంటే ఎక్కువ కాదన్నట్టు మార్చివేస్తుందా?

272 స్థానాలు సంపాదించడం కోసం అడ్డుగా ఉన్న ప్రతిదాన్నీ తొలగించే, నిశ్శబ్దం చేసే, తుడిచివేసే, లొంగదీసుకునే ప్రధాన లక్ష్యంతో జరిగిన ఈ ఉద్రిక్త సమీకరణ, ఉత్తరప్రదేశ్‌లో యాభై కన్న ఎక్కువ, మరొక చోట మరొక అంకె కన్న ఎక్కువ సాధిస్తానని శపథం పూనిన నాయకుడి సమీకరణ కుహనా ప్రజాస్వామ్యం అనకపోతే దానికి మరేపేరు పెట్టాలి? తమ ఇష్టప్రకారం వోటు వేసినందుకు అస్సాంలో 40 మంది ముస్లింలను ఊచకోత కోసిన ఎన్నికలను కుహనా ప్రజాస్వామ్యం అనకపోతే ఏ పేరుతో పిలవాలి? సాంస్కృతిక సమ్మేళనాన్ని రుద్దే, ఆ సమ్మేళనాన్ని వ్యతిరేకించేవారిని మరొకదేశపు పౌరసత్వం పొందమని చెప్పే చేతన్ భగత్ వంటి రచయితల రాజ్యాన్ని కుహనా ప్రజాస్వామ్యం అని కాక మరేమని పిలవాలి? వైవిధ్యభరితమైన, సకలవర్ణ శోభితమైన అందమైన పూలతోట అనే ఉపమానం బదులు అదో ఇదో ఏదో ఒకటే తేల్చుకొమ్మనే రాజ్యాన్ని కుహనా ప్రజాస్వామ్యం అని కాక మరేమని పిలవాలి? భయాన్ని స్వేచ్ఛగా, బెదిరింపును భద్రతగా, మృత్యువును జీవితంగా, భయానకమైన నల్లని ముల్లును తెల్లని తాజా రోజాగా అందజేసే ఉమాభారతి వంటి నాయకుల రాజకీయ వ్యవస్థను కుహనా ప్రజాస్వామ్యం అని కాక మరేమని పిలవాలి?

(రచయిత మెల్బోర్న్ లోని ఆస్ట్రేలియన్ కాథలిక్ యూనివర్సిటీ, ఇన్‌స్టిట్యూట్ ఫర్ రిలిజియన్ అండ్ క్రిటికల్ ఇంక్వైరీలో అసోసియేట్ ప్రొఫెసర్. ఈ వ్యాసం http://kafila.org మీద వెలువడింది) వీ

కలిసి మనం తాగుతున్న నీటిలో, ఆహార పంటలలో కలుస్తున్నాయి. ఇక సెల్ టవర్ల రేడియేషన్ వలన వివిధ రోగాలు వస్తాయనేది సైంటిఫిక్‌గా నిరూపించబడిన అంశం. సెల్ టవర్లు ఉన్న ఒక కాలనీలో శిశువులు వివిధ రకాల వైకల్యాలతో పుడుతున్నారని కూడా తేలింది. ఈ విషయాలపట్ల కూడా ఒక కలెక్టర్ స్థాయి వ్యక్తికి పరిజ్ఞానం లేదు.

ఈ ప్రపంచంలో మనిషి తయారు చేసి, అమ్ముతున్న ఏ వస్తువైనా తయారు కావడానికి ఖనిజాలు అవసరం. ఉదాహరణకు, గొడ్డలి తయారు చేయడానికి కేవలం ఇనుము అనే ఖనిజం సరిపోతుంది. అదే ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్స్, సెల్‌ఫోన్ల లాంటి సంక్లిష్ట పరికరాలకు ఎన్నో రకాల ఖనిజాలు అవసరం. ఈ ఖనిజాలను మైనింగ్ ద్వారా బయటకు తీయాలి. వస్తువులు ఎంత ఎక్కువగా అమ్ముడవుతే అంత ఎక్కువగా మైనింగ్ చేయాలి. అంటే, అంత ఎక్కువగా ప్రకృతి, పర్యావరణ విధ్వంసం. ఆ మైనింగ్ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలను నిర్వాసితులను చేయడం, వారు ఎదిరిస్తే జైల్లో వేయడం, చంపడం. మొత్తంగా జీవన విధ్వంసం. ప్రపంచ వ్యాప్తంగా మైనింగ్ అనేది ప్రధానంగా గ్రామీణ, అటవీ ప్రాంతాల్లోనే జరుగుతున్నది. ఈ ప్రదేశాల్లో చాలా వరకు ఆయా దేశాల గ్రామీణులు, ఆదివాసులు జీవిస్తున్నారు. మొత్తంగా వీరంతా పేదరికాన్ని అనుభవిస్తున్న ప్రజలే. అసలే పేదరికం, ఆపై పెట్టుబడిదారుల కంపెనీలకు వత్తాసుగా నిలబడిన ఆయా దేశాల ప్రభుత్వాలు (దాంట్లో భారత ప్రభుత్వం కూడా ఉంది). మైనింగ్ ప్రాంత ప్రజలను అక్కడి నుండి ఏ రకమైన పునర్వాసితం (కేవలం కాగితాలపై మాత్రమే రాసి ఉంటుంది) లేకుండా, తమ రక్షణ బలగాల ద్వారా లేదా తాము ఏర్పాటు చేసిన ప్రైవేట్ సైన్యం ద్వారా చంపి వేయించడం, స్త్రీలపై అత్యాచారాలు చేయడం, కేసులు వేసి జైళ్లలో వేయడం చేస్తూ, ఖనిజాలు తవ్వితీసి కొనుగోలుదారుల సౌలభ్యంకొరకు సెల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్లు, ఇతరత్రా తయారు చేస్తున్నారు. ప్రకృతి లేదా జీవన విధ్వంసం జరగకుండా ఏ ఒక్క వస్తువును కూడా పెట్టుబడిదారీ వ్యవస్థ తయారు చేయలేని పరిస్థితికి వెళ్లిపోయింది.

ఇప్పుడు సెల్‌ఫోన్ గురించి చూద్దాం. ప్రపంచమంతా ప్రతి ఏటా అమ్ముడవుతున్న కోట్ల కొలది సెల్‌ఫోన్లలలో ఏ ఒక్కటి కూడా కోల్టన్ అనే ఖనిజం లేకుండా తయారు కాదు. సెల్‌ఫోన్ తయారు చేయడానికి ఇంకా వేరే రకాల ఖనిజాలు కూడా అవసరమే అయినప్పటికీ కోల్టన్ అతి ముఖ్యమైనది. కోల్టన్ ఖనిజాన్ని కొన్ని రకాల ఎలక్ట్రానిక్ పరికరాలలో, రక్షణ రంగ పరికరాలలో కూడా వాడుతారు. ఈ కోల్టన్ ఖనిజం ప్రధానంగా ఆస్ట్రేలియా దేశంలో, ఆఫ్రికాలోని కాంగో దేశంలో మాత్రమే దొరుకుతుంది. (ఆఫ్రికా ఖండంలో కాంగో పేరుగల రెండు దేశాలున్నాయి. మనం చర్చించేది కిన్షాషా రాజధానిగా ఉన్న డెమోక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో. ఈ కాంగోను గతంలో కొంతకాలం పాటు జైర్ అని కూడా పిలిచారు) ఆస్ట్రేలియాలో ప్రజలు తమ హక్కుల పట్ల, పర్యావరణం పట్ల ఎక్కువ చైతన్యం కలిగి ఉన్నందున ఆ దేశ ప్రభుత్వం కొన్ని కనీస ప్రమాణాలనైనా పాటిస్తూ కోల్టన్ మైనింగ్ చేయడం వలన, ఆస్ట్రేలియా కోల్టన్ ఎక్కువ ధరకు అమ్మవలసి వస్తున్నది. దాంతో, కోల్టన్ వాడే వివిధ రంగాల కార్పొరేట్ కంపెనీలు ఆస్ట్రేలియా కోల్టన్‌పై ఆసక్తి చూపకుండా అత్యంత చవకగా దొరుకుతున్న కాంగో దేశ కోల్టన్ కొనడానికి ఎగబడుతున్నాయి. ఎందుకంటే, కాంగో పేద దేశం, అందునా ఏ రకమైన హక్కులు అమలు కాని దేశం. కొంచెం అటుఇటుగా భారతదేశం లాంటిదే.

దాదాపు కాంగో దేశమంతా అడవులే. 80 శాతం ప్రజలు అడవుల్లో నివసించే, అత్యంత పేదరికంలో మగ్గుతున్న ఆదివాసులు. ఆ అడవుల్లో నల్ల బంగారంగా పిలవబడుతున్న కోల్టన్ ఎంతగా ఉందంటే దాన్ని అమ్మగా వచ్చిన ధనాన్ని ఆ దేశ ప్రజలందరికీ పంచితే, స్విట్జర్లాండ్ దేశం కూడా వారి ముందు దిగదుడుపే అవుతుంది. కేవలం కోల్టన్ మాత్రమే కాదు ఆ దేశ అడవుల్లో బంగారం, డైమండ్స్, కాపర్ (ప్రపంచంలోని అతి పెద్ద కాపర్ మైన్ అక్కడే ఉంది), ఇంకా ఇతర అత్యంత అరుదైన ఖనిజాలు ఉన్నాయి. ఆయిల్ కూడా ఉన్నట్టు తేలింది. సంవత్సరం పొడుగూతా పచ్చగా ఉండే సతత హరితారణ్యాలు, అత్యంత సారవంతమైన పంట భూములు ఉన్నాయి. అయినా కాంగో దేశం అత్యంత పేద దేశాల్లో ఒకటి. ఎందుకంటే, ఈ ఖనిజ సంపదనంతా సామ్రాజ్యవాదుల బహుళ జాతి కంపెనీలు కొల్లగొట్టుకు పోతున్నాయి. ఆ అపారమైన సంపదను వారు ప్రపంచంలోనే అత్యంత ధనవంతులు కావడానికి వాడుకుంటున్నారు.

మెజారిటీ ప్రజలను శాశ్వత పేదరికంలోకి నెట్టకుండా కొందరు మాత్రమే ధనవంతులు కాలేరనే వాస్తవాన్ని కాంగో చరిత్ర కూడా నిరూపిస్తున్నది. ఇదే సామ్రాజ్యవాదులు తమ చరిత్రకారుల ద్వారా ఆఫ్రికా ఖండాన్ని 'చీకటి ఖండం' గా పేరు పెట్టి, వారు పేదరికంలో ఉండడానికి కేవలం వారి దేశాల్లో ఉన్న సామాజిక, సాంస్కృతిక వెనుకబాటు తనం, అవినీతి లాంటి కారణాలు చూపుతూ, వారి సమస్యలకు వారే కారణమంటూ అసలు కారణమైన సామ్రాజ్యవాద దేశాల దోపిడిని కప్పి పుచ్చుతున్నారు.

శ్మశానంగా మారిన కాంగో

సెల్‌ఫోన్ లేకుండా జీవితం లేదన్న స్థాయిలో మార్కెట్‌ను సామ్రాజ్యవాదులు తయారు చేశారు. అయితే, కాంగో దేశం లేకుండా ఈ రోజు సెల్‌ఫోన్లు లేవనేది సత్యం. నిజానికి, సెల్‌ఫోన్‌కే ప్రాణం ఉంటే, ప్రపంచంలోని అన్ని సెల్‌ఫోన్లలో కాంగో దేశంలో కోల్టన్ ఖనిజం మైనింగ్ చేయడానికి అడ్డుగా ఉన్న ఆదివాసులను ఊచకోత కోస్తే చనిపోయిన వారి ఆర్తఘోషలు వినిపిస్తాయి. బహుశా సెల్‌ఫోన్ల నుండి రక్తం కూడా కారేదేమో.

కోల్టన్ మైనింగ్ కొరకు ఎంత మంది ఆదివాసులను కాంగో దేశంలో చంపివేశారో ఒక్కసారి ఊహించండి? మీ జవాబు 50 వేలు లేదా లక్ష అయితే అది తప్పు. ఐదు లక్షలు, పది లక్షలు అయితే కూడా తప్పు జవాబే. ఇరవై లక్షలు, ముప్పై లక్షలు అయితే కూడా తప్పు జవాబే. ఐక్యరాజ్యసమితి స్వయంగా జరిపిన పరిశోధన లో కనిష్ఠంగా వేసిన లెక్క ప్రకారమే అరవై లక్షల కాంగో దేశ ఆదివాసులు చంపబడ్డారు. దాదాపు ఇరవై లక్షల స్త్రీలు (రెండు సంవత్సరాల వయసు నుండి 80 ఏళ్ల వరకు) చెరచబడ్డారు. ఒకవైపు సామ్రాజ్యవాదుల తొత్తైన కాంగో పాలక వర్గ సైన్యం, ఇంకో వైపు సామ్రాజ్యవాదులే ఏర్పాటు చేయించిన (సల్వాజుడుం లాంటి) ప్రైవేట్ సాయుధ సైన్యాలు ఈ మారణహోమానికి పాల్పడ్డారు. ఐక్యరాజ్యసమితి సామ్రాజ్యవాదుల బానిస సంస్థ కాబట్టి ఈ మారణహోమానికి సామ్రాజ్యవాద దేశాలే కారణమని చెప్పలేదు. అయితే, కాంగోలో జరుగుతున్న అనధికార కోల్టన్ మైనింగ్‌తో లాభపడుతున్నది, దాన్ని వాడుతున్నది పాశ్చాత్య కార్పొరేట్ కంపెనీలేనని పేర్కొన్నది.

ఐక్యరాజ్య సమితి రహస్య రిపోర్టు లీక్ కావడం, తర్వాత రెండు,

మూడు డాక్యుమెంటరీ ఫిల్మ్‌లు కాంగో దేశంపై రావడంతో పాశ్చాత్య దేశ ప్రజలు తమ దేశ ప్రభుత్వాలను, కార్పొరేట్ కంపెనీలను ఖండిస్తూ చేసిన ఉద్యమ ఫలితంగా, తూతూ మంత్రంగా ఒక చిన్నస్థాయి ప్రైవేట్ సైన్య నాయకుడిపై అంతర్జాతీయ క్రిమినల్ కోర్టులో కేసు వేసి, అతన్ని అరెస్టు చేసి, విచారణ చేస్తున్నారు. ఈ మారణహోమానికి అన్ని రకాలుగా మద్దుతుగా నిలుస్తున్న అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ సామ్రాజ్యవాద దేశాల అధిపతులు కాని, వారికి తొత్తులుగా ఉండి క్షేత్రస్థాయిలో అమలు చేసిన రువాండా, కాంగో దేశాల అధిపతులు, ప్రైవేట్ ఆర్మీకి చెందిన పెద్ద నాయకులు, అందరూ ఇంకా క్షేమంగానే ఉన్నారు. ప్రజలను అణిచివేస్తూ అక్రమ మైనింగ్ చేస్తూనే ఉన్నారు.

కాంగో దేశంలో ఆదివాసుల ఊచకోతకు ప్లాన్ చేసింది అమెరికా, బ్రిటన్ సామ్రాజ్యవాదులైతే, ఆ ప్లాన్‌లో ఒక ప్రధాన భాగాన్ని అమలు చేసింది, కాంగో పక్క దేశమైన రువాండా దేశాధిపతి పాల్ కగామి, ఆ దేశ సైన్యం. సామ్రాజ్యవాదులు ఇచ్చిన ప్లాన్ ప్రకారం అతను తమ దేశం నుండి లక్షలాది ప్రైవేట్ సైన్యాన్ని కాంగో దేశంలోకి పంపి లక్షలాది ప్రజలను ఊచకోత కోసి అడవులను ఆక్రమించుకొని, ఆ ప్రైవేట్ సైన్యం పర్యవేక్షణలో కోల్టన్ మైనింగ్ చేపిస్తూ, కోల్టన్‌ను తమ దేశం ద్వారా పాశ్చాత్య దేశాలకు ఎగుమతి చేస్తున్నారు. అయితే, కోల్టన్ ఖనిజం ఏ మాత్రం లేని రువాండా దేశం నుండి అంత భారీ స్థాయిలో ఎగుమతి ఎలా జరుగుతుంది? దాన్ని కార్పొరేట్ కంపెనీలు ఎందుకు ప్రోత్సహిస్తున్నాయి అని హక్కుల సంఘాల వారు అడుగుతున్నారు. కాంగోలో జరిగిన ఊచకోతలో పాల్ కగామికి ఉన్న పాత్రపై ఆధారాలతో ఐక్యరాజ్య సమితి చూపినప్పటికీ అతనిపై చర్య తీసుకోవడానికి అమెరికా అడ్డుపడుతూ, తన ట్రేడ్‌మార్క్ ద్వంద‌నీతిని పాటిస్తున్నది.

రువాండా నుండి వచ్చిన ప్రైవేట్ సైన్యం లక్షలాది కాంగో ఆదివాసీలను చంపడం, స్త్రీలను చెరచడంను సామ్రాజ్యవాదుల మీడియా హుటూ, టుట్సీ అనే రెండు తెగల మధ్య జరిగిన హింసగా చూపిస్తున్నాయి. అదే నిజమైతే, వారు కాంగోకు చెందిన ఆదివాసీ యువకుల్ని చంపకుండా వదిలి, ప్రధానంగా ముసలివారిని, పిల్లలను, స్త్రీలను మాత్రమే ఎందుకు చంపారు? ఎందుకంటే, మైన్స్‌లో పనిచేయడానికి యువకులు కావాలి కాబట్టి. (కాంగోలో ఉన్న మైన్స్‌ను ఆర్టిసన్ మైన్స్ అంటారు. అంటే కేవలం చేతులతోనే తీయగలిగినవి. ఆ దట్టమైన అడవులలో రోడ్లు లేనందున ఏ రకమైన మెషిన్లను తీసుకుపోలేరు.) ఒకవేళ తెగల మధ్య జరిగిన హింసనే అయితే ఊచకోత కోసిన తరువాత రువాండాకు చెందిన తెగ తిరిగి వారి దేశం వెళ్లిపోవాలి కదా? వారు కాంగో దేశంలోని అడవులను ఆక్రమించుకొని, తమ సాయుధ పర్యవేక్షణలో, కాంగో ఆదివాసీలను అర్ధబానిసలుగా మైనింగ్‌లో పనిచేయిస్తూ ఇంకా అక్కడే ఎందుకు ఉన్నారు? భారత పాలకవర్గాలు కూడా చత్తీస్‌గడ్‌లో మైనింగ్‌ను వ్యతిరేకిస్తున్న ఆదివాసీలను అణచడానికి వారిలో కొందరిని తమ ప్రైవేట్ సైన్యంలోకి తీసుకొని, తోటి ఆదివాసిలపై ఉసిగొల్పి, దాన్ని రెండు తెగల మధ్య జరుగుతున్న హింసగా చూపే ప్రయత్నం చేశారు. కాని ఆదివాసి పోరాట నాయకత్వం ఆ సమస్యను పరిష్కరించి పాలకవర్గాల నిజస్వరూపాన్ని బయట పెట్టారు.

ప్రపంచంలో అమెజాన్ అడవి (బ్రెజిల్ దేశంలో ఉంది) తర్వాత రెండవ అతిపెద్ద అడవి కాంగో లోనే ఉంది. గ్లోబల్ వార్మింగ్ మరింతగా పెరగకుండా ఈ రెండు దేశాల అడవులు ఎంతగానో ఉపయోగ పడుతున్నాయి. అయితే ఈ రెండు దేశాల అడవులను ఆర్థిక ప్రయోజనాల కొరకు విచ్చలవిడిగా నరుకుతూ పోతున్నారు.

మధ్య భారతంలో బస్తర్ ప్రాంత ఆదివాసులు తమ వీరోచిత పోరాటాల ద్వారా కార్పొరేట్ మైనింగ్ కంపెనీలను తమ ప్రాంతంలోకి రాకుండా నిలిపి వేయగలగడం, అక్కడి అడవులను కాపడడం భారత ప్రజలందరూ వారికి ఎంత గానో రుణపడి ఉండవలసిన విషయం. కాంగోలోని ఆదివాసులకు ఈ రోజు అలాంటి పోరాట నాయకత్వ శక్తులు ఎంతగానో అవసరం. అయితే, దురదృష్టవశాత్తు అక్కడ అలాంటి శక్తులు లేవు.

ప్రపంచంలోని ప్రతిదేశంలో కూడా వనరుల దోపిడికి మారణ హోమాలు సృష్టిస్తున్న సామ్రాజ్యవాదులు, వారి స్థానిక తొత్తులు ఆయా దేశాల్లో ఉన్న పేదరికం, నిరుద్యోగం, అప్పులు లాంటి సమస్యలకు కారణం. వీరి నుండి ఆ దేశాన్ని విముక్తి చేస్తేనే ప్రజలకు నిజమైన స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం లభిస్తుంది. అందుకే, ప్రపంచ ప్రజలందరూ సామ్రాజ్యవాదులను, వారి స్థానిక తొత్తులను తమ ప్రథమ శత్రువులుగా పరిగణించక తప్పదు. వారిని ఓడించక తప్పదు. ఈ లోపు మనమంతా వస్తు వినియోగాన్ని ఎంత తక్కువ స్థాయిలో చేయగలిగితే అంతగా మనం ప్రకృతి, పర్యావరణ, జీవన విధ్వంసాన్ని తగ్గించగలిగిన వారమవుతాం.

(ఈ వ్యాసం రాయడానికి ఉపయోగపడిన వివిధ వెబ్‌సైట్లు, డాక్యుమెంటరీ ఫిల్మ్‌ల విడియో లింక్‌లు వీక్షణం పత్రిక వెబ్‌సైట్‌లోని జూన్ సంచిక కింద ఉండే కామెంట్స్ పేజీలో పెట్టడం జరిగింది. ఆసక్తి ఉన్నవారు వాటిని చూడవచ్చు)

(రచయిత పరిశోధకులు) వీ

(...4వ పేజీ తరువాయి)

ప్రవాసంలో ఉన్న తెలుగు వాళ్లందరం వీక్షణం రెగ్యులర్‌గా చదువుతున్నాం. గాయకుడైతే అందరికన్నా ముందు అరవై నాలుగు పేజీలు చదివేస్తాడు. వ్యాసాలన్నిటిలోకీ లోకసంచారి వ్యాసాలు ఆయనకిష్టం. చదివి నోట్ చేసుకొని కలిసిన వాళ్లందరితో చెపుతుంటాడు... పత్రికలో రకరకాల వాళ్లు వ్యాసాలు రాస్తుంటారు గదా, అందరి ఆలోచనలను అర్థం చేసుకోగలుగుతాం. అందరూ ఒకే రాజకీయాలకు చెందినవాళ్లు కావాలని ఏమీ లేదు కదా. వాళ్ల వాళ్ల అవగాహనలతో ప్రధానంగా ప్రగతిశీల భావాలతో రాస్తున్నారు. అందరూ అభినందనీయులే. వంద పూలు వికసించనీ, వంద ఆలోచనలు వర్ధిల్లనీ అనే స్ఫూర్తితో చదువుతున్నాం.

ఒకటి రెండు లోపాలు చెప్పాలంటే మార్చ్ 2014 లోకసంచారి వ్యాసంలో మొదటి పేరా గతితర్క విరుద్ధంగా ఉంది. చైనాలో రసాయనాలు లేవు, హైబ్రిడ్ విత్తనాలు లేవు అని ఎలాగూ మావో లేడని ధైర్యంగా రాసేశారు. కాని మావో అయిదో సంపుటంలో రసాయనాల మిశ్రమం గురించి చాలా బాగా చెప్పాడు. ఆ వ్యాసంలోనే 'వందల రకాల' అన్‌సైంటిఫిక్ భావాలు అని రాశారు. వందల రకాలు అనే విశేషణం అవసరమా? ఇక నాగమణి వ్యాసంలో మొదటి పేజీలో రెండో పేరా గందరగోళంగా ఉంది. 'చేదు నిజం గుర్తించని మన్యం వాసులు' అనడం ప్రజానుకూలమేనా? బడ్జెట్ గురించి గతంలో వీక్షణంలోనే పైకి కనిపించని పద్దుల గురించి మంచి వివరణ వచ్చింది. ఈ సంచికలో విశ్వం వ్యాసం ఆ అంశాలను పరిగణనలోకి తీసుకుంటే బాగుండేది.

- ఎం. గోపాల్
చెన్నై

సాయిబాబా నిర్బంధం - భవిష్యత్తు సూచనలు

***ఢిల్లీ విశ్వవిద్యాలయ అధ్యాపకుడు, ప్రజా ఉద్యమ నేత జి.ఎన్. సాయిబాబా అక్రమ నిర్బంధం రానున్న రోజులలో ప్రజా ఉద్యమ సమర్థకులపై ఎటువంటి దమనకాండ సాగనున్నదో సూచనగా నిలుస్తుందంటున్నారు* వి. కడలి**

ఢిల్లీ విశ్వవిద్యాలయ రాంలాల్ ఆనంద్ కాలేజి ఇంగ్లిష్ అధ్యాపకుడు, రెవల్యూషనరీ డెమొక్రటిక్ ఫ్రంట్ ఉప ప్రధాన కార్యదర్శి, దేశవ్యాప్తంగా ప్రజా ఉద్యమాలెన్నిటికో ప్రచారకుడు జి.ఎన్. సాయిబాబాను 2014, మే 9న ఢిల్లీలో పట్టుకుని మహారాష్ట్ర గడ్చిరోలి జిల్లా అహిరి పోలీస్ స్టేషన్‌లో చట్ట వ్యతిరేక కార్యకలాపాల (నిరోధక) చట్టం కింద నమోదైన కేసులో నిందితుడిగా చూపారు. అరెస్టు సమయంలో కుటుంబ సభ్యులకు తెలియజేయకపోవడం, 90 శాతం వికలాంగుడైన ఆయన పట్ల ఐక్యరాజ్య సమితి ఒడంబడికల ప్రకారం ప్రవర్తించవలసిన చట్టబద్ధమైన పద్ధతిలో ప్రవర్తించకపోవడం, నాగపూర్ జైలులో ఒంటరి నిర్బంధంలో ఉంచి అవసరమైన వైద్య సౌకర్యాలు కల్పించకపోవడం వంటి తక్షణ అక్రమాలతో పాటు అసలు సాయిబాబా పట్ల ఎన్నో సంవత్సరాలుగా రాజ్యం ప్రవర్తిస్తున్న పద్ధతి దుర్మార్గంగా ఉంది.

సాయిబాబా నిర్బంధ ఉదంతం సాధారణమైనదీ, సరళమైనదీ కాదు. అది ఎన్నో కోణాల నుంచి చూడవలసినది. సంక్లిష్టమైనది. దానికి పౌరహక్కుల ఉల్లంఘన, చట్టవ్యతిరేకత, మానవతా విలువల ఉల్లంఘన, రాజకీయ ప్రత్యర్థుల మీద కక్ష, మాట్లాడే గళాలను నొక్కివేసే అసహన రాజ్య స్వభావం, విశ్వవిద్యాలయాలలో పెరుగుతున్న నిరంకుశ ధోరణులు వంటి అనేక కోణాలున్నాయి.

గత రెండు దశాబ్దాలకు పైగా తెలుగుసీమలోనూ, దేశవ్యాప్తంగానూ ఎన్నో ప్రజా ఉద్యమాలలో క్రియాశీల కార్యకర్తగా, నాయకుడిగా, మేధావిగా ఉన్న సాయిబాబా గురించి తెలుగు సమాజానికి ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయ విద్యార్థిగా 1980ల చివర మండల్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలని జరిగిన విద్యార్థి ఉద్యమంతో, దళిత, బహుజన, విప్లవ విద్యార్థి సంచలనాలతో ఆయన రాజకీయ జీవితం ప్రారంభమయింది. ఆ తర్వాత రాజకీయ ఖైదీల హక్కుల ఉద్యమం, ఫోరమ్ అగెనెస్ట్ ఇంపీరియలిస్ట్ గ్లోబలైజేషన్, ఆల్ ఇండియా పీపుల్స్ రెసిస్టెన్స్ ఫోరమ్, ఇంటర్నేషనల్ లీగ్ ఆఫ్ పీపుల్స్ స్ట్రగుల్స్, రెవల్యూషనరీ డెమొక్రటిక్ ఫ్రంట్ వంటి అనేక సంస్థల ద్వారా, ప్రజాస్వామిక తెలంగాణ సదస్సు, జాతుల సమస్యపై అంతర్జాతీయ సెమినార్, ముంబై రెసిస్టెన్స్ 2004 వంటి కార్యక్రమాల ద్వారా ప్రజా ఉద్యమాలను నిర్ద్వంద్వంగా సమర్థించడానికి, ప్రచారం చేయడానికి ఆయన తన గళాన్నీ, కలాన్నీ ఉపయోగిస్తూ వచ్చారు. గత పదిహేను సంవత్సరాలుగా ఉద్యోగరీత్యా దేశ రాజధాని ఢిల్లీలో ఉంటూ ఉండడం వల్ల, ఆయన ప్రజా ఉద్యమాలన్నిటికీ ప్రధానమైన, ప్రభావశీలమైన గళంగా మారారు. మరీ ముఖ్యంగా దండకారణ్యంలోని సంపన్నమైన ఖనిజవనరులను బహుళజాతి కార్పొరేట్ సంస్థలకు అప్పగించడం కోసం భారత ప్రభుత్వం అక్కడి ఆదివాసుల మీద యుద్ధం ప్రారంభించి, మొదట సల్వాజుడుం రూపంలో, ఆ తర్వాత ఆపరేషన్ గ్రీన్ హంట్ రూపంలో కొనసాగిస్తు న్నప్పుడు, ఆ దుర్మార్గ యుద్ధాన్ని వ్యతిరేకిస్తూ దేశీయ, అంతర్జాతీయ వేదికల మీద ప్రజాభిప్రాయాన్ని కూడగడుతున్న సాయిబాబా భారత రాజ్యానికి కంటగింపు అయ్యారు. స్వయంగా దేశ హోంమంత్రి ఎన్నో సార్లు ఆయన పేరు ప్రస్తావించారు.

అప్పటినుంచీ ఆయన గళాన్ని మూసివేయడానికి భారత పాలక వర్గాలు అనేక పద్ధతులలో ప్రయత్నం చేస్తున్నాయి. నిజానికి పోలియో పీడితుడిగా, రెండు కాళ్లూ పనిచేయని 90 శాతం వికలాంగుడిగా ఆయన చక్రాల కుర్చీలో తప్ప ఎక్కడికీ వెళ్లలేడు. ఆ రకంగా సహజంగానే ఆయన కదలికల మీద పరిమితులున్నాయి. ఆయన భావప్రకటన మీద కూడ పరిమితులు విధించాలని పాలకవర్గాలు కుట్రలు ప్రారంభించాయి. ఢిల్లీ విశ్వవిద్యాలయంలో విద్యార్థుల అభిమానాన్ని చూరగొన్న అధ్యాపకుడిగా ఆయన హాస్టల్ వార్డెన్‌గా ఉండగా, అధికారులు ఆయనను ఆ పదవి నుంచి తొలగించాలని, క్వార్టర్స్ నుంచి ఖాళీ చేయించాలని ప్రయత్నించారు. న్యాయస్థానం జోక్యంతో, విద్యార్థి ఆందోళనతో ఆ ప్రయత్నం భగ్నమైంది.

ఆ తర్వాత జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయ విద్యార్థి హేమ్ మిశ్రా చెప్పాడనే తప్పుడు సాక్ష్యంతో సాయిబాబా మావోయిస్టు పార్టీ సానుభూతిపరుడనీ, వారితో సమాచార సంబంధాలు నిర్వహిస్తున్నాడనీ అహెరి పోలీస్ స్టేషన్ పరిధిలో కేసు నమోదు చేశారు. మరొకపక్క గడ్చిరోలిలో జరిగిన ఒక దొంగతనం సొమ్ము ఆయన దగ్గర ఉందనే సాకుతో 2013 సెప్టెంబర్‌లో ఆయన ఇంటిపై దాడి చేసి కంప్యూటర్ హార్డ్ డిస్కులు, పుస్తకాలు, పెన్ డ్రైవ్‌లు ఎత్తుకుపోయారు. తాను వికలాంగుడిని కావడం వల్ల తనను అరెస్టు చేయడానికి, మరెక్కడికైనా తీసుకుపోవడానికి వీలులేదని చట్టాలు చెపుతున్నాయని, కావలిస్తే తనను తన ఇంట్లో విచారించుకోవచ్చునని సాయిబాబా ప్రకటించారు. 2014 జనవరిలో పోలీసులు ఆయనను ఇంట్లోనే గంటల తరబడి ఇంటరాగేషన్ చేశారు. సోదాలోగాని, ఇంటరాగేషన్ లో గాని ఆయనపై నేరారోపణలకు అవకాశం ఏమీ దొరకలేదు గనుక, తప్పుడు ఆరోపణలతో, ఆయనను ఇబ్బందుల పాలుచేసి, ఆయన స్ఫూర్తిని దెబ్బతీయాలనె కుటిల ఎత్తుగడతోనే ప్రస్తుతం ఢిల్లీనుంచి ఎత్తుకువచ్చి, నాగపూర్ జైలులో, ఒంటరి సెల్‌లో, ఏ సౌకర్యమూ కల్పించకుండా నిర్బంధంలో ఉంచారు.

క్వార్టర్స్ నుంచి తొలగించడానికి ప్రయత్నించడం, సోదా, ఇంటరాగేషన్, అక్రమ కేసు, నిర్బంధంలో ఆయన పట్ల అమానుష ప్రవర్తన అన్నీ కూడ రానున్న రోజుల్లో దేశంలో పెచ్చరిల్లనున్న ఫాసిస్టు పాలనకు సూచికలుగా ఉన్నాయి. ఈ దమననీతిని ఇవాళ ప్రతి ఒక్కరూ ఎలుగెత్తి ఖండించకపోతే ఇది ప్రశ్నించే ప్రతి ఒక్కరినీ నిర్బంధించే దగ్గరికి వస్తుంది. అలాగే, పోలియో పీడితుడిగా, రెండు కాళ్లూ లేక, మరొక మనిషి సహాయం లేకుండా తనంతట తాను ఏ పనీ చేసుకోలేని వ్యక్తిని భారత ప్రజాస్వామిక రిపబ్లిక్ తక్షణమే ఇన్ని ఇబ్బందులు పెట్టవలసినంత, కఠిన నిర్బంధంలో ఉంచవలసినంత ప్రమాదకరమైన వ్యక్తిగా భావిస్తున్నదంటే ఈ రాజ్యపు కాగితపు పులి స్వభావం కూడ బహిర్గతమవుతున్నది.

(రచయిత పాత్రికేయురాలు) వీ

ఉన్నత విద్యాసంస్థలో నిరంకుశత్వం

సరైన విచారణ కూడ జరపకుండా చిన్న కారణం మీద విద్యార్థులను తొలగించిన ఇంగ్లిష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ నిరంకుశత్వానికి చిరునామాగా మారిందంటున్నారు **రాజవరం పార్థసారథి**

విద్య అంటేనే ప్రశ్న, భావ సంఘర్షణ, భావ వినిమయం. ఆదానప్రదానం. విద్యాసంస్థ చిన్నదైనా పెద్దదైనా ప్రజాస్వామ్యానికీ, స్వేచ్ఛాయుత భావప్రకటనకూ, భావసంఘర్షణకూ వేదిక కావాలి. పూను స్పర్థను విద్యలంటే అనే నానుడికి అర్థం అదే. కాని మరొక అభిప్రాయం ఉండడానికి వీలులేదని, ఎటువంటి నిర్ణయాలు తీసుకున్నా ప్రశ్నలు ఉండగూడదని, అన్యాయాన్నీ, అక్రమాన్నీ ఎత్తిచూపి ఖండించే విద్యార్థుల భావ ప్రకటనా స్వేచ్ఛను అడ్డుకుంటామని హైదరాబాదు నడిబొడ్డున ఉన్న ఒక విద్యాసంస్థ అధికారులు భావిస్తున్నట్టున్నారు. ఆధునిక ఉన్నత విద్యాసంస్థను ఒక భూస్వామ్య, నిరంకుశ, హిందూ, బ్రాహ్మణీయ గురుకులంగా మార్చడానికి ఆ సంస్థ వైస్ ఛాన్సలర్, ఉన్నతాధికారులు కంకణం కట్టుకున్నట్టున్నారు.

దాదాపు రెండు మూడు సంవత్సరాలుగా ఏదో ఒక వివాదంతో నిత్యం ప్రాచుర్యంలో ఉంటున్న ఆ సంస్థ పేరు ఇంగ్లిష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ (ఎఎఫ్ఎల్యు – ఇఫ్లు). దేశంలో ఇంగ్లిష్ అధ్యాపకులకు శిక్షణ ఇచ్చే సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంగ్లిష్గా 1958లో ప్రారంభమైన ఈ సంస్థ 1970లలో సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంగ్లిష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్గా మారి డీమ్డ్ యూనివర్సిటీ అయింది. 2007లో పూర్తి స్థాయి కేంద్రీయ విశ్వవిద్యాలయంగా ప్రస్తుత పేరుకు మారింది. మంచి వసతులు, తగిన నిధులు, ఉన్నత ప్రమాణాలు ఉన్న ఈ ప్రతిష్టాత్మక సంస్థ కేవలం అధికారవర్గాల పెత్తందారీతనం వల్ల నానాటికీ సమస్యలమయం అవుతున్నది.

ఒకవైపు విద్యార్థుల సమస్యలు పేరుకుపోతుండగా అధికారులు విద్యార్థులతో సామరస్య పూర్వకంగా వ్యవహరించి సమస్యలను పరిష్కరించకపోవడంతో, విద్యార్థుల న్యాయమైన ప్రశ్నలను శాంతి భద్రతల సమస్యలుగా చూస్తూ, క్యాంపస్ను పోలీసురాజ్యంగా మార్చడంతో ఉద్రిక్తతలు ఇంకా పెరుగుతున్నాయి. పాత సమస్యలు పరిష్కారం కాకుండానే కొత్త సమస్యలు తలెత్తుతున్నాయి. నిజానికి గత మూడు సంవత్సరాలలో ఇఫ్లు క్యాంపస్లో కనీసం ఆరు అసహజ మరణాలు సంభవించాయి. విశ్వవిద్యాలయ అధికారులు బాధ్యత తీసుకుని విచారణ జరపడం గాని, అటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడం గాని చేయలేదు. విద్యార్థుల ఆందోళనలు వారి వసతుల, విద్యాసౌకర్యాల విషయంలో మాత్రమే కాక, విశ్వవిద్యాలయ నిర్వహణ మెరుగుపరచడం గురించి కూడ జరుగుతున్నాయంటే విశ్వవిద్యాలయం ఎటువంటి దారుణమైన స్థితిలో ఉందో అర్థమవుతుంది. ఉదాహరణకు ఇఫ్లూలో కాంట్రాక్టు మీద నియమితులైన సెక్యూరిటీ గార్డులను అక్రమంగా తొలగించినప్పుడు వారిని వెనక్కి తీసుకోవాలని విద్యార్థులు నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఇవి ఇలా జరుగుతుండగానే వైస్ ఛాన్సలర్ డా. సునయనా సింగ, ఇతర ఉన్నతాధికారుల అవినీతి గురించి, నిధుల మళ్లింపు గురించి కూడ విద్యార్థులు ఆందోళన చేపట్టవలసి వచ్చింది.

గత ఆందోళనలన్నీ అలా ఉండగా, ప్రస్తుత ఆందోళన చాల విచిత్రమైనది. అప్పటిదాకా విద్యార్థులకు ఉండిన రీడింగ్ రూం సౌకర్యాన్ని విశ్వవిద్యాలయ అధికారులు మార్చ్ 3న మూసివేశారు. తమ రీడింగ్ రూం సౌకర్యాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు అనేక రూపాల్లో తమ ఆందోళన సాగించారు. ఆ ఆందోళనను పరిష్కరించకపోగా, అధికారులు మార్చ్ 11న లైబ్రరీని కూడ మూసివేశారు. విద్యార్థుల తొలి డిమాండ్ను పెడచెవిన పెట్టడమే కాక కొత్త సమస్య తెచ్చిపెట్టడంతో, విద్యార్థుల ఆందోళన చిలికి చిలికి గాలివాన అయింది. రీడింగ్ రూం కోసం అడిగిన వారి కంటె లైబ్రరీ మూసివేతకు ఆందోళన ప్రకటించినవారు ఎక్కువమంది అయ్యారు. వారంతా లైబ్రరీ ముందు నిరసనకు దిగారు. ఆ నిరసన సాగుతుండగానే, లైబ్రరీలో ఒకపక్క తలుపు తెరవడంతో లైబ్రరీ తెరుస్తున్నారనుకుని ఒక్కసారిగా కొన్ని వందల మంది విద్యార్థులు లైబ్రరీలోకి జొరబడ్డారు. ఆ గడబిడలో లైబ్రరీ తలుపు అద్దం పగిలిపోయింది. నిజానికి ఎక్కడైనా ఆందోళనా నిరసనా కార్యక్రమాలలో ఇటువంటివి సహజం. పరిస్థితి అక్కడిదాకా తెచ్చిన అధికారులది తప్పుగాని, న్యాయమైన ఆందోళనను సమయానికి పరిష్కరించకపోవడం తప్పుగాని, పర్యవసానమైన చర్యను తప్పు అనడానికి వీలులేదు. ఒకవేళ అంతగా అది తప్పు అనుకున్నా, ఆ పని ఎవరు చేశారో నిర్ద్వంద్వంగా రుజువైతే వారిని ఆ ఖరీదు కట్టమనడమే అతి పెద్ద శిక్ష అవుతుంది. కాని ప్రశ్ననే సహించని ఇఫ్లు అధికారవర్గం, ముఖ్యంగా ధిక్కారమున్ సైతునా అన్నట్టు ప్రవర్తించే వైస్ ఛాన్సలర్ ఒక తూతూ మంత్రపు విచారణ నిర్వహించి, ఎవరినీ విచారించకుండానే, మోహన్ ధారావత్, సతీష్ కుమార్ నైనాల, సుభాష్ కుమార్ అనే ముగ్గురు విద్యార్థులను రస్టికేట్ చేస్తూ (బహిష్కరిస్తూ) ఉత్తర్వులిచ్చారు. వీరిలో మొదటి ఇద్దరూ పిఎచ్డి పరిశోధక విద్యార్థులు. మోహన్ ధారావత్ దళిత, ఆదివాసి, బహుజన, మైనారిటీ స్టూడెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు. సతీష్ కుమార్ నైనాల తెలంగాణ స్టూడెంట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి. విద్యార్థి సంఘాల నాయకులుగా వీరు యూనివర్సిటీ అధికారుల అక్రమాలను ప్రశ్నించడం, వారిని నిలదీయడం, విద్యార్థులను సమీకరించి పోరాటాలు నడుపుతుండడం అధికారులకు కంటగింపుగా మారినందువల్లనే ఈ కఠిన శిక్షలు వేశారు.

ఈ రస్టికేషన్ ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలనీ, విద్యార్థుల భవిష్యత్తుకు హాని జరగకుండా వారిని వెంటనే వెనక్కి తీసుకోవాలనీ విద్యార్థులు జరిపిన ఆందోళనను అధికారులు ఖాతరు చేయలేదు. విద్యార్థులకు మద్దతు తెలుపుతూ, ఆందోళనలో పాల్గొన్న రాజకీయ నాయకులను, విద్యావేత్తలను కూడ వైస్ ఛాన్సలర్ అవమానించారు. విపరీతమైన బందోబస్తుతో, నాలుగైదు చోట్ల చెకింగ్, తాళాల గేట్లతో వైస్ ఛాన్సలర్ కార్యాలయం ఒక విద్యా సంస్థ అధిపతి కార్యాలయంలా

విమానాశ్రయాల్లో ఉద్యోగినుల స్థితిగతులు

***అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించే విమానాశ్రయాల్లోని మహిళా ఉద్యోగులపై నిత్యం కంటికి కనిపించని దోపిడీ, మానసిక వేధింపులు జరుగుతున్నాయని అంటున్నారు* కవిని**

గత కొన్ని రోజులుగా ఇటు తెలంగాణ, అటు ఆంధ్ర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం చాలా జోరుగా సాగింది. ఎన్నికలూ అయిపోయాయి. ఓటరు మనసును ఆకర్షించడానికి అన్ని ప్రధాన పార్టీల ఎంపి, ఎంఎల్ఏ అభ్యర్థులు చేయని వాగ్దానాలూ లేవు, చెప్పని అబద్ధాలు లేవు. ఇక ఊకదంపుడు మాటలూ, ఊదర గొట్టడాల గురించి చెప్పనక్కర్లేదు.

ప్రధాన ప్రతిపక్ష పార్టీ అయిన తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హైదరాబాద్‌ను అభివృద్ధి చేసింది తానేనని తనను ముఖ్యమంత్రిని చేస్తే హైదరాబాద్ లాంటి రాజధానిని సీమాంధ్రలోనూ నిర్మిస్తానని వాగ్దానాల మీద వాగ్దానాలు చేశాడు. తన హయాంలో జరిగిన అభివృద్ధిని చెపుతూ ప్రధానంగా హైదరాబాద్‌లో హైటెక్ సిటీ, ఫ్లైఓవర్లు, శంషాబాద్ ఎయిర్ పోర్టు నిర్మాణాన్ని ప్రముఖంగా చెప్పుకొచ్చాడు. అత్యంత అధునాతనంగా అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించిన శంషాబాద్ విమానాశ్రయానికి తమ ప్రభుత్వమే నాంది పలికిందని చెప్పాడు. శంషాబాద్ విమానాశ్రయాన్ని జిఎంఆర్ హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు అని అంటారు. శంషాబాద్ విమానాశ్రయాన్ని జిఎంఆర్ హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు అనడానికి గల కారణాలను ఒకసారి పరిశీలిద్దాం.

శంషాబాద్ విమానాశ్రయం పబ్లిక్, ప్రైవేట్ భాగస్వామ్యంతో నిర్మితమైంది. ఒక శంషాబాద్ విమానాశ్రయమే కాదు, ఇండియాలోని మెట్రో పాలిటన్ నగరాలలో ఉన్న అన్ని విమానాశ్రయాల నిర్మాణం ఇదే విధంగా జరిగాయి. పబ్లిక్, ప్రైవేట్ భాగస్వామ్యం అంటున్నారు కదా! అది ఎలా ఉంటుందో చూద్దాం. ఇందులో ఏదైనా ఒక పెట్టుబడి దారీ సంస్థ భాగస్వామ్యం 60 నుండి 70 శాతం దాకా ఉంటుంది. ఇతర దేశాల ప్రైవేట్ కంపెనీల భాగస్వామ్యం 10 నుండి 15 శాతం దాకా ఉంటుంది. 15 శాతం దాకా జాయింట్ వెంచర్స్ ఉంటాయి. ఎయిర్‌లైన్స్, ఎయిర్ ఇండియా లాంటి ప్రైవేట్ కంపెనీలు విమానాశ్రయ నిర్వహణ కాకుండా టికెట్స్, విమానం ల్యాండింగ్, టేకాఫ్ లాంటివి చూసుకుంటాయి. ఇక మన భారత ప్రభుత్వ ఎయిర్ పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఎఐ) భాగస్వామ్యం కేవలం 10 నుండి 15 శాతం మాత్రమే. అయితే జాయింట్ వెంచర్స్‌కు ఎస్ఎల్ఎ (సర్వీస్ లెవల్ అగ్రిమెంట్) ఉంటాయి. అంటే ఈ విమానాశ్రయాల నిర్వహణ మొత్తం దాదాపుగా 85శాతం దాకా ప్రైవేట్ కంపెనీల గుత్తాధిపత్యంలోనే ఉంది.

నాటి ప్రభుత్వం శంషాబాద్ విమానాశ్రయాన్ని సీమాంధ్ర పెట్టుబడి దారీ సంస్థకు కట్టబెట్టింది. దాదాపుగా రెండు నుండి మూడువేల కోట్ల రూపాయలను వెచ్చించి, 5,500 ఎకరాల విస్తీర్ణంలో సువిశాలంగా జిఎంఆర్ సంస్థ శంషాబాద్ విమానాశ్రయాన్ని నిర్మించింది. అందుకే శంషాబాద్ విమానాశ్రయాన్ని జిఎంఆర్ హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టుగా గుర్తిస్తున్నారు. అయితే ఈ విమానాశ్రయ నిర్మాణంలో అనేక గ్రామాలు తమ ఉనికిని కోల్పోయాయి. నాటి ప్రభుత్వం కారు చౌకగా వేలాది ఎకరాల భూమిని అతి తక్కువ ధరకు రైతుల నుండి కాజేసి ప్రైవేట్ కంపెనీలకు ధారాదత్తం చేసిందన్నది కాదనలేని సత్యం. సన్నకారు రైతులు, కూలీల, కౌలుదార్ల ఆర్థిక పరిస్థితి దయనీయంగా మారింది. గతంలో ఒక మోస్తరుగా బతికిన కుటుంబంలోని వృద్ధ మహిళలకు, బాలికలకు యాచక వృత్తి చేసుకు బతికే దుస్థితి ఏర్పడింది. భూముల్ని అమ్మి లాభపడింది అతికొద్ది మంది మాత్రమే. కూలీలుగా మారి పొట్టచేత పట్టుకొని వలసలకు పోతున్న వాళ్ల సంఖ్య తక్కువేమీ కాదు. భూముల్ని రైతుల నుండి కాజేసేటప్పుడు అనేక విధాలుగా ఆశలు చూపిన ప్రభుత్వం ఎటువంటి ఉపాధిని ప్రజలకు కల్పించలేక పోయింది. రోడ్ల విస్తరణ, విమానాశ్రయ నిర్మాణం వలన లాభపడింది భూముల్ని ప్లాట్లుగా చేసి లక్షలు దండుకున్న రియల్టర్లు, కాంట్రాక్టర్లు తప్ప మిగిలిన సాధారణ ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నది జగమెరిగిన సత్యం. సీమాంధ్ర పెట్టుబడిదారీ సంస్థల ప్రయోజనాల కోసం ఈ భూముల్ని తాకట్టుపెట్టారే తప్ప సామాన్యులకు ఏమాత్రం లాభం జరగలేదు.

వేల కోట్ల రూపాయలను పెట్టుబడిగా పెట్టిన కంపెనీలు ప్రజల నుండి రెట్టింపు లాభాలు పొందాలనుకుంటాయి. విమానాశ్రయంలో అమ్మే ప్రతి వస్తువు మీద బయటి కంటే అధికంగా ధరలు ఉంటాయి. ఇది కనపడే లాభం. కానీ ప్రజలకు తెలియకుండా కంపెనీలు పొందే లాభాలు అనేకం ఉన్నాయి. ఉదాహరణకు ప్రయాణికులు కొనే టికెట్ ధరలోనే యూజర్ మ్యూచువల్ ఫైన్ ఉంటుంది. ఇది విమానాశ్రయ నిర్వాహకులకు చెందుతుంది. ఇండియాలోనే ఏ ముంబాయికో, ఢిల్లీకో అయితే 200 రూపాయల నుండి 300 రూపాయల దాకా ప్రయాణికులు తీసుకునే టికెట్ ధరలోనే కలిపి ఉంటుంది. అదే ఇతర దేశాలకు వెళ్లే టికెట్ అయితే 5000 నుండి 6000 దాకా విమానాశ్రయ నిర్వాహక సంస్థకు చెందుతుంది. గత ఆరు సంవత్సరాలుగా శంషాబాద్

కాక పోలీసు కార్యాలయంలా మారిపోయింది. విద్యార్థుల తరపున విసితో మాట్లాడడానికి వచ్చిన చుక్కా రామయ్య వంటి వయోధికుడైన, ఎందరి గౌరవాన్నో చూరగొన్న విద్యావేత్తకు అపాయింట్‌మెంట్ ఇవ్వకుండా గంటల తరబడి నిరీక్షింపజేశారు. తెలంగాణ జెఎసి నాయకుడు కోదండరాంతో 'ఇది మా ఇంటి వ్యవహారం, మీరెవరు' అని అవమానించారు. ఈ అహంకారపూరిత ధోరణికి వ్యతిరేకంగా విద్యార్థి ఆందోళన మరింత భగ్గుమని, చలో ఇఫ్లు వంటి పిలుపులకు దారితీసింది. చలో ఇఫ్లు జరగకుండా ముళ్ల కంచెలతో, వందలాది పోలీసులతో అడ్డుకుని వందలాది మంది విద్యార్థులను, మద్దతు తెలుపుతున్న ప్రొఫెసర్లను కూడ అరెస్టు చేశారు. విద్యార్థి ఉద్యమం ఇంకా కొనసాగుతూనే ఉంది.

(రచయిత పాత్రికేయులు)

వీ

విమానాశ్రయంలో తీసుకునే ప్రతి టికెట్ మీద యు.ఎస్.ఎఫ్ ఉంటుంది. అది ప్రభుత్వ అనుమతితోనే.

ఇక మహిళా ఉద్యోగినుల విషయానికి వస్తే దాదాపుగా విమానాశ్రయానికి సంబంధించిన అన్ని ముఖ్యమైన పనులలోనూ వీళ్ల భాగస్వామ్యం ఉంటుంది. మహిళా ఉద్యోగినుల పని పద్ధతులు ఇలా ఉంటాయి.

1) ప్రయాణికులను గైడ్ చేయడం. వాళ్లకు కౌన్సిలింగ్ ఇవ్వడం. కొత్తగా విమానాశ్రయానికి వచ్చిన ప్రయాణికులను గైడ్ చేస్తారు. టికెట్ తీసుకోవడం నుండి మొదలుపెట్టి విమానం ఎక్కేదాకా వచ్చే సమస్త సందేహాలను నివృత్తి చేస్తారు. వాళ్లకు కౌన్సిలింగ్ ఇస్తారు. ఇలా కౌన్సిలింగ్ ఇచ్చే వాళ్లలో అధిక శాతం మహిళా ఉద్యోగినులే ఉంటారు.

2) డిపార్చర్ రాంప్: రాంప్ మేనేజ్‌మెంట్‌ను చేసే టీంను రాక్సా టీం అంటారు. ప్రధానంగా రాంప్ మీద ట్రాఫిక్‌ను నియంత్రించడం, యాక్సిడెంట్ జరగకుండా చూడడం వీళ్ల పని. ఈ పనిని ఛాలెంజింగ్ వర్క్‌గా తీసుకుంటారు. ప్రయాణికులను తీసుకువచ్చే వాహనాలు రాంప్ మీద మూడు నిమిషాల కంటే ఎక్కువసేపు ఉండకుండా లాక్ చేస్తుంటారు. ఇటువంటి క్లిష్టమైన పనిలో కూడా మహిళా ఉద్యోగినుల భాగస్వామ్యం తక్కువేం కాదు.

3) సిఐఎస్‌ఫ్ : లోపలకు వెళ్లాక 'టెర్మినల్ ఎంట్రన్స్' (విమానాశ్రయ ప్రవేశ ద్వారం) ఉంటుంది. అక్కడ సిఐఎస్‌ఫ్ (సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్) ఉంటారు. ప్రయాణికుల టికెట్లను చెక్ చేస్తారు. వాళ్ల ఐడి ప్రూఫ్‌లను కూడా చెక్ చేస్తారు. సిఐఎస్‌ఫ్ ప్రధానంగా సెక్యూరిటీ పని చేస్తూ ఉంటుంది. ప్రయాణికులతో ఎలా ప్రవర్తించాలో వాళ్లకు శిక్షణ ఇస్తూ ఉంటారు. ఆ శిక్షణ ఇచ్చే వాళ్లలో మహిళా ఉద్యోగినులు ఎక్కువ శాతమే ఉంటారు.

4) మోనిటరింగ్ : మెకానిజం ఎటువంటి సమస్య వచ్చినా ఆ సమస్యను మోనిటరింగ్ చేస్తారు. ఇలా మోనిటరింగ్ (పర్యవేక్షణ) చేయడాన్ని 'మోనిటరింగ్ మెకానిజం' అంటారు. సమస్యల్ని మోనిటరింగ్ చేయడంలో కూడా మహిళా ఉద్యోగినుల పాత్ర పెద్దదే.

5) సెక్యూరిటీ హోల్డ్ ఏరియా: ప్రయాణికులు తమతో 5 నుండి 10 కిలోల బరువు వరకు హ్యాండ్ బ్యాగ్‌లో తీసుకెళ్లవచ్చు. మిగిలిన లగేజి ఎక్స్‌రేలో స్కానింగ్‌కు వెళ్తుంది. ప్రయాణికులు తమ హ్యాండ్‌బాగ్స్‌తో సెక్యూరిటీ (భద్రత) హోల్డ్ ఏరియాకు వెళ్తారు. ఇక్కడ మహిళల బ్యాగ్‌లను మహిళా ఉద్యోగినులు మాత్రమే చెక్ చేస్తారు.

సెక్యూరిటీ హోల్డ్ ఏరియాలోకి వెళ్లాక 'ఎయిర్‌లైన్స్', ఎయిర్ ఇండియా' లాంటి జాయింట్ వెంచర్స్ తోటి ప్రయాణికులకు ఇంటరాక్షన్ (పరస్పరం) ఉంటుంది. అక్కడ వాళ్లు ఎక్కవలసిన విమానం వచ్చేదాకా ప్రయాణికులు కూర్చుంటారు. చుట్టూ పెరల్స్ షాపులు, బట్టల షాపులు ఇలా రకరకాల షాపులుంటాయి. విమానాశ్రయ నిర్వాహణ ఏ సంస్థ అయితే చేస్తుందో ఆ సంస్థే ఈ షాపులు పెట్టుకోవడానికి లీజుకు ఇస్తుంది. లేకపోతే సొంత సబ్సిడీలు ఉంటాయి. ఇక ఇక్కడ రేట్లన్నీ ఆకాశాన్నంటుతాయనడంలో అతిశయోక్తి లేదు. ఈ షాపుల పర్యవేక్షణలో కూడా మహిళా ఉద్యోగినుల పాత్ర ఉంటుంది. ఇక్కడి దాకనే విమానాశ్రయాన్ని నిర్వహించే సంస్థ బాధ్యత ఉంటుంది.

6) డిపార్చింగ్ ప్రొసీజర్ (బయలుదేరే విధానం) : ఎనౌన్స్‌మెంట్ ఎయిర్‌లైన్స్ వాళ్లు చేస్తారు. ఎనౌన్స్ చేశాక బోర్డింగ్ టైం అయినప్పుడు గేటు దగ్గర కార్డుపై స్టాంప్ వేస్తారు. దీన్నే డిపార్చింగ్ ప్రొసీజర్ అంటారు. ఇక్కడా మహిళా ఉద్యోగినులు ఉంటారు.

ప్రయాణికుల నుండి ఏదైనా కంప్లేంట్ వస్తే స్క్రూటినైజ్ అయి (పరీక్షించబడి) ఆ కంప్లేంట్‌ను తీసుకునేది అధిక శాతం మహిళా ఉద్యోగినులే. ఆమె ఒక సిబిఐ ఆఫీసరులాగా ఇన్వెస్టిగేట్ (దర్యాప్తు) చేసి విషయం కనుక్కోవాలి. ఒకవేళ ప్రయాణికులు సిఐఎస్‌ఫ్ వాళ్లు సరిగా ప్రవర్తించడం లేదని కంప్లేంట్ చేశారనే అనుకుందాం. సమస్య ఎక్కడ ఉందో కనుక్కుని సిఐఎస్‌ఫ్ అధికారికి తెలియపరుస్తారు. అధికారి పరిశీలించి ప్రయాణికుడి కంప్లేంట్ సరైనదైతే ఈ మహిళా ఉద్యోగిని ఆ ప్రయాణికులకు 'ఇంకెప్పుడూ ఇలా జరగదని' క్షమాపణలు చెప్పుకుంటుంది. అయితే ఇక్కడితో ఈ విషయం అయిపోదు. పొరపాటు చేశారని ఒక్కసారిగా సంస్థ సిఐఎస్‌ఫ్ స్టాఫ్‌ను తీసివేయదు. బదులుగా పొరపాటు చేసిన స్టాఫ్‌కు శిక్షణ ఇస్తారు. కస్టమర్స్ రిలేషన్స్, పబ్లిక్ రిలేషన్స్, సాఫ్ట్ స్కిల్స్ మొదలైన అంశాల మీద ఈ శిక్షణ ఉంటుంది. దీనినే సిఆర్ఎం ట్రైనింగ్ అంటారు.

విమానాశ్రయాలలో పనిచేసే ఉద్యోగినులు ఒక్క ఉద్యోగినులు మాత్రమే కాదు. వ్యాపార వస్తువులు కూడా. అలంకరించిన షాపుల ముందు నిలబెట్టే అందమైన బొమ్మలలాంటి వాళ్లు. ఉద్యోగ నిర్వాహణతో పాటు చూపరులను ఆకట్టుకునే అన్ని హంగులూ ఆమెలో ఉండాల్సిందే. ఉదాహరణకు మామూలుగా ఉన్న కన్ను ఆకర్షించదు కాబట్టి అందంగా కాటుకతో కళ్లనూ, కనురెప్పలనూ దిద్దాల్సిందే. వీళ్లకు కంపెనీ డ్రెస్ కోడ్ ఉంటుంది. పంజాబ్ డ్రెస్ కాకుండా చీర వేసుకుంటే కొంగును ఆరు స్టెప్పులలో తప్పని సరిగా పెట్టాల్సిందే. అలా ఉంటేనే ఆమె చీర కట్టులో ఆకర్షణీయంగా ఉంటుందన్నది కంపెనీ వాళ్ల అభిప్రాయం. ఇక జుట్టు, పెదాలు, బరువు ఇలా భావ వ్యక్తీకరణ దగ్గర నుండి ప్రవర్తన దాకా ప్రతిదాని మీద నియంత్రణ ఉంటుంది. పురుష ఉద్యోగుల పట్ల కూడా ఉంటుంది. కానీ మహిళా ఉద్యోగినుల పట్ల ఉన్నంతగా ఉండదు. సెలవులు సంవత్సరానికి పది రోజులు మాత్రమే పెట్టవచ్చు. పేరుకు మాత్రమే ఎనిమిది గంటల పని కానీ పని ఒత్తిడి మాత్రం 20 గంటలు ఉంటుంది. వేతనాలు విమానాశ్రయ నిర్వాహకుల నిర్ణయాన్ని బట్టి ఉంటాయి. మహిళా సెల్‌లు ఉన్నాయి. ఆ సెల్ నెంబర్లుగా పెద్దపెద్ద ఐఎఎస్ అధికారులు కూడా ఉన్నారు. కానీ ఆ సెల్ దాకా సమస్యల్ని రుజువులతో సహా తీసుకువెళ్లడం అంతతేలికైన విషయం కాదు. రిస్క్ తీసుకోలేక చాలా మంది మహిళా ఉద్యోగినులు వేధింపుల్ని భరిస్తారు, లేకపోతే రిజైన్ చేసి వెళ్లిపోతుంటారు. కంటికి కనబడని శ్రమ దోపిడి, అనవసరపు హంగులూ, ఆర్భాటాలూ, పని ఒత్తిడి, మానసిక ఒత్తిడి, వేధింపులు – వీటి వలన ఉద్యోగంలో చేరిన అతి తక్కువ నెలల్లోనే రిజైన్ చేసి వెళ్లిపోయే ఉద్యోగుల శాతం కూడా ఎక్కువే.

విమానాశ్రయ నిర్వహణలో ఇంతటి ప్రముఖపాత్ర వహిస్తున్న మహిళా ఉద్యోగుల శాతం ఎంతో చూస్తే ఆశ్చర్యం కలగకమానదు. భారతదేశంలోని అన్ని విమానాశ్రయాలలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగినుల మొత్తం 15 శాతం కంటే మించదంటే అతిశయోక్తి కాదు. అన్ని రంగాలలో మహిళలకు సముచిత స్థానం అంటున్నారు కదా! అది ఎంత వరకు నిజమో? ఒక్కసారి ఆలోచించాల్సిందే! ప్రభుత్వాలు చెపుతున్న మాటలకు, వాస్తవాలకు అసలు పొంతనే లేదు. మన వ్యవస్థ అసమానతల నిలయమైనప్పుడు వ్యవస్థ మారకుండా మహిళా పురోఅభివృద్ధి ఎలా సాధ్యం? పాలక వర్గాలు పెట్టుబడిదారీ కంపెనీలకు లాభాలు తెచ్చే వ్యాపార వస్తువుగా మహిళల్ని మారుస్తూ ఇదే 'మహిళా సాధికారత' అని చెప్పడాన్ని విజ్ఞులైన ప్రతి ఒక్కరూ ఖండించాల్సిందే.

(రచయిత అధ్యాపకురాలు) వీ

ఆదివాసులను అన్ని విధాలుగా ఆదుకోవాలి

ప్రభుత్వం ఆదివాసుల అభివృద్ధికి వారి భాషలోనే విద్య నేర్పించి, స్థానిక వనరుల ఆధారంగా చిన్నతరహా పరిశ్రమలను స్థాపించి వారికి ఉపాధి కల్పించాలని అంటున్నారు **డా. ఇమ్మానేని సత్యసుందరం**

ఆర్థికాభివృద్ధి ఫలాలు అన్ని ప్రాంతాలకు, అన్ని వర్గాలకు అందాలని మన రాజ్యాంగం, పంచవర్ష ప్రణాళికలు కోరుకుంటే, ఈ లక్ష్యం మనం ఇప్పటికీ సాధించలేకపోయాం. ముఖ్యంగా, గిరిజనుల పరిస్థితుల్లో ఆశించిన మార్పు లేదు. అనేక పథకాలు ఉన్నప్పటికీ అవి ఉపయోగ పడడం లేవు. రాజ్యాంగం రీత్యా ఆదివాసులకు అనుకూలమైన వాతావరణం, సౌకర్యం కల్పించవలసిన బాధ్యత రాష్ట్ర గవర్నర్‌పై ఉంది.

ప్రస్తుత పరిస్థితి

గిరిజనులు అన్నిదేశాల్లో దీనస్థితిలో ఉన్నట్లు ఐక్యరాజ్యసమితి(ఐరాస) తెలియజేసింది. మనదేశ తలసరి ఆదాయం పెరుగుతున్నా గిరిజనుల పరిస్థితుల్లో ఆశించిన మార్పులేదు. ఇంకా వాళ్లు వెనకబడే ఉన్నారు. దీనికి ముఖ్యకారణం అభివృద్ధిలో భాగ్యస్వాములు కాకపోవడమే. గిరిజనాభివృద్ధికి ఒక సమగ్ర జాతీయ విధానం లేదు. ప్రణాళికా సంఘం లెక్క ప్రకారం దేశంలో సుమారు 2.75 కోట్ల మంది గిరిజనులు ఉన్నారు. దేశ జనాభాలో సుమారు 8.2 శాతం దేశ విస్తీర్ణంలో గిరిజన ప్రాంతాల వాటా 15 శాతం. మనదేశంలో తొమ్మిది రాష్ట్రాల్లో గిరిజనులు ఎక్కువగా ఉన్నారు. వీరిలో 461 తెగలున్నాయి. దేశంలో అక్షరాస్యత శాతం 64.8 ఉంటే, గిరిజనులలో ఇది 47.10 మాత్రమే.

భూమి సహజవనరులపై ఆదివాసుల హక్కులకు రాజ్యాంగంలో అయిదవ షెడ్యూల్ స్పష్టమైన హామీ ఇచ్చింది. అయితే అమాయకులైన ఆదివాసులు అనేకరకాలుగా మోసగించబడుతున్నారు. గిరిజన ప్రాంతాల్లో విలువైన సంపద ఉంది. కష్టపడి సంపాదించిన అటవీ వస్తువులకు దళారీల వల్ల సరైన ధర లభించడం లేదు. గనుల తవ్వకాలు, విద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణం వల్ల వీరు ఉపాధి కోల్పోతున్నారు. చట్టాలున్నా వీరికి సహాయపడడం లేదు. ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగాలల్లో గిరిజనులు తీవ్ర వివక్షతకు గురవుతున్నారు. విశ్వవిద్యాలయ, కళాశాల ఉద్యోగాలలో వీరి శాతం బాగా తక్కువ. అర్హతగల అభ్యర్థులు లేరనడం సబబు కాదు.

గిరిజనులు ప్రత్యేక పరిస్థితుల్లో తమ జీవనం గడుపుతుంటారు. తమ భూమి చుట్టూ ఉన్న వనరులతో వీరికి విడదీయలేని బంధం ఉంది. సుమారు 90 శాతం గిరిజనులు అటవీ ప్రాంతాల్లో వ్యవసాయం చేసుకుంటున్నారు. అటవీ ఉత్పత్తులపై ఆధారపడి జీవనం గడుపు తున్నారు. ఒక విషయం గమనించాలి. అడవుల విస్తీర్ణం తగ్గిపోవడానికి గిరిజనులు కారణం కాదు. ఆదివాసుల పోడు వ్యవసాయ విధానం అడవులను దెబ్బతీసేది కాదు. గిరిజనులు సేకరించే అటవీ ఉత్పత్తుల ద్వారా ఏటా రు. 6000 కోట్లు వాణిజ్య లావాదేవీలు జరుగుతున్నాయి. అయితే గిరిజనుల చేతికొచ్చే ఆదాయం తిండి గింజలకే సరిపోదు.

మనరాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 2003లోనే గిరిజన ప్రాంతాల్లో వారి భాషలోనే విద్యాబోధన జరపాలని ఉత్తర్వులు జారీ చేసింది. దీని ప్రకారమే సవర, కొండ, కువి, ఆదివాసి ఒరియ, గోండి, కోలాం, కోయ, బంజారా అనే ఎనిమిది ఆదివాసి భాషలను ప్రాథమిక స్థాయిలో విద్యాబోధన జరపడానికి వీలుగా ఒకటి, రెండు, మూడు తరతులకు పాఠ్య పుస్తకాలు రూపొందించారు. అయితే ప్రథమ తరగతి ప్రారంభ వాచకం కూడా తెలుగులోనే రాయడం వల్ల వారు మొదట తెలుగు నేర్చుకోవలసిన పరిస్థితి ఏర్పడింది.

ప్రభుత్వం గుర్తించిన 34 ఆదివాసి తెగల భాషలు క్షీణదశకు చేరుకున్నాయి. కారణం ప్రాథమిక విద్యాబోధనలో వారి మాతృభాషకు ప్రాముఖ్యత లేదు. ఎనిమిది ఆదివాసి తెగలకు కేవలం రెండు, మూడు వాచకాలు తయారైనా అవి తెలుగు లిపిలోనే ఉన్నాయి. ఆదివాసులు తమ భాషలో చదువుకోవాలంటే పరభాషపై ఆధారపడవలసిందే. గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలో తెలుగుభాషలోనే బోధన ఉంది. ఈ పరిస్థితులు చిన్నారులను మనోవేదనకు గురి చేస్తున్నాయి.(జయధీర్ తిరుమలరావు – ఆదివాసి భాషలపై అశ్రద్ధ తగదు. ఆంధ్రభూమి దినపత్రిక, 23 ఫిబ్రవరి 2014)

గిరిజనులు తమకు కేటాయించిన భూములకు దూరంగా ఉంటున్నారు. వీరి జీవనస్థితి నానాటికీ దిగజారిపోతున్నది దురాలవాట్లకు లోనై, అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. గనుల తవ్వకాల వలన గిరిజనులు తమ నివాసాన్నే కోల్పోతున్నారు.

గిరిజనాభివృద్ధిలో ఒక ముఖ్య సమస్య

గిరిజన ప్రాంతాలన్ని ఒక మంత్రిత్వశాఖ చేతిలో లేవు. పర్యావరణ మంత్రిత్వశాఖ, గిరిజన వ్యవహారాల మంత్రిత్వశాఖ, గిరిజన ప్రాంతాలపై అజమాయిషీ చలాయిస్తున్నాయి. వీటి మధ్య సమన్వయం లేదు. గ్రామసభ అనుమతి లేకుండా అడవులను పారిశ్రామికవేత్తలకు ఇవ్వడాన్ని పర్యావరణ మంత్రిత్వశాఖ తప్పుపట్టింది. అడవుల చట్టం ప్రకారం అటవీ సంపద అటవీ పాలన యంత్రాంగం కింద ఉంది. స్థానికులు కొంత (మోయగలిగినంత) కలపేతర ఉత్పత్తిని మాత్రమే తరలించాలి. అయితే అటవీ హక్కుల చట్టం కింద స్థానికులు చిన్నతరహా అటవీ ఉత్పత్తిని ఎంతైనా తీసుకొని ఇతర ప్రాంతాలకు తరలించవచ్చు. ఈ విధంగా ఒక చట్టం ఇచ్చిన హక్కును వేరొక చట్టం తీసేసుకోవడం జరుగుతుంది. అంతే కాదు, మంత్రిత్వశాఖ తనకు కేటాయించిన పరిమితి. నిధులను కూడా ఖర్చు చేసుకోవడం లేదు.

సరైన వ్యూహం

పెద్ద పరిశ్రమలు గిరిజన ప్రాంతాల్లో స్థాపిస్తే గిరిజనులు లబ్ధి పొందుతారన్నది నిజం కాదు. ఉదాహరణకు ఉక్కు ఫ్యాకర్టీ ఒడిశాలోని

విశాఖ మన్యంలో గ్రీన్‌హంట్ దాడులు

***విశాఖ మన్యంలోని విలువైన ఖనిజ సంపదను పాలకులు సామ్రాజ్యవాదులకు, కార్పొరేట్ సంస్థలకు కారుచౌకగా కట్టబెడుతూ, విధ్వంసాన్ని సృష్టిస్తూ ఇదే అభివృద్ధి అని ప్రజలను నమ్మిస్తున్నారని అంటున్నారు* కొర్ర జ్యోతి**

విశాఖ మన్యంలో గత ఐదు సంవత్సరాల నుండి ఆపరేషన్ గ్రీన్‌హంట్ దాడులతో ఆదివాసి ప్రాంతాలను వల్లకాడు చేస్తున్నారు. విశాఖ మన్యంలో 11 మండలాలు, 244 పంచాయితీలు, 3574 గ్రామాలు, 618500 మంది గిరిపుత్రులతో ఉంది. ఏజెన్సీలో ప్రధానంగా ఆదివాసి సమూహాలు జీవనం సాగిస్తున్నాయి. ఈ ప్రాంత ఆదివాసులు పోడు వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్నారు. ఏజెన్సీ గ్రామాలు, పచ్చని అడవులు జలజల పారే సెలయేర్ల మధ్యలో ఉంటాయి. కాని ఆదివాసులకు కంటితుడుపు చర్యలతో సరిపెడుతున్నారు. ఈ ఏజెన్సీ ప్రాంతంలో 2800 చెక్ డ్యాంలు ఉన్నాయి. కానీ ఏ ఒక్కటి ప్రజల అవసరాలను తీర్చలేదు అంటే ఆశ్చర్యపడాల్సిన అవసరమే లేదు. తాగు నీరు అందుబాటులో లేక 1500 గ్రామాలు కలుషిత జలాలతో జీవనం సాగిస్తున్నాయి. ఈ కలుషిత నీరు తాగి, ప్రతి సంవత్సరం పదుల సంఖ్యలో ఆదివాసులు మరణిస్తున్నారు. అరవై ఆరు సంవత్సరాల నుండి పార్లమెంటరీ వ్యవస్థ అమలులో ఉన్నప్పటికీ, 244 పంచాయితీలలో 95 పంచాయితీలు కిరోసిన్ దీపం కూడా చూడలేదు అంటే ఆశ్చర్యపడాల్సిందే. ఒక పక్క మనదేశం 2011-12 గణాంకాల ప్రకారం అభివృద్ధి సూచికలో ముందంజలో ఉంది అంటూ దేశ ప్రధాని మన్మోహన్‌సింగ్ పదేపదే సన్నాయి నొక్కులు నొక్కారు. మరో పక్కన మన పాలకవర్గాలు ప్రజానీకానికి నీతులు చెప్పుతున్నాయి. కానీ ఆచరణలో మాత్రం అందుకు పూర్తి విరుద్ధంగా ప్రవర్తిస్తున్నారు. ప్రజలందరూ సమానమనీ భారత రాజ్యాంగంలోని 14వ అధికరణంలో పొందుపరిచారు. కానీ మన పాలకులు, ఆదివాసులను గారడీ మాటలతోనే సరిపెడుతున్నారు. దేశంలో ధనవంతులు మరింత ధనవంతులుగా పేదలు మరింత పేదలుగా మారారే తప్ప, పేదలు ధనవంతులుగా మారింది లేదని చెప్పుకోవాలి. విశాఖ ఏజెన్సీ పదకొండు మండలాల పరిధిలో ఆదివాసులు జీవనం సాగిస్తుండగా ఈ ప్రాంతంలో బాక్సైట్, ఉక్కు, రాగి, ఇనుము, లెటరైట్, రంగురాళ్ళు, చైనాక్లే వంటి రకరకాల ఖనిజ సంపద పుష్కలంగా ఉంది.

చింతపల్లి గ్రూపులో 4.707 మిలియన్ టన్నుల బాక్సైట్ (31262 హెక్టార్ల విస్తీర్ణం భూమి) గుర్తేడు గ్రూపులో 5.649 మిలియన్ టన్నుల బాక్సైట్ (3561.2 హెక్టార్ల విస్తీర్ణం భూమి) అరకు గ్రూపులో 51.6 మిలియన్ టన్నుల బాక్సైట్‌లను (255 హెక్టర్ల విస్తీర్ణం భూమి) వెలిక్కి తీయడానికి పాలకులు పూనుకున్నారు. ఈ లెక్కన అరకు నుండి తూర్పుగోదావరి గుర్తేడు వరకు 384 కిలోమీటర్ల పొడవున 24 కొండలు 4,200 హెక్టార్ల పరిధిలో 1000 మిలియన్ టన్నుల బాక్సైట్ నిక్షేపాలను వెలిక్కి తీస్తే నాలుగు మండలాల పరిధిలో 247 గ్రామాలు, 9,312 కుటుంబాలు ప్రత్యక్షంగా నిర్వాసిత సమస్యని ఎదుర్కోనున్నాయి. దీని ద్వారా వచ్చే కలుషితమైన నీరు, దుమ్ము, ధూళి, సోకి ఆదివాసి బతుకులు గాలిలో దీపంలా మారుతాయి.

ఇవే కాకుండా నిర్వాసితుల సంఖ్య పెరగనుందని వివిధ రచనల

గిరిజన ప్రాంతమైన రూర్కెలాలో స్థాపించారు. దీనివల్ల ఆ ప్రాంతం, అక్కడి ప్రజలు ప్రయోజనం పొందుతారని ప్రభుత్వం భావించింది. అలా జరగలేదు. ఎందుకంటే ఉక్కు ఫ్యాక్టరీకి స్థానిక వనరులకు ఏమాత్రం సంబంధం లేదు. గిరిజన ప్రాంతాల్లో స్థాపించే పరిశ్రమలు చిన్నవి అయినా స్థానిక వనరులను ఉపయోగించుకోవాలి. ఉపాధి అవకాశాలు పెంచాలి. అటవీ వనరులకు సంబంధించిన పరిశ్రమలను (ఉదాహరణకు పేపరు పరిశ్రమ స్థాపిస్తే గిరిజనులు ఎక్కువగా లబ్ధిపొందుతారు) ఎక్కువగా స్థాపించారు.

1996 చట్టం గిరిజనులకు ఉపయోగపడేదిగా ఉంది. ఈ చట్టం గ్రామ పంచాయితీలకు, గ్రామసభకు ప్రాముఖ్యత నిచ్చింది. గ్రామసభ అభివృద్ధి కార్యక్రమాలను ఆమోదిస్తుంది. దారిద్ర్య నిర్మూలన కార్యక్రమాల లబ్ధిదారులను గుర్తిస్తుంది. నిధులు దుర్వినియోగం కాకుండా చూస్తుంది. అందువలన గ్రామసభ గిరిజనులకు ఎంతైనా సహాయపడవచ్చు.

గిరిజనాభివృద్ధికి ప్రభుత్వం నిధులు పెంచుకుంటూ వస్తుంది. గిరిజన ఉప ప్రణాళికకు కేంద్ర ప్రత్యేక సహాయం ఉంది. ఇది కేంద్రం రాష్ట్రాలకు ఇచ్చే 100 శాతం గ్రాంట్. దీనిని మౌలిక సౌకర్యాల కల్పనకు, ఆదాయాన్నిచ్చే పథకాలకు వాడవలసి ఉంది. గిరిజన లబ్ధిదారులకు తక్కువ వడ్డీరేటుకి రుణాలు లభిస్తాయి. ఉప ప్రణాళికకు కేటాయించిన నిధులు ఇతర అవసరాలకు వాడకూడదు. కేంద్ర బడ్జెట్ 2013-14 గిరిజన ఉపప్రణాళికకు రు. 24,598 కోట్లు కేటాయించింది. భూసేకరణ బిల్లు 2013 కూడా గిరిజనుల పరిస్థితిని మెరుగుపరచడానికి తోడ్పడగలదు. ఇటీవల ప్రభుత్వం గిరిజనులు సేకరించే వస్తువులలో పన్నెండింటికి మద్దతు ధర పెంచారు. గిరిజనుల ఆదాయ స్థాయి పెంచడం ఈ చర్య ముఖ్య ఉద్దేశం. అయితే ఉత్పత్తి వ్యయం ఆధారంగా వీటికి కనీస మద్దతు ధర నిర్ణయించడంలో అనేక ఇబ్బందులున్నాయి.

ఉపాధి కల్పనతో పాటు గిరిజనులకు తాము కష్టపడి సేకరించే అటవీ వస్తువులకు తగు ధర లభించేటట్లు చూడాలి. సహకార మార్కెటింగ్ వ్యవస్థ ద్వారా మాత్రమే ఇది సాధ్యపడుతుంది.

గిరిజన అభివృద్ధి కార్యక్రమాలను గిరిజన ప్రాంతాల పరిస్థితులను, గిరిజన సంప్రదాయాలను దృష్టిలో ఉంచుకొని రూపొందించాలి. నిధుల దుర్వినియోగాన్ని అరికట్టాలి.

(రచయిత ఆర్థిక శాస్త్రవేత్త) వీ

ద్వారా ఆందోళనలు తెలియ చేస్తున్నారు. అయినా మన పాలకులకు ఇవేవి చెవికి ఎక్కడం లేదు. మరోపక్కన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక ద్రవ్య సంక్షోభాలు రోజురోజుకు ముదరడంతో దేశ ప్రజలపై పన్నుభారం మోపుతున్నారు. ఇవి సరిపడక దేశంలో ఉన్న విలువైన అడవులను సామ్రాజ్యవాదులకు, కార్పొరేట్ సంస్థలకు అప్పనంగా కట్టబెడుతూ విధ్వంసాన్ని సృష్టిస్తూ దీన్నే అభివృద్ధిగా దేశ ప్రజలను నమ్మపలికిస్తున్నారు.

నిజంగా వీరు చేస్తున్న విధ్వంసాన్ని పక్కన పెడితే, దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత రాజకీయ నాయకులు విదేశాలల్లో కూడబెట్టిన డబ్బుతో దేశ ప్రజలు ఒక సంవత్సర కాలం పన్నుభారం చెల్లించకుండానే కూర్చొని కడుపునిండా తినవచ్చు. ఇలా ఆస్తులను పెంచుకుంటూనే మరో పక్కన మనదేశానికి మూలవాసులైన ఆదివాసులు నివసిస్తున్న అడవులను ధ్వంసం చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకున్నాయి. ఇందులో భాగంగానే, విశాఖ మన్యంపై 1998ల నుండి బాక్సైట్ తవ్వకాలు జరపుతున్నాయి. ఆదివాసులు తమ జీవన్మరణ సమస్యను ఎదుర్కొంటూ 1998 నుండి ఆందోళనలు, రాస్తారోకోలు, ధర్నాలు నిరసనల రూపంలో తెలియ చేస్తూ వస్తున్నారు. అయినా ప్రభుత్వాలు మిన్నకుండి పోతున్నాయి.

2004లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు బాక్సైట్ తవ్వకాలను రద్దు చేస్తాన్నంటూ హామీనిచ్చి, అధికారాన్ని దక్కించుకున్నాక ఆదివాసులకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కింది. 2005 జూన్‌లో అన్‌రాక్ కంపెనీతోనూ, 2007 జూలైలో జిందాల్ కంపెనీలతోనూ బాక్సైట్ తవ్వకాలకు అనుమతులు చేసుకుంది. అంటే బూర్జువా పార్టీ నాయకుల వైఖరి ఓడ దాటే వరకు ఓడ మల్లయ్య, ఓడ దాటితే బోడ మల్లయ్య అన్న చందంగా ఉంది. ప్రభుత్వాల తీరును అర్థం చేసుకున్న ఆదివాసులు మరోసారి కదం తొక్కారు. ఫాసిస్టు ప్రభుత్వమైన కాంగ్రెస్ పార్టీ ప్రజా పోరాటాలను లాఠీ తూటాలతో అణిచివేయ ప్రయత్నం చేసింది. అయినా ఆదివాసులు వెనక్కి తగ్గలేదు. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం కంటితుడుపు చర్యలుగా 1/70, పెసా, ఐదవ షెడ్యూల్డ్ అమలు కోసం చర్యలు తీసుకుంటున్నట్లుగా ఆదివాసులను మరోమారు మోసం చేసింది. చట్టాలను రాతలకే పరిమితం చేసింది. ఆదివాసుల చట్టాల అమలు కోసం మాత్రం ప్రయత్నాలు జరిగింది శూన్యం అని చెప్పాలి. చట్టాలను అమలు చేయాలని అడిగిన ఆదివాసులను, బూటకపు ఎన్‌కౌంటర్ల ద్వారా 25 మందికి పైగానే కాల్చి చంపింది. వందల మందిని జైల్లో పెట్టింది. 14 మంది ఆదివాసి మహిళలపై సామూహిక అత్యాచారాలకు ఒడిగట్టింది.

రెండో దఫా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆదివాసి పోరాటాలపై (ప్రజా ఉద్యమాలపై) 2009 సెప్టెంబర్‌లో ఆపరేషన్ గ్రీన్‌హంట్ దాడికి పూనుకుంది. ఈ దాడి తదుపరి దేశ వ్యాప్తంగా సాధారణ ఆదివాసి పీడిత ప్రజల నుండి (విప్లవోద్యమ కార్యకర్తల వరకు) 500 మందిని కాంగ్రెస్ ప్రభుత్వం పొట్టన పెట్టుకుంది. ఈ ఆపరేషన్ గ్రీన్‌హంట్ దాడిని ఎదుర్కోవడంలో ఆదివాసుల విలువైన ఆస్తులను, ప్రాణాలను కోల్పోయారు. ఈ రక్తదాహం సరిపడక, మరో దఫా ఆపరేషన్ గ్రీన్‌హంట్ –2 దశను అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకు హుకుం జారీ చేసింది. ఈ దాడిని అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం నుండి మరింత సహాయం తీసుకొని ఆదివాసి ప్రాంతాలను కార్పెట్ సెక్యూరిటీ ప్రాంతాలుగా మార్చేసి, మూడు కిలో మీటర్ల దూరంలో ఒక క్యాంపు దింపి, అడవులను కూబింగ్ చేస్తూ, ఎదురుపడ్డ ఆదివాసులను పట్టుకొని హింసించడం, హత్య చేయడం, మహిళలపై అత్యచారాలు చేయడం ప్రారంభించింది. ఇందులో భాగంగానే విశాఖ ఏజెన్సీ 11 మండలాల పరిధిలో తొమ్మిది హెలిప్యాడ్ల నిర్మాణం, 63 జెట్ పోస్టుల నిర్మాణం (తక్షణం 8 అవుట్‌పోస్టులు పూర్తి చేయాలని) కోసం వేల కోట్లు నీళ్లలా ఖర్చు చేస్తున్నారు. ఇప్పటికే నాలుగు హెలిప్యాడ్ల నిర్మాణం (8 అవుట్ పోస్టులలో) పెద్ద వలసది పూర్తి చేసుకొని మిగతా వాటి కోసం సన్నహాలు మొదలుపెట్టింది. ఈ అవుట్ పోస్టుల నిర్మాణాల్ని మన్యం ఆదివాసులు వ్యతిరేకిస్తున్నప్పటికీ ఆదివాసుల ఆందోళనలను లెక్క చేయకుండానే వారి పని వారు చేసుకుంటున్నారు. అందులో భాగంగానే గత సంవత్సరంలో జరిగిన స్థానిక ఎన్నికల్ని ఏజెన్సీ ఆదివాసులు బహిష్కరించగా కాంగ్రెస్ పార్టీ కొంతమంది వ్యక్తులను (ఆదివాసుల నుండి బహిష్కరణకు గురైన వ్యక్తులను) ఎంపిక చేసి ఏకగ్రీవం జరిగినట్లు ప్రకటించింది. ఈ ప్రాంతంలో (పంచాయితీలో) సర్పంచ్ ఉన్నాడు అనే విషయం స్థానిక ఆదివాసులకే తెలియకుండా ఉంది. అంటే మనదేశంలో ప్రజలకు సంబంధం లేకుండానే ఎంత దగాకోరు రాజకీయాలు నడుస్తున్నాయో మనం అర్థం చేసుకోవాలి. ఆదివాసులకు అభివృద్ధి అంటే రోడ్లు, టెలికమ్యూనికేషన్ వ్యవస్థలే అంటూ రాజ్యం ఆదివాసులను నమ్మ పలికిస్తుంది. నిజంగా వారు చెప్పుతున్నట్లయితే చింతపల్లి మండల సెంటర్‌లోనే (అవి సౌకర్యాలకు అందుబాటులో ఉంది కూడా) 72 దళిత కుటుంబాలు సరిపడ తిండిలేక గూడు, గుడ్డ, మందు మాకు (వైద్యం) విద్యకు దారిద్ర్యరేఖన ఎందుకు బతుకుతున్నారు? కొంతమంది దళిత యువత చదువుకొని, ఉద్యోగాలు లేక పెద్దపెద్ద పట్టణాలలో టీ గ్లాసులు (హోటల్స్‌లో) క్లీన్ చేస్తూ ఎందుకు బతకవలసి వస్తుంది?

నిజంగా పాలకులు చెప్పుతున్నట్లుగానే రోడ్ల ద్వారా, టెలికమ్యూనికేషన్‌ల ద్వారా అభివృద్ధి ఉందా? ఇది ఎంత మాత్రం నిజం కాదు. ప్రజలకు కావల్సింది రోడ్లు, టెలికమ్యూనికేషన్ కాదు. మనిషి బతకడానికి కావల్సింది దున్నడానికి భూమి, నీరు, కూడు, గుడ్డ, గూడు, మందు (వైద్యం), విద్యా స్వేచ్ఛా, ప్రజాస్వామ్యం కావాలి. ఈ విషయాల్ని మాత్రం ప్రజలకు చెప్పడానికి పాలకులు నిరాకరిస్తున్నారు. ఆదివాసి పీడిత ప్రజలు మాకు బతకడానికి జల్ – జంగల్ – జమీన్‌లతో పాటు స్వేచ్ఛా, ప్రజాస్వామ్యం కావాలంటున్నారు. పాలకులు, వీరికి బాస్ అయినా అమెరికా సామ్రాజ్యవాదులు 1980లో తీసుకొచ్చిన బహుముఖ దాడిని అమలు చేస్తూ, ప్రజా పోరాటాల్ని అర్ధ సైనిక బలగాలను (సిఆర్‌పిఎఫ్, బిఎస్‌ఎఫ్, సి– 60, కోయకమాండో, గ్రేహౌండ్స్) దింపి రక్తపు టేరులతోనే సమాధానం చెప్పుతున్నారు. దేశం గణతంత్ర రాజ్యం అంటూ అభివృద్ధి సూచికలో ముందంజలో ఉంది అంటూ పాలకులు రాజ్యాంగం కోసం, చట్టాల కోసం ఈ దేశానికి మూలవాసులైన ఆదివాసి పీడిత ప్రజలను నమ్మబలికిస్తున్నారు. భారత గణతంత్ర రాజ్యాంగంలో 66 సంవత్సరాల కాలంలో ఆదివాసి పీడిత ప్రజలకు మిగిలింది కన్నీరే తప్ప ఏమీ లేదు. ఆదివాసి పీడిత ప్రజలంతా నూతన ప్రజాస్వామ్యాన్ని నిర్మించపూనుకోండి.

(రచయిత ఆదివాసి మహిళా సంఘం కార్యకర్త) వీ

మైనింగ్ మాఫియాపై చింతలూరు దళితుల పోరాటం

***అభివృద్ధి పేరిట పాలకులూ, పెట్టుబడిదారులూ చేస్తున్న అక్రమ ఖనిజ తవ్వకాల వల్ల ఛిద్రమవుతున్న తమ జీవితాలను కాపాడుకునేందుకు చింతలూరు దళితులు చేస్తున్న పోరాటాన్ని వివరిస్తున్నారు* హేమా వెంకట్రావ్**

పచ్చని ప్రకృతి ఒడిలో జన సమూహాల మధ్యే ఒక మైనింగ్ బ్లాస్ట్ పేలవచ్చు. మన కాళ్ల కింద నేల పాతాళంలోకి వెళ్లవచ్చు. సహజ వనరుల సముద్రతీరాన్నే మింగేయొచ్చు. సామ్రాజ్యవాద దేశాల బహుళజాతి కంపెనీల కుట్రలు అనేకం. ప్రజల నెత్తుటితో, చెమటతో, ఈ నేల తడుస్తోంది. జీవనం కోసం ప్రజలు అల్లాడుతూనే ఉన్నారు. అభివృద్ధి భ్రాంతి కల్పించి దళారీ పాలకవర్గాలు మరింతగా దోపిడి చేస్తున్నారు. వర్గచైతన్యం ఉన్నచోట ప్రజలు ప్రతిఘటిస్తున్నారు. వారికి మద్దతు ప్రకటించడమే కాదు వారితో మమేకం కావాల్సిన అవసరాన్ని గుర్తిస్తూ ఈ రిపోర్టు.

తూర్పు గోదావరి జిల్లా పత్తిపాడు చేబ్రోలు దగ్గర గిరిజన ప్రాంతం నుంచి ఓ ఫోన్‌కాల్ వచ్చింది. చింతలూరు గ్రామంలో అక్రమ మైనింగ్ తవ్వకాలు జరుగుతున్నాయని, దళితుల భూమి కబ్జా అవుతుందని, సెజ్ ప్రాంతంలో లాగానే ఇక్కడ కూడా కంపెనీలు తమ సహజ వనరులను కొల్లగొడుతున్నారని దాని సారాంశం. నిజానికి అది ఒక సందేశంలాగా అనిపించలేదు. ఒక ఆదేశమే అది. బహుశా కాకినాడ సెజ్ పోరాటాలతో మాకు ఉన్న అనుబంధమే కారణం అనుకుంటాను.

జనవరి 29-31 తేదీల్లో హైదరాబాద్, కాకినాడ, కోనసీమ నుంచి కొంతమంది లాయర్లు, సామాజిక కార్యకర్తలు కలిసి చేబ్రోలు చేరుకున్నాం. దారి పొడుగునా గోదావరి జిల్లాల్లో సెజ్, కోస్టల్ కారిడార్, థర్మల్ విద్యుత్ ప్రాజెక్టులు, పోర్టులు, హోప్ ఐలాండ్, కొల్లేరు ఆక్రమణ లకు వ్యతిరేకంగా సాగుతున్న పోరాటాలను చర్చించాం. అన్ని కులాల ధనిక, మధ్యతరగతి, పేదరైతులు కలిసి పోరాటాల్ని కొనసాగిస్తున్నారు. చింతలూరు మైనింగ్‌పై, ప్రత్యేకంగా దళితులు జరుపుతున్న పోరాటం గురించి వివరంగా తెలుసుకోవాలనే అక్కడికి వెళ్లాం. ఎందుకంటే అధికార అండదండలతో కొనసాగే అక్రమ మైనింగ్ యాజమాన్యంతో ఒంటరిగా దళితులు తలపడడం అంటే సాహసమే. కొంతమంది స్థానిక దళిత నాయకులు కలిశారు. ఒక సెక్షన్ ప్రజలను సంఘటితపర్చడానికి ప్రయత్నిస్తున్న ఒక నాయకుడు మాత్రం కలువలేదు. అక్కడున్న సిపిఐ(ఎంఎల్) కార్యకర్తలు కొన్ని వివరాలు ఇచ్చారు. మైనింగ్ కొండ మీదకు అన్నివర్గాల కార్యకర్తలు లేకుండా వెళ్లలేము కాబట్టి కార్యక్రమాన్ని మరునాటికి వాయిదా వేసుకున్నాం.

దారి మధ్యలో కొంతమంది పాత్రికేయ మిత్రులు కలిశారు. వాళ్లు చెప్పిన విషయాలు, నాయకులు చెప్పిన వాటికి భిన్నంగానే ఉన్నాయి. మొత్తంగా వ్యవహారమంతా కొంత గందరగోళంగానే అనిపించింది. అయినా సరే ఎవరు సహకరించకపోయినా కనీసం ప్రజలను కలిసి మాట్లాడి వచ్చేయాలనే నిర్ణయానికి వచ్చాం. నాయకులు కొండ చరియ ప్రాంతానికి రావడానికి సిద్ధపడ్డారు. పత్తిపాడు మండలం చేబ్రోలు నుంచి సుమారు నలభై నిమిషాలు గిరిజన ప్రాంతం గుండా ప్రయాణిస్తే చింతలూరు వచ్చింది.

ఆ పచ్చటి ప్రాంతం గుండా వెళుతుంటే ప్రకృతిని ప్రేమించి సేదతీరే మనుషుల గుడారాల మధ్య 'అడవి తల్లికి దండాలు' అనే గద్దర్ పాట జ్ఞప్తికి రాకుండా ఉండదు. అందరిని పలకరిస్తూ ఊరు మొదట్లో నున్న గుడి చావిట్లో కూర్చున్నాం. ప్రతి ఒక్కరి కళ్లలో అనుమానపు చూపుల వలన చాలా ఇబ్బంది పడ్డాం. మాతో ఉన్న నాయకులు మమ్మల్ని పరిచయం చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. 'ఆ' 'వూ' అంటున్నారు తప్ప ఎలాంటి సమాధానం వారి నుంచి లేదు. అప్పుడే ఒక కుర్రాడు వచ్చాడు 'అసలు మీరు ఎవరూ, ఎందుకు వచ్చారు, ఏమిటి అవసరం' అని నిలదీశాడు.

అడివంటుకుంటే రాత్రిపూట కనపడే ఎర్రని వెలుగుజీర అతని కళ్లలో కనబడింది. అంతేకాదు దళారీలు అయితే దగ్ధమై పోతారు అన్న భావం కనిపించింది. మా గురించి వివరాలు చెప్పాం. నమ్మగలిగితేనే మాట్లాడమని, ఉద్యమానికి మద్దతు తెలియచేయడానికే వచ్చామని చెప్పాం. అతని ఎర్రజీరల్లో దగాపడ్డ ముందు జాగ్రత్తలు ఉన్నాయి. నిజనిర్ధారణ, మద్దతు సహాయం పేరిట ఎన్నో గ్రూపులు వస్తాయి. అవే గ్రూపులు (చాలా వరకు అతడి అభిప్రాయం ప్రకారం) మైనింగ్ కంపెనీల నుండి డబ్బులు (దొబ్బేసి) తీసుకొని వెళ్లిపోతుంటారు. మా సంభాషణ మధ్యలోనే అక్కడికి వచ్చిన ఒక టీచరు నన్ను గుర్తుపట్టారు. మీరు కాకినాడ, సెజ్, కోస్టల్ కారిడార్ పోరాటాలలో ఉన్నారు కదా అని, తెలుసని చెప్పాడు. మా పాత్రని ప్రజలకు తెలియచేశాడు. ఇక మేము దోపిడీదారుల పక్షం కాదని తెలిసిన తరువాత ప్రజలు ఎంతో ఉద్వేగంతో మాతో మాట్లాడారు. ఆ కళ్లలో రౌద్రం మాయమై మా మనుషులన్న ఆప్యాయత కనిపించింది. పచ్చటి అడవే కాదు, భీకర రూపంలో ఉన్న పోరాట పటిమ వాళ్ల కళ్లల్లో చూశాం. ఇక వాళ్లే మా మార్గదర్శకులుగా మమ్మల్ని కొండకు నడిపించారు. కంపెనీ వాళ్లతో ఎలా మాట్లాడాలో, కాదంటే ఎలా చొచ్చుకుపోవాలో ఆరితేరిన యోధుల్లా బోధించారు.

మైనింగ్ కొండ చుట్టూ దుర్భేధ్యమైన గోడలు లేవు. ప్రకృతి విలయానికి ముందు ఉండే ప్రశాంతత తాండవిస్తుంది. ఏ హడావుడి లేదు, వరుసగా బారులు తీరిన లారీలు, పదుల సంఖ్యలో ఉన్న కార్మికులు ఆ ఎర్రటి దిబ్బల ముందు మమ్మల్ని ఆకర్షించలేదు. మా మనసులనే తవ్వినట్లు ఒక భావన మాలో కదలాడింది. అటుపక్క పచ్చటి ప్రాంతం, ఇటుపక్క ఎర్రటి ఎడారిలా మారిన ప్రాంతం. ప్రజలు చెప్పినట్లే మమ్మల్ని

కంపెనీవాళ్లు వాళ్ల సామ్రాజ్యంలోనికి రానివ్వలేదు. వాళ్లు గ్రామస్తులను గుర్తుపట్టారు. మేనేజరు సీటులో లేదు. కూలీలు, సూపర్‌వైజర్లు ఆ ఊరి వాళ్లే. వారు కంపెనీ ఉద్యోగులుగా మమ్మల్ని ఎదుర్కొంటున్నారు తప్ప నిజానికి మమ్మల్ని ఆపాలన్న సీరియస్‌నెస్ వాళ్లలో లేదు. ఎందుకంటే ఉపాధి కోసం కూలీలుగా చేరారే తప్ప గ్రామస్తులుగా కంపెనీకి వ్యతిరేకులే. విషయం తెలిసి మేనేజరు వచ్చాక అతడు ససేమిరా కాదంటే గ్రామస్తులు తిరగబడ్డారు. మేము మానవహక్కుల సంఘాల నుండి వచ్చామని లేదంటే హైకోర్టు నుంచి పర్మిషన్ తీసుకొని వస్తామని హెచ్చరించాం. గ్రామస్తుల రౌద్ర రూపం, మా హెచ్చరికలతో యాజమాన్యం కొండ మీదకు కాదు కాని, దిబ్బల మీదకి వెళ్లడానికి సరేనన్నది.

వివరాల్లోకి వెళితే తూర్పుగోదావరి జిల్లా ప్రత్తిపాడు మండలంలోని చింతలూరు, అటు మెట్ట ప్రాంతంగా లేదా షెడ్యూల్డ్ ప్రాంతంగా ప్రకటించలేదు. అక్కడ దళితులు అధికశాతం. సంవత్సరంలో ఆరు నెలల కాలం ఇతర జిల్లాలకు వలసపోతారు. వారి మాటల్లోనే చెప్పాలంటే వలసపక్షులు. వలస జీవితంలో పశువుల పాకలలో, చెట్టు కింద, రోడ్డు పక్కల ఉంటూ కూలీనాలీ పనిచేసుకుంటూ సరైన తిండీ, నీరూ లేక, కొద్దిపాటి సంపాదించిన డబ్బుతో తిరిగి ఊరు చేరుతారు. సంపాదించిన కాస్త డబ్బు అప్పటివరకు చేసిన అప్పులకు, అనారోగ్యానికి సరిపోతుంది. మళ్లీ అప్పులు, అప్పులు తీర్చడానికి మళ్లీ వలస ఇలా ఎప్పుడూ ఒక విష వలయంలో చిక్కుకొనే ఉంటారు. ఈ వలసల జీవితంలో కనీస ప్రభుత్వ పథకాలైన తల్లీ బిడ్డల సంరక్షణ, గర్భిణీ స్త్రీలకు మందులు, పల్స్ పోలియో, రేషన్, విద్యా మౌలిక అవసరాలు, సదుపాయాలు పొందలేకపోతారు. వారి పిల్లలు కూడా బాల కార్మికుల చట్టంలోకి లాగబడతారు.

గత కొన్ని దశాబ్దాలుగా చింతలూరు దళితులకు పెద్ద అండ రెవెన్యూ పోరంబోకు కొండ. అక్కడి నుంచి వంట చెరకు, ఇంటికి కావలసిన కొంత కలప, పశువుల మేత సమకూర్చుకుంటారు. పశుపక్ష్యాదులకు, వన్యప్రాణులకు ఆ కొండే ఓ పెద్ద దిక్కు. వర్షాధారానికి ఈ కొండే. ఈ కొండ ఐదువందల ఎకరాలనీ, ఏడువందల ముప్పై ఎకరాలని, కాదు కొండ నానుకొని ఉన్న అటవీ భూమితో సహా రెండు వేల మూడు వందల పైచిలుకు ఎకరాల భూమి అని రిపోర్టులు ఉన్నాయి. 1996-97లో ప్రభుత్వం ఈ భూమిని వాటర్‌షెడ్ - భూమి అభివృద్ధి పథకం కింద దళిత నిరుపేద బడుగు బలహీన వర్గాలకు స్వయంగా సదరు కొండపైన (మే 4, 1997) బహిరంగసభ పెట్టి 217 కుటుంబాలకు 238 ఎకరాలు ఇచ్చారు. భూమితో పాటు భూమి బాగు చేసుకోవడానికి పనిముట్లు, మామిడి, జీడిమామిడి, టేకు, యూకలిప్టస్, జామ మొదలగు చెట్లు సోషల్ ఫారెస్ట్ ద్వారా ఇప్పించి, జీవనోపాధి కల్పించారు. ఈ మొత్తం భూమిని పొందడానికి దళితులే నాయకత్వం వహించారు.

ఒక దశాబ్దకాలం కొండలని బాగు చేసుకుంటూ పోడు వ్యవసాయం చేసుకుంటున్న దళితుల భూమిపై పెట్టుబడి వర్గాల కన్నుపడింది. కుట్రలు మొదలయ్యాయి. విఫలమైనా మళ్లీమళ్లీ ప్రయత్నించారు. అప్పుడు మైన్స్ డి.ఎం.జి డి. రాజగోపాల్, ఇండస్ట్రీస్ కామర్స్ సెక్రటరీ వై. శ్రీలక్ష్మి మైనింగ్ మాఫియాకు అనుమతిలిచ్చారు. ఈ ఆఫీసర్ల అక్రమాల గురించి తెలియని తెలుగు పౌరుడు లేడు. మైనింగ్ లీజు కోసం గ్రామ పంచాయితీ తీర్మానం లేదు. నియమ నిబంధనల ప్రాతిపదిక లేదు. చట్టాన్ని మభ్యపెట్టి అధికార యంత్రాంగాన్ని డబ్బుతో వశపరుచుకొని 2006లో మూడు కంపెనీలకు 200 ఎకరాల విస్తీర్ణంలో ఆరు నెలల్లో అనుమతులిచ్చారు. నిరుపేదలు పెంచుకున్న జీడిమామిడి తోటలను పెకిలించి దౌర్జన్యంగా అంగబలంతో, ధనబలంతో సహజ వనరులు దోచుకోవడం ప్రారంభించారు.

ఈ అన్యాయం, అవినీతిపై దళితులు 2007 నుండి రెవెన్యూ, ఫారెస్ట్, మైన్స్ అధికారులతోనూ, లోకాయుక్త, హెచ్.ఆర్.సి హైకోర్టులకు వందలాది రిపోర్టులు తయారుచేసి న్యాయం చేయమని విన్నవించుకున్నారు. అక్రమ తవ్వకాలపై 2 జూన్ 2013న కేంద్ర గనుల పరిరక్షణ కమిటీ సభ్యులు ఎంపిలు వి.హనుమంతరావు టి. రత్నాబాయి, మల్లు భట్టివిక్రమార్క, జివి హర్షకుమార్ బృందం పర్యటించి దళిత భూములు, ఖనిజ సంపదపై జరుగుతున్న దోపిడీ గురించి ఆరా తీశారు. పర్యావరణంపై, వాటి అనుమతులపై ప్రశ్నించగా మైనింగ్ కంపెనీల యాజమాన్యం మహేశ్వరి మినరల్స్ సత్తి లక్ష్మణరెడ్డి, టి. గంగాధరరెడ్డి నోరు వెళ్లబెట్టారు. అనుమతి పత్రాలు చూపేవరకు మైనింగ్ కొనసాగకూడదని అధికారులు మౌఖికంగా చెప్పారే తప్ప రాత పూర్వకంగా ఏమీలేదు. అంటిముట్ట నట్లుగా వారు పాలకవర్గాల ప్రతినిధులుగానే వ్యవహరించారేకాని ప్రజానీకానికి, ఈ పర్యటనల వలన ఒరిగింది ఏమీలేదు.

ఉన్న ఉపాధి కోల్పోవడంతో ఎదురు తిరిగిన ప్రతి గ్రామస్తుని మీద కంపెనీ యాజమాన్యం దాడికి దిగింది. ఏ సెజ్, ఏ మైనింగ్ చూసినా ఏమున్నది? అక్రమ కేసులు బెదిరింపులు ప్రాణభయంతో సర్వం కోల్పోయి బతకడం తప్పు! అధికార యంత్రాంగం కక్ష గట్టినట్లు 'మీకిచ్చిన భూములు పోరంబోకు అసైన్డ్ అయినంత మాత్రాన మీ దళితులకు హక్కు అవుతుందా? మా ఇష్టం! మళ్లీ మేం ఎవరికైనా ఇస్తాం. మీకిచ్చిన ఎంజాయ్‌మెంట్ పత్రం సంవత్సరం లేదా రెండు సంవత్సరాలు మాత్రమే చెల్లుతుంద'ని తహసీల్దార్, ఆర్.డి.ఒ కలెక్టర్ మైన్స్ అధికారులు బెదిరిస్తున్నారు. తుప్ప, మోదు, రాళ్లను ఏరేసి భూమిని అభివృద్ధి చేసి పెంచుకున్న తోటల్లో బాంబు బ్లాస్టింగ్ ప్రొక్లెయిన్స్ ద్వారా సుమారు 50 అడుగుల లోతు గొయ్యిలు చేస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. ప్రజలు చేసుకున్న కష్టానికి, నమ్ముకున్న భూమిని, ప్రాజెక్టులు తీసేసుకున్న వనరులకు నష్ట పరిహారాన్నీ ఉపాధిని మౌలిక సదుపాయలను కల్పించాలన్న నియమ నిబంధనలు ప్రభుత్వానికి తెలియనవి కాదు.

సేవలు (దేశంలో)	ఉన్నవి	అవసరమైనవి	(మనరాష్ట్రంలో) ఉన్నవి	అవసరమైనవి
సబ్ సెంటర్	1,37,311	1,48,303	12,283	12,522
పిఎచ్‌సి	22,842	24,717	1,624	2,004
సిఎచ్‌సి	3,043	7,415	281	501
సిఎచ్‌సిల్లో మన రాష్ట్రంలో స్త్రీ వైద్య నిపుణులు			99	281
సిఎచ్‌సిల్లో మన రాష్ట్రంలో పిల్లల డాక్టర్లు			110	281
సిఎచ్‌సిల్లో మొత్తం స్పెషలిస్టులు			346	1,124

అంతే కాకుండా పెట్టుబడిదారులు తమకిచ్చిన భూమితో పాటు దళితుల హక్కులు కలిగిన భూమిని తవ్విపారేస్తున్నారు. పేపరు మీద భూమి హద్దులు ఒకటి చూపిస్తూ ఆచరణలో హద్దులు దాటి సరిహద్దులు చెరిపివేసి తమకిష్టము వచ్చిన రీతిలో దోపిడి చేస్తున్నారు. దళితుల లెక్కల ప్రకారం 1997-98 లో ప్రభుత్వం ద్వారా ఇచ్చిన భూమిలో సుమారుగా, పుట్టారామక్రిష్ణా, మహేశ్వరీ మినరల్స్ వారు 60 ఎకరాలలో నలభై ఏడు ఎకరాల భూమి, సత్తి లక్ష్మణ్‌రెడ్డి 108.15 ఎకరాలలో 48 ఎకరాల భూమి సుమారుగా 97 ఎకరాల దళితుల భూములలో అక్రమ మైనింగ్ జరుగుతుంది. అసలు మైనింగ్ లీజు మొత్తం అక్రమంగా తీసుకుంటే లీజు పేరిట హద్దులు దాటి దళితుల భూములలోకి చొచ్చుకొని దిబ్బలుగా మార్చడం మరో మోసం.

మైనింగ్ మాఫియాకు బుద్ధి చెప్పడం కోసం, తమ భూములను కాపాడుకోవడం కోసం దళితులు చేబట్టని పోరాట రూపం లేదు. ధర్నాలు, నిరాహార దీక్షలు, ముట్టడులు లెక్కకు మించి చేశారు. దళితులు, మా ఊరిలో మాకిచ్చిన భూమిలో మేమే మైనింగ్ చేసుకుంటామంటూ మైనింగ్‌శాఖ వారికి అనుమతుల కోసం అర్జీ పెట్టుకున్నారు. ఈ ప్రక్రియ పోరాట రూపంలోని ఎత్తుగడగానే చేశారు. ప్రజలు భావించినట్లే అనుమతులు ఇవ్వడానికి అధికార యంత్రాంగం ససేమిరా అంది. రంపచోడవరం ఐటిడిఎ అధికారి ఇచ్చిన రిపోర్టు ప్రకారం సుప్రీంకోర్టు తీర్పు 'సమతా వర్సెసెస్ ఆంధ్రప్రదేశ్'ను అనుసరించి చెట్లు చేమలు తుప్పలతో ఉన్న ప్రాంతాన్ని అడవని ప్రకటించక పోయినా ఆ ప్రాంతాన్ని ఎటువంటి మైనింగ్‌కు ఇవ్వకూడదు కాబట్టి దళితులు పెట్టుకున్న మైనింగ్ లీజ్‌కు అనుమతి నిరాకరించ వచ్చని తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్‌కు సిఫారసు చేశారు. మరి ఇవే నిబంధనలు, తీర్పులు ఇతర ధనిక వర్గానికి ఇచ్చినప్పుడు ఏలిన వారికి ఎందుకు స్ఫురణకు రాలేదో అర్థంకాని అమాయకులు కారు ప్రజలు. తరతరాలుగా మోసపోతున్న దళితులకి కారణాలు తెలుసు కోవడం కష్టం కాదు. అందుకే వారు వ్యూహాత్మకంగానే మైనింగ్ లీజు కోసం ప్రభుత్వానికి అర్జీ పెట్టుకున్నారు. ఈ రిపోర్టుతో ఇక మైనింగ్ వ్యతిరేక పోరాటం మరింత పదునెక్కనుంది. యాజమాన్యం గుండెల్లో గుబులు పుట్టించకమానదు.

మైనింగ్ రవాణా వలన దుమ్ము, దూబరా, ఎర్రబురద, క్రషర్‌లతో పర్యావరణం దెబ్బతినడమే కాకుండా ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపిస్తుంది. అటవీ ప్రాంతంలో ఉన్న జంతువులు, వన్యమృగాలు చని పోతున్నాయి. కోతులు, కొండముచ్చులు, గ్రామాలపై దాడులు చేస్తున్నాయి. ప్రజలకు వంట చెరుకు, ఇళ్ల నిర్మాణానికి వనరులు కరువయ్యాయి. పశువులు కాచుకోవడానికి వనరులు లేకపోవడం వలన వాటిని తెగ నమ్ముకుంటున్నారు. అడవి రోడ్డుని ఆనుకొని ఉన్న వై.ఆర్.సి కాలువ ఎర్ర బురుదతో కూరుకుపోతుంది. ఈ విషయాలపట్ల ఉద్యమించినా ప్రయోజనం లేకుండా పోయిందని ప్రజలు నిజనిర్ధారణ కమిటీకి తెలియజేశారు. చింతలూరు, శాంతి ఆశ్రమం, నర్సీపట్నం మీదుగా, విశాఖపట్నం స్టీలు ప్లాంటు వరకు దుమ్ము, దూబరతో, బురుదలతో నీరు ప్రవహిస్తుంది. ఈ నీరు వన్యమృగాలు, పక్షులు, పశువులు, మనుషులు తాగుతున్నారు. చివరకు స్టీల్ ప్లాంట్‌కి ఈ నీరు చేరుతుంది. ముగ్గురు పెట్టుబడిదారులు తమ లాభం కోసం ప్రత్తిపాడు మండలంలోని నలభై గ్రామాల ప్రజల, వన్యప్రాణుల జీవితాలతో ఆడుకుంటున్నా ఏ చట్టం అడ్డుచెప్పలేక పోయింది. పైగా అక్రమంగా తమ భూములలో తవ్వకాలు జరిగిపోతున్నాయని సత్యశాంతి సంక్షేమ సేవా సమితి ద్వారా హైకోర్టుకు విన్నవించుకున్నా స్థానిక కోర్టులలో తేల్చుకొమ్మని సలహా ఇచ్చి కేసు కొట్టేసింది. మరోవైపు మైనింగ్ కంపెనీ యాజమాన్యం దళితులు తమ మైనింగ్‌కి అడ్డు వస్తున్నారని హైకోర్టులో అప్పీలు చేసుకొంటే, దానికి మాత్రం స్పందించిన హైకోర్టు దళితుల పోరాట సంఘానికి నోటీసులు పంపించారు. ఇది మనదేశంలో జరుగుతున్న రాజ్యాంగబద్ధ న్యాయం!

వాస్తవానికి జిఒఎంఎస్ నెం. 384, 1983 జూన్ 10 ప్రకారం మినరల్ సెస్ ద్వారా 12 శాతం గ్రామ పంచాయితీకి నిధులు అందాలి. ఈ నిధుల కేటాయింపుతో గ్రామ అభివృద్ధి చేయాలి కాని ఏ అభివృద్ధి పనులు చేపట్టలేదు. నిధులు ఏ మేరకు గ్రామ పంచాయితీకి బట్వాడా అవుతున్నాయో ప్రజలకు తెలియదు. అందుకే ప్రజలు, చట్టపరంగా న్యాయపరంగా కమిషన్ వేసి సోషల్ ఆడిట్ ద్వారా ఇప్పటి వరకు వచ్చిన ఖనిజసంపద సెస్ విలువ కట్టించి నిరుపేదల అభివృద్ధికి ఖర్చు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. 1997-98లలో ఇచ్చిన పట్టాలు రద్దుపరిచి ప్రత్యామ్నాయంగా వేరేచోట పట్టా ఇవ్వవచ్చునని ఐటిడిఐ ప్రాజెక్టు ఆఫీసర్ రంపచోడవరం 2004 ఫిబ్రవరిలో కలెక్టర్‌కు రాసిన ప్రత్యుత్తరంలో పేర్కొన్నా ఇంతవరకు ఎలాంటి చర్యలు లేవు. గ్రామ ప్రజలకు తాత్కాలిక వ్యవసాయ రుణాలు మంజూరు చేయమని సిఫారసు చేసినా లాభం లేకపోయింది.

దళితుల ఉపాధి, సంపదను దోచుకుంటున్న ఈ పోరంబోకు భూమి ఈనాం భూమి అని మేకాసా భూమి అని తగువు నడుస్తూనే ఉంది. ప్రజలు ఏమి అడిగినా హైకోర్టు భూతం చూపించి తప్పుదోవ పట్టిస్తుంది. కోర్టులో ఉన్నప్పటికి మైనింగ్ ఎలాంటి అడ్డులేకుండా జరుగుతున్నప్పుడు దళితులకు నష్ట పరిహారానికి, లీజు డబ్బు గ్రామాభివృద్ధికి వినియోగించ డానికి, వాటి లెక్కలు ప్రజలకు తెలియ చెప్పడానికి ఎలాంటి అడ్డంకి ఉండనక్కరలేదు. అయినా పాలక పక్షాలకు హైకోర్టులో ఉన్న పెండింగ్ అంశం ఎప్పుడూ దళితులకు న్యాయం చేయడానికి అడ్డంకిగానే కనిపిస్తుంది. ఈ ప్రక్రియే మొత్తం రాజ్యాంగ స్వభావానికి అద్దం పడుతుంది.

తమకు ఇతర ప్రాజెక్టులలోలాగా ఇతర ప్రాంత వాసులకు ఇచ్చినట్టుగా కనీసం నష్ట పరిహారాన్ని, ఉపాధిని, ప్రత్యామ్నాయ భూమిని ఇవ్వాలని లీజు ద్వారా వచ్చిన నిధులను గ్రామాభివృద్ధికి వినియోగించా లని కోరుతున్నారు. ప్రజలే తమ గ్రామాభివృద్ధికి ఏమి కావాలో ప్రభుత్వానికి విన్నవించుకున్నారు. ఇప్పటికైన అక్రమ మైనింగ్ ఆపివేయాలని తమ 217 కుటుంబాలకు, భూమికి బదులు భూమి బదిలి చేయాలని లేదా ఎకరాకు 3 లక్షలు ఇవ్వాలని, నిర్వాసితులకు ఇళ్లు కట్టించి ఇవ్వాలని ఇప్పటివరకు నష్టపోయిన తమ పంటలకు నష్టపరిహారం కట్టించాలని, మైనింగ్ రవాణా వలన పాడైన తమ రోడ్లను మళ్లీ కొత్తగా వేయించాలని, విద్య, వైద్య సదుపాయాలు కల్పించాలని, వృత్తికారుల కు వృత్తి సంబంధిత పనిముట్లు ఇస్తూ రుణాలు కల్పించాలని, తాగునీరు, స్మశానవాటికలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని ఉద్యమం జరుగుతుంది. ఉద్యమకారులు ప్రజావాజ్యం కింద హైకోర్టును ఆశ్రయించనున్నారు. తమ పర్యావరణ పరిరక్షణకై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌కు రిపోర్టు చేయనున్నారు.

గత 20 ఏళ్లుగా ఈ ప్రాంతాన్ని ఆనుకొని ఉన్న గజ్జనపూడి

కొండపైనా ఇదే లాటిరైట్ మైనింగ్ కోసం తవ్వకాలు జరుగుతున్నాయి. ఇవే కంపెనీలు లీజుకు తీసుకున్నాయి. అక్కడా ఇదే తంతు. ఇప్పటి వరకు ఎలాంటి నష్టపరిహారాలు లేవు. ప్రజల జీవన విధ్వంసంపై ఎలాంటి చర్యలు లేవు. అక్కడే పుష్కరాల ప్రాజెక్టు కింద సుమారు 41 ఎకరాల భూమిని 25 ఏళ్లకి ముందు ప్రజల నుండి తీసుకున్నారు. భూమి కోర్టులో ఉందని నష్టపరిహారం ప్రభుత్వం బాధితులకు చెల్లించలేదు. కనీసం మూడుసెంట్ల భూమిని ఇల్లు కట్టుకోవడానికి ఇవ్వలేని ప్రభుత్వం కోర్టులో భూ వాజ్యాలు నడుస్తున్నా అక్రమ మైనింగ్ త్రవ్వకాలకు ఇచ్చేసింది. అన్ని భూమి రిజిస్ట్రేషన్స్ నిలిపివేసింది.

నిజనిర్ధారణ కమిటీ ఆ ప్రదేశాలలో పర్యటించినప్పుడు అడుగడుగునా ఒక నిషిద్ధ వాతావరణం కనిపించింది. లాటిరైట్ ఖనిజం తవ్వే కొండ మీద నుంచి చూస్తే చుట్టూ పచ్చని ప్రాంతం అంతా భయం గుప్పిట్లో బిగుసుకు పోయిందానిపించింది. దుమ్ము ధూళితో ఎర్రటి మట్టిదిబ్బలు గా మారిన ఆ ప్రాంతాన్ని చూస్తే ప్రకృతిని ప్రేమించే ప్రతి ఒక్కరికి చట్టాన్ని తమ చేతులలోకి తీసుకోవాలన్న ఉద్వేగం కలుగక మానదు. అనంతమైన వృక్ష సంపద పెకిలించే మైనింగ్ యాజమాన్యం చిన్న పాటి నర్సరీని నిర్వహిస్తుంది. తరతరాలుగా ప్రకృతి పెంచి పోషించిన అడవిని మట్టిదిబ్బలుగా మార్చిన యాజమాన్యం మళ్లీ అడవిని ప్రతిసృష్టి చేస్తారట! ఎంతటి హాస్యాస్పదం ! మైనింగ్ వ్యతిరేక ఉద్యమానికి అక్కడ పనిచేస్తున్న వివిధ రాజకీయ పార్టీల ప్రమేయం, మద్దతు గురించి ప్రశ్నించాం. ఏ పార్టీ తమ డిమాండ్‌కి మద్దతు ఇవ్వలేదని విప్లవపార్టీ అని చెప్పుకుంటున్న ఒక పార్టీ నాయకత్వం మైనింగ్ కంపెనీల యాజమాన్యానికి దాసోహమైందని, అమ్ముడు పోయిందని తెలియ చేశారు. ఎంపిటిసి. అభ్యర్థిగా దళిత నాయకురాలు బహుజన సమాజ పార్టీ తరపున పోటీ చేసింది, ఫలితాలు ఎలా ఉన్నా తమ శక్తి తెలియ చెప్పాలి అన్న ఉద్దేశంతోనే ఎంపిటిసి ఎన్నికలలో నిలబడ్డాం అన్నారు. రాబోయే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో నిలబడే అభ్యర్థులు తమ మైనింగ్ వ్యతిరేక పోరాటానికి మద్దతు ఇవ్వాలని అలాంటి వారికే ఓటు వేస్తామని లేని పక్షంలో తమ ఓటును కూడా వినియోగించుకోమని చాలా స్పష్టంగాను తెలియజేశారు.

తమను నిర్వాసితులను చేసి పునరావాసం, బతుకు తెరువు చూపించలేని ఏ ప్రక్రియనైనా ప్రశ్నించే హక్కు ప్రతి పౌరునికి ఉంది. వనరులు కొల్లగొట్టబడడంతో ఏమి జరుగుతుందో ప్రజలకు తెలియక పోయినా కనీసం ఆ గనుల తవ్వకాలకు అనుమతినిచ్చిన రాజ్యానికి కూడా తెలియకపోవడం క్షమించరాని నేరం. ఈ రిపోర్టు రాస్తున్నప్పుడు అమరుడు ఆర్.ఎస్. రావు 'అరుణతార' (మార్చ్, మే – 2009) లో ప్రత్యేక మండలాలపై సమీక్ష విరసం ప్రచురణ స్ఫురణకొచ్చింది. ఆయన మాటలల్లోనే 'సామ్రాజ్యవాద పెట్టుబడి ఇక్కడ పెట్టుబడిదారులతో కలిసి చౌకగా దొరికే భూవనరులను ప్రభుత్వ ప్రమేయం కట్టుబడి లేకుండా విశృంఖలంగా వ్యవహరించడానికి, భవిష్యత్తులో దేశంలో ఉండే ఆర్థిక అభివృద్ధి ఏమైనా ఉంటే అందులో పెద్ద భాగం తీసుకోవడానికి, ఒక మాటలో చెప్పాలంటే భారతదేశంలో తయారవ్వబోయే మిగులు విలువలను వాటి మీద ఆధిపత్యాన్ని సొంతం చేసుకోవాలనే అభిలాష ఉంటుంది. ఈ క్రమంలో లాభపడే సామ్రాజ్యవాదులు, దేశ పెట్టుబడి దారులు ఒక పక్కన ఉంటే పేద రైతాంగం రైతు కూలీలు మరో పక్క తీవ్రంగా నష్టపోతారు. ఇక్కడ పెట్టుబడి దారునికి వనరులపై దాహం అయితే వాటి మీద ఆధారపడ్డ పేద కూలీలకీ అదే వనరులపై దాహం ఉంటుంది. ఒకటి పెట్టుబడిదారుడికి ధనదాహం అయితే మరో పక్క పేద వర్గానికి జీవన్మరణ సమస్య అవుతుంది. ఏది అభివృద్ధికరం, ఏది కాదు అనేది చూడడానికి ఒక శ్రామికవర్గం వస్తుందో లేదో అనేది గీటురాయి. అయితే పేద రైతులు, వ్యవసాయ కూలీలు అందులో భాగం కాకుండా ఒక లుంపెన్ ప్రాసెస్‌లో అర్ధ బానిసలుగా ఇరుక్కుపోతారా అనేది రెండవ గీటురాయి. అక్రమ మైనింగ్‌పై వ్యతిరేకత – అది ఒక ఉద్యమం రూపం దాల్చడం, అభివృద్ధి పథకాలు – అభివృద్ధిని తెచ్చే నూతన ప్రజాస్వామిక ఉద్యమం మధ్య తీవ్ర వైరుధ్యంగానే కనిపిస్తుంది'. ఈ మాటలు మైనింగ్ వ్యతిరేక పోరాటానికి కూడా సరిపోతాయని నేను ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు.

గతంలో సెజ్, కోస్టల్ కారిడార్, థర్మల్ విద్యుత్, జిందాల్, మైనింగ్ వ్యతిరేక పోరాటాల్లోలాగ ఈ పోరాటంలో ఇతర ప్రజాస్వామిక అభ్యుదయ విప్లవకర శక్తులు పాలుపంచుకోవడం లేదు. స్థానిక దళిత నాయకత్వం, అక్కడున్న ప్రోగ్రెసివ్ మీడియా కొంతమేరకు సహాయ సహకారాలు అందించాయి. కానీ ఒక అక్రమ మైనింగ్‌శక్తులతో తలపడడమంటే దుర్మార్గ రాజ్యంతో, సామ్రాజ్యవాదశక్తులతోను ఢీకొనడమే. ఈ ఉద్యమానికి జిల్లాలోని, రాష్ట్రంలోని అన్ని ఉద్యమ, అభ్యుదయ, మానవ, పౌరహక్కుల సంఘాలు అండగా నిలబడినపుడే స్థానిక నాయకత్వం మరింత ధీటుగా ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్ల గలదు. రాజ్యం అణచివేతను ఎదుర్కొని విజయం సాధించ గలరు. దోపిడీ రాజ్యానికి వ్యతిరేకంగా ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న వివిధ ప్రాంతాల ఉద్యమ శక్తుల ఏకీకరణ జరగవలసిన సందర్భంలో మనం ఉన్నాం. అందుకు మనం ఉద్యమ ప్రాంతాలకి వెళ్లవలసిందే. ఒక ఐక్య కార్యాచరణ కట్టవలసిందే ! వీ

(రచయిత న్యాయవాది)

రాబోయే సంచికలలో...

- ❖ **క్రికెట్ ఓ విష జ్వరం - జె.ఆర్. నాగభూషణం**
- ❖ **ఆదివాసుల బతికే హక్కును హరిస్తున్న ప్రభుత్వాలు - ఎం. నాగమణి**
- ❖ **ప్రజా సమస్యల పరిష్కారం ఉద్యమాలే - బి. మధుసూదన్ రెడ్డి**
- ❖ **వియత్నాం పయనమెటు? - ఎం.కె. కుమార్**
- ❖ **ఆర్థికాభివృద్ధి ప్రక్రియలో సహజ వనరుల ప్రాధాన్యత - డా. తడికమళ్ల శేఖర్**

కార్పోరేట్ల మేలుకే రుణ మాఫీ

రైతు రుణ మాఫీ పథకం కేవలం ఎన్నికల నినాదం మాత్రమేనని, చిన్న, సన్నకారు రైతులకు అందుతున్న రుణం నామమాత్రమేనని, ఈ పథకం వ్యాపారస్తులకూ, కార్పొరేట్ సంస్థలకూ లబ్ధి చేకూరుస్తుందనీ అంటున్నారు **ముప్పాళ్ళ భార్గవశ్రీ**

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి నాయకుడు చంద్రబాబు నాయుడు చేస్తున్న ఎన్నికల వాగ్దానాల్లో ముఖ్యమైనది, ఆయన ముఖ్యమంత్రి అయితే మొదట సంతకం పెట్టేది రైతుల రుణమాఫీ పైనే అని పెద్ద ఎత్తున ప్రచారం చేశాడు. అయితే గత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల రుణమాఫీల గురించి ప్రకటించగా, అవి ఆచరణలో రైతుల పాలిట శాపంగా, పారిశ్రామికవేత్తలకు వరంగా మారిపోయిన పరిణామాలను ఈ సందర్భంగా పరిశీలన చేసుకోవడం అవసరం.

యుపిఎ ప్రభుత్వం 2008లో 55 వేల కోట్ల రైతుల రుణాలు రద్దు చేసి, అది తమ ప్రభుత్వ ఘనతగా ప్రచారం చేసుకొంటూనే ఉంది. ఈ పథకం అమలు, తీరుతెన్నులను పరిశీలిస్తే అర్హులైన రైతుల కన్నా, అందుకు అర్హులు కాని వారే ఎక్కువ మంది ఉన్నారని, అనేక అవకతవకలు, అవినీతి చోటు చేసుకొన్నాయనే విషయాలు వెల్లడైనాయి.

నేడు సేద్యం చేయడానికి పెట్టుబడి కీలకంగా మారింది. దాన్ని సమకూర్చుకోవడం చిన్న, సన్నకారు రైతాంగానికి గగనమైపోతున్నది. అధిక వడ్డీలకు అప్పులు చేస్తున్నారు. వడ్డీ వ్యాపారుల దోపిడీకి గురవుతున్నారు. వడ్డీ వ్యాపారుల బారినపడకుండా ప్రభుత్వమే బ్యాంక్‌ల ద్వారా రుణాలు అందచేస్తుందని పాలకులు ప్రకటించడం జరిగినా, ఏ సంవత్సరం కూడా రైతులకు కేటాయించిన పంట రుణాల మొత్తాన్ని బ్యాంకులు ఇవ్వలేదు. ఇప్పటికీ 55 శాతం రైతాంగానికి ముఖ్యంగా పేద, మధ్యతరగతి రైతాంగానికి బ్యాంకుల నుండి రుణాలు అందడం లేదు. ఇచ్చిన రుణాలను కూడా కాబూలీవాలా లాగా పీడించి మరీ వసూలు చేస్తున్నారు.

ప్రభుత్వాలు అనుసరించిన, అనుసరిస్తున్న విధానాల ఫలితంగా వ్యవసాయరంగం తీవ్ర సంక్షోభంలో పడింది. సరళీకరణ, ప్రైవేటీకరణ విధానాల అమలు ఫలితంగా సేద్యానికి అవసరమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల ధరలు ఊహించని విధంగా పెరిగి సేద్యపు ఖర్చులు మోయలేని విధంగా పెరిగాయి. అందుకు అనుగుణంగా పంటలకు న్యాయమైన ధరలు లభించడం లేదు. దళారుల, మిల్లర్ల, సిండికేట్ వ్యాపారుల దోపిడీకి రైతాంగం గురవుతున్నారు. ఫలితంగా రైతాంగానికి సేద్యం గిట్టుబాటు కాని పరిస్థితి ఏర్పడింది. దీనికితోడు ప్రతి సంవత్సరం ఏదో ఒక రూపంలో ప్రకృతి వైపరీత్యాల వలన రైతాంగం పంటలు కోల్పోయి, అపారంగా నష్టపోవడం జరుగుతూనే ఉంది. న్యాయమైన ధర లభించక, పంటలు నష్టపోయి, రైతాంగం అప్పుల్లో కూరుకుపోతోంది. మూడెకరాలు ఉన్న రైతు రాబడి సాధారణ బ్యాంక్ గుమస్తా కన్నా తీసికట్టుగా ఉందని వెల్లడించిన పంజాబ్ వ్యవసాయ కమిషన్ నివేదిక రైతాంగం పరిస్థితికి అద్దం పడుతోంది. పంట రాగానే బ్యాంకు అప్పులు తీర్చే చిన్న, సన్నకారు రైతాంగం, నష్టాలపాలై అప్పు తీర్చలేని పరిస్థితుల్లో వారి ఆస్తులను బ్యాంకులు కర్కశంగా జప్తు చేస్తూ, అవమానాలకు గురి చేస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఆత్మగౌరవం దెబ్బతిన్న రైతులు బలవంతపు మరణాలకు పాల్పడుతున్నారు.

అన్నంపెట్టే రైతాంగం అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడు తుండడంతో అప్పులు రద్దుచేయాలని రైతాంగంతోపాటు, రైతుకూలీ సంఘాలు, రైతు శ్రేయస్సుకోరే ప్రజాతంత్రవాదులు ఉద్యమిస్తూనే ఉన్నారు. 1965, 1969 సంవత్సరాలలో వచ్చిన తుఫాన్లు, 1977లో వచ్చిన దివిసీమ ఉప్పెన ఇతర ప్రజలతో పాటు రైతాంగాన్ని తీవ్రంగా నష్టపర్చింది. ఈ సందర్భంగా రైతాంగపు అన్నిరకాల అప్పులు రద్దు చేయాలనే ఉద్యమం ఊపందుకొంది. అనేక ఆందోళనలు కొనసాగాయి. 1977 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన జనతా ప్రభుత్వం మొదటిసారిగా పరిమితమైన పద్ధతిలో రైతాంగపు అప్పులు రద్దుచేసింది.

2002 నుండి ఆంధ్రరాష్ట్రంలోను, దేశంలోని అనేక ప్రాంతాల్లోనూ అనావృష్టి, అతివృష్టి, చీడపీడలు విజృంభించాయి. రైతాంగం కోలుకోని విధంగా నష్టపోయారు. గ్రామాల్లో కరువు విలయతాండవం చేసింది. గ్రామీణ పేదలతో సహా పేద, మధ్యతరగతి రైతాంగం కూడా బతుకు తెరువు కోసం వలసబాట పట్టారు. సేద్యం సా గని పరిస్థితి ఏర్పడింది. ఈ పరిస్థితుల్లో రైతాంగం అప్పులు రద్దు చేయాలనే డిమాండ్ తీవ్రరూపం దాల్చింది. రుణాల వసూళ్లకు వచ్చిన అధికారులను గ్రామాల నుండి తరిమివేశారు. ఉద్యమం ఉద్ధృతరూపం దాల్చింది.

ఎన్నికలు సమీపించినప్పుడే వ్యవసాయరంగం, రైతాంగం సమస్యలు పాలకులకు గుర్తుకు వస్తాయి. కారణం రైతాంగం ఓట్లు కీలకం కావడమే. అప్పుడు మాత్రం రైతులే దేశానికి వెన్నెముక, రైతులేనిదే రాజ్యం లేదు, పంటలకు గిట్టుబాటు ధర, సాగునీరు వంటి సమస్యలు పాలకుల నోటివెంట వస్తాయి. 2004లో జరిగిన సాధారణ ఎన్నికల సందర్భంగా అధికారంలోకి వస్తే రైతుల అప్పులు రద్దు చేస్తామని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం చేసింది. అప్పుల రద్దుతో పాటు రైతాంగం ఎదుర్కొంటున్న ఇతర సమస్యలను కూడా పరిష్కరిస్తానని చెప్పి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చింది. కాంగ్రెస్ నాయకత్వంలోనే కేంద్రంలోనూ యుపిఎ అధికార పగ్గాలు చేపట్టింది. రైతు వ్యతిరేక విధానాల ఫలితంగా రాష్ట్రంలో టిడిపి అధికారాన్ని కోల్పోయింది.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాలుగు సంవత్సరాల వరకు అప్పుల రద్దు నినాదంగానే మిగిలిపోయింది. 2009లో సాధారణ ఎన్నికలు దగ్గర పడడంతో తిరిగి అధికారాన్ని నిలబెట్టుకునేందుకు, రైతాంగాన్ని తమవైపు ఆకర్షించేందుకు 2008లో చిన్న, సన్నకారు రైతుకు

50 వేల లోపు బ్యాంకు అప్పులు రద్దుచేస్తున్నట్లు ప్రకటించి బడ్జెట్ నుండి 52,275 కోట్ల రూపాయలు విడుదల చేసింది. అప్పుల రద్దు వలన 3.45 కోట్ల మంది రైతాంగానికి ప్రయోజనం చేకూరుతుందని, ఈ ఘనత యుపిఎ ప్రభుత్వానిదేనని ఘనంగా ప్రచారం చేసుకొంది.

ఆరుగాలం కష్టపడి దేశ ప్రజలకు ఆహార ధాన్యాలు అందిస్తున్న రైతాంగం ఆత్మహత్యలు ఎందుకు చేసుకొంటున్నారన్న మూలాలకు వెళ్లకుండా నామమాత్రంగా అప్పులు రద్దుచేసి దాన్నే ఘనంగా చెప్పుకొంటున్న యుపిఎ ప్రభుత్వం, మొండి బకాయిల పేరుపెట్టి, బడా వ్యాపారులకు, కార్పొరేట్ సంస్థలకు లక్షల కోట్ల రుణాలను రద్దుచేస్తూ, తిరిగి వారికి అప్పులు ఇస్తున్న విషయాన్ని మరుగుపరుస్తున్నది. వీరికి రద్దు చేసిన మొత్తంలో రైతాంగానికి రద్దు చేసింది నామమాత్రమే. బ్యాంకులకు చేరిన ప్రజల సొమ్మును, మొండిబకాయిల పునర్ వ్యవస్థీకరణ పేరుతో బడాబాబులకు ప్రభుత్వం దోచిపెడుతున్నది.

ప్రభుత్వరంగంలోని చాలా బ్యాంకులు బడా పరిశ్రమాధిపతుల, కార్పొరేట్ సంస్థల అప్పులను రద్దుచేయడమో, పునర్ వ్యవస్థీకరించటమో జరుగుతుంది. గత రెండు సంవత్సరాల కాలంలో మూడు లక్షల కోట్ల బడా వ్యాపార వర్గాల రుణాలను బ్యాంకులు రద్దుచేశాయి. ఇందుకు సంబంధించిన సంస్థల, వ్యక్తుల పేర్లను తెలుసుకొనే అవకాశం కూడా లేకుండా చేసింది. ఇది వెల్లడైతే వారి గుట్టు బయటపడుతుందనే భయం అందుకు కారణం. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నేతృత్వంలోని ప్రభుత్వ రంగ బ్యాంకుల నిరర్థక ఆస్తులు పెద్దస్థాయిలో పెరిగాయి. అనేక బడా వ్యాపార సంస్థలు బ్యాంకుల ద్వారా ప్రజల సొమ్ముని దోచుకున్నాయి. అత్యున్నత స్థాయి రేంటింగ్ ఏజన్సీ 'క్రిసిల్' సమాచారం ప్రకారం 2013-14 ఆర్థిక సంవత్సరం మార్చ్‌లోనే బ్యాంక్‌ల నిరర్థక ఆస్తులు ఒక ట్రిలియన్ (10వేల కోట్లు) నుండి 4 ట్రిలియన్ రూపాయలకు పెరిగే అవకాశం ఉంది. 2001 నాటి బ్యాంక్‌ల నిరర్థక అస్తులు (మొండి బకాయిలు) తో పోలిస్తే ఇది చాలా పెద్దది. ఈ నిరర్థక ఆస్తులన్నీ బడా వ్యాపారవర్గాలు ఎగనామం పెట్టినవే. ఈ నిరర్థక ఆస్తులు గత సంవత్సరం మార్చ్‌లో 3.3 శాతం కాగా జూన్ చివరికి 3.7 శాతానికి పెరిగాయి. 2014 నాటికి ఇవి 4.4 శాతంకి పెరగవచ్చని క్రిసిల్ పేర్కొంది. 2011 మార్చ్ నాటికి 71080 కోట్లుగా ఉన్న ప్రభుత్వరంగ బ్యాంక్‌ల నిరర్థక (మొండి బకాయిలు) ఆస్తులు 1.55 లక్షల కోట్లకు పెరిగాయి. 2013 సెప్టెంబర్ నాటికి 40 లిస్టెడ్ బ్యాంక్‌ల స్థూల మొండి బకాయిలు 2.22 లక్షల కోట్లకు చేరాయని ఆర్థికమంత్రి చిదంబరం రాజ్యసభలో లిఖిత పూర్వకంగా చెప్పారు. ఏడాది కాలంలో 37 శాతం ఈ నిరర్థక ఆస్తులు పెరిగాయంటే బ్యాంక్‌లు ఎవరి ప్రయోజనాల కోసం పని చేస్తున్నాయో అర్థమవుతుంది. ఈ నిరర్థక ఆస్తుల్లో ఎక్కువ భాగం 30 మంది పెద్దస్థాయి రుణ ఎగవేతదారుల నుండే జరిగిందని చెప్పిన ఆర్థికమంత్రి, వారి పేర్లను మాత్రం వెల్లడించలేదు. ఈ 30 మంది బడా ఎగవేతదారులు ఎవరన్నది, వారి వ్యాపార లావాదేవీలు ఏమిటన్నది బయటపెట్టాల్సి ఉంది. గత 18 నెలల కాలంలో ప్రభుత్వ రంగ నిరర్థక ఆస్తులు గణనీయంగా పెరిగిపోవడంపై ఆర్థిక వ్యవహారాల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ కూడా తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది.

బడా వ్యాపార వర్గాలే బ్యాంకుల రుణాలను ఎగ్గొడుతున్నారని చెపుతున్న ఆర్థికమంత్రి వాటిని రాబట్టేందుకు చర్యలు తీసుకోకపోగా, వాటిని రద్దు చేసేందుకు బ్యాంకులకు అవకాశం కల్పిస్తున్నాడు. ఎప్పుడూ లేని విధంగా వసూలుకాని రుణాలను లెక్కిస్తున్నారు. చివరికి బడా ఎగవేతదారుల అప్పులన్నింటినీ రద్దు చేస్తున్నారు. బ్యాంకులు, రుణ ఎగవేతదారుల బేలన్స్‌షీట్లను తారుమారు చేయడానికి కార్పొరేట్ రుణ పునర్ నిర్మాణం (సిడిఆర్)ని ఉపయోగిస్తున్నారు. దాన్ని తరచూ దుర్వినియోగపరుస్తున్నారు. ఫిక్కీ (భారత పరిశ్రమల వాణిజ్య సంఘాల సమాఖ్య) నివేదిక ప్రకారం సిడిఆర్ ప్రక్రియ కింద 2.5 ట్రిలియన్ మొత్తానికి రుణాలను బ్యాంకులు తిరిగి లెక్కిస్తున్నాయి. అలా లెక్కించడం అంటే వాటిని రద్దుచేయడమే. ఇందులో ఎక్కువభాగం కొద్దినెలల క్రితం ఇచ్చినవే. గత సంవత్సరం 75 వేల కోట్లమేర రుణాలను బ్యాంకులు పునర్ వ్యవస్థీకరించాయి. 2013 ఏప్రిల్ – జూన్ మధ్యకాలంలో ప్రభుత్వ బ్యాంకులు 20 కోట్లకు 12 కంపెనీల మొత్తాలను పునర్ వ్యవస్థీకరించాయి. ఇందుకు ఎన్ని ప్రభుత్వ రంగ బ్యాంకులు సరైన పద్ధతులను అనుసరించాయి' కొన్నింటినే మెరిట్ పద్ధతిన ఎలా ఆమోదించి వాటి అప్పులను రద్దు చేసిందీ తెలియదని, రద్దైన వాటిల్లో ఎక్కువ భాగం పెద్ద మొత్తాలేనని రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ గవర్నర్ స్వయంగా ప్రకటించారు. ఇందులో అనేక అవకతవకలు జరిగాయని పేర్కొన్నారు. ఆయన ఇటీవల బ్యాంకర్ల సమావేశంలో మాట్లాడుతూ కార్పొరేట్లకు ఇచ్చిన మొండిబకాయిలు రద్దుచేయడం ద్వారా లక్ష కోట్లు బ్యాంకులు త్యాగం చేసిన విధానాన్ని వివరించారు. వ్యవసాయ రుణాలను మాఫీ చేసినప్పుడు బడా పరిశ్రమాధిపతులు, వారి అత్యున్నత స్థాయి సంస్థలు తీవ్ర విమర్శలు చేసిన విషయాన్ని గుర్తుచేశారు. బ్యాంక్ దోపిడీల కన్నా, రుణాల ఎగవేత రద్దుకి పాల్పడే వారిది అత్యంత దారుణంగా ఉందని చెప్పారు. కింగ్ ఫిషర్, డక్కన్ క్రానికల్ యాజమాన్యం 28 బ్యాంక్‌ల, ఆర్థిక సంస్థల నుండి తీసుకొన్న 4.300 కోట్ల రూపాయల రుణాలు చెల్లించకపోయినా, ఎటువంటి చర్యలు తీసుకోకుండా తిరిగి రుణాలు ఇస్తున్నారు. చెరకు ఫ్యాక్టరీల బడా యాజమాన్య వర్గం నష్టాల్లో ఉన్నారని, వడ్డీలేకుండా ప్రభుత్వమే బ్యాంక్‌ల నుండి 6,700 కోట్లు ఇప్పించడం జరిగింది. వీటిని గమనిస్తే బ్యాంక్‌లు ఎవరిసేవలో ఉన్నాయో అర్థమవుతుంది.

బడా పారిశ్రామిక వేత్తలకు, కార్పొరేట్ సంస్థలకు బ్యాంక్‌ల ద్వారా ప్రజల ధనాన్ని కట్టబెట్టడమే కాకుండా, రైతుల రుణమాఫీకి కేటాయించిన దాన్ని కూడా అందుకు అర్హులు కానివారికే దోచిపెడు తున్నది.

ఐదు ఎకరాలలో ఉన్న చిన్న, సన్నకారు రైతుల రు.50 వేల లోపు బ్యాంక్ అప్పులను రద్దు చేస్తున్నట్లు 2008లో ప్రభుత్వం ప్రకటించింది. అంతేకాకుండా ఇంకా 60 లక్షల మంది ఇతర రైతులు మూడు వంతులు బకాయిలు చెల్లిస్తే మిగతాది రద్దుచేస్తామని ప్రకటించింది. ఈ రద్దు జరగక ముందు బ్యాంకుల వేధింపులు భరించలేక ఆస్తులు అమ్మి, అప్పు సొప్పు చేసి అప్పులు కట్టిన చిన్న, సన్నకారు రైతులకు మాత్రం అప్పుల రద్దు వర్తించదు. వారు అప్పుల ఊబిలో కొట్టుమిట్టాడుతూ ఉండాల్సిందే. యుపిఎ చైర్మన్ సోనియాగాంధీ, ప్రధాని రైతుల రుణాల రద్దు విప్లవాత్మక చర్యగా అభివర్ణించడమే తప్ప, అది సక్రమంగా అమలు జరపలేదు. పథకం ప్రారంభం నుండే అనేక అవకతవకలు, అక్రమాలు కొనసాగాయి. ఈ విషయాన్ని కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) పేర్కొంది. 2011 నుండి 2012 మార్చ్ వరకు 25 రాష్ట్రాల్లో క్షేత్రస్థాయిలో సర్వే జరిపి 90,578 మంది రైతుల ఖాతాలపై ఆరా తీసి ఈ పరిశీలనలో అనేక అక్రమాలు జరిగాయని 'కాగ్' వెల్లడించింది. సర్వే జరిపిన రైతుల ఖాతాల్లో 20 వేలు అక్రమమైనవని, రైతుల అర్హత నిర్ణయం విషయంలో అనేక అక్రమాలు జరిగాయని 20 లక్షల మంది

పదో తరగతి పరీక్షలు-ఎ(డి) గ్రేడ్ ఫలితాలు

***కలెక్టర్లు, విద్యాధికారులు, పరీక్షల నిర్వహణాధికారులు అత్యధిక ఉత్తీర్ణతను, గ్రేడ్లను ఆశిస్తున్నారు తప్ప విలువలతో కూడిన ప్రామాణిక విద్యకోసం కృషి చేయడం లేదని అంటున్నారు* కె. ప్రభాకర్**

మార్చ్‌లో జరిగిన పదవ తరగతి పరీక్షల్లో రాష్ట్ర వ్యాప్తంగా 88 శాతం ఫలితాలు సాధించడం గర్వించదగ్గ అంశం. 5,784 పాఠశాలల్లో నూరు శాతం ఫలితాలు సాధించడం ఇంకా సంతోషించ దగ్గ అంశం. కేవలం 77 పాఠశాలల్లో మాత్రమే సున్నా శాతం ఫలితాలు రావడానికి కారణాలు అన్వేషించాలి. అట్లాగే ఈ ఫలితాలకు కారణమైన జిల్లా కలెక్టర్‌లు మొదలు, విద్యాశాఖాధికారులు, టీచర్ల కృషిని అభినందించకుండా ఉండలేం. కానీ ఈ ఫలితాల తీరు ప్రాంతాలను బట్టి, పాఠశాలలను బట్టి ఉంటాయనడానికి ఓ ప్రత్యక్ష నిదర్శనం.

96 శాతం ఫలితాలతో రాష్ట్రంలో అత్యున్నత స్థానాన్ని ఆక్రమించిన పశ్చిమ గోదావరి జిల్లాకు, అత్యల్ప 58 శాతం సాధించిన అదిలాబాద్ జిల్లాకు మధ్య వ్యత్యాసం అత్యంత సహజంగా ఉండడానికి కారణం పాడి పంటలతో, భౌగోళికంగా గలాగలా పారే గోదావరి నీళ్లిచ్చిన పచ్చటి పంట పొలాలతో విలసిల్లే తూర్పు గోదావరికి, తాగడానికి మంచినీళ్లు దొరక్క 'అతిసార వ్యాధి'తో ప్రతి వేసవిలో వందలాదిగా మృత్యువాతపడే అదిలాబాద్ అడవి బిడ్డలకు మధ్య ఫలితాల వ్యత్యాసం సహజం.

అట్లాగే సంవత్సరానికి లక్ష రూపాయలు ఫీజు కట్టి కాన్సెప్ట్, కార్పొరేట్ స్కూల్లలో చదివే పిల్లల చదువుకు, మధ్యాహ్నపు అన్నపు మెతుకుల కోసం బడికొచ్చే అణగారిన పిల్లలు, ప్రభుత్వ పాఠశాలల్లో చదివి సమాన గ్రేడులు తెచ్చుకున్నా ఆ ఫలితాలు సమానం కావు.

అట్లాగని ఆయా ప్రైవేట్ పాఠశాలల్లో చదివిన పిల్లల మధ్య, లేదా ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థుల మధ్య విద్యా ప్రమాణాల్లో తేడా బలహీనుడికి, బలవంతుడికి మధ్య వ్యత్యాసంలా కనిసిస్తున్నది. అయితే ఇవాళ ప్రకటించిన పదో తరగతి ఫలితాలు, సాధించిన గ్రేడులు, ఏం చేస్తారో తెలియదు. స్టడీ అవర్స్ పెడతారా, పిల్లల్ని పరీక్షల కోసం ప్రత్యేకంగా తయారు చేయించిన కామన్ బోర్డ్ ద్వారా స్టడీ మెటీరియల్ బట్టీయం పెట్టిస్తారా అనవసరం, మన జిల్లానే ప్రథమ స్థానంలో

తప్పుడు ధృవపత్రాలు చూపి రుణమాఫీ పొందారని, అర్హులైన 13.46 శాతం మంది రుణ అర్హత పొందలేదని, అనేక సూక్ష్మ రుణ సంస్థలు (మైక్రో ఫైనాన్స్) రుణమాఫీ కింద ప్రయోజనం పొందాయని, గ్రామాల్లో రుణ మాఫీ పొందినవారిలో 55 శాతం భూస్వాములే ఉన్నారని వెల్లడైంది. రికార్డుల్లో తప్పుడు లెక్కతో పెద్దమొత్తంలో గోల్‌మాల్ జరిగింది. చాలా చోట్ల రుణమాఫీ డబ్బు రైతులకు బదులు మైక్రో ఫైనాన్స్ సంస్థలకు చేరింది.

రుణ మాఫీ పొందిన వారికి కూడా అందుకు సంబంధించిన పత్రాలు ఇవ్వడంలోనూ అవినీతి రాజ్యమేలింది. తమను సంతోషపెడితేనే రుణమాఫీ పత్రాలు అధికారులు ఇవ్వడం జరుగుతున్నది. ఇప్పటికీ రుణమాఫీ పొందిన 34 శాతం మందికి అందుకు సంబంధించిన సర్టిఫికెట్లు ఇవ్వకపోవడమే అందుకు నిదర్శనం.

90 లక్షల ఖాతాల పరిశీలనలోనే ఇంత పెద్ద మొత్తంలో అక్రమాలు జరిగితే, మొత్తం ఖాతాలను పరిశీలిస్తే ఎంతటి అవినీతి, అక్రమాలు బయటపడతాయో కదా! ఇంకా 'కాగ్' ఆ దిశగా పయనించక పోవడంలో మర్మమేమిటి అన్న ప్రశ్న మిగులుతుంది.

పాలకులు ఏ చట్టాలు చేసినా, సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినా, ఆర్థికపరమైన నిర్ణయాలు చేసినా, తాము ప్రాతినిధ్యం వహించే వర్గాల ప్రయోజనం ఇమిడి ఉంటుంది. దేశ పాలకులు భూస్వాముల, బడా పెట్టుబడిదారుల, సామ్రాజ్యవాదుల దోపిడీ ప్రయోజనాలను పరిరక్షిస్తు న్నారు. అందుకు అనుగుణమైన విధానాలు అమలు పరుస్తున్నారు. బడా పరిశ్రమదారులకు బ్యాంక్‌లు ఇచ్చిన రుణాలను మొండి బకాయిల పేరుతో, నిరర్థక ఆస్తులుగా ప్రకటించి రద్దుచేయడం అందులో భాగమే. దీన్ని కప్పిపెడుతూ, రైతుల రుణాలను రద్దు చేయడం, దేశ ఆర్థిక అభివృద్ధికి ఆటంకంగాను, భారంగా చెపుతూనే, రైతుల ప్రయోజనం కోసం అలాంటి భారాన్ని ప్రభుత్వం స్వీకరిస్తుందని ప్రచారం చేసుకొంటున్నారు. అమెరికా – తూర్పు యూరప్ దేశాల్లో రైతులకు (భూకామందులకు) ఇస్తున్న రాయితీలు, రుణాలను పరిశీలిస్తే మన రైతాంగం రుణ మాఫీ సముద్రంలో నీటిబొట్టు లాంటిది. దీన్ని కొండంతలుగా పాలకులు ప్రచారం చేయడం రైతాంగాన్ని, ప్రజలను మభ్యపెట్టడమే.

ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల ధరలు తగ్గించి, సబ్సిడీలు పెంచి, ఉత్పత్తి ఖర్చులు తగ్గించి, సాగునీటి సౌకర్యంతో పాటు, ప్రకృతి వైపరీత్యాల ద్వారా సంభవించే నష్టాలను తగ్గించే విధానాలు చేపట్టి, పంటలకు న్యాయమైన ధరలు ప్రకటిస్తే ఏ రైతూ బ్యాంకులకు అప్పు దారుడిగా ఉండడు. పాలకులకు అటువంటి విధానాలు అవలంబించక పోవడం వల్లనే అప్పులపాలైన రైతులు బ్యాంకు రుణాలు చెల్లించలేక పోతున్నారు.

పాలకులు అనుసరిస్తున్న విధానాలను ప్రజలు గ్రహించాలి. బడా పరిశ్రమాధిపతులు, సంపన్నవర్గాలు బ్యాంకులకు చెల్లించవలసిన లక్షలాది కోట్లను ప్రభుత్వం వెంటనే వారి నుండి వసూలు చేయాలని, అవసరమైతే వారి ఆస్తులు జప్తుచేయాలని, నష్టాలపాలైన రైతుల అప్పులను, పేదలకు ఇచ్చిన కొద్దిపాటి రుణాలను రద్దుచేయాలని, పంటలకు న్యాయమైన ధరలు ప్రకటించాలని రైతాంగం, గ్రామీణ పట్టణ పేదలు దళారి పాలకులకు వ్యతిరేకంగా ఉద్యమించాలి.

(రచయిత సిపిఐ(ఎం.ఎల్) రాష్ట్ర కమిటీ సభ్యులు) వీ

ఉండాలన్న కోరిక కొంతమంది కలెక్టర్ల, జిల్లా విద్యా శాఖాధికారుల పరీక్షల నిర్వాహణ తీరు ఈ ఫలితాలు రుజువు చేస్తున్నవి.

నూరు శాతం ఫలితాలు సాధించడం కోసం జనవరి నెల నుండి టీచర్లను ప్రత్యేక తరగతుల ద్వారా ఒత్తిడి చేసే అధికార యంత్రాంగం, జిల్లా కలెక్టర్లు, ప్రభుత్వ పరీక్షల నిర్వహణాధికారులు, కేవలం అత్యధిక శాతం ఫలితాలు గ్రేడుల కోసం తప్ప కనీస ప్రమాణాలు, విలువలతో కూడిన విద్యను అందించడం మరచిపోయారు.

పదవ తరగతి పరీక్షలు జరిగిన తీరు ఆయా జిల్లాల్లో గమనిస్తే ఈ నెలలో జరిగిన ఎన్నికల తంతులా కనిపిస్తున్నది. ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు కొందరు విద్యాశాఖాధికారుల ప్రాభల్యంతో ఎక్కడెక్కడ సెంటర్స్ వేయాలో, ఎవరు చీఫ్‌లుగా, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్స్‌గా ఇన్విజిలేటర్స్‌గా ఉండాలో ముందే నిర్ణయించుకుని పరీక్షలు నిర్వహించడం పరిపాటిగా మారింది.

కాస్తా నిజాయితీగా సంవత్సరం అంతా పాఠాలు చెప్పి విద్యార్థులు నిజాయితీగా పరీక్షలు రాయాలని కోరుకునే టీచర్లు పరీక్షల నిర్వహణకు గాని, ఇన్విజిలేషన్స్‌కు గాని అవసరం లేని వారుగా నిరాకరించబడతారు.

అట్లాగే పరీక్షలు నడుపుతున్న తీరు, అధికార యంత్రాంగమంతా కేవలం పదోతరగతి పరీక్షల పట్ల చూపిన శ్రద్ధ, పాఠశాలల పట్ల గాని, పర్యవేక్షణ పట్ల గాని చూపక పోవడం వల్ల భారీ మార్పులు వచ్చాయి.

సంవత్సరమంతా తమ వ్యక్తిగత సెలవులు, పాఠశాల సెలవులు, బంద్‌లు, ఆందోళనలు, పరీక్షలు, విద్యార్థుల అనుపస్థితి వల్ల జరిగే తరగతులు, అందులో కేవలం 'సిలబస్' పూర్తి చేయాలన్న ఒత్తిడితో పని చేసే వాళ్లు కొందరైతే, ఎ-గ్రేడో, సి-గ్రేడో ఏదైతేనేం పిల్లలు పాస్ కావడం ముఖ్యం అనుకున్న వాళ్లు సంవత్సరమంతా బోధనలో నిర్లక్ష్యం వహించి, తమ అసమర్థతను, సమర్థులుగా రెండున్నర గంటల్లో జరిగే పరీక్షల్లో మాస్ కాపీయింగ్‌కు పాల్పడడం చూస్తున్నాం. ఇట్లాంటి అపసవ్య అనైతిక పద్ధతుల్ని ప్రోత్సహించడం వల్ల అసలు విద్యార్థుల చదువంటే కేవలం 'ఎ'నో 'సి'నో గ్రేడ్ తెచ్చుకోవడం మాత్రమే అన్నట్లు, అందుకోసం చిట్టీలు, కాపీలు కొట్టడం, బిట్ పేపర్ డిక్టేట్ చేయడం సర్వ సాధారణమై పోయింది.

ఇట్లాంటి పరీక్షా విధానంలో ఒత్తిడికి గురవుతున్నారన్న భావనతో, ఒత్తిడిని తగ్గించడంతో పాటు, జాతీయ విద్యా చట్టం (ఎన్‌సిఎఫ్) (2005, విద్యా హక్కు చట్టం – 2009 మేరకు, 6, 7 తరగతులకు, 8, 9 తరగతులకు వచ్చే విద్యా సంవత్సరం నుండి పదోతరగతి పాఠ్య పుస్తకాలను సమూలంగా మార్చి వేసింది.

మార్చివేసిన పుస్తకాల్లోని పాఠ్యాంశాలు, కొత్త పుస్తకాలు బాగున్నాయన్న సొంత అభిప్రాయం వ్యక్తమవుతున్నా, బోధనా పద్ధతులు, పరీక్ష విధానం మారకుండా అసలు విద్యా బోధనలో కీలక పాత్ర పోషించాల్సిన ఉపాధ్యాయుల దృక్పథంలో మార్పు రాకుండా కేవలం, ఎబిసిడిలు నమోదు చేసే అంశంగా విద్యా వ్యవస్థ మారిపోయిందన డానికి, నేటి విద్యారంగంలో అనుసరిస్తున్న విధానాలు స్పష్టం చేస్తున్నాయి.

పదవ తరగతిలో ఇంతకాలం కొనసాగిన 11 పేపర్ల స్థానంలో 9 పేపర్లు (మూడు భాషలు + ఆరు శాస్త్రపరమైన అంకెలు)గా నిర్ధారించడం కేవలం కొన్ని ఉపాధ్యాయ సంఘాల అభిప్రాయం మేరకు ఆప్షన్స్‌లాగా విద్యార్థుల అభిప్రాయాలకు గాని, ప్రాథమికంగా పని చేస్తున్న ఉపాధ్యాయుల అభిప్రాయాలు వాస్తవంగా గ్రాస్ రూట్ లెవల్‌లో సాధక బాధకాలు గుర్తించకుండా నిర్ణయించడం, ఆచరణ అమలు పట్ల చిత్తశుద్ధి లేకపోవడంగా కనిపిస్తున్నది.

ఇప్పుడు టీచర్లుగా, అధికారులుగా పనిచేస్తున్న వాళ్లంతా తమ విద్యార్థి దశలో చదివిన ప్రభుత్వ పాఠశాలలు, ఇవాళ ప్రమాణాలు లేని దివాళా తీసిన దుకాణాల్లా మారిపోవడానికి కారణాలను అన్వేశించడం లేదు. అందరికీ సమానమైన, నాణ్యమైన 'విద్య'ను అందిస్తామని చెప్పిన విద్యా హక్కు చట్టం ప్రైవేట్ పాఠశాలలకు, కార్పొరేట్ టెక్నో స్కూల్స్‌కు కేవలం మేనేజ్‌మెంట్లకు రెఫరెన్స్ అంశంగా మారిపోయింది. ఫీజులు, అడ్మిషన్స్, టీచర్ల నియామకాలు, సెలవులు, పాఠ్యాంశాలు, ప్రమాణాలు ఏవి తాము పాటించాల్సిన అవసరం లేదన్న ధీమాను కలిగిస్తున్నది. ఇందుకు తాజా ఉదాహరణగా హైదరాబాద్ నగరంలో కొనసాగుతున్న కార్పొరేట్ స్కూల్స్ యాజమాన్యాలు, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు వేసవి సెలవులు లేకుండా సమ్మర్ క్యాంపుల పేర అడ్మిషన్ల వేట సాగిస్తున్నవి.

అడ్మిషన్ల కోసం ఇల్లు ఇల్లూ తిరుగుతున్న ఓ మహిళా టీచర్‌కు మెట్లు దిగుతూ గర్భస్రావం కావడాన్ని వ్యాస రచయితగా నాదృష్టికి తేవడం, సీరియస్ అంశంగా ఇట్టి విషయంలో వెంటనే చర్యలు తీసుకొని విద్యార్థులకు, టీచర్లకు సెలవు ప్రకటించమని హైదరాబాద్ డిఇఒ గారిని కోరితే ఆయన 'మాకేం సంబంధం' అని దాటవేయడం కార్పొరేట్ యాజమాన్యాల ఆధిపత్యానికి, విద్యా వ్యవస్థ అధికారుల అలసత్వానికి నిదర్శనంగా మారింది.

ఇట్లాంటి వేర్వేరు యాజమాన్యాల్లో లక్షలాది రూపాయలు వసూలు చేసే కార్పొరేట్, టెక్నో ఐఐటి ఫౌండేషన్ స్కూల్స్ ముందు దిక్కు మొక్కు పర్యవేక్షణ, శిక్షణ కరువైన ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పట్ల అంతరాలను గుర్తించకుండా కేవలం పుస్తకాలను, సిలబస్‌ను మార్చడం ద్వారా ప్రమాణాలు మెరుగు కావని, మార్కులకు బదులు ఎబిసిడి గ్రేడులు నమోదు చేసినంత మాత్రాన విద్యార్థులపై ఒత్తిడి తగ్గిపోదని, అది ప్రభుత్వ పాఠశాలైనా, ప్రైవేట్ కార్పొరేట్ స్కూల్ అయినా ప్రభుత్వ యాజమాన్య విధానాలను, చట్టాలకు, ప్రజాకాంక్షలకు అనుగుణంగా అందరికీ ఒకే రకమైన విద్యా ఆ నాణ్యమైన విద్యను అందించడం కోసం మొదటగా నిర్బంధంగా ప్రభుత్వం అన్ని యాజమాన్యాల్లోని పాఠశాలల్ని ఒకే గొడుగు (ప్రభుత్వం) కిందకి తీసుకు రావాలి. ప్రభుత్వ ప్రైవేట్ యాజమాన్యాల్లోని టీచర్లకు, శిక్షణ నియమిత పని గంటలు, పరీక్షల గ్రేడులు, సెలవులు, పని దినాలు ఒకేలాగా ఉండేలా చర్యలు తీసుకోవాలి.

ప్రభుత్వ యాజమాన్యంలో ముందుగా ఎయిడెడ్, ప్రైవేట్, రెసిడెన్సియల్, మున్సిపల్ ఎస్‌సి, ఎస్‌టి, బిసి, వెల్ఫేర్, నవోదయ మోడల్, సక్సెస్ స్కూల్స్‌గా కాకుండా అన్ని పాఠశాలల్ని అనుసంధానం చేయాల్సి ఉంది.

పర్యవేక్షణ అధికారుల్ని పెంచాల్సి ఉంది. జిల్లా విద్యా శాఖాధికారి నుండి, మండల విద్యా శాఖాధికారులు కేవలం పర్యవేక్షణ, అకడమిక్ అంశాల్లో దృష్టి సారించాల్సి ఉంది. టీచర్లకు వేసవి వెకేషన్‌కు బదులుగా నిరంతర వృత్యాంతర శిక్షణలో సబ్జెక్ట్ పట్ల నూతన మెలకువలను అందించాలి. విద్యా రంగంలో కొనసాగుతున్న అపసవ్య ధోరణులకు, అవినీతికర కార్యక్రమాలకు, లంచగొండి విధానాలను నియంత్రించాలి.

విద్యా వ్యవస్థకు చికిత్స చేసేదెన్నడు?

పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు లేకపోవడం, ఉపాధ్యాయుల అలసత్వం, విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల వైపు మొగ్గుచూపడానికి, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా వ్యవస్థ పతనానికి కారణమని అంటున్నారు **రావుల రాజేశం**

సింప్లీ సిటింగ్ మంత్లీ గెటింగ్ ఉంటే సరిపోతుందా? విద్యార్థులకు చదువు చెప్పాల్సిన అవసరం లేదా? బెల్ అండ్ బిల్ వ్యవస్థకు ప్రభుత్వ ఉపాధ్యాయులు అలవాటు పడడం వల్ల విద్యా వ్యవస్థ నీరు కారిపోయి భావిభారత పౌరులు సర్కారు పాఠశాలంటే ఆమడ దూరం పరుగెత్తి పోతున్నారు. ప్రభుత్వం ప్రతినెల కోట్లాది రూపాయలు విద్యా వ్యవస్థకోసం ఖర్చు చేస్తున్నా ఆ నిధులన్ని కూడా బూడిదలో పోసిన పన్నీరు వలె మారాయి. పిల్లలకు విద్యాబుద్ధులు చెప్పి మంచి మార్గంలో తీర్చిదిద్దవలసిన ఉపాధ్యాయులు పాఠాలు చెప్పడానికి బద్ధకిస్తూ పాఠశాల సమయంలో ఇతర వ్యాపకాలపై దృష్టి బిగించి ఉపాధ్యాయ వృత్తికి మచ్చ తెస్తున్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలన్నింటికి పర్యవేక్షణ లోపం వల్ల బడిపంతుళ్లు ఆడిందే ఆట, పాడిందే పాటగా మారింది. కనీసం ఉపాధ్యాయులు ప్రార్థన సమయానికి పాఠశాల చేరుకోవడం గాని, పాఠశాల వేళలు ముగిసే వరకు బడిలో ఉన్న దాఖలాలు లేవు. ఆలస్యంగా వచ్చిన వారిని మందలించినవారు లేరు. జీతం కోత విధించిన సందర్భాలు లేవు. కొన్ని జిల్లాలలో వారానికొక్కసారి చుట్టపు చూపుగా వచ్చినప్పటికీ గైర్‌హాజరు గురించి ప్రశ్నించే నాథుడే లేడు. గాడితప్పిన వ్యవస్థను నియంత్రించవలసిన ప్రధానోపాధ్యాయులు, మండల విధ్యాధికారులు, ఉప విధ్యాధికారులు, విద్యాశాఖ అధికారులు బడికి డుమ్మా కొట్టే పంతుళ్లతో కుమ్మక్కై విద్యా వ్యవస్థకు మచ్చ తెస్తున్నారు.

పనిచేసే గ్రామంలో నివాసం ఉంటున్నట్లు దొంగ ధృవీకరణ పత్రాలను సమర్పించి ప్రభుత్వ ఖజనాకు గండి పెడుతున్నప్పటికి పట్టించుకునే వారు లేరు. కొన్ని ఏండ్ల క్రితం వివిధ జిల్లాల్లో బడికి డుమ్మా కొట్టి దొంగ సంతకాలు పెట్టుకున్న స్కూల్ ఇంచార్జీ గురించి విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు వెళ్లినా ఆయన పట్టించుకోలేదంటే వ్యవస్థ ఎంత భ్రష్టు పట్టి పోయిందో తెలుస్తుంది. కొన్ని గ్రామాల్లో పాఠాలు చెప్పవలసిన ఉపాధ్యాయుడు, సహచర మహిళా టీచర్లపై కన్ను వేసి సస్పెండ్ అయ్యాడంటే కొందరి ఉపాధ్యాయుల ఉద్దేశం విద్యాభోధన కాదని తెలుస్తుంది. నెలనెలా టంచన్‌గా సర్కార్ జీతాన్ని పొందుతూ సర్కార్ విద్యార్థులకు పాఠాలు చెప్పకుండా ప్రైవేట్ పాఠశాలల్లో పాఠాలు చెప్తూతూ అదనపు జీతాన్ని పొందుతూ వృత్తికి ద్రోహం ఇంకొందరు ఉపాధ్యాయులు చేస్తున్నారు. మరికొందరైతే రియల్ ఎస్టేట్, భీమా ఏజెంట్, వాస్తు కన్సల్టెంట్, బ్యూటీ పార్లర్ తదితర బిజినెస్‌లలో పూర్తి కాలాన్ని కేటాయిస్తున్న, పర్యవేక్షణ అధికారులు పట్టించుకోవడం లేదు.

రాష్ట్రంలో చాలా మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు బినామీ పేర్లతో ప్రైవేట్ స్కూళ్ల యాజమానులుగా అవతారం ఎత్తి నెలల తరబడి సర్కార్ విధులకు ఎగనామం పెట్టి యథేచ్ఛగా, నిబంధనలకు విరుద్ధంగా సర్కార్ కొలువులో కొనసాగుతున్నారు, సర్కార్ టీచర్లే ప్రైవేట్ పాఠశాలను నిర్వహిస్తున్నారు. ప్రతి ఏటా సర్కార్ పాఠశాలకు విద్యార్థులను ఆకర్షించడానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడిసంబరాలు కార్యక్రమాన్ని మొక్కుబడిగా నిర్వహించారు. కొన్ని పాఠశాలల్లో విద్యార్థులు చేరకున్నా అబద్ధపు ప్రకటన చేసి ప్రధానోపాధ్యాయులు ఆబాసు పాలవుతున్నారు. ఎవరు పాఠశాలల్లో చేరకముందే ప్రకటన చేసి బడిసంబరాల పరువును తీశారు. ఇలా అన్ని ప్రాంతాల్లో బడిబాట కార్యక్రమం విఫలమైనది. మరికొంత మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు ప్రైవేట్ పాఠశాలలు ఇచ్చే

జిల్లా విద్యాధికారులే ‘ఏసిబి’లకు లక్షల్లో పట్టుబడి, మెడికల్ రీయంబర్స్‌మెంట్ కేసుల్లో, ఆర్‌వీఎం, ఎస్ఎస్ఏ నిధుల్ని కైవసం చేసుకోవడంతో అధికారులు కొందరు ప్రధానోపాధ్యాయులు, నకిలీ సర్టిఫికెట్స్‌తో ప్రమోషన్స్, పైరవీలతో బదిలీలు కొనసాగకుండా చర్యలు తీసుకోవాలి.

పాఠశాలల్లో పనిచేస్తున్న టీచర్ల పిల్లలకు మెరుగైన విద్య పొందే సౌలభ్యం, రాజకీయ నాయకులకు, అధికారులకు, వాళ్ల వాళ్ల స్థాయిల్ని బట్టి ఆయా పాఠశాలల్లో చేర్చే వెసులుబాటు లేకుండా, ఆ ప్రాంత నాయకుడైనా, అధికారైనా, ఇంట్లో పనిమనిషి బిడ్డైనా స్థానికంగా అందుబాటులో ఉండే ప్రభుత్వ పాఠశాలలోనే చదివే ‘నైబర్‌హుడ్’ విద్యా పాఠశాల విధానాన్ని, అందరూ కులం వల్లనో, మతం వల్లనో, జండర్ వల్లనో వేర్వేరు యాజమాన్యాల్లో కాకుండా పేద, ధనిక వ్యత్యాసం లేని ‘కామన్ స్కూల్’ విధానాన్ని రూపొందించి అమలు చేయాలి. ఇట్లాంటి విధానపరమైన నిర్ణయాలతో పాటు పాఠశాలలన్నిటికీ మంచినీళ్లు, మరుగుదొడ్లు, తరగతికో గది, టీచరు, పొద్దున పాలు, టిఫిన్, సాయంత్రం చిరుతిండితో పాటు బడిలో భద్రతగల ప్రదేశంగా, పర్యావరణం, ఆటలు, పాటలు, కథలు, సాహిత్యం అన్నీ కలిగిన సమాజాన్ని తీర్చిదిద్దే వనరుల కేంద్రంగా పాఠశాలను మార్చాల్సి ఉంది.

అట్లా మారిన పాఠశాలలో మారిన పాఠ్యాంశాలతో మారిన బోధన పద్ధతులతో మారాల్సిన ప్రభుత్వ విధానాలు, సంస్కరణలు అన్నిటికంటే ముఖ్యంగా తమ సుఖప్రదమైన జీవితానికి కారణమైన పాఠశాల విద్యార్థుల భవిష్యత్‌ను రూపొందించడం ప్రథమ కర్తవ్యంగా స్వీకరించగల ఉపాధ్యాయ శిక్షణతో కూడిన ‘గ్రేడులు’ మాత్రమే నిజమైన ఫలితాలు రావడానికి దోహదపడతాయి. లేకుంటే ఎబిసిడి గ్రేడుల్లో భావితరం నలిగిపోతూనే ఉంటుంది.

(రచయిత కన్వీనర్, తెలంగాణ టీచర్స్ ఫోరం) వీ

జన్యుమార్పిడి పంటలు జనం కోసం కాదు

జన్యు మార్పిడి పంటల వల్ల దేశంలో ఉన్న చిన్న, సన్నకారు రైతాంగంతో పాటు అనేక మంది రైతుకూలీల బతుకులు రోడ్డునపడే అవకాశం ఉందని అంటున్నారు ఎం. నాగమణి

సమగ్రమైన నియంత్రణా వ్యవస్థలులేని మన దేశంలో జన్యు మార్పిడి పంటలకు అనుమతినిస్తూ వ్యవసాయ రంగానికి, దేశీయ విత్తన ఉత్పత్తికి మృత్యు ఘంటికను ప్రయోగించింది యుపిఎ - 2 ప్రభుత్వం. ఈ తరహా పంటలపై క్షేత్రస్థాయి ప్రయోగాలను పదేళ్లపాటు నిషేధించాలని సర్వోన్నత న్యాయస్థానం నియమించిన నిపుణుల సంఘం కూడా అభిప్రాయపడింది. మొన్నీమధ్య హైదరాబాద్‌లో జరిగిన ప్రపంచ వ్యవసాయ సదస్సు సందర్భంగా పౌర ప్రజాస్వామిక శక్తులు, వ్యవసాయ రంగ నిపుణులు జన్యుమార్పిడి పంటలకు అనుమతి ఇవ్వరాదని ఆందోళన వెలుబుచ్చారు. కానీ, యుపిఎ - 2 ప్రభుత్వానికి ఇలాంటి హితబోధనలు తలకెక్కలేదు. మరికొన్ని రోజుల్లో తాను అధికారం నుంచి వైదొలగక తప్పదని తెలిసి అత్యంత కీలకమైన జన్యు మార్పిడి పంటల విషయంలో హడావుడి నిర్ణయం తీసుకుంది. ఆ పంటల క్షేత్రస్థాయి ప్రయోగాలకు అనుమతినిస్తున్నట్లు ప్రకటించింది.

ప్రభుత్వ ఆధ్వర్యంలోని జన్యు సాంకేతిక అనుమతుల సంఘం (జిఇఎపి) గోదుమ, వరి, మొక్కజొన్న, పత్తితో సహా 11 పంటల క్షేత్రస్థాయి ప్రయోగాలకు పచ్చజెండా ఊపింది. జయంతి నటరాజన్‌ను తప్పించి, పర్యావరణ శాఖను, చమురుశాఖ మంత్రి వీరప్పమొయిలీకి కట్ట బెట్టిన తర్వాత లక్షల కోట్ల రూపాయల విలువైన 300 ప్రాజెక్టులకు అనుమతులు లభించాయి. ఆ పరంపరలో ఇది మరొకటి. ఆ తరహా పంటల ప్రయోగాలపై దేశంలోని శాస్త్రవేత్తల మధ్య ఏకాభిప్రాయం లేదని, వాటివల్ల చేకూరగలదనుకునే నష్టాన్ని నిరోధించడానికి లేదా కనీసం అంచనా వేయడానికి అవసరమైన ప్రోటోకాల్స్ ఇంకా అమల్లోకి రాలేదని, కనుక అనుమతులు సాధ్యం కాదని జయంతి నటరాజన్ అప్పట్లో చెప్పారు. అంతేకాదు సుప్రీంకోర్టు ముందు పెండింగ్‌లో ఉన్న ప్రజా ప్రయోజన వాజ్యం సంగతి తేలాకే ఈ విషయంలో ముందడుగు వేయాలనీ నిర్ణయించారు.

పర్యావరణశాఖ మంత్రిగా ఉన్న జయంతి నటరాజన్‌ను కాదని వీరప్పమొయిలీని అప్పగించినంత మాత్రాన ఈ పరిస్థితుల్లో వచ్చిన

కమీషన్లకు కక్కుర్తి పడి ప్రతిభావంతులైన ప్రభుత్వ విద్యార్థులను ప్రైవేట్ పాఠశాలలకు పంపిస్తూ బడి సంబరాల కార్యక్రమాన్ని తూట్లు పొడుస్తున్నారు. రెండు సంవత్సరాల క్రితం కరీంనగర్ జిల్లా, హుజురాబాద్ ఉప విద్యాధికారి 14 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు ప్రైవేట్ పాఠశాలలో పాఠాలు బోధిస్తున్నందుకు షోకాజ్ నోటీస్ జారీచేసిన విషయం అందరికి తెలిసినదే. కాని ఇప్పటి వరకు ఎవరిపై చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. కొన్ని ప్రభుత్వ స్కూళ్లలో మధ్యాహ్న భోజన పథకం పూర్తిగా విఫలమైంది. ప్రభుత్వ స్కూళ్లలో మధ్యాహ్న భోజన బియ్యాన్ని అమ్ముకొని నిధులు దిగమింగిన ప్రధానోపధ్యాయులపై రెవెన్యూ అధికారులు విచారణ జరిపించి నివేదికను పైఅధికారులకు పంపిస్తున్నారు. మధ్యాహ్న భోజన నిర్వాహకులను బెదిరించి ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజనాన్ని పాఠశాలలో తింటూ విద్యార్థులు లేకున్నా ఉన్నట్లుగా హాజరు వేస్తున్నారు. మధ్యాహ్న భోజన నిర్వాహకులు, ప్రధానోపాధ్యాయులు, ఎంఇవోలు కుమ్మక్కై పేద విద్యార్థులకు అందవలసిన బుక్కెడు అన్నాన్ని అందకుండా చేస్తున్నారు. నిధుల పంపకాలలో చెరిసగం చొప్పున తీసుకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయి. పాఠశాలలో తరగతి గదులు, మరుగుదొడ్లు, కంప్యూటర్ ల్యాబ్, ల్యాబోరేటరీలు వంటి మౌలిక సదుపాయాలు లోపించడంతో ప్రభుత్వ పాఠశాలలు పాడుబడిన బూతు బంగ్లాలను తలపిస్తున్నాయి. ప్రభుత్వం విద్యార్థులకు ఉచిత పుస్తకాలు, ఉచిత దుస్తులు, ఉచిత మధ్యాహ్న భోజనం తదితర సదుపాయాలను కల్పిస్తున్నప్పటికీ అది ఏమాత్రం ముందుకు సాగడం లేదు. ఎలాంటి రాయితీలు లేని ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరగడానికి కారణం సర్కార్ ఉద్యోగులపై పర్యవేక్షణ లోపించడమేనని చెప్పవచ్చును.

పరిష్కార మార్గాలు

ప్రభుత్వ ఉపాధ్యాయుల పనితీరుపై ప్రభుత్వం ప్రతి మూడు నెలల కొకసారి ప్రత్యేక పర్యవేక్షణ ద్వారా సమీక్షించి తగిన చర్యలు తీసుకోవాలి. సకాలంలో సిలబస్ పూర్తి చేయని ఉపాధ్యాయులపై తగిన చర్య తీసుకొని వేతనంలో కోత కూడ విధించాలి. పాఠశాల పని వేళల్లో దుమ్మా కొట్టే ఉపాధ్యాయులపై ప్రత్యేక నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసి తప్పు చేసిన వారిని కఠినంగా శిక్షిస్తే ఇతరులు కూడ అలాంటి తప్పు చేయకుండా ఉంటారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు ప్రైవేట్ పాఠశాలలో బోధిస్తే అతన్ని సర్వీసు నుండి డిస్మిస్ చేయాలి. ప్రభుత్వ పాఠశాలలో ఉన్న అసౌకర్యాలను తొలగించి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలవైపు ఆకర్షించే విధంగా ప్రణాళిక రూపొందించాలి. ప్రతి పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్, సైన్స్‌ల్యాబ్ ఏర్పాటు చేయాలి. ప్రతి నెల క్రమం తప్పకుండా రాత పరీక్షలు నిర్వహించి ఫలితాలు ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి అందజేయాలి. ప్రతివారం మండల విద్యాధికారి పాఠశాలలను తనిఖీ చేసి టీచింగ్ చేయని టీచర్లపై కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న ఉచిత పుస్తకాలు, భోజనం, దుస్తులు వగైరా పూర్తి స్థాయిలో విద్యార్థులకు అందేవిధంగా విద్యాధికారులు చూడాలి.

(రచయిత ఉపాధ్యాయులు) వీ

మౌలికమైన మార్పేమిటి? ఆమె ఈ నిర్ణయం తీసుకున్నాక ప్రభుత్వ పరంగా తీసుకున్న చర్యలేమిటి? కొత్తగా ఎలాంటి నియంత్రణ వ్యవస్థలు అమలులోకి వచ్చాయి? ఈ ప్రశ్నల్లో వేటికీ యుపిఎ – 2 ప్రభుత్వం దగ్గర సమాధానాలు లేవు. జన్యుమార్పిడి పంటల అవసరం గురించి మాట్లాడేవారు ఆహారభద్రతకు అది అత్యంత అవసరమని వాదిస్తారు. క్రిమికీటకాదులనూ, భూసార క్షీణతను తట్టుకునే పంటల వల్ల ఉత్పత్తి గణనీయంగా పెరుగుతుందని పైపెచ్చు ఉత్పత్తి వ్యయం ఎంతగానో తగ్గుతుందని వారంటారు.

మరో పదిహేనేళ్లలో ఆహార అవసరాలు రెట్టింపు కావొచ్చు గనుక జన్యు మార్పిడి పంటలు తప్ప ఈ దేశంలో ప్రత్యామ్నాయం లేదన్నది అలాంటివారి వాదన. కానీ మనదేశంలో ఆహార భద్రతకు ఏర్పడిన ప్రమాదం ఏమీలేదని ప్రభుత్వం నియమించిన అనేక అధికారిక కమిటీలే గతంలో స్పష్టం చేశాయి. పైగా మన దగ్గర ఏ పంటను ఎలా పండించాలో తెలియజెప్పే లేబిలింగ్ వ్యవస్థ అమలులో లేదు. అలాగే జీవ సాంకేతిక నియంత్రణ వ్యవస్థలూ లేవు. వీటన్నిటిని విస్మరించి ఎన్నికల ముందు బహుళజాతి కంపెనీల ప్రయోజనాలే పరమార్థ మన్నట్లు ప్రభుత్వం అడుగులేస్తున్నది. కనీసం మన పార్లమెంటరీ కమిటీ చెప్పిందేమిటో చూద్దామన్న ఆసక్తిని కూడా ప్రదర్శించడం లేదు.

పార్లమెంట్ అంటే ప్రజాస్వామ్య ఆలోచన విధానానికి ప్రతీక. ప్రజలకు సంబంధించిన సర్వరక్షణ కలిగించే శక్తివంతమైన వ్యవస్థ అది. కానీ వాస్తవంగా సూక్ష్మంగా పరిశీలిస్తే ఇవేమి ఊహించనివి, ఊహించలేనివేం కావు. ప్రజాస్వామ్యమని, సుపరిపాలన సర్వసత్తాక పార్లమెంట్ గణతంత్ర రాజ్యాంగ వ్యవస్థ అనే పేర్లతో మన జుట్టంతా తీసుకెళ్లి బహుళజాతి కంపెనీల చేతిలో పెట్టాక మనం ఎప్పుడో నిస్సహాయులం అయి పోయాం. ఒకసారి ఏర్పడ్డాక దాని పరిధి నుండి తప్పించుకోలేని గుత్తాధికారాలు కట్ట బెట్టిన ఏ వ్యవస్థ అయినా ఇలాగే ప్రవర్తిస్తుంది.

దేశంలో ఆహార సాగు వ్యవస్థలకు జన్యుమార్పిడి పంటలు విఘాతం కలిగిస్తాయి. గ్రామీణ జీవనోపాధి మార్గాలు దెబ్బతింటాయి. ఇది కుటుంబ ఆహార భద్రతకు దోహదపడదు. జన్యుమార్పిడి పంటల్ని ఒకసారి సాగుచేస్తే అలాంటి చోట తిరిగి మామూలు సేద్యం అసలే సాధ్యపడదు. నేలను సారవంతంగా ఉంచి, పంటపోలాలకు మేలు చేసే కోటానుకోట్ల సూక్ష్మజీవులు జన్యు మార్పిడి విత్తనాల వల్ల మరణిస్తాయి. పర్యావసానంగా భూసారం క్షీణించి కొన్నాళ్లకు పంట దిగుబడి కూడా తగ్గిపోతుంది. దేశంలోని రైతాంగంలో 80 శాతం పైగా మంది, సన్న చిన్నకారు రైతులు జన్యు మార్పిడి పంటల మూలంగా రోడ్డునపడే ప్రమాదం ఉంది. పార్లమెంటరీ కమిటీ నివేదిక వెలువరించిన విషయాల్ని గానీ, సుప్రీంకోర్టు నియమించిన నిపుణుల సంఘం మాటలు గానీ, యుపిఎ – 2 ప్రభుత్వం పెడచెవిన పెట్టడం ఆధునిక రాజకీయాల మౌలిక స్వభావమే. ప్రజలను విడదీయడం, ఒకరిని బూచిగా చూపి ఇంకొకరిని చేరదీసి, ఒకర్ని కొట్టి ఇంకొకరికి పెట్టి, ఆ క్రమంలో గుట్టు చప్పుడు కాకుండా కొంత భాగం స్వంతానికి లాగించేయడమే రాజకీయం. జన్యుమార్పిడి పంటల విషయంలో కూడా యుపిఎ – 2 ప్రభుత్వం పై వైఖరినే అవలంభించింది. సామ్రాజ్యవాద కంపెనీల ప్రయోజనాలు ఈడేర్చడంలో భాగంగానే జన్యు మార్పిడి పంటలపై క్షేత్రస్థాయి ప్రయోగాలకు అనుమతి ఇచ్చింది. ఈ క్రమంలో భారత రైతాంగం ఏమైపోయినా తనకేమి పట్టనట్టు వ్యవహరిస్తుంది.

ఆదివాసుల వ్యవసాయ పద్ధతులు చాలా వరకు సుస్థిరమైనవి. లాభాపేక్ష కోసం, మార్కెట్ కోసం పంటలను పండించరు. వారి జీవన విధానం, విలువలు ప్రకృతికి అనుకూలంగా ఉంటాయి. అయితే ఆధునిక పోకడలు, జన్యు మార్పిడి పంటలు విత్తనాలు వస్తున్న క్రమంలో వ్యవసాయ పద్ధతులు కూడా మార్పు చెందుతున్నాయి. అదే సమయంలో అందుకు అవసరమయ్యే మద్దతు ప్రభుత్వం నుండి రానప్పుడు ఆదివాసేతర ప్రాంతాల్లో మాదిరిగా వ్యవసాయం సంక్షోభ భరితంగా మారుతుంది. ఈ క్రమంలో ఎక్కువగా వ్యవసాయ భారాన్ని మోస్తున్న మహిళలకు అనేక రకాలుగా మద్దతు అవసరమవుతుంది.

జన్యుమార్పిడి పంటల ప్రయోగాలకు ఏడేళ్ల క్రితం అనుమతులు ఇచ్చినపుడు సర్వోన్నత న్యాయ స్థానం పలు సూచనలు చేసింది. జీవ భద్రతతో సహా పలు అంశాల విషయంలో జాగ్రత్తలు తీసుకోమని చెప్పింది. కానీ, ఆచరణలో అవన్నీ సరిగా అమలు కాలేదు. అసలు జిఇఎసిలో ప్రయోగశాలే లేదని, ఏ కంపెనీ, ఆ కంపెనీ ప్రయోగాల తర్వాత తనకుతాను కితాబిచ్చుకున్నది. వాస్తవం ఇదికాగా ఇప్పుడు 11 పంటల ప్రయోగాలకు అనుమతిలిస్తూ జిఇఎసి కొన్ని షరతులు విధించింది. ప్రయోగాలకు ముందు ఆయా రాష్ట్ర ప్రభుత్వాల అనుమతులు తీసుకోవాలన్నది ఆ షరతుల్లో ఒకటి. జిఎం పంటల ప్రయోగాలు ఎక్కడో గ్రీన్ హౌస్‌లోనో, గ్లాస్ హౌస్‌లోనో జరగవు. బహిరంగ వ్యవసాయ క్షేత్రాల్లోనే ఈ ప్రయోగాలు జరుగుతాయి. కనుక పర్యావరణంపై తీవ్ర ప్రభావం పడుతుంది. రైతాంగ పశుసంతతికి, ఆరోగ్యాలకు హాని కలిగిస్తుంది. గ్రామీణ వ్యవసాయ రంగాన్ని, వ్యవసాయ కూలీలను ఆయా రంగాలపై ఆధారపడి జీవిస్తున్న దళిత, ఆదివాసులను తీవ్రంగా నష్టపరిచే ప్రమాదం ఉంది. దీనికితోడు ఆయా ప్రయోగాల పర్యవేక్షణ, పర్యావరణంపై ఆ ప్రయోగాలు చూపిస్తున్న ప్రభావం వంటి అంశాలను అధ్యయనం చేసేందుకు అవసరమైన ఏర్పాట్లేమీ లేవు. జన్యు మార్పిడి పంటలకు సంబంధించిన ప్రజా ప్రయోజన వాజ్యంపై సర్వోన్నత న్యాయ స్థానంలో వచ్చే నెలలో ఎటూ విచారణ ఉంది. ఈలోగానే ఆదరా బాదరగా జిఇఎసి ఈ నిర్ణయం తీసుకోవడంలోని అంతర్యమేమిటో అర్థం కాదు. మన ప్రజల అవసరాలు, మన ప్రాధాన్యతా కాక, సామ్రాజ్యవాద బహుళజాతి సంస్థల ప్రయోజనాలే ముఖ్యమన్నట్లు వ్యవహరిస్తున్నాయి.

(రచయిత ఆదివాసి ఉద్యమ కార్యకర్త) వీ

రచయితలకు సూచన : *తక్షణ, సమకాలీన అంశాలపై రచనలు చేసి ఆ సంచికలోనే రావాలనుకొనే రచయితలు 20వ తేదీ లోగా పంపగలిగితేనే మరుసటి నెల సంచిక కోసం పరిశీలించడం సాధ్యమవుతుంది. ఆ తరువాత వచ్చిన రచన, అంశం ఎంత ముఖ్యమైనదైనా పరిశీలించడం, ముద్రణకు సిద్ధం చేయడం అసాధ్యమవుతుంది. రచయితలు గుర్తించగలరు. – సం.*

కోస్తా తీరం కల్లోల సాగరం

పాలకులు అభివృద్ధి పేరుతో కోస్తా తీర ప్రాంతంలో భూములను, సంపదలను, జలవనరులను బహుళ జాతి కంపెనీలకు ధారదత్తం చేస్తూ, అక్కడి ప్రజల జీవనోపాధిని కొల్లగొడుతున్నారని అంటున్నారు ఇక్బాల్ ఎంజి

ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా మత్స్యకారుల సంక్షేమాన్ని కాంక్షించడం కనీస కర్తవ్యం. అయితే ప్రస్తుతం నెలకొని ఉన్న పరిస్థితులు మత్స్యకారుల బతుకుల్లో సంక్షోభ సునామి సృష్టించబోతున్నాయి. శ్రీకాకుళం మొదలు నెల్లూరు వరకు తీరం వెంబడి 972 కిలోమీటర్ల పరిధిలో ఏర్పాటు చేయబోతున్న కోస్టల్ కారిడార్ సునామి ఈ సంక్షోభానికి తెరతీయబోతోంది. ఈ కారిడార్ పట్ల తీర ప్రాంత పల్లెకారుల్లో నెలకొన్న తీవ్ర వ్యతిరేకత కారణంగాను విశాఖ, తూర్పు గోదావరి జిల్లాల్లోనే 603 చదరపు కిలోమీటర్ల పరిధిలో 1.5 లక్షల ఎకరాలలో పెట్రోకెమికల్ కారిడార్ నిర్మాణానికి తలకెత్తుకున్న బహుళజాతి పెద్దన్నలకు ధారాదత్తం చేయడానికి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసుకుంటోంది. అందుకు ముందస్తుగా జపిస్తున్న మంత్రమే కారిడార్ అభివృద్ధి. ప్రస్తుతం తన అవసరాలన్నీ తీరేదాక తీర ప్రాంత పల్లెకారులకు, సమీప గ్రామ ప్రజానీకానికి ప్రభుత్వం వెన్నపూస మీద వెంట్రుక తీస్తున్న సుతిమెత్తగా బోధపరుస్తున్న మాటలలో ఆంతర్యం, పరమార్థం, వాస్తవ పరిస్థితులకు భిన్నమైనది. అవసరం తీరిన తర్వాత బాధితులంతా బోడి మల్లయ్యలు కానున్నారని యావత్ తీర ప్రజానీకం గుర్తించాలి.

ఈ కారిడార్ సునామి ఫలితంగా తీర ప్రాంత ప్రజానీకం భవిష్యత్తు అంధకారం కానున్నదని భూములు, జలసంపదల పరిస్థితిని బట్టి తెలుస్తుంది. బ్యాంకులు తనఖాలలో ఉన్న భూములుగాని, ఇళ్లుకాని, సకాలంలో రుణాలు చెల్లించకపోతే ఆ కొద్దిపాటి లోటుకే ప్రభుత్వం మునిగిపోయినట్లుగా నోటీసులు, ఆస్తుల జప్తులకు పాల్పడింది. అలాంటిది ప్రభుత్వానికి ఏమాత్రం ఆదాయం లేకపోయినా, కేవలం తమ స్వార్థ ప్రయోజనాల కోసం ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు, భద్రతకు ఏమాత్రం ఉపకరించని ప్రత్యేక ఆర్థిక మండళ్ల ఏర్పాటుకు లక్షల ఎకరాల అత్యంత విలువైన భూమిని, జల వనరులను స్వదేశీ, విదేశీ గుత్త పెట్టుబడిదారులకు ఉచితంగా ధారాదత్తం చేయడానికి సంకల్పించడంలో పరమార్థం ఏమిటి? అభివృద్ధి ఎవరికి? ప్రజలకు చెందని, ప్రజలకు సంబంధం లేని అభివృద్ధి ఎవరికోసం? కోస్టల్ కారిడార్‌లో భాగంగా ఏర్పాటుకానున్న 70 ప్రత్యేక ఆర్థిక మండళ్ల కోసం 8,144 హెక్టర్లలో నెలకొల్పబోయే ఫార్మ పార్కులు, రసాయన పరిశ్రమలు, ఇండస్ట్రియల్ పార్కులు, లెదర్ పార్కులు, భారీ విద్యుత్ కేంద్రాలు, పోర్టులు, (ఓడరేవులు) సుగంధ ద్రవ్యాల పరిశ్రమల వలన 25 లక్షల ఉద్యోగాలు లభిస్తాయని పాలకులు ఊదరగొడుతున్న దాంట్లో వాస్తవం ఎంత? చంద్రబాబు కూడా సాఫ్ట్‌వేర్ కంపెనీల కోసం కట్టిన హైటెక్ సిటీ ప్రస్తుత పరిస్థితి ఏమిటి? హైటెక్ సిటీలో లక్షల్లో ఉద్యోగవకాశాలు కల్పిస్తామని చెప్పి కనీసం వేలల్లో అయినా ఉద్యోగాలు కల్పించలేకపోయిన పరిస్థితికి జవాబుదారీ ఎవరు? అలాగే నెల్లూరు జిల్లాలో మాంబంటు గ్రామంలో చైనా ఏర్పాటు చేసిన అపాచీ చెప్పుల కంపెనీలో నియమించబడిన 7 వేల మంది కార్మికుల్లో స్థానికంగా భూములు కోల్పోయిన రైతులు పొందిన ఉద్యోగాలు కేవలం 250 మాత్రమే. ఈ వాస్తవాల వెలుగులో ప్రభుత్వం చేస్తున్న లక్షల ఉద్యోగాల ప్రచారంలో నిజమెంత? ప్రజల ఆస్తులను, సామాజిక సంపదను (భూగర్భ, జలవనరులు) అప్పనంగా గుత్త పెట్టుబడిదారులకు కట్టబెట్టడానికి జరుగుతున్న ప్రయత్నాలను కారిడార్ ప్రాంత ప్రజానీకం, మత్స్యకారులు సమైక్యంగా నిలువరించాలి. లేని పక్షంలో సమీప భవిష్యత్తులో సంభవించే విపరీత పరిణామాలకు పాలక పక్షాలు ఏమాత్రం బాధ్యత వహించబోవు. అంతా బాగానే ఉంటుందనే ఒక సానుకూల వాతావరణం సృష్టించడానికి సెజ్‌లకు అనుకూలంగా పత్రికల్లో కొంత మంది మేధావులు చర్చిస్తున్నట్లు చూపుతున్నారు. అదంతా నిజం కాదు. ఇంకా చెప్పాలంటే, పరవాడ మండలంలో ఉన్న సింహాద్రి ఎన్‌టిపిసి కర్మాగారం నుండి వెలువడే పారిశ్రామిక వర్థాల వల్ల రిడ్లె తాబేళ్లు మృతి చెందిన ఉదంతం, 2004 – 2005 ఆర్థిక సంవత్సరంలో ఎగుమతి చేసిన చేపలు, రొయ్యల్లో రసాయనిక అవశేషాలు ఉన్నాయన్న నెపంతో తిప్పి పంపిన సందర్భాన్ని గుర్తు చేసుకుంటే మంచిది. పై నష్టాన్ని దానికి కారణమైన పారిశ్రామిక వేత్తలు కానీ, ప్రభుత్వం కానీ భరించలేదు. వారిని ఆదుకునే ప్రయత్నం కనీసం మాత్రంగానైనా చేయలేదు. అంటే ఏది జరిగినా భరించాల్సింది ప్రజలే. ఒకవేళ వాటిని తినాల్సివస్తే ఆరోగ్య ప్రమాద పరిస్థితులలో సహా! ఎడా పెడా అనుమతులతో ఇష్టమొచ్చిన రీతిలో బడా పారిశ్రామిక వేత్తలకు కట్టబెట్టే అమూల్యమైన భూగర్భ, జల వనరుల కారణంగా జనజీవన చిత్రాలు చిన్నాభిన్నమైనా పాలకులకు పట్టదు. ఆధునిక వసతులతో అత్యంత సుందరమైన రహదారి భవన సముదాయాలే అభివృద్ధికి చిహ్నమని భావిస్తున్న వారికి రత్న, మణి, మాణిక్య, సమానమైన జన సముదాయాల సామాజిక, నైతిక, సంప్రదాయ జీవన విలువలు, అర్థం కావు. ఎదుట కళ్లకు సంక్షేమ పథకాల పచ్చకళ్లజోళ్లు కట్టి వెనుక నుంచి జీవనాడులను పిండుతున్న వైనం ఎవరికీ అర్థం కావడంలేదు.

ఇకపోతే చివరగా చిన్న ఉదంతం, ఇది మనదేశానికి సంబంధించింది కాకపోవచ్చు. ప్రస్తుత సందర్భానికి సరిపోలినదీ కాకపోవచ్చు. సమీప భవిష్యత్తులో సంభవించ గల ఉపద్రవంగా కూడా భావించనక్కర్లేదు. అయినప్పటికీ, ఒకసారి పరిస్థితులు చేజారితే, అదుపు

పోలీసు వ్యవస్థ - కోర్టులు - జైళ్లు

***దేశంలో దాదాపుగా 70 శాతం కేసులు బాధితులు మామూళ్లు ఇవ్వకోనో, లేదా రాజకీయ నాయకుల మెప్పు పొందడానికో నమోదు చేసిన కేసులే అయి ఉంటాయని అంటున్నారు* చిమ్మె జాన్ బర్నబాస్**

భారతదేశంలో నానాటికి దిగజారుతున్న మానవ విలువలను, రాజ్యాంగ యంత్రాంగంలోని ప్రధాన భాగాలైన 1. శాసన వ్యవస్థ 2. కార్యానిర్వాహక శాఖ 3. న్యాయశాఖ ఈ మూడింటిలో 'భారత పౌరుడు' ఏ విధంగా ఈ చక్రబంధంలో ఇరుక్కొని అమానవీయతను ఎదుర్కొంటున్నాడో ప్రస్తుతం నడుస్తున్న 'ప్రపంచీకరణ' విష వలయంలో పరిశీలిద్దాం.

భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 నుంచి 32 వరకూ 'ప్రాథమిక హక్కులు' (పౌర హక్కులు) గురించి విపులంగా వివరించింది. అనగా ఆ హక్కులకు భంగం కలిగితే వాటిని ఏవిధంగా పరిరక్షించుకోవాలో కూడా వివరించింది. ఆర్టికల్ 32 ద్వారా సుప్రీం కోర్టులో 'రిట్' వేయడం ద్వారా లేదా రాష్ట్ర హైకోర్టులో ఆర్టికల్ 226 ద్వారా మనం న్యాయం కోరవచ్చు. అయితే ఇక్కడ వచ్చిన సమస్య ఏమిటంటే, ప్రస్తుతం ఉన్న 'పోలీసు వ్యవస్థ' అన్యాయంగా, అమానవీయంగా, మారుమూల గ్రామాలలోని సామాన్య ప్రజలపై, పౌరులపై అక్రమ కేసులు బనాయించి, కోర్టుల ద్వారా వారిని నిర్బంధించి, జైళ్లలో మగ్గుతున్న వారి 'పౌర హక్కుల'ను ఎవరు కాలరాస్తున్నట్లు? అనగా ఈ రాజ్యాంగ పరిధిలోని 'పోలీసు వ్యవస్థ' అధికారంలో ఉన్న పార్టీల చెప్పు చేతల్లో పనిచేస్తూ, అన్ని హక్కులనూ ఉల్లంఘిస్తూ, తమకిష్టం వచ్చినట్లు పౌరులను అక్రమంగా నిర్బంధిస్తూ, కేసులు నమోదు చేసి, కోర్టులకు తీసుకొచ్చి, కోర్టుల ఎదురుగా హాజరుపరిచిన సమయంలో, ఇప్పుడున్న న్యాయాధికారులలో (మెజిస్ట్రేట్) చాలా మంది కనీసం నిందితులతో 'మిమ్మల్ని పోలీసులు హింసించారా?' ఎన్ని రోజుల కిందట అరెస్ట్ చేశారు? మీ రక్త సంబంధికులకుగానీ, స్నేహితులకు గానీ సమాచారమిచ్చారా? మీకు న్యాయవాదిని పెట్టుకునే హక్కు ఉంది. డబ్బులు లేకపోతే, 'కోర్టే' న్యాయవాదిని నియమిస్తుంది అంటూ (లోక్ అదాలత్ న్యాయవాదులు ఉంటారు) కనీస మానవీయ కోణంలో ఈ రోజు ఏ న్యాయాధికారి వ్యవహరించడం లేదు. అంతే కాకుండా పోలీసులు ఏమి రాస్తే అదే 'కరెక్ట్' అని భావిస్తూ, దానిలో ఏమైనా లోపాలుంటే, వీరే పనిచేస్తూ, పోలీసులపై ఏమాత్రం చర్యలు తీసుకోకుండా, లేదా పై అధికారులకు ఫిర్యాదు చేయకుండా, పోలీసులకు వత్తాసు పలుకుతున్నారు.

ఒక వైపు పోలీసు అధికారులు, మరోవైపు న్యాయాధికారులు అమానవీయంగా ప్రవర్తిస్తూ, ప్రజల పౌర, ప్రజాస్వామిక హక్కులను అడుగడుగునా కాలరాస్తున్నారు. అనగా 'సామాన్య పౌరుడు' ఈ అమానవీయతను ఏవిధంగా వ్యక్తం చేయగలడు? అంతేకాకుండా కోర్టుల ద్వారా 'రిమాండ్'కు తరలించబడిన నిందితులు జైళ్లలో మరో రకమైన 'మానసిక హింస'ను అనుభవిస్తున్నారు. ఇప్పుడు జైళ్లలో అధికారులు, నిందితులతో అన్ని రకాల పనులు చేయిస్తూ, పబ్బం గడుపుకుంటున్నారు. అనగా సాధారణ ఉప కారాగారాలలో (సబ్-జైళ్లలో నియోజకవర్గ స్థాయి-పాత తాలుకా స్థాయిలో ఉండే) ప్రభుత్వం నియమించే 'స్వీపర్'లు ఉంటున్నప్పటికినీ, వారు ఏమాత్రం పని చేయకుండా, నిందితులతోనే పనులు చేయిస్తూ, 'జ్యుడీషియల్ కస్టడీ' లోనే పౌర హక్కులను కాలరాస్తున్నారు. జ్యుడీషియల్ కస్టడీలోని నిందితులకు కోర్టులు రక్షణ కల్పించాలి. అన్ని సబ్ జైళ్లపై 'జిల్లా ప్రధాన న్యాయమూర్తి' గానీ మొదటి

తప్పితే ఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయో ఈ కింది సంఘటనను ఉదాహరణంగా చెప్పుకోవచ్చు.

కెన్యా తీరంలో ఒక భారీ చమురు నౌక సిరియస్ స్టార్‌ను పైరేట్లు (సముద్రపు దొంగలు) 2008 నవంబర్ 13న హైజాక్ చేశారు. దీనితో తరచుగా సంభవిస్తున్న ఈ సంఘటనల వెనక ఎవరు ఉన్నారో ఆరాతీస్తే తెలిసిన నిజం ప్రపంచాన్ని నోర్వెళ్ల బెట్టేల చేసింది. సోమాలియాలో గత రెండు దశాబ్దాలుగా నెలకొన్న రాజకీయ అస్థిరత, రాజ్య ఆర్థిక పతనావస్థ, నిరుద్యోగం, దాంతోపాటు తీర ప్రాంతంలో బహుళజాతి మరపడవల కారణంగా బతుకుదెరువు కోల్పోయిన జాలర్లు అందరూ పైరేట్లుగా వ్యవహరిస్తున్నారనే విషయం యావత్ ఆధునిక, ధనిక ప్రపంచాన్ని నివ్వెర పరిచినా, ఇది వాస్తవం. ఈ పరిస్థితుల్లో స్థానికంగా మద్దతు కూడా ఉందనేది బడా బహుళజాతి పారిశ్రామిక పెద్దలకు మింగుడుపడని సత్యం. దీనికితోడు సముద్ర జలాల్లో నిరాటంకంగా జరిగిపోతున్న స్మగ్లింగ్, మాఫియా ముఠాల అరాచక శక్తుల చేతుల్లో వీరంతా పని ముట్లవుతున్నారు.

ఇవాళ అభివృద్ధి పేరుతో చంకలు గుద్దుకుంటున్న పాలకులారా...! హద్దూ, ఆపూ లేకుండా స్థానిక సంపదలన్నీ గంపగుత్తగా తరలించుకుపోవచ్చని సంబరపడుతున్న బహుళజాతి కంపెనీ అధినేతల్లారా...! మీరు సృష్టించబోయే అభివృద్ధి తాలూకు పరిణామాలకు సర్వం కోల్పోయి పొట్ట చేతపట్టుకుని వెళ్లిపోయిన వాళ్లంతా గత్యంతరం లేని పరిస్థితుల్లో రేపటి పైరేట్లుగా మారే ప్రమాదముంది. సెజ్‌ల కారణంగా ఆశ్రయం, జీవనాధారం కోల్పోయిన వారంతా మీకు కునుకు పట్టని పరిస్థితిని సృష్టించే కాలం ఆసన్నమైంది తస్మాత్ జాగ్రత్త.

(రచయిత)

అదనపు జిల్లా న్యాయమూర్తి అధికారిగా ఉంటారు. మరి వీరి కింది స్థాయి ఉద్యోగులు హక్కులను కాలరాస్తున్నారంటే, వీరు కాలరాసినట్లే కదా! వీరేమి చేస్తున్నట్లు?

కనీసం జైళ్లలో కనీస వసతులు కల్పిస్తున్నారా వీరు సామాన్య పౌరులకు? ప్రభుత్వమిచ్చే 'మెనూ' ప్రకారం నిందితులకు భోజనం పెడుతున్నారా? జైలు అధికారులు ప్రతినెలా అక్రమంగా ఎంత సంపాదిస్తున్నారు? అక్రమంగా పౌరులు ఏదైనా కేసులో ఇరుక్కుంటే వారు ఎదుర్కొనే కష్టాలు అన్నీ-ఇన్నీ కావు. ఈ దేశంలో దాదాపుగా 70 శాతం కేసులు, పోలీసులకు పోలీస్ స్టేషన్లలో 'మామూళ్లు' సమర్పించుకోలేక, వారడిగినంత ఇవ్వలేక లేదా రాజకీయ దురంధరుల మెప్పుకోసం లేదా భూస్వాముల పెత్తనంతో పోలీసులు నమోదు చేసినవే. దుర్మార్గంగా, పౌర ప్రజాస్వామిక హక్కులను కాలరాసినవే ఎక్కువ శాతం. మరి వీటన్నింటికీ ఎవరిని బాధ్యులను చేయాలి?అనగా ప్రజలు వారెదుర్కొంటున్న పౌర హక్కుల 'అణిచివేత'కు ప్రతిగా 'పోరాటం' తప్ప మరొక పరిష్కార మార్గం లేదు. కళ్లెదుట, ఇంత అమానవీయత రాజ్యాంగబద్ధంగా కొనసాగుతున్నప్పుడు, ప్రజలకు ప్రత్యామ్నాయంగా, ఈ వ్యవస్థలన్నింటినీ ప్రశ్నిస్తూ వ్యవస్థ మార్పు కోసం ఎంతో కొంత ప్రయత్నం చేయాల్సిన బాధ్యత ఉంది.

రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన 'వ్యవస్థ'లే రాజ్యాంగ హక్కులను కాలరాస్తుంటే రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోసం మరింత తీవ్రమైన పోరాటాన్ని కొనసాగించవలసిన అవసరం ఉంది. ఎన్నో పోరాటాల ద్వారా 'హక్కులను' సాధించుకున్న ప్రజలకు, ఆ హక్కులు అడుగడుగునా కాలరాయ బడుతుంటే ఎట్లా చూస్తూ ఉంటారు?

సామ్రాజ్యవాద 'విష ప్రపంచీకరణ' విష వలయంలో నేటి రాజ్యాంగ వ్యవస్థలన్నీ పనిచేస్తున్నాయి. ఈ రాజ్యాంగ వ్యవస్థలన్నీ, అమానవీయతనూ, అప్రజాస్వామికాన్నీ, అవినీతినీ పెంచి పోషించే ప్రక్రియను కొనసాగిస్తున్నాయి. 'ప్రజాస్వామ్యం అత్యున్నత రూపం సంక్షేమ రాజ్యం' (వెల్‌ఫేర్ స్టేట్) కు బదులుగా 'అరాచకం' దిశగా, భారతదేశంలో ప్రజాస్వామిక వ్యవస్థలు రూపకల్పన చెందుతున్నాయి. దేశంలో ఇది ఒక పెద్ద సంక్షోభానికి దారితీసే పరిస్థితి నెలకొంది. ఉదాహరణకు భారత ఎన్నికల సంఘం 'స్వయం ప్రతిపత్తి' గల సంస్థగా అందరికీ తెలుసు. అయితే అది ఎంతవరకు ఈ దేశంలో జరుగుతున్న ఎన్నికలలో, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు చేస్తున్న అక్రమాలకు, మద్యం, డబ్బు పంపిణీ, గృహోపకరణాల పంపిణీ, చీరలు, జాకెట్లు, టవళ్ల పంపిణీని అరికట్టగలిగింది. ఎన్నికల నిబంధనలను ఎవరు పాటిస్తున్నారు? నిబంధనలను అతిక్రమిస్తున్న వారిని ఏ విధంగా శిక్షిస్తున్నారు? అసలు ఐఎఎస్, ఐపిఎస్ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, తహసీల్దార్‌లు ఎంత మంది రాజకీయ పార్టీలకు అతీతంగా, నిక్కచ్చిగా వ్యవహరిస్తున్నారు? ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల పట్ల 'ఎన్నికల సంఘం' తీసుకుంటున్న చర్యలెన్ని? ఇటీవల జరిగిన మున్సిపల్ జడ్‌పిటిసి, ఎంపిటిసి ఎన్నికలలో జరిగిన అక్రమాలపై ఎన్నికల సంఘం చీఫ్ ఎలక్టోరల్ అధికారి (సిఇఒ), రాష్ట్ర గవర్నర్ ఏ విధంగా స్పందించారు? మున్సిపల్ ఎన్నికలలో అభ్యర్థుల వద్ద, ప్రతి మున్సిపల్ వార్డులోనూ పోలీసు అధికారులు డబ్బులు వసూలు చేశారు-అనగా పోలింగ్ రోజు పోలీసుల సహకారం ఆ అభ్యర్థికి ఉంటుంది. స్వయంగా కొన్ని లక్షల రూపాయలు మున్సిపల్ అధికారులు, పోలీసు అధికారులు కలిసి వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదు చేసినప్పటికీ చర్యలు లేవు. పోలింగ్ కేంద్రాల వద్ద, ప్రజలకు కనీసం మంచినీళ్లు లేవు కానీ, పోలీసు అధికారులకు బిర్యానీ పొట్లాలు, శుద్ధి చేయబడిన నీరు సప్లై చేయబడింది. మరి ఇదంతా ఎన్నికల నిబంధనలకు విరుద్ధం కాదా? ప్రజలు కూడా రాజకీయ పార్టీల విషవలయంలో చిక్కుకొని, తమ మౌలిక సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయడానికి, అప్రజాస్వామిక చర్యలనూ, అమానవీయతనూ ఎదిరించలేని దుస్థితిలోనికి నెట్టబడ్డారు. ఈ రాజ్యాంగ వ్యవస్థలే ప్రజలను మరింత అవినీతి పరులుగా తీర్చిదిద్దడానికి ఉవ్విళ్లూరు తున్నాయి. అందుకు ప్రస్తుతం పనిచేస్తున్న రాజకీయ పక్షాలన్నీ కారణమే.

రాజ్యాంగం చెపుతున్న 'స్వయం ప్రతిపత్తి' సంఘం కూడా ఈ దేశంలో ఏనాడో విఫలమైంది. ఎందుకనగా నిబంధనలు ఎన్ని ఉన్నప్పటికినీ, వాటిని సరిగా అమలు చేయగలిగే అధికారులు, పాటించే రాజకీయ పార్టీలు ఉండాలి కదా! వారే పచ్చి అవినీతిలో కూరుకొని పోయిన వారయితే, ఈ వ్యవస్థ మారేదెట్లా? కాబట్టి ఎల్లప్పుడూ అప్రమత్తతతో, ఈ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడే శక్తులతో మమేకమవుతూ, అనునిత్యం, మనలను మనం పరిరక్షించుకుంటూ, స్వశక్తితోనే ప్రజా పోరాటాలను నిర్మించాలి. ప్రజా పోరాటాలకే ఈ వ్యవస్థలు తలొగ్గుతాయి. అప్పుడే అక్కడ ఉన్న అన్ని అవలక్షణాలనూ, అవినీతిని, అక్రమాలనూ, అప్రజాస్వామికతనూ తరిమికొట్టగలం. 'ఎక్కడ పోరాటం ఉంటుందో-అక్కడ త్యాగం ఉంటుంది-అక్కడ చావు అనేది ఒక సాధారణ సంఘటన' అన్నాడు మావో.

(రచయిత ఒపిడిఆర్ రాష్ట్ర కమిటీ సభ్యులు) వీ

ఈ శతాబ్దపు రైఫిల్

మైఖెల్ కలాష్నికోవ్ అన్నట్టు నేడు ఎకె - 47 రైఫిల్ తీవ్రవాదుల చేతిలో దుర్వినియోగం కావడం లేదనీ, అది నేడు పాలక వర్గాల చేతుల్లోనే దుర్వినియోగం అవుతోందనీ అంటున్నారు విశ్వం

ఇరవయవ శతాబ్దపు రైఫిల్‌గా ప్రఖ్యాతి గాంచిన 'ఎకె - 47' రూపకర్త అయిన మైఖెల్ కలాష్నికోవ్ తన 94వ ఏటా 2013, డిసెంబర్ 24న కన్ను మూశారు. ఎకె 47 తయారు కావడం, దానిని ఉపయోగించడం 20వ శతాబ్దపు ద్వితీయార్థంలోనే జరిగినప్పటికీ, ఆ మొత్తపు శతాబ్దపు ఘనతను తానే దక్కించుకుంది. ఎండలో వానలోనే గాక దుమ్ములో ధూళిలో కూడా ఏ అడ్డంకులు లేకుండా ఎటువంటి వాతావరణంలోనైనా శత్రువుపై గుళ్ల వర్షాన్ని కురిపిస్తూ, ఆకస్మిక దాడితో శత్రు గుండెలను గుభేల్ మనిపిస్తూ, ఎలాంటి ప్రత్యేక తర్ఫీదు లేకుండానే అతి సులువుగా ఆపరేట్ అయ్యే దాని నిర్మాణ కుశలతను చూస్తే, దాన్ని ఆపరేట్ చేసే వారినే గాదు, చూసేవారిని సైతం మంత్ర ముగ్ధులను గావిస్తుంది. కాల్పుల సమయమప్పుడు అది ధరించే ఉగ్రరూపం గురించి ఏ నోటా విన్న లేదా కళ్లతో చూసిన వారెవరైనా అబ్బుర మొందక మానరు. పరిపూర్ణమైన సాంకేతిక పరిజ్ఞానంతో ప్రపంచంలోనే ప్రఖ్యాతి గాంచిన విధంగా అసాల్ట్ రైఫిల్‌ను రూపకల్పన చేసినందుకు నిజంగానే కలాష్నికోవ్‌ను అభినందించక తప్పదు. అందుకే ఎకె – 47కు మరోపేరుగా కలాష్నికోవ్ రైఫిల్ అనే పేరొచ్చింది.

1919లో రష్యాలోని సైబీరియా ప్రాంతంలో జన్మించిన మైఖెల్ కలాష్నికోవ్ రెండవ ప్రపంచయుద్ధం ఆరంభమైన మొదటి సంవత్సరంలోనే అందరిలాగే తన మాతృదేశ రక్షణ కోసం ఎర్రసైన్యంలో చేరి సార్జంట్‌గా తన బాధ్యతలను నిర్వహించాడు. మొదటి నుండే ఆయుధాల పట్ల అమితాసక్తి ఉన్న కలాష్నికోవ్ తన 28వ ఏటా 'ఎకె – 47' అనే ఆటోమెటిక్ రైఫిల్‌ను ప్రపంచానికి అందించాడు. వయసు ముదిరి ఏళ్లు పైబడి కూడా ఆయుధాల పట్ల ఆసక్తి ఏమాత్రం తగ్గలేదు. తన 82వ ఏటా ఢిల్లీలో జరిగిన అంతర్జాతీయ చిన్న ఆయుధాల ప్రదర్శనకు విచ్చేసిన సందర్భంగా ఓ పత్రికా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ తన ఎకె–47 తీవ్రవాదుల చేతుల్లో దుర్వినియోగమవుతున్నదని దానితో అమాయక ప్రజలు హతులవుతున్నారనీ, ఎకె–47 రైఫిల్‌ను చిన్న పిల్లలు సైతం ఆపరేట్ చేయడం అత్యంత విచారకరమైన విషయమని తన తీరని ఆవేదనను వెలిబుచ్చాడు. డిసెంబర్ 24న కలాష్నికోవ్ మరణించిన సందర్భంగా సామ్రాజ్యవాదుల అంటకాగే మీడియా మళ్లీ అదే ప్రచారాన్ని రెట్టించి ప్రచారం చేసింది. ఆయుధాలనేవి అధికారంలో ఉన్న పాలకవర్గాల దగ్గర తప్ప అంటే శాషించే రాజ్యం దగ్గర తప్ప ఇతరులెవరి దగ్గరున్న అది నేరమే అవుతుందనేది ఈ ప్రచారపు వెనుక ఉన్న అసలు ఉద్దేశం. ఎకె–47 రైఫిల్ రూపొందిన కాలం నాటి రాజకీయ పరిస్థితులను గమనంలోకి తీసుకోకుండా మనం ఏ నిర్ణయానికి వచ్చిన అది తప్పిదమే అవుతుంది.

రష్యా ఎర్రసైన్యం తన తీవ్ర నష్టాలనధిగమించి 1945 నాటికి రెండవ ప్రపంచ యుద్ధపు అంతిమ దినాలలో ఫాసిస్టు హిట్లర్ సైన్యాలను కుక్క చావు కరిపిస్తూ, తూర్పు యూరపు దేశాలను విముక్తి గావిస్తూ జర్మనీలోని బెర్లిన్ నగరం వరకు పురోగమించి పట్టణంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలను తన స్వాధీనంలోకి తీసుకుంది. సోవియట్ ఎర్రసైన్యపు సార్జెంటు అయిన కలాష్నికోవ్ నాయకత్వ బృందంలోని కొందరు సభ్యులు ఓ కార్యాలయపు భవనాన్ని స్వాధీనం చేసుకొని దానికి నిప్పంటిస్తుండగా కలాష్నికోవ్ వారిని నిలవరించారు. ఆ భవనంలోని పత్రాలను నిశితంగా పరిశీలించగా ఆ భవనం చిన్న ఆయుధాలను అభివృద్ధి పరిచే పరిశోధన కార్యాలయపు భవనంగా అర్థమైంది. వెంటనే ఆ కాగితాలనన్నింటిని మూటగట్టి మాస్కోకు తీసుకెళ్లి క్షుణ్ణంగా అధ్యయనం చేశాడు. పరిశీలనలో జర్మనీ ఒక మిడిల్‌రేంజి అసాల్ట్ రైఫిల్ (మధ్యస్థ రేంజి ఆటోమెటిక్ రైఫిల్) తయారీ కోసం ప్రయత్నాలు చేస్తున్నట్టు అర్థమైంది. శత్రు భూభాగాన్ని ఆక్రమించేందుకుగానూ శత్రువుతో తలపడే ముఖాముఖిగా జరిగే స్థావర యుద్ధాల్లో, శత్రు భూభాగంపై యుద్ధ విమానాల ద్వారా పెద్ద సంఖ్యలో బాంబుల వర్షం కురిపించి తద్వారా భారీ ఎత్తున విధ్వంసాన్ని సృష్టించి, ఆ తరువాత శత్రు భూభాగంలో మిగిలిపోయిన ఒకటి అర శత్రు సైనికులను అసాల్ట్ రైఫిల్స్‌తో రాపిడ్ ఫైరింగ్ ద్వారా అణగదొక్కి వేయాలనేది దాని పథకం. జర్మనీ మిడిల్ రేంజి రైఫిల్‌ను ఒక ఎత్తుగడ ఆయుధంగానే తలంచి దానిని తయారీ చేయడానికి పూనుకుంది. ఈ మిడిల్ రేంజి అసాల్ట్ రైఫిల్‌ను తయారు చేయడం ద్వారా యుద్ధంలో పదాతి దళాల పాత్రను, వాటి నష్టాన్ని తగ్గించడం దాని ముఖ్య ఉద్దేశం. అయితే జర్మనీ ఓటమి పాలై ప్రపంచ యుద్ధం ముగియడంతో ఈ పథకం మొత్తంగా కాగితాలకే పరిమితమై పోయింది.

పదాతి దళాలతో స్థావర యుద్ధానికి దిగకుండానే ఎదుటి పక్షాన్ని అత్యంత ఆధునికమైన ఆయుధంతో పెద్ద ఎత్తున విధ్వంసానికి గురిచేసి, తద్వారా అసాల్ట్ రైఫిల్స్‌తో దాడి చేసి ఏ దేశాన్నైనా జయించవచ్చుననే చర్చ నేడు సామ్రాజ్యవాద శిబిరంలో కొనసాగుతోంది. అమెరికన్ సామ్రాజ్యవాదులు నేడు ఇటువంటి విధానాన్నే కొనసాగిస్తున్నమంటూ ఉదాహరణగా ఇరాక్, అఫ్ఘనిస్థాన్‌లపై దాడులను పేర్కొంటూ, వాటినే నూతన ఎత్తుగడగా అభివర్ణిస్తున్నాయి. శత్రు భూభాగాన్ని ఇంచు మించుగా ఆక్రమిస్తూ పదాతి దళాలు పురోగమించడం కాకుండా, ఆధునికమైన సూపర్ జెట్ యుద్ధ విమానాలతో గగన తలం నుండి బాంబులను, మిస్సైల్స్‌ను పెద్ద ఎత్తున జారవిడిచి, కొన్ని ముఖ్యమైన పట్టణాలను లేదా హెడ్‌క్వార్టర్స్‌ను తీవ్ర విధ్వంసంలో ముంచెత్తి, వాటితో మిగతా ప్రాంతాల సమన్వయాన్ని దెబ్బ తినేలా చేసి, ఏదో కొద్ది పాటిగా మిగిలిన శత్రు సైనికులను అసాల్ట్ రైఫిల్స్ ద్వారా నిర్మూలించడం ద్వారా ఆ దేశాలను స్వాధీనంలోకి తెచ్చుకోవచ్చుననేది ఈ వాదన. ఇందుకు భారీ విధ్వంసక ఆయుధాలతో పాటు ఫీల్డ్ స్థాయిలో అసాల్ట్ రైఫిల్స్ ప్రాముఖ్యతను నొక్కిచెపుతున్నాయి. అయితే పట్టణాలను లేదా హెడ్ క్వార్టర్స్‌ను లోబర్చుకోవడం ద్వారా కేంద్రంలో అధికారాన్ని స్థాపించినప్పటికీ, దాన్ని సంపూర్ణ విజయంగా భావించలేం. అలాంటి విజయం సాపేక్షమైనది, తాత్కాలికమైనదీనూ.

ఎందుకంటే, ఆ దేశంలోని విస్తారమైన ప్రాంతాల్లో ఇంకా మిగిలిపోయి లేదా చెల్లచెదురై పోయి ఉన్న ఆ దేశ సైనికులు తమ ప్రభుత్వం కూలిపోయినప్పటికీ, తమ దగ్గర ఉన్న ఆయుధాలతో ఎక్కడికక్కడ తామే స్వతంత్రంగా దురక్రమణ దారులకు వ్యతిరేకంగా ప్రతిఘటనలకు దిగే అవకాశముంది. ఇందుకు ఇరాక్, అఫ్ఘనిస్థాన్‌లలో జరుగుతున్న ఎడతెగని ప్రతిఘటనలే తాజా ఉదాహరణలుగా చెప్పుకోవచ్చు.

ఇక్కడ అసాల్ట్ రైఫిల్స్ గురించి కొంత చెప్పుకోవాలి. సరిహద్దులో జరిగే స్థావర యుద్ధాల్లో ఎదురుబదురుగా కాల్పులు జరపడం కోసం ఉపయోగించే రైఫిల్స్ రేంజి కనీసం మూడు వందల గజాల వరకు ఉంటుంది. అటువంటి రైఫిల్స్‌ను మెయిన్ బాటిల్ రైఫిల్స్ (స్టాండర్డ్ రైఫిల్) అంటారు. భారతదేశంలోని త్రి నాట్ త్రీ, ఎస్ఎల్ఆర్‌లు, గత రష్యా నాగాంత్ రైఫిల్స్ ఈ కోవకు చెందినవే. వీటి రేంజి మూడు వందల నుండి మూడు వందల నలభై గజాల వరకు ఉంటుంది. మెయిన్ బాటిల్ రైఫిల్స్ శక్తి అధికం కాబట్టి, కాల్పులు జరిపినప్పుడు దాని రికాయిలింగ్ కూడా అధికంగానే ఉంటుంది. తూటా పేల్చిన ప్రతిసారి రైఫిల్స్ బ్యారల్ పైవైపుకో లేదా పక్కలకో తప్పుతుంది. మరో తూటా కాల్చాలనుకున్నప్పుడు బార్యల్‌ను మళ్లీ ఎయిమ్ చేసి కాల్చాల్సి ఉంటుంది. ఇంతటి శక్తి గల రైఫిల్‌ను నిలబడి, భుజానికి దన్నుగా పెట్టుకొని లేదా నడుమెత్తులో రాపిడ్‌గా కాల్పులు జరుపుతూ అడ్వాన్స్ కావడం, ముందుకు దూసుకు వెళ్లడం సాధ్యం కాదు. టార్గెట్‌పై రైఫిల్ ఏ మాత్రం నిలవక కంట్రోల్ తప్పి ఊగిపోతుంది. అలాగాక రాపిడ్‌గా కాల్పులు జరుపుతూ ఆక్రమణ పూరితంగా ముందుకు దూసుకెళ్లాలంటే మెయిన్ బాటిల్ రైఫిల్ కంటే కొంతశక్తి తక్కువ ఉంటేనే అలా సాధ్యమవుతుంది. జర్మనీల దొరికిన పత్రాల నాధారం చేసుకొని కలాష్నికోవ్ రైఫిల్ తూటా శక్తిని తగ్గించి (అసాల్ట్ – కుదించి) దాని రేంజిని రెండు గజాలకు పరిమితమయ్యేలా రైఫిల్‌ని డిజైన్ చేశాడు. అదే అసాల్ట్ – కలాష్నికోవ్ – 47 (ఎకె 47) రైఫిల్‌గా పేరు పోయింది. అసాల్ట్ అంటే అందరూ అనుకుంటున్నట్టుగా ఆక్రమణ (దాడి) పూరితమైన అనే అర్థంలో కాక కుదించబడ్డది లేక అణచబడ్డది అని అర్థం. అయితే 65 సంవత్సరాల దాని ఆక్రమణ పూరితమైన ఆచరణను గమనిస్తే, అసాల్ట్ అనే దానికి ఆక్రమణ పూరితమైనది అనే అర్థం రావడంలో అపవాదేమీ లేదనిపిస్తుంది. స్టాలిన్ ఇచ్చిన అనుమతితో 1947కు డిజైన్ ఒకే అయ్యి, ఆ వెనువెంటనే దాని ఉత్పత్తిని మొదటపెట్టారు.

ఫాసిస్టు జర్మనీని మట్టికరిపించి రెండో ప్రపంచ యుద్ధంలో విజయ పతాకనేగర వేసిన ఆనాటి సోవియట్ యూనియన్‌కు సరిహద్దు భద్రత రీత్యా లేదా అంతర్గత భద్రతా రీత్యా గాని అసాల్ట్ రైఫిల్ అవసరం లేదనే చెప్పుకోవాలి. అయిన ఆనాటి అంతర్జాతీయ విప్లవ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని స్టాలిన్ వాటి తయారీకి అనుమతినిచ్చాడు. రెండో ప్రపంచ యుద్ధంలో జర్మనీ, జపాన్‌లు ఓడినా, ఫ్రాన్స్, బ్రిటన్‌లు గెలిచినప్పటికీ సామ్రాజ్యవాదం బాగా బలహీన పడిపోయింది. ఎక్కడికక్కడ ప్రజలు దోపిడి పీడనలకు వ్యతిరేకంగా పోరాటాలలోకి దిగారు. వలస దేశాలలో స్వాతంత్రోద్యమాలు, విముక్తి పోరాటాలు పెల్లుబికాయి. నిరంకుశ పాలకులపై, ప్రజా వ్యతిరేక ప్రభుత్వాలపై ప్రజలు సాయుధ ఘర్షణకు సైతం దిగారు. ప్రపంచ వ్యాప్తింగా అనేక దేశాలలో విమోచన సంస్థలు, సాయుధ గ్రూపులు, రహస్య సంఘాలు కూడా ముందుకు వచ్చాయి. జాతులు స్వేచ్ఛను, దేశాలు స్వాతంత్ర్యాన్ని, ప్రజలు విముక్తికై పోరాడ సాగారు. ఈ అద్భుత పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని, బలమైన శత్రువుతో తలపడే గెరిల్లాలకు, తిరుగుబాటు దారులకు ఎకె–47 రైఫిల్ ఆక్రమణ పూరితంగా మెరుపు దాడి చేసే విధంగా ఎంతో ఉపయోగపడుతుందని భావించి, అందుకు వాటిని పెద్ద ఎత్తున తయారు చేసి వారికందించడం తమ అంతర్జాతీయ బాధ్యతగా, విముక్తి ప్రాంతాల కర్తవ్యంగా తలచి వెంటనే ఉత్పత్తి మొదలైంది. అసాల్ట్ రైఫిల్‌ను జర్మనీ, అమెరికా సామ్రాజ్యవాదులు దురాక్రమణల కోసం ఉపయోగించాలను కుంటే, దానికి భిన్నంగా స్టాలిన్ నాయకత్వాన సోవియట్ యూనియన్ మాత్రం పీడిత జన విముక్తి లక్ష్యంగా దానిని ఉపయోగించాలకుంది. ఒక వర్గం చేతిలో అది దోపిడి, అణచివేతలకు సాధ్యమైతే అదే మరొకరి చేతిలో విముక్తికి సాధనమైంది.

1917లో రష్యాలో విజయవంతమైన అక్టోబర్ విప్లవం, ప్రపంచ సోషలిస్టు విప్లవంలో ఒక ముందడుగు మాత్రమేనని, ఆ ముందడును సుస్థిర పరచేందుకు తమ అంతర్జాతీయ కర్తవ్యంగా ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న అన్ని పోరాటాలకు తన పూర్తి మద్దతు ఇవ్వాలనే నిర్ణయానికి రష్యన్ కార్మిక వర్గం వచ్చింది. మొదటి నుండి కార్మిక వర్గ అంతర్జాతీయ తను పునికిపుచ్చుకున్న రష్యన్ కార్మికవర్గం, ప్రపంచ సోషలిస్టు విప్లవ విజయానికై స్థావర ప్రాంతాలు (బేసిన్) నిర్వర్తించాల్సిన కర్తవ్యాలను కొనసాగిస్తూ వచ్చింది. 1917లో మొట్టమొదటగా అధికారాన్ని చేజిక్కించుకున్న రష్యన్ కార్మికవర్గం ప్రపంచంలోని పీడిత జనులందరికి అండగా నిలుస్తూ, అపూర్వమైన రీతిలో తన సహాయ సహకారాలను వారికి అందించింది. సోవియట్ ఆర్థిక వ్యవస్థ ఇంకా స్థిర పడకపోయి నప్పటికీ విప్లవ సాహిత్యాన్ని పెద్ద ఎత్తున ప్రచురించి పీడిత ప్రజలు చైతన్యవంతులై, సంఘటితమయ్యేలా కృషి చేసింది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న విప్లవకారులను, కమ్యూనిస్టులను మూడవ ఇంటర్నేషనల్ స్థాపించి అందులో ఐక్యమయ్యేలా, వారికి సైద్ధాంతిక పరిజ్ఞానాన్ని అందించడంలో లెనిన్ కృషి మరువలేనిది. అన్ని రకాల మద్దతునివ్వడమే గాక సాయుధంగా తప్ప ఇతర ఏ పద్ధతుల ద్వారా కూడా కార్మికవర్గం అధికారాన్ని చేజికించు కోవడం సాధ్యం కాదని, 1921లో తాష్కెంట్‌లో భారత కమ్యూనిస్టు పార్టీ స్థాపనకై వ్యవస్థాపక ప్రతినిధిగా విచ్చేసిన రాజా మహేంద్ర ప్రతాప్‌కు లెనిన్ స్వయంగా, భారతలో తిరుగుబాటును వెగిరపరచేందుకై ఓ రైల్ బోగి నిండ ఆయుధాలను అందించారు. అంతర్జాతీయ సంఘీభావమనేది కేవలం పరిమితమైనది గాక ఆచరణలో చేసి నిరూపించారు.

లెనిన్ తరువాత స్థావర ప్రాంతాల విప్లవ కర్తవ్యాన్ని స్టాలిన్ నాయకత్వంలో సోవియట్ యూనియన్ తన భుజాలకెత్తుకొని ఎట్టి మినహాయింపులు కొనసాగించింది. రెండవ ప్రపంచ యుద్ధానికి ముందు నుండే ప్రపంచంలోని అనేక విమోచన సంస్థలకు, తిరుగుబాటుదారులకు, విప్లవోద్యమాలకు ప్రత్యక్షంగా ఆర్థిక, హార్థిక సహకారలతో బాటు టన్నుల కొద్ది విప్లవ సాహిత్యాన్ని ముద్రించి ప్రపంచ పీడిత ప్రజానీకంలో పంపిణి చేసింది. ముఖ్యంగా విముక్తి కోసం పోరాడుతున్న సంస్థలు విప్లవ విజయానికి చేరువయ్యేలా, అధికారాన్ని కైవసం చేసుకొనేలా వాటికి రక్త మాంసాలు చేకూరేందుకు పెద్ద ఎత్తున ఆయుధాల నందించింది. ఆనాడు మావో నాయకత్వంలో కొనసాగుతున్న చైనా విప్లవోద్యమానికి మొదటి నుండి సరిహద్దు గుండా పెద్ద ఎత్తున ఆయుధాలను ముందుగుండును అందించింది. రెండవ యుద్ధపు ఆఖరి దినాలలో సోవియట్ ఎర్రసైన్యం తూర్పు వైపు పురోగమించి, జపాన్ సామ్రాజ్యవాదపు సైన్యాన్ని మట్టికరిపించి, లొంగిపోయిన జపాన్ సైనికుల నుండి స్వాధీనపరుచుకున్న రెండున్నర లక్షల ఆయుధాలను మావో నాయకత్వంలోని ఎర్రసైన్యానికి అందించిన విషయం చరిత్రలో మరిచి పోలేనిది. చైనా విముక్తికై జరిగిన అంతిమ యుద్ధంలో ఈ ఆయుధాలు చాంగ్‌కైషెన్‌ను ఓడించడంలో కీలక పాత్ర వహించాయి. చైనా విప్లవ విజయానికి సంబంధించి అనుకూలించిన

ముఖ్యమైన అంశాలలో చైనా ప్రజాశక్తితో దాని సంపూర్ణ మద్దతు కూడా ఉండడం ఒకటని మనం మరిచిపోకూడదు.

రెండవ ప్రపంచయుద్ధం ముగిసి ఇటు తూర్పు యూరప్, అటు అనతికాలంలోనే చైనా విముక్తి సాధించి విశాలమైన సోషలిస్టు శిబిరం ఏర్పడినప్పటికీ స్టాలిన్ నాయకత్వం విప్లవ విజయానికి స్థావర ప్రాంతాల కర్తవ్యాలను నిర్వర్తించడంలో చివరి వరకు దృఢంగానే నిలిచి ఉంది. అందులో భాగంగానే కలాష్నికోవ్ అసాల్ట్ రైఫిల్‌ను తయారు చేసి ప్రపంచంలోని తిరుగుబాటుదారులందరికి అందించాలనుకున్నాడు.. కలాష్నికోవ్ తన రైఫిల్‌ను ఆక్రమణ పూరితమైనదిగా తయారు చేస్తే, స్టాలిన్ దానికి పీడిత జన విముక్తి లక్ష్యాన్ని నిర్దేశించాడు. 1947 నుండి ఎకె – 47 రైఫిల్ ఉత్పత్తిని ప్రారంభించి పెద్దఎత్తున వాటిని ప్రపంచ వ్యాప్తింగా ఉన్న గెరిల్లాలకు వెంటవెంటనే అందించారు. ఇనుమును తొలిచే మిల్లింగ్ మిషన్‌లతో ఉత్పత్తి ఆలస్యం అవుతూ ఉండడంతో ప్రెస్సింగ్ (అచ్చు) మిషన్‌తో భారీ ఎత్తున ఉత్పత్తిని మొదలుపెట్టి వందలు, వేలు లక్షలలో గాక కోట్ల సంఖ్యలో ఉత్పత్తి కొనసాగింది. కేవలం అయిదారు సంవత్సరాలలోపే మూడు కోట్ల ఎకె – 47 రైఫిల్స్‌ను తయారు చేసి అందులో అత్యధిక శాతాన్ని ప్రపంచంలోని తిరుగుబాటు దారులందరికి ఉచితంగా అందించడం ఇలా ప్రపంచంలో అన్ని మూలలకి ఈ రైఫిల్ పాకిపోయింది. అంతేగాక, సామ్రాజ్యవాద దేశాల్లోని పేటెంట్ హక్కుల గాకుండా తమకు తామే తయారు చేసుకొనే విధంగా ఎకె – 47 రైఫిల్ సాంకేతిక పరిజ్ఞానాన్ని సోషలిస్టు శిబిరంలోని అన్ని దేశాలు అందించాయి. కలాష్నికోవ్ రైఫిల్‌ను చైనా కొంత మాడిఫై చేసి ఎకె – 56 పేరుతో తయారు చేస్తున్నది. స్టాలిన్ మరణించే దాక, ప్రపంచ సోషలిస్టు విప్లవ లక్ష్యంగా రష్యన్ కార్మికవర్గం పడ్డ తపన మరిచిపోలేనిది.

20వ శతాబ్దాన్ని, దోపిడి పీడనల నుండి విముక్తికై సాగిన పోరాటాల శతాబ్దంగానే చెప్పుకోవాలి. ఈ విముక్తి పోరాటాలు ఏ ఒక ఖండానికో, దేశానికో పరిమితమైకాక ప్రపంచ వ్యాప్తింగానే కొనసాగాయి. ఎక్కడైతే పోరాటాలు శాంతియుత పద్ధతులను దాటి సాయుధ సంఘర్షణలకు దారితీశాయో, అక్కడ కూడా ఎకె రైఫిల్ ప్రత్యక్ష్యమైంది. 70వ దశకంలో బూటకపు ప్రజాస్వామ్యానికి బలై, అమెరికన్ సామ్రాజ్యవాద కుట్రతో తన అంగరక్షకులే తన అంతానికి ఒడిగడితే, లొంగిపోవడం కంటే చావడం మేలని, ఫెడల్‌కాస్ట్రో ఇచ్చిన ఎకె – 47 రైఫిల్‌ను చేబూని చివరి శ్వాస వరకు పోరాడి ప్రాణాలు విడిచిన చిలీ దేశాధ్యక్షుడైన అలేండీ నుండి మొదలుకొని అమెరికన్ సామ్రాజ్యవాదపు అహంకార పూరిత దరహసాన్ని పరిసించిన ఆల్‌ఖైదా నాయకుడైన ఒసామాబిన్ లాడెన్‌తో సహా, దశాబ్దాలుగా అటు సోషల్ సామ్రాజ్యవాదంతోనూ ఇటు అమెరికన్ సామ్రాజ్యవాదంతోనూ ఎడతెగని పోరాటం చేస్తున్న స్వతంత్ర పిపాసలైన అఫ్ఘన్ తాలిబాన్ల వరకు ఎకె రైఫిల్ ఎంతో ప్రీతి పాత్రమైనది. అది ఇరాక్ అంతర్యుద్ధంలో భాగమైంది. ఖలిస్థాన్‌కై స్వర్ణ దేవాలయంలో ప్రాణాలొడ్డిన బింద్రెన్‌లాలాకు, ఈలంకై పోరాడిన తమిళ పులులకు, ఖుర్దు పికెకె మహిళా గెరిల్లాకు, సోమాలియాలో ఆకలి గొన్న పిల్లలకు, ఆజాదీకై పోరాడుతున్న కశ్మీరీలకు కూడా ఎకె ప్రాణ ప్రదమైనదే. ఎకె లేని పోరాటం లేదంటే ఆశ్చర్య పడాల్సింది లేదు. స్టాలిన్ ఆశించినట్టుగా ఎకె పోరాటాలకు, తిరుగుబాటులకు సంకేతమైంది. ఎకె రైఫిల్‌లోని రాపిడ్ ఫైరింగ్, ఈజీ మెకానిజం (స్టాపేజీలేని) మన్నిక లాంటి సుగుణాలు ఉద్యమకారులను ఆకర్షిస్తే, ఆ ఉద్యమకారుల, వీరుల త్యాగాలు వారి బలిదానాలు ఎకెకు వన్నెను తెచ్చిపెట్టాయి. ఎకె తనకు తానుగా పేరు ప్రఖ్యాతులు సంపాదించ లేదు. దానినుపయోగించిన వారి వల్లనే దానికా పేరు ప్రఖ్యాతలు వచ్చాయనే విషయం గుర్తుంచుకోవాలి. ఎకె దారి తప్పిన ఆయుధం కాదు. నిజంగా అది తిరుగుబాటు ఆయుధంగా పేరు సంపాదించుకుంది.

ఏ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు, రాజకీయ లక్ష్యాలు, వ్యక్తులను యుద్ధాలకు ఎలా ప్రేరేపిస్తాయో, ఆ యుద్ధాలే ఆ వ్యక్తుల త్యాగాలను, వారి ఆత్మబలిదానాలను కూడా కోరుతాయి. యుద్ధమంటే శత్రువును నిర్మూలించడం ఒక్కటే కాదు. తాను కూడా చావుకు సంసిద్ధమై ఉండడం. ఆయుధం వారి లక్ష్య సాధనకు ఒక పనిముట్టుగాని సర్వస్వం కాదు. మరణం మనిషి చలనానికి ఆఖరి లాంటిది. విప్లవకారులెవరు కనురెప్పపాటులో స్పందించే గుణమున్న ఎకె రైఫిల్‌ను విడిచి ఒక్క క్షణమైనా ఉండలేరు. రాత్రిళ్లు పసి పిల్లల్లా తమ పక్కలోనే పడుకోబెట్టి చేయ్యేసి హాయిగా నిద్ర పోతారు. ఇంతటి ఆత్మీయతను చూపే విప్లవకారులను, ఉద్యమకారులను కలాష్నికోవ్ నిందించడం శోచనీయం.

కలాష్నికోవ్ మాటలెలా ఉన్నా, నిజంగానే కలాష్నికోవ్ రైఫిల్, తన లక్ష్య సాధనలో గాడి తప్పిందనే చెప్పుకోవాలి. నేడది రంగు మారిన సోషల్ సామ్రాజ్యవాదులకు పెద్దఎత్తున లాభాలను చేకూర్చి పెట్టే బంగారపు బాతు గుడ్డులాంటిది. అంతర్జాతీయ ఆయుధాల మార్కెట్టులో బాగా డిమాండ్ ఉన్న సరుకులా తయారైంది. పట్టుమని 20 వేల రూపాయల ఉత్పత్తి ఖర్చు కూడా రాని దాని ధర, అంతర్జాతీయ మార్కెట్‌లో నేడది లక్ష రూపాయలు పలుకుతున్నది. ఇక బ్లాక్ మార్కెట్‌లో అయితే పది లక్షలకు పైసా తక్కువైనా దొరకడం లేదు. ప్రపంచంలోని అనేక దేశాలు, తమ దేశాల్లో జరుగుతున్న విప్లవోద్యమాలను, ప్రజల తిరుగుబాట్లను అణచివేయడానికి గాను పెద్దఎత్తున ఎకె – 47, ఎకె – 56 రైఫిల్స్‌ను దిగుమతి చేసుకుంటున్నాయి. భారతదేశం కూడా ఇందులో ఏమాత్రం వెనుకబడి లేదు. 2008లోనే 60కోట్ల రూపాయలను హెచ్చించి ఆరు వేల ఎకె రైఫిల్స్‌ను రష్యా నుండి కొనుగోలు చేసింది. 2012లో మరో 28వేల అసాల్ట్ రైఫిల్స్ కొని, వాటిలో నుండి 18వేల ఎకె తుపాకులను, మావోయిస్టులను అణచివేసేందుకని కేటాయించింది. మళ్లీ ఇప్పుడు 2017వరకు భారత్‌కు అందేలా నాలుగు లక్షల అరవై రెండు వేల అసాల్ట్ రైఫిల్స్‌ను పదకొండు వేల కోట్ల రూపాయలతో కొనుగోలు చేసేందుకు ఒప్పందాలు చేసుకుంది. ఈ అసాల్ట్ రైఫిల్స్‌ను సైన్యం ద్వారా కొనుగోలు చేయిస్తూ, వీటి ఉపయోగం సరిహద్దుల రక్షణకేనని బుకాయిస్తున్నది. ఎకెను భారతదేశమే కాదు ప్రపంచంలో ఏ దేశం కూడా సరిహద్దు యుద్ధాల్లో వాడినట్టు ఎక్కడా ఆధారాలు లేవు. ఇవి సరిహద్దుల భద్రతకే అనడం పచ్చి అబద్ధం. భారత సైనిక బలగాలు దాని అనుబంధ సాయుధ బలగాలు, రాష్ట్రాల సాయుధ బలగాలు, గ్రేహౌండ్స్, కోబ్రాలాంటి ప్రత్యేక సాయుధ బలగాలు, ఆజాదీ కోసం పోరాడుతున్న కశ్మీర్ ప్రజలు మొదలు భూమి భుక్తి విముక్తి కొరకు, జల్ జంగల్ జమీన్ కొరకు ఉద్యమిస్తున్న పీడిత ప్రజలపై అణిచివేతకు వీటిని ఉపయోగిస్తున్నాయి. నిన్నగాక మొన్న సార్కెన్‌గూడలో, ఎడ్స్‌మెట్టలో విత్తనాల పండుగ రోజున జమగూడిన అమాయక ఆదివాసి ప్రజానీకాన్ని, చిన్నారి పిల్లలను ఎకె రైఫిల్‌తోనే కాల్చి చంపిన విషయం ఇంకా ఎవరు మరిచిపోలేదు. తీవ్రవాదుల చేతుల్లో కాదు కదా, నేడది ప్రభుత్వ సాయుధ బలగాల చేతుల్లోనే దుర్వినియోగ మవుతుందనేది స్పష్టంగా తేలిపోయింది.

నేడు ప్రపంచంలో సోషలిస్టు శిబిరం లేకపోయినప్పటికీ, కలాష్నికోవ్ రైఫిల్ పాలకుల చేతిలో అణచివేత కోసం సాధనంలా ఉపయోగపడు తున్నప్పటికీ, ఉద్యమకారుల, విప్లవకారులకు మాత్రం దానవసరం ఇంకా తీరిపోలేదనిపిస్తున్నది. ఈ భూమ్మీద దోపి డి పీడనలున్నంత వరకు దానవసరం తప్పదేమో? ఏదేమైనా ఈ విషయాన్ని చరిత్రే తేల్చాలి.

(రచయిత సామాజిక కార్యకర్త) వీ

జనతన సర్కార్లల్లో ప్రజా వైద్యం

***ప్రభుత్వం ఆదివాసీలకు కనీస వైద్య సహాయం అందించకపోవడం వల్ల అసహజ మరణాలకు గురవుతున్నారనీ, వారికి జనతన సర్కార్ వైద్య సహాయం అందిస్తున్న తీరును తమ పరిశోధన ద్వారా తెలుసుకున్నామనీ అంటున్నారు* నటాషా**

నా చిరకాల పట్టణ మిత్రుడొకాయన నాతో చాలా కాలంగా పోరు పెడుతూ ఉండినాడు. అదేమిటంటే 'నాకొకసారి ప్రత్యక్షంగా 'వాళ్లను' చూడాలనీ, మాట్లాడాలనీ ఉందనీ కాబట్టి వాళ్లతో కలిసి మాట్లాడే ఏర్పాటు చేయమని నాతో పోరు. పైగా ఈపని చేయగలిగి కూడా ఏర్పాటు చేయడం లేదని నాపై ఆరోపణ. దేశవ్యాప్తంగా 'ఆపరేషన్ గ్రీన్‌హంట్' పేరుతో రాజ్యం పోరాడే ప్రజలపై, వాళ్ల ప్రజాస్వామిక ఆకాంక్షలపై పరమ అన్యాయ పూర్ణమైన యుద్ధాన్ని కొనసాగిస్తున్న నేటి పరిస్థితుల్లో వాళ్లతో కలిసే ఏర్పాటు చేసుకోవడం అంత సులభమైన పని కాదనీ నా మిత్రుడికి కూడా తెలిసినా, ఈమధ్య కాలంలో మధ్య భారత వనాల్లోంచి వీస్తున్న ప్రత్యామ్నాయ పిల్లతెమ్మరకు పులకించి పోయి పట్టువదలని విక్రమార్కుడిలా నా వెంటపడడంతో ఎలాగోలా దారి దొరికించుకుని ఓ శుభ ముహూర్తాన ఇద్దరం కలిసి దండక వనంలోకి పయనమయ్యాం.

నేనొక జర్నలిస్టును కనుక నా ప్రయోజనం నాకుంది. రాయడానికి ఓ విషయం దొరుకుతుందనేది. నా వృత్తిరీత్యా చాలా సంవత్సరాలుగా బస్తర్ ప్రాంతంలో పని చేసి ఉండడంతో అక్కడి ఆదివాసి ప్రజలు మాట్లాడే కోయభాష వచ్చు గనుక దుబాసి అవసరం లేకపోయింది. మా దండకారణ్య పర్యటన విశేషాలు పాఠకులతో పంచుకోవడమే ఈ వ్యాస ఉద్దేశం.

దండకారణ్యంలోకి వెళ్లే ముందు నా మిత్రుడి గురించి కొద్దిగా చెప్పడం అవసరం అనుకుంటున్నాను. అతను ఓ పట్టణంలో మంచి పేరున్న డాక్టర్. మొదట్లో భావజాల పరంగా ఇద్దరం బద్ధవ్యతిరేకులం. భావ సంఘర్షణలోంచే మేమిద్దరం మంచి స్నేహితులమయ్యాం. నా మిత్రుడు మొదట్లో ఒట్టి స్వార్థపర జీవి. తన చదువు, ఉద్యోగం, సంపాదన, కుటుంబ పోషణ ఇవే సర్వస్వం. మిగతా లోకమంతా గంగలో కలిసినా తనకేం పట్టక పోయేది. నేనేమో లోకం సమస్యలన్నీ నావనుకుని గాలికి పోయే సమస్యలన్నీ నానెత్తికి తగిలించుకునేటోన్ని. ప్రజలన్నా, ప్రజా సమస్యలన్నా, ప్రజా ఉద్యమాలన్నా తల కోసుకునేటోన్ని. అనేక సంవత్సరాల సహచర్యం, భావ సంఘర్షణ తర్వాత మిత్రుడు నా దారిలోకి రావడమే కాకుండా నాకంటే రెండడుగులు ముందు నడవడానికి సిద్ధపడడమే నాకు చాలా సంతోషాన్ని కలిగించే విషయం. ఇద్దరం ముందు నుండే పుస్తకాల పురుగులం కావడం కూడా మమ్మల్ని మేము ఇలా ప్రజల పక్షాన పని చేసేలాగా మలుచుకోవడానికి చాలా తోడ్పడింది. ఈ మధ్య నాకంటే రెండాకులు ఎక్కువే చదువుతున్నట్లున్నాడు. అందుకే దండకారణ్యంలో పురుడుబోసుకుని రేపల్లెలో కృష్ణిడిలా ఎదుగుతున్న 'ప్రత్యామ్నాయ నెలబాలున్ని' చూడడానికి అక్కడ నెలకొంటున్న నూతన వ్యవస్థలో వైద్య రంగం పనితీరును పరిశీలించడానికి నా మిత్రుడు తీసుకున్న నిర్ణయమే మా పర్యటనకు ప్రేరణ. అతని ఉడుంపట్టే మమ్మల్ని పట్టణంలోంచి దండకారణ్యం అడవుల్లోకి లాక్కొచ్చింది.

బైలడిల్లా కొండల మొదట్లో ఉన్న కిరందూల్‌లో రైలు దిగి మమ్మల్ని లోపలికి తీసుకెళ్లాల్సిన కొరియర్‌తో కలిసి ప్రయాణం మొదలు పెట్టాం. నాకు 'బైలడిల్లాలో దగాపడిన చెల్లెండ్లు' అని బి.డి.శర్మ రాసిన పుస్తకంలోని విషయాలు గుర్తుకు రాసాగాయి. చత్తీస్‌గడ్ రాష్ట్రం ఏర్పడక ముందు మధ్యప్రదేశ్ లోని ఉమ్మడి బస్తర్ జిల్లాకు బి.డి.శర్మ కలెక్టర్‌గా పనిచేశాడు. ఆదివాసుల గురించి రాజ్యాంగంలో పొందు పరిచిన హక్కుల్ని ప్రభుత్వమే ఉల్లంఘిస్తున్నదనీ, దానికి నిరసనగా తన పదవికి రాజీనామా చేసి ఆదివాసుల పక్షాన చట్టబద్ధ పోరాటం చేసీ చేసీ వృద్ధుడై పోయినా, చట్టంలో రాసుకున్న విషయాల్ని మాత్రం ప్రభుత్వంతో అమలు చేయించలేక పోయాడు. ఆలోచిస్తూ కొంచెం ముందుకెళ్లగానే ఎన్ఎండిసి అనే పెద్దక్షరాల బోర్డు కనబడింది. అరవయ్యో దశకంలో ఈ ప్రభుత్వ రంగ సంస్థ బైలడిల్లాలో ఇనుప గనుల్ని ప్రారంభించి ఇప్పటి వరకు ఇరవై ఐదు పైసలకు కిలో చొప్పున అగ్గువ (చవక) ధరకు ముడి ఇనుమును జపాన్ సామ్రాజ్యవాదులకు కట్టబెడుతున్న మన పాలకుల ఘనత గుర్తుకు వచ్చింది.

దేశంలో అనేక చిన్న, మధ్య రకం ఐరన్, స్టీల్ కంపెనీలు మార్కెట్లో ముడి ఇనుము కొరతతో మూతబడి పోతుండగా మన పాలకులు కారు చౌకగా విదేశీ బహు రాష్ట్రీయ కంపెనీలకు రోజూ వందలాది టన్నుల ముడి ఇనుమును చేరవేయడాన్ని ఎలా అర్థం చేసుకోవాలి? అని మనసులో అనుకుంటుండగానే మా ముందు నుండి కూత వేసుకుంటూ ముడి ఇనుముతో నిండిన చాంతాడంత పొడవైన రైలు విశాఖ వైపు పరుగు తీసింది. పైగా గత కొద్ది సంవత్సరాలుగా ఎస్సార్ అనే కంపెనీ ఇనుప రజనును తక్కువ ఖర్చుతో తరలించే పథకంతో కిరందూల్ నుండి విశాఖ వరకు పైప్ లైన్ నిర్మించి పుణ్యాని కొచ్చిన నదీ నీళ్లతో కలిపి ప్రవాహం ద్వారా ఇనుప రజను తరలిస్తున్నా రు. ఈ కంపెనీ రవి రుయ్యా అనే బడా పెట్టుబడిదారునిది.

ఎస్సార్ కంపెనీ దాటుకుని కాలినడకన వెళ్తున్న మాకు కుడివైపు తల తిప్పి చూస్తే బైలడిల్లా కొండలపై ఇనుమును తరలిస్తూ అదే పనిగా గానుగెద్దుల్లా తిరుగుతున్న టిప్పర్లు కనిపిస్తున్నాయి. కొండల్ని చూస్తుంటే కొన్నేండ్ల క్రితం ఈ ప్రాంతంలోని ఒక ముసలాయన చెప్పిన మాటలు గుర్తొచ్చాయి. ఈ కొండలకు బైలడిల్లా అనే పేరు ఎందు కొచ్చింది? దాని అర్థం ఏంటి? తాతను అడిగితే ఆయన ఇలా జవాబిచ్చాడు.' ఈ కొండలు దూరం నుండి చూస్తే ఎద్దూపురంలా కనిపిస్తాయి. ఎద్దు ఊపురాన్ని హిందీలో బైల్‌డీహీ అంటారు. అదే క్రమంగా వాడుక భాషలో బైలడిల్లాగా స్థిరపడింది. నా చిన్నతనంలో కూడా కొండ పైభాగం

ఎద్దూపురంలా కనబడేది. ఇప్పుడదంతా తరిగి పోయింది. నా మనుమలు, ముని మనుమల కాలం నాటికి ఈ కొండ ఉంటుందో! అనవాళ్లు కూడా లేకుండా మాయం చేయబడు తుందో! తెలియదు. అనే మాటలు గుర్తుకు రాగానే నిజంగానే ఈ కొండల్ని మళ్లీ చూడలేమేమో అనే ఊహే చాలా బరువుగా తోచింది. కళ్లారా ఆ కొండల్నే చూస్తూ కాసేపు స్థాణువులా అక్కడే నిలబడి పోయాను. ఏమోయ్! ప్రకృతి ప్రేమికుడా! ఏ సుందర దృశ్యం నిన్నక్కడ కదలకుండా కట్టిపడేసిందో గానీ తొందరగా రా మనకు ఆలస్యమ వుతుందని నా మిత్రుడు కేకేయడంతో అక్కడి నుండి బయలు దేరాం.

కొన్ని గంటలు నడిచాక కొద్ది దూరంలో సెలయేటి గలగల చప్పుడు వినబడుతోంది. హాయిగా కాళ్లూ చేతులూ కడుక్కుని కాసేపు అలసట తీర్చుకుని బయలు దేరొచ్చని త్వరత్వరగా నడిచి నదిని చేరుకున్నాం. తీరా చూస్తే నీళ్లు ఎర్ర రంగుతో రక్తంలా ప్రవహిస్తున్నాయి. అది చూసి ఆశ్చర్యంతో నా మిత్రుడు మమ్మల్ని తీసుకెళ్తున్న కొరియర్ ను అడిగాడు. ఏమిటిది? అడవిలో స్వచ్ఛమైన గాలి, నీళ్లూ దొరుకుతాయంటారు గదా? ఈ నది నీళ్లేమో పూర్తిగా ఎర్ర బురదలాగున్నాయ్? కొరియర్ నవ్వి అం! కొన్ని దశాబ్దాల కింద మీరన్నమాట అక్షరాల నిజం. రవిగాంచని చోటు లేదన్నట్లుగా సామ్రాజ్యవాద అక్టోపస్ డేగ కండ్లు సోకని జాగంటూ లేకుండా పోయిన నేటి పరిస్థితులలో అది అర్ధసత్యమే. మావోయిస్టు ఉద్యమం బలంగా ఉన్న కొన్ని ప్రాంతాల్లో మాత్రమే ద్రవ్య పెట్టుబడి ప్రవేశించలేక పోయింది. అది చొరబడని చోట మాత్రమే కలుషితం కాని గాలి, నీరు మిగిలి ఉంది. బైలడిల్లాలో ఇనుప గనులు ప్రారంభ మయ్యాక వ్యర్థ పదార్థాలన్నీ ఈ తాలిపేర్ నదిలోకి వదులు తుండడంతో నదీ జలాలు కలుషితమై అవి వేటికి పనికి రాకుండా పోయాయి. నదిలోని మత్స్యసంపద తరిగి పోయింది. నదిలో నీళ్లు తాగిన పశు పక్షులు రోగాలపాలై చస్తున్నాయి. మనుషులకు కూడా రకరకాల చర్మరోగాలు వస్తున్నాయి అని చెప్పాడు. కొరియర్ చదువు కున్నవాడు, హిందీ భాష వచ్చినవాడు, కొంత రాజకీయ పరిజ్ఞానం ఉన్నవాడు కావడంతో నా మిత్రుడికి భాష సమస్య ఆటంకం కాలేదు. సరికదా పిచ్చాపాటి కబుర్లకు మంచి అవకాశం దొరికినట్లయింది. నది తొందరగా దాటేసి సాయంత్రం వరకల్లా గుట్టల కింది గ్రామానికి చేరాలని కొరియర్ చెప్పడంతో నడక వేగం పెంచాం.

నాకు చెప్పులరిగేలా తిరగడం అలవాటే గాని నా మిత్రుడికి నడక అలవాటు లేదు. గుట్టలు దిగుతున్నప్పుడు జారి పడడంతో మోకాలు కొట్టుకపోయి రక్తం కారుతున్నది. మిత్రుడు మోకాలు పట్టుకుని కూర్చున్నాడు. మనం ఫస్ట్ఎయిడ్ బాక్స్ వెంట తెచ్చుకోవాల్సి ఉండే అంటుండగా కొరియర్ కామ్రేడ్ జోక్యం చేసుకుని కంగారు పడకండి సార్! కొద్ది దూరంలోనే ఊరుంది. అక్కడికెళితే వైద్యం దొరుకుతుంది. అక్కడి నుండే జనతన సర్కార్ల ఆధీనంలోని ప్రాంతం మొదలవుతుంది. ఈ రాత్రికి అక్కడే విశ్రాంతి తీసుకుని తర్వాతి ప్రయాణం రేపు మొదలు పెడుదాం అనడంతో మిత్రుడికి పోయిన ప్రాణం లేచివచ్చినట్లయింది. కొరియర్ తన రుమాలుతో డాక్టర్ మోకాలికి కట్టుకట్టాడు. కొద్దిసేపు నడిచాక ఊరు చేరుకున్నాం. ఆ రాత్రికి ఒక ఇంట్లో మాకు వసతి ఏర్పాటు చేశారు. ఊరు చిన్నదే. నలభై ఇండ్లున్నాయి. అన్నీ గడ్డితో కప్పిన పూరి గుడిసెలే. మేమున్న ఇంటి ముందు ఓ వసారా ఉంది. అందులో మాకోసం వెదురుతో అల్లిన రెండు మంచాలేశారు. అదే మాకు రాత్రి విడిది స్థలం. ఇంటి చుట్టూ విశాలమైన ఆవరణ దాని చుట్టూ తడికెలతో కట్టిన బౌండరీ ఉంది. ఇంటి ముందు రెండు చింత చెట్లు, ఓ మామిడి చెట్టు మరో నాలుగైదు జీలుగు చెట్లున్నాయి. వాతావరణం ఆహ్లాదకరంగా ఉంది. ఎవరో వస్తున్న అలికిడైంది. ఇంటి యజమానే ఊర్లోకి పోయి వస్తున్నట్టున్నాడు. అతని వెనకాలే ఎర్రగా బొద్దుగా ఉన్న అమ్మాయి నవ్వుతూ లాల్సలాం అంటూ చేయి అందించింది. మేము లాల్సలాం అంటూ చేయి కలిపాం. ఈమె ఈ గ్రామ డాక్టర్. పేరు సుక్కి అని కొరియర్ పరిచయం చేశాడు వయసు పద్దెనిమిది ఉంటాయేమో. చేయి సంచీ ఇప్పుతూ 'ఏది ఎక్కడ దెబ్బ తగిలింది!' చూపించు అంది. మావాడు ప్యాంట్ పైకి మడిచి మోకాలు చూపించాడు. ఆమె గాయాన్ని శుభ్రం చేసి ఆయింట్మెంట్ పెట్టి కట్టు కట్టింది. ఓ టి.టి ఇంజెక్షన్ కూడా ఇచ్చింది. నొప్పి తగ్గడానికి రెండు రోజులకు సరిపడా గోలీలు ఇచ్చి అవి ఎప్పుడెప్పుడు మింగాలో చెప్పి వెళ్లిపోయింది.

ఏంరా! ఇదే మొదటి ట్రీట్మెంటా నీకు, ఇది వరకెప్పుడయినా చేయించుకున్నావా? అన్నాను నేను. బలే వైద్యం చేసిందిరా అమ్మాయి అంటూ నేను బుద్ధెరిగిన నుండి ఎప్పుడూ ఏ రోగమూ రాలేదు. ఇదే నేను వేయించుకున్న మొదటి సూది అన్నాడు. మావోడు డాక్టర్ అనే సంగతి ఎక్కడా చెప్పొద్దనుకున్నాం. ఆరోజు రాత్రి గ్రామస్తుల ద్వారా చాలా విషయాలు తెలుసుకున్నాం. ఈ ఊరు ఏ జిల్లా పరిధిలోకి వస్తుంది అని అడిగితే పశ్చిమ బస్తర్ అని చెప్పారు. చత్తీస్గఢ్ మ్యాప్లో పశ్చిమ బస్తర్ పేరుగల జిల్లా లేదు గదా? అని నా మిత్రుడు అడిగితే అది లూఠీ సర్కార్ నక్ష. మా సర్కార్ లెక్క ప్రకారం మాది పశ్చిమ బస్తర్ జిల్లాయే అన్నారు. విప్లవోద్యమం భావాలతో పాటు ప్రాంతాల భౌగోళిక రూపురేఖల్ని కూడా మార్చివేస్తుందనీ ఎవరో ఎక్కడో రాసింది చదివిన జ్ఞాపకం వచ్చింది.

కొద్దిసేపటికి ఏడెనిమిది మంది యువతీ యువకులు వచ్చి లాల్ సలాం చేశారు. అందరూ సాయుధంగానే ఉన్నారు. కొందరి దగ్గర బర్మార్లుండగా మరికొందరి దగ్గర విల్లు బాణాలున్నాయి. అందులో ఒకాయన తనకు తాను మిలీషియా కమాండర్గా పరిచయం చేసుకుని మీ రక్షణ బాధ్యత మాది. మీరు నిశ్చింతగా ఉండండి. మేం సెంట్రి డ్యూటీకి వెళ్తున్నాం. ఏదైనా ప్రమాదం ఉంటే సిగ్నల్ ఇస్తాం. ఊర్లో మిగిలిన కామ్రేడ్స్ మిమ్మల్ని రక్షిత ప్రాంతానికి తరలిస్తారని చెప్పి వెళ్లిపోయారు. సల్వాజుడుం మొదలైనప్పటి నుండి గ్రామాన్ని శత్రు దాడి నుండి రక్షించుకోవడానికి సెంట్రీలు చేస్తున్నట్లు చెప్పారు. పగలంతా ఒక బ్యాచ్ సెంట్రి చేస్తే రాత్రంతా మరో బ్యాచ్ సెంట్రి చేస్తామని చెప్పారు. ఊర్లో గ్రామ రక్షక దళం, భుంకాల్ మిలీషియా, మిలీషియా ప్లటూన్ అనే మూడు రకాల నిర్మాణాలున్నట్లు చెప్పారు. తమ చుట్టుపక్కల ఐదు గ్రామాలు కలిపి తమ 'పంచాయితీ జనతన సర్కార్' నడుస్తుందనీ ప్రతీ రెండేండ్ల కొకసారి సర్కార్ను ఎన్నుకుంటున్నట్లు చెప్పారు. గత ఏడెనిమిది సంవత్సరాలుగా తీవ్రమైన శత్రు దాడుల మధ్య కూడా తమ సర్కార్ చెక్కు చెదరకుండా నడుస్తున్నదనీ తమ ఊరును శత్రువు రెండుసార్లు కాలబెట్టినా ప్రజలంతా సమిష్టిగా పరస్పర సహకారంతో గ్రామాన్ని పునర్నిర్మాణం చేసుకున్నాం అని చెప్పారు.

తమ గ్రామం నుండి జనతన సర్కార్ కమిటీలో ఒక ప్రతినిధి ఉన్నట్లు చెప్పారు. సర్కార్ విభాగాల్లో ప్రతి విభాగంలో తమ గ్రామం తరపున ఒక్కొక్క ప్రతినిధి ఉన్నట్లు చెప్పారు. ఇవేగాక గ్రామంలో దండకారణ్య ఆదివాసి రైతుకూలి సంఘం, క్రాంతికారి ఆదివాసి మహిళా

సంఘం, చేతనా నాట్యమంచ్, బాలల సంఘం మొదలైన నిర్మాణాలన్నీ ఉన్నట్లుగా చెప్పారు. వాళ్లు చెప్పిన ప్రకారం చూస్తే మరీ వయసు మీరిన వృద్ధుల్ని వదిలేస్తే మిగిలిన వాళ్లంతా ఏదో ఒక నిర్మాణంలో సంఘటితమై ఉన్నట్లే. ఆ రాత్రే కొద్దిమంది పెద్ద వయసు ముసలి వాళ్లతో మాట్లాడే ఏర్పాటు చేయించుకుని వాళ్లతో గతకాలపు వైద్యం స్థితిగతుల్ని గురించి తెలుసుకున్నాం. తమ జమానాలో రోగాలొస్తే ఎక్కువగా వడ్డెల (భూత వైద్యుల) మీదనే ఆధార పడే వాళ్లమని చెప్పారు.

ఎప్పుడైనా తప్పనిసరి పరిస్థితుల్లో చావు బతుకుల మధ్య హాస్పిటల్ వెళ్లాల్సి వస్తే రోగిని మంచంలో పడుకోబెట్టి మంచాన్నే కావడిలాగా కర్రకు తగిలించుకుని ఇద్దరేసి మనుషుల చొప్పున మోస్తూ కొండలెక్కి కిరందూల్ తీసుకెళ్లే వరకు దారిలోనే పాణం పోయేది. ఇప్పుడు జనతన సర్కార్ ఏర్పాటు చేసుకున్నప్పటి నుండి పరిస్థితి చాలా మారిందని చెప్పారు. పొద్దుపోయే వరకు మాట్లాడి పడుకోబోయే ముందు నా మిత్రుడికొక సందేహం వచ్చింది. ఇవన్నీ విషయాలు ఇంత ఖుల్లం ఖుల్లా ఎవరికి బడితే వారికి చెప్పితే నష్టం కదా! అని మన ముక్కు మొఖం తెలియకుండానే ఇన్ని విషయాలు చెప్పారు గదా ఎలా? అనీ. ఇదే విషయాన్ని మేము కొరియర్‌ను అడిగాం. మీరు వచ్చే విషయం వాళ్లకు ముందే తమ జనతనసర్కార్ తెలియజేసిందనీ, ఏ విషయాలడిగినా తెలిసిన మేరకు చెప్పండని ముందే చెప్పిపెట్టారని చెప్పాడు. లేకుంటే ఈ పాటికే మిమ్మల్ని సిఐడిలుగా అనుమానించి ఉంటే అరెస్ట్‌చేసి ఉండేవాళ్లని చెప్పాడు. నాకు కూడా మీరు ఎవరిని కలుస్తామంటే వాళ్లను కలిసే ఏర్పాటు చేయమని బాధ్యులు ముందే చెప్పారు. వాళ్లు ఇతర పనుల్లో ఉన్నందున తిరుగు ప్రయాణంలోనే మిమ్మల్ని కలువడం కుదురుతుందని చెప్పమన్నారన్నాడు. అప్పుడర్థమైంది జనం ఎందుకు ఇంత ఫ్రీగా అన్ని విషయాలు చెపుతున్నారో. ఎంత పంక్చువల్గా ఉన్నారు కదా వీళ్లు అనుకున్నాం మాలో మేము ఇద్దరం.

పొద్దున్నే నిన్న వైద్యం చేసిన సుక్కితో కలిసే ఏర్పాటు చేసుకున్నాం. ఆమె చెప్పిన వివరాల ప్రకారం కుటుంబంలో పెద్ద కూతురు తనే. చిన్నప్పుడు మూడవ తరగతి చదివింది. ఇంటి వద్ద గొడ్లు కాయడానికి ఎవరూ లేక పోవడంతో తల్లిదండ్రులు చదువు మాన్పించారు. బాలల సంఘంలో, చేతనా నాట్యమంచ్‌లో పని చేసింది. గత రెండు సంవత్సరాలుగా ఊర్లో డాక్టర్ బాధ్యత నిర్వహిస్తున్నది. పంచాయతీ జనతన సర్కార్‌లో వైద్యశాఖ సభ్యురాలిగా తమ గ్రామానికి ప్రాతినిధ్యం వహిస్తున్నది. ప్రతీ రెండు సంవత్సరాలకొకసారి గ్రామసభ జరిపి అందులో జనతనసర్కార్‌ను ఎన్నుకున్నప్పుడే అవసరాన్ని బట్టి ఏడు నుండి తొమ్మిది విభాగాల (శాఖల) సభ్యుల్ని కూడా గ్రామసభల్లోనే ఎన్నుకుంటారని చెప్పింది. మా వైద్యశాఖలో ఐదు గ్రామాల నుండి ఐదుగురం ఉన్నాం. మాశాఖ అధ్యక్షుడు సర్కార్ కమిటీలో సభ్యుడుగా కూడా ఉన్నాడు. సర్కార్ నిర్ణయాలు మాకు తెలియజేసి అమలు జరుపడానికీ, మా శాఖ సాధక బాధకాలు సర్కార్లో చర్చించి తగిన నిర్ణయాలు చేయడానికి వీలుగా ఇలా ఉండడం మంచి సదుపాయంగా ఉందని తర్వాత కలిసిన వైద్యశాఖ అధ్యక్షుడు చెప్పాడు.

సుక్కి తనకు ప్రజా గెరిల్లా సైన్యంలో చేరి పని చేయాలని ఉందనీ రెండు సంవత్సరాల ముందే జనతన సర్కార్ ముందు తన ప్రతిపాదన పెట్టిందట. అయితే నీ వయస్సు చిన్నది. రెండు సంవత్సరాలు డాక్టర్ పని చెయ్యి తర్వాత పిఎల్‌జిఎలోకి పంపుతాం అన్నారట సర్కార్ వాళ్లు. ఇప్పుడు రెండు సంవత్సరాలు పూర్తికావస్తున్నందున ఈసారి ఎలాగైనా గ్రామ సభలో మరొకరికి డాక్టర్ బాధ్యతలిచ్చి నన్ను పిఎల్‌జిఎలోకి పంపిస్తారని చెప్పింది. ఈ మాటలు చెప్తున్నప్పుడు ఆమె మొఖం సంతోషంతో వెలిగిపోయింది. ఈ రెండేండ్లలో డాక్టర్ పనిలో కొంత అనుభవం వచ్చి ఉంటుంది గదా నీకు. నువ్వు పిఎల్‌జిఎలోకి పోతే ఈపని ఎవరు చేస్తారు? ఆమేరకు మీ గ్రామ ప్రజలకు నష్టమే గదా? అని నా మిత్రుడడిగిన ప్రశ్నకు ఆమె ఇలా జవాబిచ్చింది.

నష్టం ఏమీ ఉండిదు. నా బదులు మరొకరు ఈపని చేస్తారు కదా, వాళ్లకూ అనుభవం వచ్చే వరకు మా మెడికల్ టీం వాళ్లు సహాయం చేస్తారు. అంది ధీమాగా.

నీకు పిఎల్‌జిఎలో చేరాలని ఎందుకు అంత పట్టుదల? అని అడిగితే దానికి ఆమె' సల్వాజుడుం పేరుతో మా ఏరియాలోనే వందమందికి పైగా ప్రజల్ని ఆడోళ్లు, పిల్లలు, ముసలోల్లు అనే తేడా లేకుండా దారుణంగా చంపి మా ఊర్లన్నీ కాలబెట్టి మా మహిళల్ని బలాత్కారాలు చేసి మా మానాన మమ్మల్ని బతకనివ్వకుండా చేస్తున్న ఈ లూఠీ సర్కార్ తో యుద్ధం చేయకుండా మా ఊర్లని, మా ప్రజల్ని మేం ఎలా కాపాడుకుంటాం? మా జనతనసర్కార్, నా వైద్యం పని సాఫీగా నడవాలంటే ముందు మేం మరింత గట్టిగా యుద్ధం చేయాలి. యుద్ధం లేకుండా ఇవేవి మాకు మిగలవని మా అనుభవం మాకు నేర్పింది. అలాంటప్పుడు నేను పిఎల్‌జిఎలో చేరి యుద్ధం చేయాలను కోవడంలో తప్పేంటి?అని ఎదురు ప్రశ్నించింది. మాకు ఏం జవాబివ్వాలో తోచక మౌనంగా ఉండి పోయాం. కొద్దిసేపాగి సరే! మీ వైద్యం పని ఎలా నడుస్తుందో చెప్తావా? అని అడిగాం. ఆఁ! మా ఊర్లో ఎవరికి ఏ జబ్బు వచ్చినా నాకు కబురు చేస్తారు. నేను వాళ్లింటికి వెళ్లి నాకు తెలిసిన మేరకు వైద్యం చేస్తాను. మాకు మా సర్కార్ రెండు, మూడు నేలలకొకసారి మందులు సప్లై చేస్తుంది. వారానికోసారి మా ఆర్‌పిసిలోని డాక్టర్ పని చేసేవాళ్లం ఒక టీంగా మా సర్కార్ పరిధిలోని గ్రామాలు తిరిగి వస్తాం. ఏ ఊర్లోనయినా పెద్ద జబ్బులున్న రోగులు ఉంటే మా టీంలో అనుభవం ఉన్న వాళ్ల సహాయంతో వైద్యం చేస్తాం. అప్పుడప్పుడు ఏరియా మెడికల్ టీం వాళ్లు కూడా వస్తుంటారు. మాకు అర్థంకాని జబ్బులకు వాళ్లు వైద్యం చేస్తారు. మాకు అప్పుడప్పుడు ట్రైనింగ్ ఇస్తుంటారు అని చెప్పింది. ఆమెతో మాట్లాడ్డం ముగించుకుని ఆ ఊర్లోనే భోజనం చేసి కొరియర్‌తో కలిసి మరో గ్రామానికి బయలుదేరాం. యవ్వనం తొణికిసలాడుతున్న పద్దెనిమిదేండ్ల సుక్కి ముఖంలోని సంతోషం, కండ్లలోని వెలుగు, చెప్పులు లేని మొరటుదేలిన పాదాలు, మాటల్లోని పట్టుదల దారి పొడవునా మనుసులో మెదులుతూ చైనా విప్లవంలో బేర్‌ఫూట్ (నగ్న పాదాల) డాక్టర్ల గురించి చదివిన జ్ఞాపకాలు స్ఫురణ కొచ్చాయి ఎందుకో అప్రయత్నంగానే వీళ్లు తప్పకుండా ఏదో ఒకటి సాధించి తీరుతారనే విశ్వాసం ఇనుమడించింది.

మరునాడు సర్కార్ అధ్యక్షుడితో పాటు మరి కొందరితో మాట్లాడాం. వాళ్లు మరిన్ని ఆసక్తికరమైన విషయాలు చెప్పారు. పెద్ద వయసు వాళ్లైన ముసలి వాళ్లు కూడా తమ ఎరుకలో ఎన్నడూ లూఠీ సర్కార్ డాక్టర్లు మా గ్రామాలకు వచ్చిన దాఖలాలు లేవని చెప్పారు. గత కొన్నేండ్లుగా జనతన సర్కార్లు పని చేస్తున్నందున రెండు సర్కార్ల మధ్య స్పష్టమైన విభజన కోసం పాత సర్కార్ గురించి చెప్పాల్సి వచ్చినప్పుడల్లా అందరి నోళ్లల్లో 'లూఠీ సర్కార్' అనో 'పాయిక సర్కార్' అని అనడమో కచ్చితంగా కనిపించింది.

జనతన సర్కార్లు ఏర్పడక ముందువరకు అప్పుడప్పుడు దళాలు

(గెరిల్లా దళాలు) గ్రామాలకు వచ్చినప్పుడు ప్రజలతో సమావేశం జరిపి రాజకీయాలు చెప్పడం, ప్రజల సమస్యలు పరిష్కరించడంతో పాటు ప్రజలకు వైద్యం కూడా చేసే వాళ్లు. అప్పుడు దళాలు తక్కువగా ఉండి ఏరియాలు పెద్దగా ఉండేవి. కాబట్టి దళం ఒక్కో గ్రామానికి తిరిగి రావడానికి రెండు మూడు నెలలు పట్టేది. దళం వచ్చినప్పుడే వైద్యం దొరికేది లేకుంటే లేదు. అలాంటి స్థితిలో కొన్ని గంభీరమైన జబ్బులకు వెంటనే మందులు అందించడానికి వీలుగా పాత కాలంలో అంటే జనతన సర్కార్లు ఏర్పడక ముందరి కాలంలో దళాలు మాకు ఓ పద్ధతిని నేర్పాయి. జ్వరం వస్తే ఇవ్వాల్సిన మందు గోలీలు ఒకరి దగ్గర, విరేచనాలకు ఇవ్వాల్సిన మాత్రలు ఇంకొకరి దగ్గర, వాంతులకు ఇవ్వాల్సిన బిల్లలు మరొకరి దగ్గర ఇలా సాధారణంగా గ్రామాల్లో వచ్చే ఐదారు రకాల జబ్బులకు సంబంధించిన మందులు ఒక్కోరకంవి ఒక్కొక్కరి దగ్గర ఉంచి అవి ఎప్పుడెప్పుడు ఎలా తినాలో వాళ్లకు చెప్పే వాళ్లు. ఇక పబ్లిక్ మీటింగ్‌లోనే ఏ జబ్బు చేసిన వాళ్లు ఎవరి దగ్గరికి వెళ్లాలో ప్రకటించే వాళ్లు. దాంతో దళం లేనప్పుడు కూడా ఏ జబ్బు చేసిన వాళ్లు ఆ మందులు దొరికే వ్యక్తి దగ్గరికెళ్లి వైద్యం పొందే వాళ్లు. ఇలా మాకు చదువు రాక పోయినా దళాలు చెప్పిన పద్ధతి వల్లకొన్ని జబ్బులకు సకాలంలో మందులు దొరికేవి. ఇప్పుడు జనతన సర్కార్ ఏర్పడ్డాక చాలా మార్పు వచ్చింది. ఇప్పుడు ఊరికొక మెడికల్ కార్యకర్త ఉన్నాడు. అప్పుడప్పుడు ఏరియా డాక్టర్ల టీం వచ్చి వైద్యం చేస్తుంది. డివిజన్ డాక్టర్ల టీం కూడా ఒక్కొక్కసారి వస్తుంటుంది. గత కొంత కాలంగా డి.కె డాక్టర్ల టీం (మెడికల్ టీం) కూడా సంవత్సరానికి ఒకటి రెండు సార్లు మా ప్రాంతాలకు వస్తున్నారు. దీర్ఘకాలిక జబ్బులు, పెద్ద జబ్బులు ఉంటే అలాంటి టీంలు వచ్చినప్పుడు మా సర్కార్ మాకు కబురు చేసి వాళ్ల వద్దకు పంపుతుంది. వాళ్లు మాకు అవసరమైన వైద్యం చేస్తారు అని చెప్పారు. అల్లోపతి మందులతో పాటు మూలికా (ఆయుర్వేదం) వైద్యాన్ని కూడా తగు మోతాదులోనే ఉపయోగిస్తున్నట్లు చెప్పారు. ప్రజల్లో వాడుకలో ఉన్న చెట్లమందుల గురించి సేకరించి గ్రంథస్తం చేశారు. గ్రామస్థాయి డాక్టర్ల కోసం ప్రజల మాతృభాషలో 'నాటెన డాక్టర్' పేరుతో చిన్న మెడికల్ గైడ్ వేశారు. అందులో అల్లోపతి, ఆయుర్వేదం రెండు రకాల వైద్యం గురించి రాసినట్లు చెప్పారు. ప్రజలకు వైద్యం చేసినందుకు ఎలాంటి డబ్బు చెల్లించాల్సిన అవసరం ఉండేదనీ, ఖర్చంతా జనతన సర్కారే బరిస్తుంది. ఇక్కడ నయం చేయలేని గంభీరమైన వ్యాధులకు రోగి ఆర్థిక స్థోమత చాలా పేదగా ఉంటే జనతన సర్కార్ కొంత డబ్బు సహాయం చేసి బయట హాస్పిటల్ లో చూపించుకోవడానికి సహాయం చేస్తున్నది. ప్రజలకు ఉచిత వైద్యం అందించడమే జనతన సర్కార్ లక్ష్యమని చెప్పారు.

మీకు మందులకోసం డబ్బు ఎక్కడి నుండి వస్తుందని? జనతన సర్కార్ అధ్యక్షున్ని అడిగాం. ప్రధానంగా మా అభివృద్ధి కార్యక్రమాలన్నీ ప్రజల్ని సమీకరించి సమిష్టి శ్రమ, శ్రమ సహకారం మీదనే చాలా వరకు ఆధారపడి నడిపిస్తాం. భూములు చదును చేయడం, మడుల నిర్మాణం, కుంటలు పోయడం, ఇండ్ల నిర్మాణం ఇలాంటివన్నీ పై పద్ధతిలోనే నడిపిస్తాం. అయితే మెడిసిన్, శ్రమ పరికరాలు, మందు గుండు లాంటివి పుట్టించడం మా చేతుల్లో లేవు గనుక వాటిని మార్కెట్ నుండి కొనుగోలు చేయడానికి డబ్బు అవసరమే. అందుకోసం మా ప్రజలు ఇప్పపూలు, గార పరక, తునికాకు సేకరణ సమయంలో ప్రతీ కుటుంబం కుటుంబానికింత చొప్పున మా సర్కార్ కోసం ఇస్తారు. వాటిని అమ్మగా వచ్చిన డబ్బు సర్కార్ ఆదాయంలో జమ చేస్తాం. కొన్ని గ్రామాల్లో కుంటల్లో ఉమ్మడిగా చేపల పెంపకం కూడా చేస్తున్నాం. అందులో వచ్చే లాభం కూడా సర్కార్ ఆదాయంలోనే జమచేస్తాం. ఇవిగాక ఏరియా సర్కార్ నుండి కూడా ప్రతీ సంవత్సరానికి కొంత బడ్జెట్ ఇస్తున్నారు. ఇవన్నీ కలిపి అన్ని విభాగాలకు కొంతేసి చొప్పున డబ్బు కేటాయిస్తున్నాం. ఇందులో మెడిసిన్ కు ఎక్కువే ఖర్చు అవుతున్నది. సల్వాజుడుం జోరుగా కొనసాగుతున్న కాలంలో మేం చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నాం. మమ్మల్ని లొంగదీయడానికి లూఠీ సర్కార్ మా జీవనాధారమైన వారాంతపు సంతల్ని బంద్‌చేసి మాకు ఏ రకమైన సామాన్లు అందకుండా చేసింది. మా రెక్కల కష్టంతో పోగుచేసుకున్న డబ్బుతో మందుల షాపుల నుండి మెడిసిన్ తెప్పించు కుంటుంటే వాటిని పోలీసులు జప్తు చేసుకున్నారు. మా కాళ్లపై మేం నిలబడి మా వైద్యం మేం చేసుకుంటామంటే దారి దోపిడీదారుల్లా మాకు వచ్చే మందుల్ని జప్తుచేసి దోచుకోవడం ఏం న్యాయం? ఇప్పటికీ గ్రీన్‌హంట్ ఆపరేషన్ మధ్యనే రహస్యంగా అనేక ఇబ్బందులతోనే మెడిసిన్ తెప్పించు కుంటున్నాం అని చెప్పారు.

చివరగా అదే ఆర్.పి.సి పరిధిలో నడుస్తున్న 'గుండాదూర్ స్కూల్‌లో పని చేస్తున్న టీచర్‌ను కలిశాం. ఆయన చెప్పిన విషయాలు మా ఇద్దరిని ఆశ్చర్యానికీ, ఉత్తేజానికి గురి చేశాయి. ఆయన పేరు సునీల్. తను మొదట పిఎల్‌జిఏలో కొంత కాలం పనిచేశాడు. ఇంటివద్దే ప్రాథమిక చదువు పూర్తి చేశాడు. 2007లో ఒక పోలీసు స్టేషన్‌పై దాడిలో పాల్గొని గాయపడ్డాడు. పోలీసుల్ని చంపి ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. ఆ సందర్భంగా తనతోపాటు మరికొందరు కామ్రేడ్స్ గాయపడ్డారు. అతని గాయపు మచ్చ చూపించాడు. చాలా పెద్ద గాయమే. మరి ఎలా మానింది? దానికి వైద్యం ఎలా చేశారు? అని నా మిత్రుడు ఆత్రుతగా, ఆసక్తిగా అడిగాడు.

సుమారు మూడు, నాలుగు నెలలు మా పిఎల్‌జిఏ, ప్రజల రక్షణలో క్యాంపులు మారుస్తూ బ్యూరో మెడికల్ టీం మాకు వైద్యం చేసింది. బుల్లెట్లను తొలగించి కుట్లువేసి రోజూ శుభ్రం చేస్తూ కట్లు మారుస్తూ సూదులు, మందులు ఇచ్చే వాళ్లు. అప్పుడు గాయపడ్డ వారిలో అందరం కోలుకున్నాం. మిగతా వాళ్లందరూ తిరిగి పిఎల్‌జిఏలో చేరి పని చేస్తున్నారు. పార్టీ నాకు స్కూల్ నడిపే బాధ్యత అప్పగించింది అని చెప్పాడు.

బ్యూరో మెడికల్ టీం అంటే ఏమిటి? అందులో ఎవరైనా అనుభవం గల బయటి డాక్టర్లు ఉన్నారా? అని మేము మళ్లీ అడిగాం. లేదు నాలాగే ప్రాథమిక విద్య పూర్తిచేసిన కొద్ది మంది మహిళా, పురుష కామ్రేడ్స్‌తో కలిసి ఆ మెడికల్ టీం పని చేస్తున్నది. మూడు డివిజన్ల పరిధిని బ్యూరో అంటారు. బ్యూరో పరిధిలో పని చేసే టీం గనుక దాన్ని బ్యూరో మెడికల్ టీం అంటారు. పార్టీ శిక్షణతోనే వాళ్లు నేర్చుకున్నారు.

ప్రజలకు సేవచేయాలనే తృష్ణ, దేన్నైనా సాధించాలనే పట్టుదల, తీవ్రమైన యుద్ధం మధ్య గాయపడుతున్న సహచరుల్ని కాపాడుకోవాలనే ఆరాటం, తప్పని సరైన అవసరం ఇవే వాళ్లను మంచి డాక్టర్లుగా తయారు చేశాయి.

ఆ కాలంలో చాలా మంది గాయపడిన గెరిల్లాల్ని, ప్రజల్ని మా మెడికల్ టీంలు వైద్యం చేసి కాపాడాయి అని చెప్పాడు. ఆయన చెప్పిన దాన్నిబట్టి వాటిని 'మొబైల్ హాస్పిటల్స్' అనొచ్చన్నమాట అనుకున్నాం మేమిద్దరం. పర్యటన ముగించుకుని తిరుగు ప్రయాణానికి సిద్ధమయ్యాం.

కుల సమస్య - మార్క్సిస్టు అవగాహన - ఒక నోట్ - 3

***భారత సమాజంలో అతి ముఖ్యమైన, క్లిష్టమైన కుల సమస్యను మార్క్సిస్ట్ దృక్పథం నుంచి ఎలా అర్థం చేసుకోవాలనే ప్రశ్నపై మావోయిస్టు రాజకీయ ఖైదీల మధ్య జరిగిన చర్చను వివరిస్తున్నారు* రవి**

(గత సంచిక తరువాయి...)

'కుల సమస్యపై మార్క్సిస్టు అవగాహన దిశగా ఒక 'నోట్'లోని రెండవ భాగంలో దళిత ఉద్యమం కమ్యూనిస్టు ఉద్యమంతో మమేకం కాకపోవడానికి చారిత్రక కారణాలను అర్థం చేసుకోవడానికి, అంబేద్కర్‌పై మార్క్సిస్టు అంచనా కోసం ఒక ప్రయత్నం చేస్తున్నాం. ఇందుకోసం సంక్షిప్తంగా బ్రిటిష్ కాలం నాటి నుండి చెలరేగిన కుల వ్యతిరేక పోరాటాల చరిత్రను తడమడం అవసరం. ఈ పోరాటాలను రెండు వెల్లువలుగా చూడవచ్చు.

కుల వ్యతిరేక పోరాటాల మొదటి వెల్లువ

శూద్ర వ్యవసాయ కులాలు, వర్గాల బ్రాహ్మణ వ్యతిరేక పోరాటాలు ఈ వెల్లువలోని ప్రధాన పోరాటాలు. ఈ వెల్లువకు వ్యవసాయ కులాలు నాయకత్వం వహించి ఇతర శూద్ర కులాలన్నింటినీ, ఒక మేరకు దళితులను కూడా సమీకరించాయి. 20వ శతాబ్దపు ప్రథమార్థంలోనే కిసాన్ సభల జమీందారీ, భూస్వామ్య వ్యతిరేక పోరాటాలు కూడా ఈ బ్రాహ్మణ వ్యతిరేక పోరాటాలకు తోడయ్యాయి. అగ్రకులాలకు (బ్రాహ్మణులు ఇతర ద్విజులకు) ప్రధాన ఉత్పత్తి సాధనమైన భూమిపై ఉన్న ఏకఛత్రాధిపత్యాన్ని కూలదోయడంలో ఈ పోరాటాలు ఎంతో విజయవంతమైనాయి. దేశంలో అనేక ప్రాంతాల్లో భూమిపై ద్విజుల నియంత్రణను పూర్తిగా కూలదోసే క్రమానికి కూడా బీజాలుపడ్డాయి. శూద్ర వ్యవసాయ కులాలు భూస్వాముల స్థాయికి ఎదిగారు. దాంతో ఇవి గ్రామీణ ప్రాంతాల్లో అనేక చోట్ల వర్గ, కుల అణచివేతకు ప్రధాన వాహికగా ఎదిగాయి. కులం-వర్గం మధ్య సన్నిహిత సంబంధం బీటలు వారింది. ముఖ్యమైన విషయమేమంటే, ఇందులో దళితులు ఏకాకులైపోయారు. వారికి వర్గ దోపిడి నుండి కానీ, కుల అణచివేత నుండి కానీ విముక్తి లభించలేదు. శూద్ర కులాల్లో నుండి నూతన కులీనులుగా ఎదిగిన వాళ్లు కుల వ్యవస్థ వ్యతిరేక పోరాటాన్ని తమ ఎజెండా నుండి తొలగించారు. తమ వర్గస్థాయిలో పైకి ఎగబాకిన శూద్ర అగ్రకులాలు తమపై అప్పటివరకు ఉన్న ద్విజుల అణచివేత నుండి విముక్తి పొందడంతోనే 'సామాజిక' ఎజెండాను వదిలేసి రాజకీయంగా కాంగ్రెస్ నాయకత్వంలోని 'జాతీయ' ఉద్యమంతో మమేకమయ్యారు. ఈ ఉద్యమంపై అప్పటికీ బ్రహ్మణులు తదితర అగ్రకులాల నాయకత్వమే ఉండింది. ఈ పరిణామాన్ని ఒక ద్రోహంగానే దళితులు పరిగణించడాన్ని అర్థం చేసుకోవచ్చు. జమీందారీ, బ్రాహ్మణ వ్యతిరేక పోరాటాల వెనుక పట్టుపట్టిన తర్వాత ముందుకు వచ్చిన దళిత ఉద్యమాలన్నీ సాధారణంగా 'జాతీయ' పోరాటం నుండి దూరంగా ఎందుకు ఉండి పోయాయో అర్థం చేసుకోవడానికి ఈ వాస్తవాన్ని గుర్తించడం అవసరం. ఆ కాలంలోని దాదాపు అన్ని దళిత ఉద్యమాలు (అంబేద్కర్ ఉద్యమం నమో శూద్ర, ఆది ద్రావిడ ఉద్యమాలు మొదలైనవి) ఆంగ్లేయులతో రాజీలు, సర్దుబాట్లు ఎందుకు చేసుకున్నారో అర్థం చేసుకోవడానికి కూడా ఇది ముఖ్యం. ఈ మార్గంలో మాత్రమే తమకు కొన్ని రాయితీలు, మినహాయింపులు దొరుకుతాయని భావించడమే ఇందుకు కారణం. విషాదకరమైన విషయమేమంటే ఆనాటి కమ్యూనిస్టులు కూడా దళితుల అణచివేత సమస్యను పరిష్కరించే దిశగా కుల వ్యతిరేక పోరాటాన్ని ముందుకు తీసుకెళ్లే చర్యలు చేపట్టలేదు. దానికితోడు సైద్ధాంతికంగా కుల సమస్యను యాంత్రికంగా ఉపరితల సమస్యగా, పునాదిలో మార్పు తర్వాత ఆటోమెటిక్‌గా పరిష్కారమయ్యే సమస్యగా చూడడం, ఏకపక్షంగా 'సామ్రాజ్యవాద వ్యతిరేక', 'జాతీయ పోరాట'పు ప్రాధాన్యతను నొక్కిచెప్పడం, ఈ సమస్యను పరిష్కరించిన తర్వాతే అన్ని సామాజిక రుగ్మతలను పరిష్కరించగలం అనడం వల్ల జాతీయ నాయకత్వం పట్ల దళిత ఉద్యమానికి ఉన్న అపనమ్మకం

ఆరోజు ఉదయమే జిల్లా బాధ్యులు కలుస్తామని కబురు చేశారు. మేం వాళ్ల రాకకోసం ఎదిరి చూస్తూ ఓ ఇంటి దగ్గర కూర్చున్నాం. ఏంటి? ఏమి ఆలోచిస్తున్నావ్? నీలోని నార్మన్ బెతూన్ మేల్కొన్నాడా?కొంపదీసి హాస్పిటల్ చుట్టేసి మొత్తంగానే ఇటే ఉండిపోవాలనే నిర్ణయానికి రాలేదు గదా అన్నాను మిత్రుడితో.

కాదులేరా! పెండ్లాం పిల్లలున్నోన్ని అంత సాహసం చేయలేనురా బాబు అన్నాడు. అంటే నీ ఉద్దేశం 'వాళ్లందరూ' పెండ్లాం పిల్లలు, కుటుంబాలు లేని సన్యాసులనుకుంటున్నావా? అన్నాను. నీతో వాదనలో నెగ్గలేనురా! నా ఉద్దేశం అది కాదు. అంత పెద్ద సాహసం చేయలేను గాని ఉడుతా భక్తిలా ఎంతో కొంత సహాయ పడగలనని మాత్రం కచ్చితంగా వాగ్దానం చేయగలను అన్నాడు. మా మాటల మధ్యలోనే బాధ్యులు వచ్చి కలిశారు. మా ప్రయాణం గురించి, పర్యటన గురించిన కుశల ప్రశ్నలడిగారు. మేం పరిశీలించిన విషయాల్లో వాళ్లకు చెప్పాల్సిన సూచనలు, విమర్శలు ఏమున్నా నిస్సంకోచంగా చెప్పమని అడిగారు. మేం మాత్రం మా పర్యటన సంతృప్తికరంగానే జరిగిందని చెప్పాం. నా మిత్రుడు జనతన సర్కార్లకోసం వీలైనప్పుడల్లా ఉచితంగా మెడిసిన్ పంపుతాననీ, సంవత్సరానికోసారి ఓ వారం రోజులు ఇక్కడికొచ్చి అవసరమైన మెడికల్ ట్రైనింగ్ ఇస్తాననీ, ఇక్కడి ప్రజలకోసం అప్పుడప్పుడు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తానని బాధ్యులతో వాగ్దానం చేశాడు. లాల్ సలాం చేసి వీడ్కోలు తీసుకున్నాం. మమ్మల్ని బయటికి క్షేమంగా చేరవేసే బాధ్యతతో కొరియర్ మా వెంటే బయలుదేరాడు.

(రచయిత ఫ్రీలాన్స్ జర్నలిస్టు) వీ

కమ్యూనిస్టుల పట్ల కూడా పెరిగింది. ఈ అపనమ్మకం, ద్రోహానికి గురైన భావం ఈనాటికీ కొనసాగుతున్నాయి. దళిత ఉద్యమానికి కమ్యూనిస్టు ఉద్యమంపట్ల ఉన్న అపనమ్మకం వెనుక ఉన్న ఈ చారిత్రక నేపథ్యాన్ని అర్థం చేసుకోవడం అవసరం. అందుకే వర్గం ప్రాథమికమైనది అన్నా, కులం సెకండరీ అన్నా, సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటపు ప్రాధాన్యత గురించి మాట్లాడినా కుల వ్యతిరేక పోరాటాన్ని నిర్లక్ష్యం చేస్తున్నామనో, దాన్ని తెరవెనక్కు తోస్తున్నామనో దళిత ఉద్యమం భావిస్తోంది.

ఈ మొదటి వెల్లువ బ్రాహ్మణవాద వ్యతిరేక అగ్రకుల అణచివేత వ్యతిరేక పోరాటంలో ముఖ్యమైన విజయాలు సాధించింది. అన్నింటి కంటే ముఖ్యమైనది, భూయాజమాన్యంలో అగ్ర కులాల ఏక ఛత్రాధిపత్యాన్ని బద్దలుకొట్టడం. కుల అణచివేత వ్యవస్థలో గణనీయ మైన మార్పుకు ఇది దారి తీసింది. జనాభాలో అత్యధికులైన శూద్ర కులాలపై కుల అణచివేత బీటలు వారసాగింది. దానితోపాటు కులం – వర్గం మధ్యనున్న ఏకత్వం, సన్నిహిత సంబంధం దెబ్బతిని, బహుళ కుల వర్గాల ఆవిర్భావానికి దారి తీసింది.

రెండవ వెల్లువ

తమ స్వతంత్ర తిరుగుబాటు బావుటా కింద తలెత్తిన దళిత ఉద్యమం కుల–వ్యతిరేక పోరాట వెల్లువలో రెండవది. శూద్ర కులాల నాయకత్వంలోని బ్రాహ్మణ వ్యతిరేక, జమీందారీ వ్యతిరేక ఉద్యమాలు వెనకబాట పట్టి, ఆ ఉద్యమాల నాయకత్వాన్ని 'జాతీయ ఉద్యమం' సంలీనం (కో–ఆప్ట్) చేసుకున్న నేపథ్యంలో కుల అణచివేతకు వ్యతిరేకంగా ఈ దళిత ఉద్యమాలు తలెత్తాయి. ఆ సమయంలో తలెత్తిన దళిత ఉద్యమాల పట్ల ఒక అంచనాకు వచ్చే ముందు అప్పటి వస్తుగత పరిస్థితులు కొన్నింటిని గమనంలో ఉంచుకోవాలి. శూద్రుల నాయకత్వంలోని బ్రాహ్మణ వ్యతిరేక ఉద్యమం మైనారిటీకి వ్యతిరేకంగా మెజారిటీ ప్రజల పోరాటం, అన్ని అణచివేయబడిన కులాల ఐక్య ఉద్యమం, 'బహుజనుల ఉద్యమం'. అయితే కుల భూస్వామ్య చట్రంలో పైస్థాయికి ఎగబాకిన శూద్ర నాయకత్వం కుల వ్యతిరేక పోరాటాన్ని వదిలివేయడంతో చిన్న మైనారిటీ అయిన దళితులు మాత్రమే ఒంటరిగా కుల అణచివేతకు వ్యతిరేకంగా తిరుగుబాటు బావుటాను ఎత్తిపట్టి ఉంచారు. తమ స్వంత బలంపై మాత్రమే ఆధారపడి కుల అణచివేతకు వ్యతిరేకంగా పోరాడవలసిన చాలా క్లిష్ట పరిస్థితులను ఎదుర్కోవడంతో అత్యధిక దళిత ఉద్యమాలు గ్రామీణ ప్రాంతాల్లోని అణచివేత పూరిత కుల–భూస్వామ్య బంధాల నుండి బయటపడడం ద్వారా కుల అణచివేతకు పరిష్కారం సాధించాలని లేదా కనీసం అణచివేత తీవ్రతను తగ్గించుకోవాలనే వైఖరిని చేపట్టాయి. దాంతో దళిత ఉద్యమాలు విద్య సాధనకు, గ్రామీణ ఆర్థికానికి వెలుపలి వృత్తుల్లోకి వెళ్లడానికి, లేదా వలస రాజ్య యంత్రాంగంలో భాగం కావడానికి ప్రాధాన్యతనిచ్చాయి. దీనివల్ల దళిత ఉద్యమాలు రాయితీల కోసం, రిలీఫ్ కోసం వలస రాజ్యంతో బేరసారాలు చేయవలసి రావడంతో ఆంగ్లేయుల పట్ల ఊగిసలాడే, రాజీపడే వైఖరిని అవలంభించాయి. పరిగణలోకి తీసుకోవలసిన మరొక అంశం ఏమిటంటే, జాతీయ ఉద్యమానికి అగ్రకులాలు, నూతనంగా విజయ వంతమైన శూద్ర కులాలు నాయకత్వం వహించడం. ఈ సెక్షన్లకు కుల – వ్యతిరేక పోరాట ఎజెండా పట్ల ఎటువంటి ఆసక్తి లేకపోవడమే కాక కుల అణచివేతను కొనసాగించే దృక్పథం ఉండడంతో బ్రిటిష్ వారితో తలపడే వైఖరి నుండి దళిత ఉద్యమాలు మరింత దూరం తొలగిపోయాయి.

కమ్యూనిస్టుల నాయకత్వంలోని కిసాన్ సభలు బలంగా ఉన్న ప్రాంతాల్లో అగ్రకుల భూస్వాముల పీడన నుండి ఒక మేరకు విముక్తి పొందడంతో శూద్రకులాలు కమ్యూనిస్టు ఉద్యమంలో చేరాయి. కమ్యూనిస్టు ఉద్యమం కుల–నిర్మూలన ఎజెండాను దృఢంగా ముందుకు తీసుకుపోవడానికి ఈ కారణం కూడా దోహదపడింది. ఇదివరకే చర్చించిన కమ్యూనిస్టుల తప్పుడు సైద్ధాంతిక దృక్పథం కూడా ఇందుకు తోడయ్యింది.

కమ్యూనిస్టులు, ముఖ్యంగా తరువాతి కాలంలో నక్సలైట్లు దళితులతో మమేకమై వారిని పెద్ద ఎత్తున భూస్వామ్య వ్యతిరేక వర్గ పోరాటంలోకి సమీకరించారనే వాస్తవాన్ని విస్మరించకూడదు. అట్లాగే కమ్యూనిస్టు ఉద్యమానికి, దళిత ఉద్యమానికి దూరం పెరగడానికి బూర్జువా దళిత నాయకత్వానికి ఉన్న సంకుచిత వైఖరి ఒంటెత్తు పోకడలు, అవకాశవాదం కూడా ముఖ్యమైన కారణాలే. అయితే ఈ 'నోట్'లో ప్రధానంగా కమ్యూనిస్టు ఉద్యమంలో బలహీనతల వల్ల ఏమేరకు కమ్యూనిస్టులు స్వయంగా ఆ దూరానికి బాధ్యులని చర్చించడానికి, కమ్యూనిస్టులు లోపాలు ఎక్కడ సరిదిద్దుకోవాలో గుర్తించడంపై మాత్రమే కేంద్రీకరించాం.

పైన పేర్కొన్న పరిస్థితులను ఎదుర్కొన్న దళిత ఉద్యమం కుల నిర్మూలనా పోరాటానికి సరిపడ వ్యూహం, ఎత్తుగడలను రూపొందించుకోవలసి ఉంది. అందుకై తమ మిత్రులను, శత్రువులను సరిగా గుర్తించాల్సి ఉండింది. దళితులు తమ కులనిర్మూలనా ఉద్యమాన్ని విజయవంతంగా ముందుకు తీసుకుపోవడానికి ఉండిన ఏకైక మార్గం దళితులు శూద్ర కులాల్లోని అణచివేత, దోపిడీలకు గురవుతున్న వర్గాలతో బలమైన ఐక్యత పెంపొందించడం ద్వారా మాత్రమే. దానితో పాటు ఈ పోరాటాన్ని ప్రజాస్వామిక, సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమంలో అంతర్భాగం చేయవలసి ఉండింది. దళిత ఉద్యమాల నాయకత్వం ఈ విశ్లేషణను, కర్తవ్యాన్ని చేపట్టగలగాలనుకోవడం అత్యాశే అవుతుంది. అయితే మార్క్సిస్టు శాస్త్రీయ విశ్లేషణా పరికరాలు కలిగిన కమ్యూనిస్టులు ఈ పని చేయవలసింది. కానీ దురదృష్టవశాత్తు ఆనాటి కమ్యూనిస్టులు ఇందులో విఫలమైనారు. ఆ వైఫల్యపు ఫలితంగా నూతన ప్రజాస్వామిక విప్లవ కర్తవ్యం లాగానే కుల నిర్మూలనా కర్తవ్యం కూడా అసంపూర్తిగానే మిగిలిపోయింది.

అయితే కుల నిర్మూలనా కర్తవ్యంలో భాగంగా దళిత ఉద్యమం కొన్ని గణనీయమైన విజయాలను సాధించింది. దళిత ఉద్యమంలో అంబేద్కర్ పాత్ర, అతని సైద్ధాంతిక ప్రతిపాదనలు శిఖరాయమాన మైనవనేది నిర్వివాదం. కుల అణచివేతలో దళితుల అణచివేత కీలకమైనదనీ, ఈ సమస్యను ఇంకా పరిష్కరించవలసే ఉందనీ సమాజంతో గుర్తింప చేయడంలో, దళితుల అణచివేతను సర్వ వ్యాప్తింగా ఖండించేలా సమాజంపై ఒత్తిడి తేవడంలోనూ, వలసానంతరం రాజ్యం అంటరాని తనాన్ని నిషేధించేలా చేయడంలోనూ, దళితులపై కుల అణచివేత ఫలితాలను ఒకమేరకైనా తగ్గించేలా కొన్ని సంస్కరణ లను చేపట్టేలా చేయడంలోనూ అంబేద్కర్‌దే ప్రముఖ పాత్ర. ఒక సిద్ధాంతంగా బ్రాహ్మణ వాదాన్ని, కుల వ్యవస్థను సరియైనదిగా నిలబెట్టే సిద్ధాంతాన్ని దళిత ఉద్యమం, అంబేద్కర్‌లు నిర్ణయాత్మకంగా ఆత్మరక్షణలో పడవేశారు. బ్రాహ్మణవాదం (కుల సిద్ధాంతం) సజీవం గానే ఉన్నప్పటికీ మునుపటిలా బహిరంగంగా కాక రకరకాల ముసుగు లు కప్పుకొని మాత్రమే అమలు కాగలుగుతోంది. కుల తత్వం మన సమాజంలో ఎంత విస్తృతంగా,

లోతుగా పాతుకపోయిన సంస్కృతి అనేది గుర్తించినప్పుడు పై విజయాలు ఎంత గొప్పవో గుర్తించగలం.

కుల పోరాటపు రెండవ వెల్లువ అయిన దళిత ఉద్యమం ఇంకా కొనసాగుతోంది. కానీ ఈనాటికి అది దోపిడి, పీడనలకు గురవుతున్న సకల వర్గాలను కూడగట్టడానికి తోడ్పడే విశ్లేషణను కానీ, అందుకు సరిపడే వ్యూహం ఎత్తుగడలను కానీ అభివృద్ధి చేయలేకపోయింది. అటువంటి ఐక్యత ద్వారా మాత్రమే కుల నిర్మూలనకు అవసరమైన బలం సమకూరుతుంది. కుల వ్యతిరేక ఉద్యమానికి శత్రువులెవరు, ఏ సామాజిక శక్తులు, వర్గాలకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని ఎక్కుపెట్ట వలసి ఉందనే విషయంలో కూడా దళిత ఉద్యమం సరియైన అవగాహనను రూపొందించుకోలేక పోయింది. క్లుప్తంగా చెప్పాలంటే శత్రువులెవరు, మిత్రులెవరనే విషయాన్ని సరిగా గుర్తించడంలో గత కాలపు సమస్యనే ఎదుర్కొంటుంది. 1947 తర్వాత దళిత ఉద్యమం పార్లమెంటరీ వాదం, రాజ్యాంగవాదం, యథాతథా రాజకీయాల్లోకి ఇమిడిపోవడం, బూర్జువా రాజకీయాలకు తోకగా మారడం వంటి దీనావస్థకు కూడా కూరుకు పోయింది. అప్పుడప్పుడు ఈ సమస్యల నుండి బయటపడే ప్రయత్నాలు జరగక పోలేదు. (ఉదా, 1970లలోని దళిత పాంథర్ ఉద్యమం వంటిది.) కానీ అవి సుదీర్ఘకాలం కొనసాగలేదు. కొన్ని ఏళ్లల్లో అవి పాత సమస్యల ఊబిలోనే కూరుకుపోయాయి.

గత రెండు దశాబ్దాల్లో దేశవ్యాప్తంగా దళిత ఉద్యమంపై అంబేద్కరిజం ప్రభావం మళ్లీ పెంపొందింది, వ్యాపించింది. అంత క్రితం అంబేద్కరిజపు బలమైన ప్రభావం ప్రధానంగా మహారాష్ట్రలో ఉండింది. ఒకవైపు ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లడంలో దళిత ఉద్యమ నాయకత్వ వైఫల్యం, మరోవైపు, బలమైన ప్రత్యామ్నాయం కనిపించక పోవడం వల్ల అంతులేని నిరాశ దళితుల్లో వ్యాపించడం ఇందుకు ముఖ్య కారణం. దేశ వ్యాప్తంగా దళితుల్లో ఉదయించిన పెటీ బూర్జువా సెక్షన్ కుల సమస్య పరిష్కారం కోసం అంబేద్కరిజాన్ని ఆశ్రయించింది. పెటీ బూర్జువా సెక్షన్ అంబేద్కరిజాన్ని స్వీకరించడం తో క్రమంగా దళిత ప్రజా బహుళ్యంలో దాని ప్రభావం మహారాష్ట్ర వెలుపల కూడా విస్తరించింది. అఖిల భారత స్థాయిలో అంబేద్కరిజం పునర్జీవనం వెనుక పాలక వర్గ, రాజ్యం ఇచ్చిన ప్రోత్సాహం ఉన్నమాట వాస్తవమే అయినా అది సెకండరీ అంశమే. ప్రాథమికమైన కారణాలు మాత్రం దళిత ఉద్యమాలలోని అంతర్గత విషయాలు, పైన పేర్కొన్న కారణాలే.

దళిత ఉద్యమ ప్రాథమిక లక్ష్యమైన కుల నిర్మూలనలో విజయం సాధించాలంటే అది తన శత్రువులను, మిత్రులను సరిగా గుర్తించాలి. అంటే భారత పాలక వర్గాలైన దళారీ బడా బూర్జువా, భూస్వామ్య వర్గాలు, వారి రాజ్యం సామ్రాజ్యవాదం, కుల వ్యవస్థకు నూతన జవ సత్వాలు ఇస్తున్న శక్తులనీ, ఉద్యమానికి లక్ష్యాలైన శత్రువులనీ గ్రహించాలి. అట్లాగే దళిత ఉద్యమం కులంతో ప్రమేయం లేకుండా అన్ని దోపిడీ, పీడనలకు గురవుతున్న వర్గాలతో ఐక్యత సాధించినప్పుడే కులాన్ని అంతం చేయగల శక్తి, సామర్థ్యాలను సమకూర్చుకోగలదని గుర్తించాలి. ఈ అవగాహన పెంపొందకపోతే దళిత ఉద్యమం కొనసాగుతూనే ఉండవచ్చు. కానీ గానుగలా తిరుగుతూ ఇక్కడో రాయితీ, అక్కడో సఫలత పొందగలదే తప్ప కుల నిర్మూలనా లక్ష్యాన్ని ఎప్పటికీ సాధంచ జాలదు.

అంబేద్కర్ – అంబేద్కరిజం

భారతదేశంలో ఉదయించిన బూర్జువా సంఘ సంస్కర్తల్లోని అతి గొప్పవారిలో అంబేద్కర్ ఒకరు అనేది నిర్వివాదాంశం. కుల నిర్మూలనా కర్తవ్యంలో అతని కాంట్రిబ్యూషన్ మిగిలిన అందరికంటే ఎంతో మిన్న అయినది. సైద్ధాంతికంగా చూస్తే అతని వాదం ప్రగతిశీల బూర్జువా ఉదారవాదం. తన రాజకీయ విశ్వాసాలు రూపుదిద్దుకోవడంలో అత్యంత ప్రభావం నెరపింది ఫేబియన్ సోషలిస్టు అయిన 'జాన్ దేవీ' అని స్వయంగా అంబేద్కరే ప్రకటించుకున్నాడు. ఇతర ఫేబియన్ సోషలిస్టుల మాదిరిగానే పెట్టుబడిదారీ విధానానికి వ్యతిరేకంగా అతని వైఖరి అంతా పెట్టుబడిదారీ విధానపు అత్యంత క్రూర అంశాలను తొలగించి, ఆ విధానం వల్ల దోపిడీకి గురవుతున్న వర్గాల పరిస్థితిలో కొంత మెరుగుదల సాధించడం పట్లనే. అంటే పెట్టుబడిదారీ విధానాన్ని కొంత 'మానవీకరించడం' అన్నమాట. అందుకు అనివార్యంగానే సోషలిస్టు ఉద్యమం చేపట్టే నినాదాలను కూడా ఈ దృక్పథం స్వీకరిస్తుంది. కార్మికుల సంఘాలను, సంస్థలను ఏర్పాటు చేసేందుకు అంబేద్కర్ చేసిన ప్రయత్నాలను ఈ వెల్లువలోనే అర్థం చేసుకోవాలి. ఫేబియన్ సోషలిస్టులు ఇతర ప్రాంతాల్లో కూడా ఇట్లా కార్మిక సంఘాలను నిర్మించారు.

అంబేద్కర్ పాజిటివ్ కాంట్రిబ్యూషన్స్ గురించి ఈ నోట్ ప్రస్తుత భాగంలోనూ, ఈ నోట్ మొదటి భాగంలోనూ చూశాం. వాటిని నిస్సంశయంగా స్వీకరించాలి. ప్రస్తుతం అంబేద్కర్ దృక్పథంలో ఉన్న లోపాలను, సమస్యలను చర్చిద్దాం.

అంబేద్కర్ కుల వ్యవస్థ పుట్టుకకు మూలాలను మతంలో – హిందూ మతంలో చూశాడు. ఇది ఎటువంటిదంటే, ఉత్పాదనా సంబంధాలకు మూలాలను ఆ సంబంధాలను సమర్థించే సిద్ధాంతంలో వెతకడం వంటిది. ఉపరితల పరిణామాలే పునాదికి కారణం అనడం లాంటిది. ఈ విశ్లేషణ వల్ల కులవ్యవస్థ, సైద్ధాంతిక, సాంస్కృతిక అంశాలపై పోరాడడం ద్వారా మాత్రమే (దాదాపుగా) కుల వ్యవస్థను నిర్మూలించ వచ్చనే నిర్ధారణకు చేరుకున్నదీ దృక్పథం. కుల వ్యవస్థ ఆవిర్భావానికి కారణమైన ఉత్పాదనా సంబంధాలను మార్చే ప్రధాన కర్తవ్యం మరుగున పడిపోయింది. ఈ లోపభూయిష్టమైన విశ్లేషణవల్ల బ్రిటిష్ సామ్రాజ్య వాదం, భూస్వామ్య వర్గాలతో కుమ్మక్కయిందనీ, అందువల్ల కుల వ్యవస్థ కొనసాగేందుకు సాయపడుతుందనే విషయాన్ని గ్రహించలేకపోయాడు. కులవ్యవస్థ సిద్ధాంతం, సంస్కృతులే అతనికి ప్రధానమయ్యాయి కాబట్టి ఆంగ్లేయులు కులం నుండి స్వతంత్రులనీ, లేదా కనీసం కులంపట్ల తటస్థులనీ అతను భావించాడు. అట్లాగే భారత పాలక వర్గాలు (బడా పెట్టుబడిదారులు, భూస్వామ్య వర్గం) వారి ప్రతీఘాతుక రాజ్యం కుల అణచివేత, దోపిడీలను కాపాడి, కొనసాగించే ప్రధాన శక్తి అని గ్రహించలేకపోయాడు. అంబేద్కర్‌కు భారత పాలక వర్గాలతో, వారి రాజ్యంతో, వారి ప్రధాన రాజకీయ ప్రతినిధులతో వైరుధ్యాలు, కొట్లాటలు మధ్య మధ్యలో తలెత్తినప్పటికీ ఆ వర్గాలే ప్రధాన శత్రువనీ కుల నిర్మూలనా ఉద్యమానికి, లక్ష్యాలనీ గ్రహించలేకపోయాడు. కుల వ్యవస్థ మూలాలను ఉపరితల అంశాలైన సైద్ధాంతిక, సాంస్కృతిక అంశాలలో వెతికే వైఖరి ఈనాటికి కూడా అంబేద్కరిస్టు ఉద్యమంలో కొనసాగు తుంది.

విచిత్రమైన విషయమేమిటంటే కులం పునాది అంశమని అందరికంటే గట్టిగా గొంతు చించుకునే వాళ్లే, కుల వ్యవస్థకు మూలాలుగా బ్రాహ్మణవాదం మనుస్మృతి, హిందూయిజం వంటి ఉపరితల అంశాలను వేలెత్తి చూపిస్తారు. దళితులు, అణచివేతకు గురవుతున్న కులాలకు ప్రధాన శత్రువులుగా భారత పాలక వర్గాలను లక్ష్యం చేయడాన్నుండి వీళ్లు తప్పుకుంటారు, నిర్లక్ష్యం చేస్తారు.

అంబేద్కర్, అంబేద్కరిస్టు ఉద్యమం ప్రధాన తప్పిదాల్లో ఇది ఒకటి. కుల నిర్మూలనా ఉద్యమాన్ని నిర్మించే క్రమంలో ఈ తప్పు దృక్పథాన్ని ఎదుర్కోవాలి.

ఉపరితల అంశాలైన సైద్ధాంతిక, సాంస్కృతిక విషయాలకు వ్యతిరేకంగా పోరాటం ఎంతో ప్రాధాన్యత కలిగిన విషయం. దాన్ని ఏమాత్రం నిర్లక్ష్యం చేయడానికి వీల్లేదు. అయితే ఈ పోరాటమనేది అంతకంటే ప్రధాన, ప్రాథమిక కర్తవ్యమైనటువంటి ఉత్పాదనా సంబంధాలను సమూలంగా మార్చే కర్తవ్యాన్ని, కుల వర్గ అణచివేత, దోపిడీలకు మూలవనరైన పాలకవర్గాలు, వారి రాజ్యానికి వ్యతిరేకంగా పోరాడే కర్తవ్యాన్ని నిర్లక్ష్యం చేసో, మరుగున పరిచో కాదు. సైద్ధాంతిక, సాంస్కృతిక రంగాల్లో పోరాటాన్ని ఏమాత్రం నీరు గార్చకుండానే, తేలిక చేయకుండానే ఈ లోపాన్ని గురించి అంబేద్కర్‌వాదులకు వేలెత్తి చూపవలసిందే.

అంబేద్కర్‌వాదుల కుల వ్యతిరేక ఉద్యమం పాలకవర్గాలతో, వారి రాజ్యంతో మధ్యమధ్యలో తలపడుతూ ఉంటుంది. కానీ ఈ తలపడడ మంతా నిర్దిష్టమైన సమస్యలపై రాయితీలు, సంస్కరణలు పొందడానికి అవసరమైన చట్టానికి లోబడి మాత్రమే. పాలకవర్గాలను, వారి రాజ్యాన్ని నిర్మూలించే ఉద్దేశంతో వ్యూహాత్మక స్థాయిలో, కార్యక్రమ స్థాయిలో మాత్రం ఎప్పుడు కాదు.

సామ్రాజ్యవాదం పట్ల వీరి దృక్పథం కూడా లోపభూయిష్టమైనది. ఇదివరకే చూసినట్టు అంబేద్కర్ సామ్రాజ్యవాదంతో సంఘర్షణరహిత మైన వైఖరి నవలంభించాడు. అతని రచనల్లో వలసవాదం పట్ల కొంత విమర్శను చూస్తాం. కానీ, రాజకీయ రంగంలో వలసవాదంతో సర్దుబాట్లు చేసుకోవడంలో అతనికి ఎటువంటి ఇబ్బంది లేదు. ఎన్నో సార్లు వలసవాద పక్షం కూడా వహించాడు. భారత పెటుబడిదారీ వర్గం, భూస్వామ్యవర్గాలు సామ్రాజ్యవాదంతో చేసుకున్న ఒప్పందం, కుమ్మక్కులను చూడడంలో అతని వైఫల్యమే ఇందుకు కారణం. ఈ వైఖరి నేటికీ కొనసాగుతుంది. అంబేద్కరిస్టు ఉద్యమంలో చాలా కొద్ది మందిని మినహాయిస్తే మిగిలిన వాళ్లు భారతదేశంలో సామ్రాజ్యవాద ఆధిపత్యానికి వ్యతిరేకంగా పోరాడడానికి ఉన్న ప్రాధాన్యతను అర్థం చేసుకోలేకపోతున్నారు. భారత పాలక వర్గాలు సామ్రాజ్యవాదులతో సన్నిహితంగా మమేకమై ఉన్నారని కూడా గ్రహించలేకపోతున్నారు.

మరొక సమస్యాత్మక విషయం – రాజకీయ అధికారం పట్ల వీరి వైఖరి, అంబేద్కర్‌కు కానీ, అతని అనుయాయుల్లో అత్యధికులకు కానీ రాజకీయ అధికారం అంటే అంతిమంగా ఉత్పాదనా సంబంధాల ప్రతిఫలనమే అనే అవగాహన లేదు. ఉత్పాదకశక్తులపై యాజమాన్యం, నియంత్రణలే రాజకీయ అధికారంగా పరిణమిస్తాయనీ, ఆ యాజమాన్యం నియంత్రణలు లేకుండా నిజమైన రాజకీయ అధికారం ఉండదనీ కూడా గ్రహింపు లేదు. వర్తమానంలో, అస్తిత్వంలో ఉన్న ఉత్పాదన సంబంధాలను రద్దు చేసి, తద్వారా రాజకీయ అధికారాన్ని చేపట్టేందుకు దోపిడీ, పీడనలకు గురవుతున్న సకల వర్గాలను ఐక్యం చేయగలిగే రాజకీయ దృక్పథం, వ్యూహాలను అభివృద్ధి చేయలేక పోతున్నారు. అంబేద్కర్ కానీ, అతని అనుయాయులు కానీ భ్రమాన్విత మైన రాజకీయ అధికారాన్ని పార్లమెంటరీ సీట్లలో, మంత్రి పదవుల్లో వెతికారు, వెతుకుతున్నారు. కాబట్టి ఈ మిథ్యాధికారాన్ని పొందడానికి పాలక వర్గాలలోని సెక్షన్లతో, వారి ప్రతినిధులతో సర్దుబాట్లు, రాజీలు, ఒప్పందాలు చేసుకోవడం ద్వారానే సాధ్యమనే వైఖరి చేపడుతున్నారు. అంబేద్కర్‌తో ఒక విషాదంగా మొదలైన ఈ ప్రక్రియ ప్రస్తుత దళిత పెటీ బూర్జువా నాయకుల చేతుల్లో అత్యంత హీనమైన ప్రహసనంగా అవతారమెత్తింది. బిఎస్‌పి రాజకీయాలతో ఈ తర్కం, ధోరణి శిఖరానికి చేరుకుంది. 'సోషల్ ఇంజనీరింగ్' పేరుతో దీన్ని సిద్ధాంతీక రిస్తున్నారు కూడా. పైన పేర్కొన్నవి ముఖ్యమైన తప్పుడు ధోరణులు, లోపాలు.......? మిత్రులు, శత్రువులను సరిగా గుర్తించడం. వాస్తవ రాజకీయాధికారం ఏమిటనే గ్రహింపు వంటి ముఖ్యసమస్యలపై ఉన్న తప్పుడు అవగాహనే ఇతర భిన్నాభిప్రాయాలకు, వివాదాలకు మూలం.

ఈ నోట్ ముగించే ముందు మళ్లీ ఒకసారి అంబేద్కర్‌కు, వర్తమాన అంబేద్కర్ వాదులకు కమ్యూనిస్టు ఉద్యమంతో ఉన్న విభేదాలను చూద్దాం. దళిత ఉద్యమం కమ్యూనిస్టు ఉద్యమంతో దూరం కావడానికి వెనక ప్రధానంగా చరిత్రలో కమ్యూనిస్టులు చేసిన తప్పిదాలే కారణమనేది స్థూలంగా అంబేద్కరిస్టు సమూహాల్లోనూ, విప్లవకర కమ్యూనిస్టు ఉద్యమానికీ ఉన్న అవగాహన. కుల నిర్మూలనకు తగిన ప్రాధాన్యాన్ని ఇవ్వకపోవడం, కులం విషయంలో యాంత్రికమైన పునాది ఉపరితలాంశాల విశ్లేషణ చేయడం, పునాదితోపాటు ఉపరితలం ఆటోమెటిక్‌గా మారుతుందనే యాంత్రిక అవగాహనతో ప్రస్తుతం కులంపై చేయవలసిన పోరాటాన్ని నిర్లక్ష్యం చేయడం, కులంపై పోరాటాన్ని వర్గ పోరాటంతో పోటీకి నిలిపి ఏకపక్షంగా వర్గ పోరాట ప్రాధాన్యతను నొక్కి చెప్పడం, వర్గ పోరాటం గురించిన యాంత్రిక అవగాహన చరిత్రలో కమ్యూనిస్టు ఉద్యమం చేసిన ప్రధాన తప్పిదాలు. అయితే ఈ తప్పిదాలు మాత్రమే దళిత ఉద్యమం కమ్యూనిస్టు ఉద్యమంతో దూరం కావడానికి కారణం కాదు. వాస్తవానికి దళిత ఉద్యమానికి (ముఖ్యంగా అంబేద్కర్‌కు) కాంగ్రెస్‌తో (గాంధీతోనూ) ఉన్న సైద్ధాంతిక, రాజకీయ విభేదాలు గుణాత్మకంగానే చాలా పెద్దవి అయినప్పటికీ అంబేద్కర్‌కు కానీ, నేటి అంబేద్కర్ వాదులకు కానీ కాంగ్రెస్‌తోనూ, ప్రస్తుతమైతే అత్యంత ప్రతీఘాతుకమైన మితవాదుల తోనూ రాజకీయ సర్దుబాట్లు, ఒప్పందాలు చేసుకోవడంలో ఏ ఇబ్బందీ కలగడం లేదు. రాజకీయ అధికారం పట్ల వారికున్న తప్పుడు అవగాహనే ఇందుకు కారణం. రాజకీయ అధికారం గురించిన ఈ అత్యంత లోపభూయిష్టమైన అవగాహనలో అటువంటి ఒప్పందాలు ఆమోద యోగ్యమైనవే అవుతాయి. అయితే సారాంశంలో అది అవకాశవాదమే అనేది నిర్వివాదం. ఈ కారణం వల్లనే కమ్యూనిస్టులతో ఉన్న విభేదాలను భూతద్దంలో చూపి, ఇవ్వవలసిన దానికంటే ఎక్కువ ప్రాధాన్యతనిస్తారు.

కాబట్టి, ఈ దూరాన్ని రూపుమాపాలంటే కమ్యూనిస్టులు తమ చారిత్రక తప్పిదాలను గుర్తిస్తే సరిపోదు. దళిత ఉద్యమ నాయకత్వంలో రాజకీయ అధికారం గురించి ఉన్న అత్యంత లోపభూయిష్టమైన అవగాహన పట్ల గుర్తింపు కలగడం, కలగజేయడం కూడా ఎంతో అవసరం. దళిత ఉద్యమం కూడా స్వీయ పరిశీలన జరుపుకోవడం, వర్గ పోరాటం (కుల పోరాటంతో సహా) చేస్తూ ముందుకు సాగుతున్న కమ్యూనిస్టు విప్లవోద్యమంతో ఐక్యత సాధించడం, ఏదో ఒక పాలక వర్గ సెక్షన్, పార్టీలతో ఒప్పందాలు, ప్రాపుకోసం వెంపర్లాడడం మానుకోవడం అంతే అవసరం. అప్పుడే కుల నిర్మూలనకు మార్గం సుగమం అవుతుంది.

(అయిపోయింది)

(రచయిత రాజకీయ ఖైదీ, తేనూఘాట్, బొకారో జిల్లా, జార్ఖండ్) వీ

ప్రపంచీకరణలో గ్రామీణ వృత్తులు

ప్రపంచీకరణ ప్రభావం వల్ల గ్రామీణ ప్రాంతాల్లోని వృత్తులు, ప్రజల జీవనోపాధి ఏ విధంగా విధ్వంసం అవుతున్నాయో వివరిస్తున్నారు **సైదులు పోలం, డా.కె. ఐలయ్య**

ప్రపంచీకరణ నేపథ్యంలో నేడు ప్రపంచం కుగ్రామంగా మారి, శాస్త్ర, సాంకేతిక పురోగాభివృద్ధి వలన ప్రపంచంలో ఏ మూలన ఏం జరిగిన క్షణాలలో ఆ వార్తా ప్రపంచమంతట వ్యాపిస్తుంది. అలాగే కట్టు, బొట్టు, అలంకరణ, వేషధారణ, ఆహారపు అలవాట్లు, సంస్కృతి ఆచారాలు, సంప్రదాయాలలో పెను మార్పులు సంభవించాయి. గ్రామాలు సైతం పట్టణాలుగా మారి గ్రామీణ సంస్కృతిని దెబ్బ తీస్తున్నాయనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం తక్కువగా ఉన్న సమయంలో ఎక్కువకాలం బతికి, అన్ని రకాల అవకాశాలు ఉన్న కూడా నేడు నీటి బుడగలాంటి జీవితాలను కొనసాగిస్తున్నాం.

రెండు దశాబ్దాల క్రితం గ్రామీణ సంస్కృతి, నాగరికత నేడు కనుమరుగు అయిందనడంలో ఆశ్చర్యం లేదు. నేడు 'భిన్నత్వంలో ఏకత్వం'లా అన్నీ కులాల వారు విభిన్న సాంప్రదాయాలు, ఆచారాలు కలిగి ఉన్న సోదరభావంతో కలిసి మెలసి సంతోషారోగ్యంగా మనుగడ సాగించి నేడు 'ఏకత్వంలో భిన్నత్వంగా' కులాలు, మతాలు, వర్గాలు, పోటీలు, కక్ష్యలు, ఈర్ష అసూయలతో తనవారినే పట్టించుకోకుండా 'ఎవ్వరికి వారే యమునా తీరే' అన్నట్లుగా మారిపోతున్నారు.

ప్రపంచీకరణకు పూర్వం

గ్రామాలలో ఉండే సంస్కృతి, సంప్రదాయాలు, కట్టుబాట్లు, ఆచారాలు, వివిధ కుల వృత్తులను నేటి తరం పుస్తకాలలో చదివి ఊహించుకునే అవసరం ఏర్పడుతుంది. ఒక్కసారీ నాటి గ్రామాలను పరిశీలిస్తే, ఇప్పటి తరానికి ఆ గ్రామ జీవితం అర్థం కావాలంటే అందరికి ఇష్టం ఉండే 'ఫ్రూట్స్‌సాలడ్' అన్ని రకాల పండ్లతో చేసిన రసంలా అన్ని కులాలకు చెందిన కుటుంబాల వారు, వారి వృత్తులను కొనసాగిస్తూ నిండుకుండలా ఆనందకర వాతావరణంలో స్వేచ్ఛగా, ఆరోగ్యకరంగా ఉండేది, ఇంకాస్తా విపులంగా పరిశీలిస్తే గ్రామానికి అతి దగ్గరలో చెరువులు, కుంటలు, కాలువల వద్ద తాటి చెట్లు వేపుగా పెరిగే 'దృశ్యాన్ని' తలపించే విధంగా ఉండేవి. వాటి నుండి తాటి ముంజలు, తాటిపండ్లు, తాటిగేగులు, తాటి కల్లు లాంటివి లభించేవి. అలాగే ఆకులతో పూరిల్లు, తాటి మెదళ్లతో చేసిన పట్టెలు, దూలాలు, తాటి నారతో వ్యవసాయ పనిముట్లు తయారు చేసేవారు. అలాగే రామాయణ భారత, భాగవతాలను, ఎన్నో చారిత్రక గ్రంథాలను(తాటి ఆకులపై) తాళ పత్రాలపై రచించి అందించిన చరిత్ర వారదిగా తాటి చెట్టు కొన్ని యుగాలుగా వర్ధిల్లుతున్నది.

తాటిచెట్లు అనగానే ముందుగా గుర్తు వచ్చేది గౌడ కులస్తులు. వారు రోజుకు మూడుసార్లు తాటిచెట్లు ఎక్కి కల్లు తీసేవారు. తీసిన కల్లును తాటి వన సమూహ ప్రాంతంలో పెట్టి అమ్మడాన్ని కల్లు మండువ అనేవారు. అలాగే అందుబాటులో తినుబండారాలు, వేటగాళ్లు పట్టుకొచ్చిన ఉడుతలు, కంజులు, కాల్చిన చేపలు అరెకటికవారు తెచ్చి రుచికరంగా వండి, అమ్ముకొని తమ జీవనోపాధిని కొనసాగించేవారు.

కల్లు మండువ దగ్గరనే వివాహ సంబంధాలు కుదరడానికి, విలువైన నిర్ణయాలు తీసుకోవడానికి, స్నేహశీలత గట్టిపడడానికి దోహదపడేవి. 'దున్నేవానికే భూమితో పాటు, ఎక్కేవానిదే చెట్టు నినాదం' మండువ నీడనే పుట్టింది. రైతులు, వ్యవసాయ కూలీలు, వృత్తి కులాలకు, సంచార జాతులకు, సాంస్కృతిక కళాకారులకు కల్లు మండవే రచ్చబండ. అక్కడే గ్రామంలోని సమస్యలు మంచి, చెడుల గురించి చర్చ, పరిష్కార మార్గాలు జరిగేవి. స్వచ్ఛమైన కల్లు ఆరోగ్యానికి ఎంతో మంచిది. వేసవిలో వడదెబ్బ నుండి రక్షిస్తుంది. మూత్ర సంబంధిత వ్యాధులు రాకుండా కల్లు ఉపయోగ పడుతుంది. నరాల బలహీనత, రక్తహీనత, మలబద్దకు, కీళ్ల నొప్పులు లాంటి ఎన్నో వ్యాధులకు కల్లు మంచి ఔషధంగా పని చేస్తుంది.

ప్రపంచీకరణ తర్వాత

ప్రపంచీకరణ నేపథ్యంలో గ్రామాలలో తాటి చెట్లు లేకునా కాంపౌండులో కల్లు తయారు చేసే సంస్థలు నెలకొన్నాయి. అలాగే వాడ వాడకు బెల్టు షాపులు వెలసి, విభిన్న రకాల మత్తు పానీయాలు లభించి, గ్రామీణ ప్రజలు వ్యసనాలకు బానిసలై ఆరోగ్యాలను పాడు చేసుకుంటున్నారు. నాడు గౌరవంగా జీవనం కొనసాగించిన గౌడ వృత్తులవారు నేడు ఎక్కడున్నారు? ఎలా అయ్యారన్నది? వాళ్ల ఆర్థిక పరిస్థితులకు కారణం ప్రపంచీకరణే అని చెప్పక తప్పదు.

భారతదేశంలో ప్రతి కులానికి, జాతికి ఒక ప్రత్యేకమైన సంస్కృతి ఉంది. ఆచార వ్యవహారాలు, సాంప్రదాయాలు ఉండేవి. ఇందులో ప్రధానంగా వెనుకబడిన వర్గానికి చెందిన ముదిరాజ్ (ముత్తరాసి, తెనుగు) కులం. వీళ్లు సహజ వనరులపై ఆధారపడి జీవించేవారు. చెరువు, కుంటలలో చేపలు పట్టడం, గుట్టలలో సీతాఫలాలు తెచ్చి అమ్మడం, మామిడిపండ్లు, రేగు పండ్లు, జామపండ్లు ఇలా ఏ సీజన్‌లో లభించే పండ్లను ఆ సీజనులో అమ్ముకొని జీవించేవారు.

ప్రకృతి సౌందర్యానికి నిలువగలైన చారిత్రాత్మకమైన గుట్టలను నేడు పగలగొట్టి, వాటిని వివిధ రకాల సైజులలో తయారు చేసి విదేశాలకు ఎగుమతి చేస్తున్నారు. యురేనియం, భాస్వరం, ఇనుప ఖనిజం ఇంకా రకరకాల పేర్లతో గుట్టలను తవ్వుతున్నారు. సహజ వనరులను నాశనం చేస్తున్నారు. వాటిపై ఆధారపడి జీవించేవారి పరిస్థితి మరింత హీనం కావడానికి కారణం ప్రపంచీకరణే.

చేనేతకు మూలమైన నేతకాని వృత్తి నేడు ఏ పరిస్థితులలో ఉందో అందరికి తెలిసిందే. వారు నాడు గ్రామాలలో నులక, గోగు నారలతో నాగలికి అవసరమైన మోకులు, ఎద్దులకు కావల్సిన పగ్గాలు, ముకుదాళ,

పలుపులు నేసి ఇవ్వడం, రానురాను ముతక చీరలు, పురుషుల వస్త్రాలను నేయడం, తర్వాత మంచం నవారు, జంపఖానలు, చీరలు, దోవతులు నేయడం, అగ్గిపెట్టెలలో పట్టె చీరలను నేసి వస్త్ర నిర్మాణంలో తమ ప్రతిభను నిరూపించుకున్నారు. ఊరూర తిరిగి వాటిని అమ్ముకొని జీవనం సాగించే ఆ వృత్తివారు నేడు యాంత్రీకరణలో అభివృద్ధి జరిగి, తక్కువ సమయంలో, తక్కువ మందితో ఎక్కువ రంగురంగుల వస్త్రాలను తయారు చేయడంతో వారి వృత్తి మరుగన పడిందనే చెప్పాలి. నేడు వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు అనుసరించి, యంత్రాలపై ఆధార పడడం మూలంగా ఎద్దులు, ఆవులు కనుమరుగవ్వడంతో వాటిక వసరమైన తాళ్లను ఉపయోగించే అవసరం లేకుండా పోయింది. వీటికి తోడు వివిధ కూలీ పనులు చేసుకునే వారికి సరిపడా పని దొరకక ఇతర పనులు చేసుకోవాల్సిన అవసరం ఏర్పడింది.

ఒకప్పుడు కిర్రు చెప్పులు, భుజాన గొంగడి, చేతి రెట్టలకు కడెంలు పెట్టుకొవడానికి గ్రామీణ ప్రజలు ఎంతో ఇష్టపడేవారు. ఆనాడు గ్రామాలలో ఎవరి భుజాన చూసిన గొంగడి కనిపించేది. చలి నుంచి వెచ్చదనాన్ని, ఎండలో కప్పుకుంటే చల్లదనాన్ని, వర్షంలో రక్షణంగా ఉండేది. ఇప్పటి తరానికి అది ఎలాగుంటుందో కూడా తెలియని పరిస్థితి. గొంగడి నేతకు ప్రధాన ముడిసరుకు నల్ల దక్కన్ గొర్రెల ఉన్న గ్రామాలల్లో ఒకప్పుడు మందల మందలుగా ఉండే ఆ గొర్రెలు క్రమేణా తగ్గి, ఇప్పుడు వివాహ, మరణాలాంటి శుభ, అశుభ కార్యాల్లో పనికి వచ్చే మాంసం కోసం త్వరగా ఎదిగే సంకరజాతి గొర్రెలను పెంచుతున్నారు. పాలు పెరుగు, నెయ్యి లభించాలంటే గొల్ల కురుమల ఇంటి గడప తొక్కాల్సిందే. కాని నేడు పాల ఉత్పత్తి కోసం నేడు వివిధ వర్గాలవారు డైరీఫామ్స్ పెట్టి సంకరజాతి గేదెలను, ఆవులను పెంచడం జరుగుతోంది. పలు రకాల నాణ్యతారహిత పాల ఉత్పత్తులను చేస్తున్నారు. మార్కెట్లల్లోకి వివిధ రంగులతో కూడిన రకరకాలైన బ్లాంకెట్స్ అతి తక్కువ ధరలకే లభించడం వలన గొంగళ్లను మరిచారు.

హస్తకళాక్షేత్రంతో జీవనం సాగించే అవుసలి వారి వృత్తి కూడా రోజు రోజుకు కనుమరుగవుతుంది. నేడు మార్కెట్లలలో యంత్రాలతో తయారు చేసే వివిధ రకాలైన డిజైన్‌లలో ఉండే ఆభరణాలకే అధిక డిమాండ్, ఇంకా రెడీమేడ్ వస్తువులకే గిరాకీ ఎక్కువని చెప్పవచ్చు.

గ్రామాలలో నివసించే కుమ్మరి, వడ్రంగి, కంసాలి వారి వృత్తులు ఎప్పుడో మరుగన పడ్డాయి. వాటి స్థానంలో ఆధునాతనమైన పద్ధతులు ఉపయోగించడం జరుగుతోంది. ప్రపంచీకరణ నేపథ్యంలో గ్రామీణ వృత్తులు కనుమరుగాయి. అలాగే గ్రామీణ ఆర్థిక పరిస్థితులను దెబ్బతీసి, గ్రామాలను ప్రమాదకరంగా తయారు చేశాయని చెప్పవచ్చు. నాడు గ్రామీణ రైతులు ఎలాంటి రోగనిరోధక మందులు వాడకుండా సహజ ఎరువులైన పశువుల పేడ, జీవాల ఎరువును ఉపయోగించి విభిన్న రకాలైన ఆహార పంటలను పండించేవారు.

నేడు యంత్రాలను ఉపయోగించి వివిధ రకాలైన కృత్రిమ ఎరువులను ఉపయోగించి ఎక్కువగా వాణిజ్య పంటలకే ప్రాధాన్యత నివ్వడం జరుగుతోంది. అక్కడక్కడ ఆహార పంటలు పండించిన కృత్రిమ విత్తనాలు, రసాయనిక ఎరువులు వాడకం వలన నాణ్యత కోల్పోయి, పోషక పదార్థాలు తగ్గి మనిషి జీవితాన్ని తగ్గిస్తున్నాయని చెప్పడంలో అతిశయోక్తి లేదు.

వివిధ రకాల పండుగలకు గ్రామాలలో వేసే వీధినాటకాలు, సర్కస్‌లు, తెరపై సినిమాలు, ఊరూర తిరిగి చెప్పే కథలు ఏనాడో కనుమరుగయ్యాయి. ప్రపంచీకరణ నేపథ్యంలో గ్రామాలలో అన్నిరకాల వృత్తులు దెబ్బతిన్నాయి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసింది. గ్రామీణ ప్రాంతాలలో ఉండే సహజ వనరులను దెబ్బతీసి గ్రామీణ ప్రాంతాలను కృత్రిమ జీవనం కొనసాగించే ప్రమాదకర పరిస్థితులలోకి నెట్టిందని చెప్పవచ్చు.

సమాజ పరిణామ క్రమంలో అభివృద్ధి అనేది అవసరం అయినప్పటికి అది గ్రామీణ సమాజానికి పెనుముప్పుగా మారకూడదు. ఉదాహరణకు ఏ అభివృద్ధి లేనప్పుడు మానవులు శతాబ్దికాలం పాటు జీవించి, నేడు ఎంతో అభివృద్ధి సాధించినా అర్ధశతాబ్దానికే ఎందుకు పరిమితుడవుతున్నాడో ఆలోచించాల్సిన అవసరం ఉన్నది. నేడు గ్రామాలలో రసాయనిక ఎరువులు లేనిది పంటలు పండవు. యంత్రాల సహాయం లేకుండా వ్యవసాయం చేయడం కుదరడం లేదు. మనం తినే ఆహారం ఏనాడో పోషకాలను కోల్పోయి రసాయనాలుగా మారి కలుషితమైంది. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందడం వలన గ్రామాలలో నివసించే ప్రతి కుటుంబంలో ప్రతి ఒక్కరికి ఒక మొబైల్ సాధారణమైంది. గల్లిగల్లీనా సెల్, టెలిఫోన్ రేడియేషన్ ప్రభావంతో ప్రకృతి రమ్యమైన కొన్ని జాతుల పక్షలు అదృశ్యమైపోతున్నాయి. అదే విధంగా మానవులు కూడా తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటున్నారు. గొట్టపు బావుల వలన భూగర్భ జలాలు అడుగంటి, పంట పొలాలు ఎడారిగా మారుతున్నాయి. అడవుల నరికివేత, అడవులను తవ్వడం మూలంగా కాలుష్యం బారిన పడాల్సివస్తుంది. రెడీమేడ్ వస్తువులు మార్కెట్లల్లో విచ్చలవిడిగా లభిస్తుంటే వాటివల్ల అనారోగ్య బారిన పడాల్సి వచ్చిన వాటినే ఉపయోగించుకుంటున్నాం. దాని మూలంగా గ్రామాలలో ఉండే కుల వృత్తులు మాయమై పోయాయి.

గత దశాబ్దకాలం నుండి గ్రామీణ యువత విద్యారంగంలో కొంత ముందుకెళ్లిన సాధారణ విద్యనభ్యసించడం మూలంగా నిరుద్యోగంతో బాధపడాల్సి వస్తోంది. దానికి తోడు దేశానికి ఆర్థికంగా ముందుకు తీసుకెళ్లాల్సిన రాజకీయ వ్యవస్థ చెడిపోయి, స్వార్థ పూరితంగా తయారై గ్రామీణ స్థాయిలోకి ప్రవేశించి ఈర్ష్యలు కక్ష్యలు ఏర్పడడానికి మూలం అవుతోంది.

ఈ ప్రపంచీకరణ నేపథ్యంలో గ్రామీణ ప్రజలు తమ భూములను కోల్పోయి, కులవృత్తులు పోయి, కూలీ పనులు లభించక, అప్పుల పాలై ఆకలితో అలమటించాల్సిన అవసరం ఏర్పడుతోంది. సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందిన ఈ ప్రపంచీకరణలో ఆర్థికంగా బలంగా ఉన్న కుటుంబాలు, సాంకేతిక విద్యనభ్యసించిన అభ్యర్థులకు బడా పారిశ్రామిక వేత్తలకు, వ్యాపారులకే లాభదాయకంగా మారింది కానీ, గ్రామీణ ప్రాంతంలో నివసించే వారికి ఒరగబెట్టిందేమి లేదని చెప్పవచ్చు.

ప్రభుత్వాలు తగు విధంగా ఆలోచించి గ్రామీణ ప్రజలను అక్కున చేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రపంచ దేశాలలో భారతదేశానికి భిన్న సంస్కృతికి పుట్టినిల్లని ప్రత్యేకమైనా స్థానం ఉంది. దేశానికి వెన్నుముక రైతులంటారు. అదే రైతుల వెన్నుముక విరుగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపైనే ఉంది. నష్టాలు కలిగించని, ఏ మాత్రం అనర్థదాయక ప్రభావం చూపని పని శాస్త్రీయ సాంకేతిక అభివృద్ధిని తీసుకరావడానికి కృషి చేయాలి. మన పాతరోజులు, సంస్కృతి, ఆచారాలు, కట్టుబాట్లు తిరిగి రాకపోయిన, కలుషితం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది.

(రచయితలు కాకతీయ యూనివర్సిటీలోని సోషియాలజీ విభాగం రిసెర్చ్ స్కాలర్, అసిస్టెంట్ ప్రొఫెసర్) వీ

వీక్షణం దగ్గర అమ్మకానికి ఉన్న పుస్తకాలు

ఆర్థిక వ్యవస్థ - సామ్రాజ్యవాదం

ఒక దళారీ పశ్చాత్తాపం	జాన్ పెర్కిన్స్	రు. 75
కుట్రాజకీయం	స్టీఫెన్ కింజర్	40
అభివృద్ధిని ఇలా చూద్దాం	ముదునూరి భారతి	80
కొత్తచూపు	ఆర్.ఎస్. రావు	120
ఊరి దారి	ఎన్. వేణుగోపాల్	60
రాబందు వాలిన నేల	ఎన్. వేణుగోపాల్	180
వ్యవసాయం - ప్రపంచీకరణ	కె.ఆర్. చౌదరి	100
సామాజిక విద్య - ఒకమిథ్య ప్రజా ఎజెండా లేని	ఎ. నర్సింహారెడ్డి	100
పార్లమెంటరీ రాజకీయాలు	ఎ. నర్సింహారెడ్డి	40
ఒక ప్రేతాత్మక కథ	అరుంధతీ రాయ్	25
సమాధిలోకి సామ్రాజ్యవాదం	డి. పాపారావు	200
కొత్తకోణం	ఎనిశెట్టి శంకర్	80
ఫారెన్‌హీట్ 451	ఎనిశెట్టి శంకర్	90
నిత్యజీవితంలో సోషలిజం	భూసారం శివన్న	100

తెలంగాణ

లేచినిలిచిన తెలంగాణ	ఎన్. వేణుగోపాల్	120
తిరగబడ్డ తెలంగాణ	ఇనుకొండ తిరుమలి	100
తెలంగాణ రాజకీయాలు	దాగ్మార్ బెర్న్‌స్టార్ఫ్, హ్యూగ్ గ్రే	80
కొత్త వంతెన	కె. శ్రీనివాస్	120

శాస్త్రవిజ్ఞానం

విశ్వాంతరాళం	కొడవటిగంటి రోహిణీప్రసాద్	100
మానవ పరిణామం	కొడవటిగంటి రోహిణీప్రసాద్	100
జీవకణాలూ నాడీకణాలూ	కొడవటిగంటి రోహిణీప్రసాద్	80
ప్రకృతీ - పర్యావరణం	కొడవటిగంటి రోహిణీప్రసాద్	100
అణువుల శక్తి	కొడవటిగంటి రోహిణీప్రసాద్	100
జీవశాస్త్ర విజ్ఞానం - సమాజం	కొడవటిగంటి రోహిణీప్రసాద్	100
మనుషులు చేసిన దేవుళ్లు	కొడవటిగంటి రోహిణీప్రసాద్	100
విజ్ఞాన శాస్త్రం మనిషి విస్తరణ	జెడి బెర్నాల్	80

కులం-మతం

శూద్రవర్ణం ఎలా పుట్టింది	ఆర్.ఎస్. శర్మ	80
కులం వర్గం	బొజ్జా తారకం	30
ఎస్‌సి, ఎస్‌టి నిధులు, విధిలింపు - మళ్లింపు	బొజ్జా తారకం	40
ఎస్‌సి, ఎస్‌టిలపై అత్యాచారాలు	బొజ్జా తారకం	50
ఖైర్లాంజి	ఆనంద్ తేల్‌తుంబ్డే	100
గులాంగిరి	జోతిబా పూలే	40
కుల నిర్మూలన	అంబేద్కర్	30
రాముని కృష్ణుని రహస్యాలు	అంబేద్కర్	20
దళితులు - రాజ్యం	అంబేద్కర్	25
శూద్రులు - ఆర్యులు	అంబేద్కర్	8
ఆధునిక భారతదేశంలో అంటరానితనం	అంబేద్కర్	25
దాస్య విముక్తి కోసం	అంబేద్కర్	15
భారతదేశం ప్రజాస్వామ్యం	అంబేద్కర్	12
ఆంగ్లేయపాలకులు - అంటరానివాళ్లు	అంబేద్కర్	20
రాష్ట్రాలు - మైనారిటీలు	అంబేద్కర్	40
రాముని కృష్ణుని రహస్యాలు	అంబేద్కర్	20
మతతత్వంపై బాలగోపాల్	కె. బాలగోపాల్	150
దేవుని రాజకీయతత్వం	కంచె ఐలయ్య	70
నేను హిందువు నెట్లయిత?	కంచె ఐలయ్య	80

సాహిత్య విమర్శ - వ్యాసాలు

గురజాడ దేశభక్తి	ఎన్. వేణుగోపాల్	20
మహోదయం	కె.వి.ఆర్.	200
పరామర్శ	నల్లూరి రుక్మిణి	80
సాహిత్యంపై బాలగోపాల్	కె. బాలగోపాల్	150
విరసం సాహిత్య విమర్శ	విరసం ప్రచురణ	150
కెవిఆర్ సాహిత్య వ్యాసాలు-1	శారదాంబ స్మారక కమిటీ	300
కెవిఆర్ సాహిత్య వ్యాసాలు-2	శారదాంబ స్మారక కమిటీ	250
కెవిఆర్ సాహిత్య వ్యాసాలు-3	శారదాంబ స్మారక కమిటీ	250
సాహిత్య సమాలోచన	కృష్ణాబాయి	300
సందిగ్ధ సందర్భం	సి.వి. సుబ్బారావు	40
సామాజికం	వి. చెంచయ్య	30
స్త్రీవాద సాహిత్యం	డా. నళిని	70

చరిత్ర-జీవిత చరిత్ర

కశ్మీర్‌లో ఒక నిషిద్ధ రాత్రి	బషారత్ పీర్	రు. 150
భారత చరిత్ర పరిచయ వ్యాసాలు	డి.డి. కొశాంబి	40
ప్రాచీన భారత దేశ చరిత్ర	కె. బాలగోపాల్	50
చరిత్రలో ఏం జరిగింది?	గార్డన్ చైల్డ్	80
తరతరాల భారతదేశ చరిత్ర	రొమిల్లా థాపర్	80
ఆధునిక భారతదేశ చరిత్ర	బిపిన్ చంద్ర	100
బాబాసాహెబ్ అంబేద్కర్	బి. విజయభారతి	70
కన్నబీరన్	వ్యాస సంకలనం	50
చేగువేరా	కాత్యాయని	80
ఒక సెక్స్ వర్కర్ ఆత్మ కథ	నళినీ జమీలా	50
పరాయి పాలనను ఎదిరించిన ఝాన్సీ	మహాశ్వేతాదేవి	150
నిర్జన వారధి	కొండపల్లి కోటేశ్వరమ్మ	100
ఇంట్లో ప్రేమ్‌చంద్	శివరాణీ దేవి	120
పరిచయాలు	ఎన్. వేణుగోపాల్	50
నా ప్రజాజీవితం	పెండ్యాల రాఘవరావు	50
ఆర్.ఎస్.రావు స్మృతిలో	వ్యాస సంకలనం	50
ఛత్రపతి సాహూ మహరాజ్	కాత్యాయని	40
టాల్‌స్టాయ్ పరిచయ వ్యాసాలు	యన్.వి.ఎస్. నాగభూషణాచార్యులు	30
నూరేళ్ల కాళోజీ	వరవరరావు	60
ఆకుల భూమయ్య రచనలు	తెలంగాణ విద్యార్థి గళం	40

తత్వశాస్త్రం

మార్క్సిస్ట్ సాహిత్య విమర్శ	డా. శ్రీనివాస్	100
మార్క్సిస్ట్ తత్వశాస్త్రం	న్యూవిస్టా పబ్లికేషన్స్	80
మార్క్సిజం-లెనినిజం-మావోయిజం	న్యూవిస్టా పబ్లికేషన్స్	100
లెఫ్టిస్ట్ స్టడీ సర్కిల్ ప్రచురణలు అన్ని		

విప్లవోద్యమం

పోలీసులు అరెస్ట్ చేస్తే	బొజ్జా తారకం	30
భారత్‌పై అరుణతార	యాన్ మిర్డాల్	100
జంగల్‌నామా	సత్నామ్	100
జనహృదయం జనార్దన్	సూరపనేని మోహనరావు	60
కోటి జ్ఞాపకాలు	విరసం ప్రచురణ	50
మంద్రస్థాయి యుద్ధం	విరసం ప్రచురణ	100
జగిత్యాల జంగల్‌మహల్-1	విరసం ప్రచురణ	75
జగిత్యాల జంగల్‌మహల్-2	విరసం ప్రచురణ	100
నేటి రాయలసీమ	విరసం ప్రచురణ	100
దండకారణ్యంలో గ్రీన్‌హంట్	విరసం ప్రచురణ	60
రివిజనిజం	విరసం ప్రచురణ	75
జనతన జైత్రయాత్ర	విరసం ప్రచురణ	20
అంతర్యుద్ధంలో ఆదివాసులు	విరసం ప్రచురణ	20
ఆదర్శ జీవులు ఆమరులు	విరసం ప్రచురణ	30

కథ - నవల

దండకారణ్యంలో కథలు(2005-2012)	విరసం ప్రచురణ	100
రేపు కథ	వెర్నన్ గొంజాల్విస్	20
మిగిలేటోళ్లు	బాసిత్	50
కాంత పున్నం వెన్నెల	పద్మకుమారి	20
గంగానమ్మ	విజయ	15
ఏడుతరాలు	అలెక్స్ హేలీ	80
కథలగూడు	దేవులపల్లి కృష్ణమూర్తి	60
పథేర్ పాంచాలి	బిభూతిభూషన్ బంధోపాధ్యాయ	100
చంద్రగిరి శిఖరం	బిభూతిభూషన్ బంధోపాధ్యాయ	50
అపరాజితుడు	బిభూతిభూషన్ బంధోపాధ్యాయ	100
నేల నాగలి - మూడెద్దులు	బొజ్జా తారకం	25
పంచతంత్రం	బొజ్జాతారకం	100
ఇస్మత్ చుగ్తాయి కథలు	ఇస్మత్ చుగ్తాయి	100
స్పార్టకస్	హోవార్డ్ ఫాస్ట్	80
రేపటి కల	రిచర్డ్ రైట్	50
ఒంద్రుమట్టి	నల్లూరి రుక్మిణి	170

డివిడి

వీక్షణం (2003 - 2012)	200
సృజన (1966-1992)	240
అరుణతార (1970-2013)	125
ఓ యుద్ధకాండ	100

చెన్నైలో పేలుళ్లు

చెన్నై సెంట్రల్ రైల్వే స్టేషన్‌లో మే 1న బెంగళూరు నుండి గౌహతి వెళ్తున్న ఎక్స్‌ప్రెస్ రిజర్వేషన్ బోగీల్లో జంటపేలుళ్లు జరిగాయి. ఈ పేలుళ్లలో ఒకరు మరణించగా, 14 మంది గాయపడ్డారు. సాధారణ ఎన్నికలను ఆటంకపరిచి, ప్రజల్లో భయోత్పాతం సృష్టించడానికే ఈ పేలుళ్లు జరిపి ఉండవచ్చని నిఘా వర్గాలు భావిస్తున్నాయి. ఈ పేలుళ్లకు ఏ సంస్థ బాధ్యత వహిస్తున్నట్లు ప్రకటించలేదు.

మావోయిస్టు, నక్సల్బరీ పార్టీల కలయిక

భారతదేశంలో భారత ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తూ నూతన ప్రజాస్వామిక విప్లవం కోసం సాయుధ పోరాటం చేస్తున్న సిపిఐ (మావోయిస్టు), సిపిఐ (ఎం-ఎల్) నక్సల్‌బరీ పార్టీలు మే 1న విలీనమయ్యాయి. ఇకనుండి సిపిఐ (మావోయిస్టు) పేరుతో తమ కార్యకలాపాలను కొనసాగిస్తామని సిపిఐ (మావోయిస్టు) కార్యదర్శి గణపతి, సిపిఐ (ఎం-ఎల్) నక్సల్‌బరీ కార్యదర్శి అజిత్ మే 1న పత్రికా ప్రకటన విడుదల చేశారు.

మహారాష్ట్రలో రైలు ప్రమాదం

మహారాష్ట్రలోని రాయ్‌గఢ్ జిల్లాలోని కొంకణ్ రైల్వే మార్గంలో మే 4న దివా - సావంత్‌వాడి పాసింజర్ రైలు ఇంజన్‌తో సహా నాలుగు బోగీలు పట్టాలు తప్పడంతో 20 మంది ప్రయాణికులు మరణించగా, 145 మంది గాయపడ్డారు. క్షతగాత్రులను నాగోథానే, రోహాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స అందిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ దుర్ఘటనపై రైల్వే శాఖ దర్యాప్తుకు ఆదేశించింది.

అమిత్ షా నిర్దోషి?

ఇష్రాత్ జహాన్ బూటకపు ఎన్‌కౌంటర్ కేసులో గుజరాత్ మాజీ హోం మంత్రి అమిత్ షాకు మరో ముగ్గురికి సిబిఐ కోర్టు మే 7న క్లీన్ చిట్ ఇచ్చింది. అమిత్ షాకు వ్యతిరేకంగా తగిన ఆధారాలు లేనందున సిబిఐ ఆయనపై చార్జిషీట్ దాఖలు చేయలేదని సిబిఐ ప్రత్యేక కోర్టుకు సిబిఐ ఇన్‌స్పెక్టర్ కుమార్ మీనా మే 7న తెలిపారు.

అస్సాంలో కాల్పులు

అస్సాంలోని కోక్రాఝర్, బక్సా జిల్లాలో జరిగిన మిలిటెంట్ల దాడిలో మే 7 నాటికి మృతుల సంఖ్య 41కి చేరుకుంది. మే 7న బేకి నదిలో నుంచి ఐదు మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. దాడుల వెనుక లొంగిపోయిన బిఎల్‌టి మిలిటెంట్ల హస్తం ఉందని స్థానికులు ముఖ్యమంత్రి తరుణ్ గొగోయ్‌కి తెలిపారు. బాధితులు మాత్రం ఈ దాడులు కాంగ్రెస్ మిత్రపక్షమైన బిపిఎఫ్ వాళ్లే చేశారంటున్నారు. ఎన్నికల్లో బోడోయేతర వ్యక్తికి ఓట్లేసినందుకు ప్రతీకారంగానే ఈ దాడులకు పాల్పడ్డారని చెప్పారు. తమ ప్రాంతాలకు బోడోల్యాండ్ ప్రాదేశిక పరిపాలనా ప్రాంతం (బిటిఎడి) పరిధిలో నుంచి వేరు చేయాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు.

ప్రొఫెసర్ సాయిబాబా అరెస్ట్

ఢిల్లీ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్న రాంలాల్ ఆనంద్ కళాశాలలో ఆచార్యుడిగా పనిచేస్తున్న సాయిబాబా(47)ను మే 9న చట్ట వ్యతిరేక కార్యకలాపాల (నిరోధక) చట్టం కింద నమోదైన కేసులో అరెస్ట్ చేసి నాగ్‌పూర్ సెంట్రల్ జైల్లో నిర్బంధించారు. సాయిబాబా ఆచార్యుడిగానే కాక, విప్లవ ప్రజాతంత్ర వేదిక (ఆర్‌డిఎఫ్) ఉప ప్రధాన కార్యదర్శిగా ప్రజాస్వామిక హక్కుల కోసం పనిచేస్తున్నారు. సాయిబాబాకు మావోయిస్టులతో సంబంధాలున్నాయనే ఆరోపణలతో అరెస్టయిన సాయిబాబాను సస్పెండ్ చేయాలని రాంలాల్ ఆనంద్ కాలేజీ సిఫారసును వైస్ చాన్సలర్ మే 15న ఆమోదించారు.

మహారాష్ట్రలో ఏడుగురు పోలీసుల మృతి

మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లా కాసన్‌పల్లి అడవుల్లో మే 11న మావోయిస్టుల గాలింపు కోసం వెళ్లిన పోలీసులు నక్సల్స్ పేల్చిన మందుపాతరలో ఏడుగురు మృతిచెందారు. గ్రీన్‌హంట్‌లో భాగంగా నక్సల్స్ గాలింపుకోసం వెళ్లిన సి-60 పోలీసులు చామోర్షి నుంచి గడ్చిరోలి తిరిగి వస్తుండగా మూర్‌మాడ్ గ్రామ పరిసరాల్లోని వంతెన కింద అమర్చిన మందుపాతర పేల్చడంతో ఏడుగురు పోలీసులు అక్కడికక్కడే మృతిచెందారు. తీవ్రగాయాలైన ఇద్దరిని నాగ్‌పూర్ ఆసుపత్రికి తరలించారని పోలీసులు వివరించారు.

నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు

ఆంధ్రప్రదేశ్, ఒడిశా, సిక్కిం, అరుణాచల్‌ప్రదేశ్‌ల అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు జరిగాయి. ఒడిశాలోని 147 స్థానాలకు గాను 117 స్థానాలను బిజూ జనతా దళ్ గెలుచుకుని నవీన్ పట్నాయక్ తిరిగి ముఖ్యమంత్రిగా ఎన్నికయ్యారు. సిక్కింలోని 32 అసెంబ్లీ స్థానాలకు గాను 22 స్థానాలను సిక్కిం డెమొక్రటిక్ ఫ్రంట్ గెలిచి పవన్ చామ్లింగ్(63) ఐదోసారి ముఖ్యమంత్రిగా ఎన్నికయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో 175 స్థానాలకు గాను తెలుగుదేశం పార్టీ 102 స్థానాల గెలిచి ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధమైంది. తెలంగాణలోని 119 స్థానాలకు గాను తెలంగాణ రాష్ట్ర సమితి 63 స్థానాలు గెలుచుకొని మెజారిటీ సాధించి ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధమైంది. అరుణాచల్ ప్రదేశ్‌లో 60 అసెంబ్లీ స్థానాలకు గాను కాంగ్రెస్ 43 స్థానాల్లో గెలుపొంది ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.

ముఖ్యమంత్రుల మార్పు

బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ తన పదవికి రాజీనామా చేశారు. మే 10న జరిగిన జెడియు శాసనసభాపక్షం సమావేశంలో ఆ పార్టీకి చెందిన మంత్రి జితన్‌రాం మాంఝి(68) ని ముఖ్యమంత్రిగా ఎన్నుకుంది. గుజరాత్ ముఖ్యమంత్రి పదవికి, శాసనసభ సభ్యత్వానికి నరేంద్ర మోడీ రాజీనామా చేశారు. ఆ స్థానంలో మే 21న గుజరాత్ బిజెపి శాసనసభాపక్షం సమావేశంలో ఆనందిబెన్(73)ను ముఖ్యమంత్రిగా ఎన్నుకున్నారు.

భారత ప్రధాన మంత్రిగా మోడీ

భారత పార్లమెంట్‌కు 9 దశలుగా జరిగిన ఎన్నికల ఫలితాలు మే 16న వెలువడ్డాయి. ఈ ఫలితాల్లో బిజెపి నాయకత్వంలోని ఎన్‌డిఎ కూటమికి 340, యుపిఎ కూటమికి 58, ఇతరులు 145 స్థానాల్లో గెలుపొందారు. పాలనకు కావలసిన మెజారిటీని సాధించిన బిజెపి పార్లమెంటరీ కమిటీ ప్రధానమంత్రి అభ్యర్థిగా నరేంద్రభాయ్ దామోదర్‌దాస్ మోడీని(67) ఎన్నుకుంది. భారత 15వ ప్రధానమంత్రిగా మోడీ చేత రాష్ట్రపతి ప్రణబ్‌ముఖర్జీ మే 26న రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణ స్వీకారం చేయించారు. ఆ తరువాత కేబినెట్ మంత్రులు, స్వతంత్ర హోదా మంత్రులు, సహాయ మంత్రులు వరుసగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి సార్క్‌దేశాల అగ్రనేతలతో పాటు మారిషస్ ప్రధాని నవీన్ రాం గులామ్ కూడా హాజరయ్యారు. వీ

యుఎస్‌పై ఈక్వెడార్ - క్విటా నిరసన

అమెరికా సామ్రాజ్యవాద ఆకాంక్షలకు నిరసనగా తమ దేశంలోని అందరు అమెరికా సైనికాధికారులను ఏప్రిల్ నెలాఖరుకల్లా దేశం విడిచి వెళ్లవలసిందిగా ఈక్వెడార్ అధ్యక్షుడు రాఫెల్ కొరియా ఏప్రిల్ 24న ఆదేశించారు. ఇక నుండి ద్వైపాక్షిక భద్రతా సహాయ సహకార కార్యక్రమాలు నిలిచిపోతాయని ప్రకటించారు.

అఫ్ఘనిస్తాన్ - ఎన్నికలు - వరదలు

అఫ్ఘనిస్తాన్‌లో అధ్యక్ష స్థానానికి జరగాల్సిన ఎన్నికలు వాయిదా పడ్డాయి. అమెరికా సైనిక దళాలకు ఆశ్రయం కల్పిస్తున్న అఫ్ఘన్ ప్రభుత్వ స్థావరాలను లక్ష్యంగా చేసుకొని తాలిబన్ దాడులు జరుగుతున్న నేపథ్యంలో అధ్యక్ష ఎన్నికలను జూన్ 14నకు వాయిదా పడ్డాయి. ఏప్రిల్ 5న జరిగిన ఎన్నికల్లో అబ్దుల్లా అబ్దుల్లా కు 45 శాతం ఓట్లు, అశ్రాఫ్ ఘనీకి 31.6 శాతం ఓట్లు వచ్చాయి. ఏ ఒక్కరికీ ప్రభుత్వ ఏర్పాటుకు కావల్సిన 50 శాతం ఓట్లు లభించకపోవడంతో ఎన్నికలు మళ్లీ నిర్వహించవలసి వచ్చింది. ఇదిలా ఉండగా మే 2న అఫ్ఘనిస్తాన్ ఉత్తర ప్రాంతంలో భారీ వర్షాలు, వరదల కారణంగా భూ పర్వతాలు జారి గ్రామాలను భూ సమాధి చేయడంతో ఎనభై మందికి పైగా మరణించారు. నాలుగు వందల మంది జాడ తెలియలేదు.

టర్కీ బొగ్గు గనిలో ప్రమాదం

టర్కీ లోని మనిషా ప్రావిన్స్‌లోని సోమా వద్ద గల ఒక బొగ్గు గనిలో మే 13న జరిగిన పేలుడు ప్రమాదంలో మూడు వందల మందికిపైగా కార్మికులు మరణించారు. 1378 అడుగుల లోతు గల గనిలో జరిగిన ఈ పేలుడు వల్ల విషవాయువులు వెలువడడంతో మృతుల సంఖ్య భారీగా ఉంది. పేలుడు జరిగిన సమయంలో దాదాపు ఎనిమిది వందల మంది కార్మికులు గనిలో పనిచేస్తున్నారు. టర్కీ ప్రధాన మంత్రి రిసెప్ తాయ్యిప్ ఎర్డొగెన్ ఈ ప్రమాదాన్ని చాలా తేలికగా పరిగణించి మాట్లాడడంతో నిరసనలు వెల్లువెత్తాయి. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే ఈ ప్రమాదం జరిగిందని, ఈ సంఘటనకు బాధ్యులను కఠినంగా శిక్షించాలని ఆందోళనలు చేపట్టారు.

స్విస్ కనీస వేతన ప్రతిపాదన - ఓటమి

ఆదాయ వ్యత్యాసాలను తగ్గించాలన్న ఉద్దేశంతో ఎస్‌జిబి గ్రీన్ సోషలిస్టులు పార్టీల మద్దతుతో ప్రతిపాదించిన అత్యున్నత కనీస వేతనం గంటకు 25 డాలర్లు ప్రతిపాదనను 77 శాతం స్విజ్ ఓటర్లు నిరాకరించారు. 23 శాతం మంది మాత్రమే మద్దతు తెలిపారు.

చైనా - వియత్నాం

వివాదాస్పద దక్షిణ చైనా సముద్రంలో చమురు నిక్షేపాల అన్వేషణ వెలికితీతకు గాను చైనా రిగ్గింగ్ నౌకా యంత్రాంగాన్ని దింపినందుకు నిరసనగా వియత్నాంలోని వందలాది మంది ప్రజలు తమ దేశంలోని చైనా కర్మాగారాలు, వ్యాపార సంస్థల మీద ఆందోళనబాట చేపట్టారు. దీంతో వేలాది మంది చైనా దేశస్తులు వియత్నాం వదిలిపెడుతున్నారు. మిత్ర దేశాలుగా ఉన్న పది ఆగ్నేయాసియా దేశాలు కూడా చైనా వైఖరి పట్ల తీవ్ర అభ్యంతరాలు తెలిపాయి.

థాయిలాండ్ తాత్కాలిక ప్రభుత్వ ఘర్షణలు

గత డిసెంబర్‌లో న్యాయస్థానం తీర్పుతో అప్పటి ప్రధానమంత్రి యింగ్లుక్ షినావ్రతాను ఆమె తొమ్మిది మంది క్యాబినెట్ మంత్రులను తొలగించి అదే పార్టీ నుండి నివాటుమ్‌రాంగ్ బూథ్‌పాంగ్‌యిన్‌ను తాత్కాలిక ఆపద్ధర్మ ప్రధానమంత్రిగా నియమించారు. అయితే ప్రభుత్వ వ్యతిరేకులు దీన్ని ఖండిస్తూ ఈ ప్రభుత్వాన్ని అంగీకరించేది లేదనీ, కూలదోస్తామనీ, మొదట ఎంపికగాని వ్యక్తిని మధ్యంతర ప్రధానిగా నియమించి రాజ్యాంగ సంస్కరణలు చేపట్టాలని అంటుండగా, మద్దతుదారులు 'రెడ్ షర్ట్స్' ఎంపికగాని ప్రభుత్వాన్ని సహించేది లేదని అంటున్నారు. ప్రత్యర్థుల రాజీనామా డిమాండ్‌ను బూథ్‌పాంగ్‌యిన్ నిరాకరించారు. అది బాధ్యతా రాహిత్యమని అన్నారు. మే 20న సైనికాధిపతి ప్రయత్ చక్ బబా మార్షల్ లా విధించారు.

శ్రీలంక - ఎల్‌టిటిఇ

ఎల్‌టిటిఇకి శ్రీలంక ప్రభుత్వానికి మధ్య జరిగిన యుద్ధం ముగింపు విజయోత్సవాలను మే 16 నుండి 20 మధ్య ప్రభుత్వం నిర్వహించుకుంది. కాగా మరణించిన తమ ఆప్తుల స్మారక సభను నిర్వహించుకోకుండా జాఫ్నా విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ విశ్వవిద్యాలయాన్ని, హాస్టల్స్‌తో సహా మూసి వేయడాన్ని యూనివర్సిటీ విజ్ఞానశాస్త్ర అధ్యాపక సంఘం ఖండించింది. అయినా జరుప తలపెట్టిన సభను పోలీసులు భగ్నం చేశారు.

ఇరాక్ పార్లమెంటరీ ఎన్నికలు - అనిశ్చితి

ఏప్రిల్ 30న జరిగిన పార్లమెంటరీ ఎన్నికల్లో ప్రస్తుత ప్రధానమంత్రి మారీ అల్ మలీకి 328 సీట్లకు గాను 92 స్థానాలు గెలిచి వ్యక్తిగతంగా 721,000 ఓట్లు సాధించాడు. అయినప్పటికీ ప్రభుత్వ ఏర్పాటుకు కావల్సిన మెజారిటీ సీట్లు లేవు. ఇతర ప్రత్యర్థి పార్టీలు మూడవసారి అతడే అధికారంలో ఉండడానికి ఇష్టపడక సంకీర్ణానికి విముఖంగా ఉన్నాయి. కాగా మే మొదటి వారంలో నిర్వహించ తలపెట్టిన లెజిస్లేటివ్ ఎన్నికల నేపథ్యంలో ఏప్రిల్ 28న పోలింగ్ బూత్‌ల మీద ఆత్మాహుతి దాడులు జరిగి 27 మంది మరణించారు. మే 26న రాజధానిలోని షియాల రాజకీయ ర్యాలీ మీద జరిగిన ఆత్మాహుతి దాడిలో 33 మంది మరణించారు. వంద దాకా తీవ్రంగా గాయపడ్డారు.

అమెరికా భాగోతం

2014లో మధ్యంతర ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో శ్వేతభవనం ప్రతిపాదించిన కనిష్ట వేతన పరిమితిని 2.85 డాలర్ల నుండి 10.10 డాలర్లకు పెంచే బిల్లు పాస్ కాకుండా రిపబ్లికన్‌లు అడ్డుకున్నారు. మరోపక్క హ్యూమన్ రైట్స్ వాచ్ అనే ఒక స్వతంత్ర అడ్వకసీ గ్రూప్ విడుదల చేసిన నివేదికలో అమెరికా పొగాకు తోటల్లో పనిచేసే ఏడు సంవత్సరాల ప్రాయంగల పిల్లలు తీవ్ర అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపింది. వ్యవసాయంలో చిన్న పిల్లలను ఉపయోగించడాన్ని, అదీ నియమిత పని గంటలు లేకుండా అమెరికా కార్మిక చట్టం అనుమతిస్తుంది. ఇదిలా ఉండగా, లాడెన్ ఉనికిని పసిగట్టే గూఢచర్యలో భాగంగా సిఐఎ ఉపయోగించిన బూటకపు టీకాల కార్యక్రమ ఎత్తుగడను ఆ దేశ పౌర ఆరోగ్య పాఠశాలకు చెందిన పన్నెండు మంది డీన్‌లు ఖండిస్తూ జనవరిలో రాసిన లేఖకు స్పందనగా, తాము ఇక ముందు అటువంటి చర్యలకు పాల్పడమని శ్వేతభవనం ప్రకటన చేసింది.

నైజీరియా - బోకోహరామ్

గత నెల ఏప్రిల్‌లో బోకోహరామ్ సంస్థ అపహరించిన విద్యార్థులను విడిచి పెట్టేది లేదని ఆ సంస్థ నాయకుడు అబూబకర్ షెకాడ్ ప్రకటన చేశాడు. అపహరించిన రెండు వందల మందికి పైగా పాఠశాల విద్యార్థులను మతం మార్పించామనీ, అరెస్టు చేసి కారాగారంలో ఉంచిన తమ మిలిటెంట్లను విడుదల చేసే వరకు వదిలిపెట్టేది లేదనీ, వాళ్లను అమ్మి వేస్తామనీ ఒక రహస్య ప్రదేశం నుండి చిత్రీకరించిన వీడియో సమాచారం ద్వారా అబూబకర్ హెచ్చరించాడు. కాగా అతన్ని పట్టించిన వారికి గానీ, లేదా జాడ తెలిపిన వారికి గాని ఏడు మిలియన్ డాలర్ల బహుమతిని అమెరికా ప్రభుత్వం ప్రకటించింది. వీ

అసహజ మరణాల సూచి

సంకలనం : వై.రామచంద్రం, ఎ.మల్లేశ్

మరణం ఎప్పుడయినా విషాద సూచకమే. మృతుల బంధువులకూ, మిత్రులకూ విచారకరమే కాని అందులోనూ మరణించిన మనిషి నిండు జీవితం గడిపి వయోభారంతోనే మరణిస్తే దాన్ని సహజ మరణంగా అంగీకరించి ఊరట పడవచ్చు. సగటు ఆయు ప్రమాణంలో సగం కూడా అనుభవించక ముందే మరణిస్తున్నారు. ఈ అసహజ మరణాలకు లెక్కలేనన్ని ఆర్థిక, సామాజిక, రాజకీయ కారణాలున్నాయి. మన పక్కనే మనతోనే ఉండే మనుషులు అర్ధాంతరంగా అసహజంగా అకాలంగా అదృశ్యమైపోతున్నారు. ఇటువంటి అసహజ మరణాలు ఇటీవలి కాలంలో విపరీతంగా పెరిగిపోతున్నాయి. ఇవి సామాజిక సంక్షోభానికి, సమాజం దిగజారుడుకు ఒక చిహ్నం. మన రాష్ట్రంలో సాలీనా ఈ రకంగా చనిపోతున్న వారి సంఖ్య వేలల్లోనే ఉంటుందని అంచనా. నిజానికి అసహజ మరణాలన్నీ అసహజ మరణాలుగా నమోదు కావడం లేదు గనుక ఈ సంఖ్య వాస్తవంలో ఒక భాగం మాత్రమే కావచ్చు. పత్రికలలో అచ్చయిన ఇటువంటి ఘటనలన్నిటినీ ఒక్కచోట నమోదు చేయాలని భావిస్తున్నాం. ఈ శీర్షిక ప్రతి నెల ఉంటుంది. అయితే రాష్ట్రంలో ప్రతి గ్రామంలో జరుగుతున్న సంఘటనలన్నీ ఇక్కడ రిపోర్ట్ కాకపోవచ్చు. కొన్నయినా మనల్ని ఆలోచింపజేస్తే, మనం మనచుట్టూ ఉన్న మనుషులకోసం ఇంకాస్త బాధ్యతగాను, జాగ్రత్తగాను వ్యవహరిస్తూ మొత్తంగా పరిష్కారాలవైపు వెళ్లడానికి ఏమయినా తోడ్పడితే ఈ శీర్షిక విజయవంతమైనట్లే.

(1 ఏప్రిల్ నుండి 30 ఏప్రిల్ 2014 వరకు జిల్లాలలో 14 అసహజ మరణాల పాలైన వారి సంఖ్య 1362)

జిల్లా	ఆకలి	ఆత్మహత్యలు				చికిత్స అందక, అనారోగ్యం			గుర్తు తెలియని		హత్యలు		ప్రమాదాలు				పోలీసు కాల్పుల్లో		పోలీసులు, సైన్యం	మిస్సింగ్/ లాకప్ మరణాలు	ప్రకృతి వైపరీత్యాలు
		వ్యవసాయ రంగం	చేనేత రంగం	ఇతరాలు									పనిచేసే స్థలంలో	కరెంట్	రహదారి	ఇతరాలు	ఉద్యమ కారులు	ఇతరులు			
				స్త్రీ	పు.	స్త్రీ	పు.	పి.	స్త్రీ	పు.	స్త్రీ	పు.									
(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)	(8)	(9)	(10)	(11)	(12)	(13)	(14)	(15)	(16)	(17)	(18)	(19)	(20)	(21)	(22)
ఆదిలాబాద్	1	1	–	14	17	4	3	2	2	1	3	3	1	2	26	20	–	–	–	3	4
హైదరాబాద్	–	–	–	12	8	–	–	–	2	1	3	7	–	2	31	17	–	–	–	10	–
కరీంనగర్	–	1	2	7	13	4	8	–	7	5	2	4	2	1	32	–	–	–	–	1	29
మహబూబ్‌నగర్	–	3	–	10	22	7	6	–	–	7	14	16	17	22	43	9	–	–	–	–	–
మెదక్	3	8	4	3	1	5	2	3	1	1	–	2	6	3	14	4	–	–	–	–	–
నల్గొండ	–	3	–	11	9	2	1	–	–	5	–	5	2	4	37	28	–	–	–	4	14
ఖమ్మం	–	–	–	6	3	1	5	2	2	2	1	3	–	–	19	25	–	–	–	–	6
నిజామాబాద్	–	–	–	8	9	4	7	3	2	4	4	6	3	4	18	7	–	–	–	–	4
వరంగల్	–	2	–	8	4	8	7	6	–	–	–	–	–	9	25	9	–	–	–	–	9
అనంతపురం	–	3	1	16	16	5	3	1	1	3	5	5	4	–	32	10	–	–	–	–	5
చిత్తూరు	–	–	–	2	2	9	–	–	–	–	3	4	–	1	25	–	–	–	–	–	12
కర్నూలు	–	2	–	4	5	4	5	7	8	6	3	3	12	4	22	19	–	–	–	–	2
శ్రీకాకుళం	–	–	–	1	3	4	3	2	3	1	5	–	3	5	25	15	–	–	–	–	3
విశాఖపట్నం	1	–	–	7	11	–	6	1	3	6	–	5	3	–	19	9	–	–	–	14	7
మొత్తం	**5**	**22**	**7**	**109**	**183**	**57**	**56**	**27**	**31**	**42**	**43**	**63**	**53**	**51**	**368**	**172**	**–**	**–**	**–**	**32**	**95**

VEEKSHANAM Telugu Monthly Journal of Political Economy and Society - 155 - June 2014 ● **ISSN 2231-6892**
● RNI Regn.No.APTEL/2003/11482 ● Published on 27/05/2014 ● Postal Regn. No. L II/RNP/HD/1100/2014-16

Edited, printed, published and owned by N. Venugopal Rao, Printed at Deccan Press for Charitha Impressions, Azamabad, Hyderabad - 500 020
and Published at 3-6-394, Mythri Residency, Street No. 3, Himayatnagar, Hyderabad 500 029. Editor : N. Venugopal Rao